

'ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదు. పేదింట్లో పుట్టిన ప్రతి ప్రతిభావంతుడు ఉన్నత చదువులు చదవాలి.'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 17 | సంచిక: 29

SUNDAY Special | ఆదివారం 21-4-2024

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



శక్తి స్వరూపిణి
రాష్ట్రంలో మహిళల తలరాతలు మార్చిన సీఎం వైఎస్ జగన్

ఆ తిక్కకు లెక్కే లేదు
వెండితెరపై ఈలలు.. రాజకీయ తెరపై కామెడీ

అక్రమాలకు 'తాతయ్య'
ఎన్టీఆర్ జిల్లాలో మాజీ ఎమ్మెల్యే దందాలెన్నో

ఉన్నత చదువు.. పక్కా కొలువు

- వివరాలు I, II, III, IVలో



ఇరాన్ జోలికి రావొద్దు
తమపై ప్రతీకార దాడులు చేసే ఆలోచన ఉంటే మానుకోవాలని ఇజ్రాయెల్‌ను ఇరాన్ విదేశాంగ మంత్రి హోస్సేన్ అమీర్ హెచ్చరించారు.
వివరాలు 6లో ►

దూరదర్శన్ లోగోపై రగడ
దూరదర్శన్ లోగో రంగు ఎరుపు నుంచి కాషాయ వర్ణంలోకి మారింది. దీనిపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి.
వివరాలు 6లో ►



వయనాడూ తరిమికొడుతుంది
అమేథీ తరహాలోనే కేరళలోని వయనాడ్ ఎంపీ స్థానం నుంచి రాహుల్ పారిపోవడం ఖాయమని ప్రధాని మోదీ విమర్శించారు.
వివరాలు 6లో ►



కన్నడ నాడి పట్టేదెవరో?
లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కర్ణాటకలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, సర్వేలపై సమగ్ర కథనం.
వివరాలు IIలో ►

వర్ల రామయ్యపై చర్యలు తీసుకోండి



సీఎం జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు కోడ్ ఉల్లంఘనే..
3లో
గుంటూరు జిల్లా కలెక్టర్‌ను ఆదేశించిన ఎన్నికల కమిషన్

ఫ్యాక్ట్‌చెక్

'ఈనాడు' పునాదుల్లోనే 'మద్యం'

- రామోజీ ఎదుగుదల మద్యంతోనే.. 'ఈనాడు' కోసం 'సారా' వ్యతిరేక ఉద్యమం
- పోటీ పత్రికను చిదిమేశాక దానికి చెల్లుచీటీ
- ఫిలింసిటీ కోసం మద్య నిషేధాన్ని ఎత్తేసేలా డ్రామా
- బాబు హయాంలోనే డిస్టిలరీలకు అనుమతులు
- కొత్త బ్రాండ్లు తెచ్చి తాగించినా శభాష్ అన్న రామోజీ
- ఇప్పుడు నియంత్రించే చర్యలు తీసుకున్నా రోజూ ఏడుపే

15లో

మోసమే పవన్ బ్రాండ్



- చంద్రబాబును సీఎంను చేయటమే పవన్ అజెండా
- జన సైనికులను, కాపు యువకులను బాబుకు బానిసలుగా మార్చారు
- దానికి త్యాగం అని పేరు పెట్టి పవన్ భారీగా ప్యాకేజీ అందుకున్నారు.. త్వరలోనే టీడీపీలో జనసేన విలీనం
- ప్యాకేజీతో పవన్ కొన్న ఆస్తులు బయటపెట్టాలి..
- వైఎస్సార్‌సీపీ నేత పోతిన మహేశ్

16లో

ఇదండీ సంగతి



టైం లేదట.. సుడిగాలి ప్రచారం చేస్తున్నాడు!



అనకాపల్లి జిల్లా చింతలపాలెంలో నిర్వహించిన మేమంతా సిద్ధం సభకు హాజరైన అశేష జనవాహినిలో ఓ భాగం



పులపర్తి వద్ద అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరిస్తున్న సీఎం వైఎస్ జగన్

•చెప్పవయ్యా చంద్రబాబూ..!

బచ్చా అంటూ భయమెందుకు?

చింతలపాలెం మేమంతా సిద్ధం సభలో సీఎం వైఎస్ జగన్ ధ్వజం

> అయ్యా చంద్రబాబూ... నువ్వు బచ్చా అంటున్న నేను ప్రజలకు మంచిచేసి ఎన్నికల్లో ఒంటరిగా, ధైర్యంగా ప్రజల ముందుకు వస్తున్నా. మరి నువ్వు మూడుసార్లు సీఎంగా.. 14 ఏళ్లు అధికారంలో ఉన్నావ్ కదా! పేదలకు నువ్వు ఏమైనా మంచి చేసి ఉంటే, మరి నువ్వెందుకయ్యా బచ్చాను చూసి భయపడుతూ పొత్తుల కోసం ఎగబడుతున్నావ్? ఈ 75 ఏళ్ల వయసులో నువ్వు పది మందిని ఎందుకు పోగేసుకోవాల్సి వస్తోంది?
>
> \- ముఖ్యమంత్రి వైఎస్ జగన్

- పొత్తుల కోసం ఎందుకు ఎగబడుతున్నావ్ బాబూ?
- ఉక్రోషం, కడుపు మంటతో నాపై రాళ్లు వేయమంటున్నాడు.. నన్ను దగ్ధం చేస్తానంటున్నాడు
- నీ కుళ్లు మెదడుకు ఆరోగ్యకరమైన ఆలోచనలు ఏనాడైనా వచ్చాయా?
- జగన్‌ను కొట్టటానికి.. హాని చేయటానికి.. దోపిడీకే వాళ్లకు అధికారం కావాలట
- ఇదీ చంద్రబాబు, దత్తపుత్రుడు, వదినమ్మ అజెండా
- నక్కలన్నీ ఏకమై కూడా సింగిల్‌గా వస్తున్న మీ బిడ్డను చూసి భయపడుతున్నాయ్

10లో

జనజాతర

- అనకాపల్లి జిల్లా గొడిచర్ల నుంచి ప్రారంభమైన 19వ రోజు మేమంతా సిద్ధం యాత్ర
- సీఎం జగన్‌ను కలిసేందుకు జాతీయ రహదారిపై ఉదయం నుంచే బారులు
- వివిధ పార్టీలకు చెందిన పలువురు నేతలు జగన్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిక
- ప్రతి ఒక్కరినీ ప్రేమతో పలకరించిన సీఎం జగన్.. ఆపన్నుల కోసం అడుగడుగునా ఆగిన సీఎం, వారికి అండగా ఉంటానని భరోసా
- భోజన విరామం తర్వాత చింతలపాలెం వద్ద బహిరంగ సభ.. భారీగా తరలివచ్చిన అనకాపల్లి, విశాఖ జిల్లాల ప్రజలు
- స్వాతంత్ర్యం వచ్చాక ఇంత మంచి సీఎంను చూడలేదని ప్రజల కితాబు

11లో

చంద్రబాబు ఆదేశాలతోనే సీఎం జగన్‌పై హత్యాయత్నం

ఇది బొండా ఉమా అనుచరులతో చేయించిన దాడి



- బొండా తప్పించుకోలేడు.. తప్పు చేశాడని తెలుసు కాబట్టే వణికిపోతున్నాడు.. తప్పించుకునేందుకే పోలీసు అధికారులను బాబు, బొండా బెదిరిస్తున్నారు
- బీసీలను దాడులకు ఉసిగొల్పి.. బీసీ కార్డ్ ప్లే చేస్తారా?
- వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవ్వడం తథ్యం
- ఆ వెంటనే ఈ కేసుపై సమగ్ర విచారణ జరిపిస్తాం
- మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్

2లో



ఓటమి భయంతోనే

టీడీపీ ఉన్మాదం

- మంగళగిరిలో లోకేశ్ ఓటమి ఖాయమని పసిగట్టే హింసాత్మక చర్యలకు దిగిన టీడీపీ
- భయోత్పాతం సృష్టించేందుకే వైఎస్సార్‌సీపీ నేత వెంకటరెడ్డి హత్య
- మేం సంయమనంతో ఉండటాన్ని చేతగానితనంగా తీసుకోవద్దు
- వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల

2లో

మార్గదర్శి, రామోజీపై కేసు కొట్టివేతను


ఆక్షేపించిన సుప్రీంకోర్టు

హైకోర్టు రిజర్వ్ బ్యాంక్ వాదనలు విని ఉండాల్సింది



- మార్గదర్శిపై చట్ట విరుద్ధంగా డిపాజిట్లు సేకరించిందన్న ఆరోపణలున్నాయి
- ఆర్‌బీఐ వాదనలు సమగ్రంగా విని ఉంటే సంక్లిష్టతలు అర్థమై ఉండేవి
- డిపాజిటర్లు ముందుకు రాకపోతే పబ్లిక్ నోటీసు జారీ చేయాల్సింది
- హైకోర్టు అలా చేయకపోవడం వల్ల ఆ తీర్పును రద్దు చేస్తున్నాం
- తెలంగాణ హైకోర్టు ఈ వ్యవహారంపై తిరిగి విచారణ జరపాలి
- ఆరు నెలల్లో ఈ కేసును తేల్చండి.. తెలంగాణ హైకోర్టుకు సుప్రీం ఆదేశం
- అందుబాటులోకి వచ్చిన సుప్రీం కోర్టు తీర్పు కాపీ

3లో



గ్లాసుతో దాడులకు దిగాలి

- సీఎం జగన్‌పై ప్రజలంతా తిరుగుబాటు చేయాలి
- రెడ్లు పెద్దవారు కాదా?
- ప్రజలను రెచ్చగొట్టేలా చంద్రబాబు వివాదాస్పద వ్యాఖ్యలు

2లో

మార్గదర్శి వ్యవహారంలో ఏడాది చివరకు

లాజికల్ ఎండింగ్



- విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి..
- సుప్రీం ఆదేశాలతో నా వాదన బలంగా వినిపించే అవకాశం
- కృష్ణంరాజు విచారణాధికారిగా ఉన్న సమయంలో 300 బాక్సుల డాక్యుమెంట్ల రూపకల్పన
- సుప్రీంకోర్టు ఆదేశాలతో తెలంగాణ న్యాయస్థానంలో వీటన్నింటిపైనా విచారణ: మాజీ ఎంపీ ఉండవల్లి

3లో

క్లుప్తంగా...

147 సీట్లలో వైఎస్సార్‌సీపీకే బలం

- ఆ సీట్లలో ఆ పార్టీకి కూటమికంటే ఐదు శాతం ఓట్లు ఎక్కువ
- కడప, కర్నూలు జిల్లాల్లో కూటమి పరిస్థితి మరీ దయనీయం
- లీకైన టీడీపీ అంతర్గత సమావేశం వీడియో



సాక్షి, అమరావతి: ఈ ఎన్నికల్లో 147 అసెంబ్లీ స్థానాల్లో కూటమికంటే వైఎస్సార్‌సీపీకే 5 శాతం ఓట్లు ఎక్కువగా ఉన్నాయని తెలుగు దేశం పార్టీ కీలక నేతలు తేల్చారు. ఈ స్థానాల్లో కూటమి బలహీనంగా ఉందని టీడీపీ ఎన్నికల సెల్ కోఆర్డినేటర్, టీడీఎల్పీ కార్యాలయ కార్యదర్శి సురేష్ చౌదరి పార్టీ కార్యాలయంలో అంతర్గతంగా విశ్లేషిస్తూ చెప్పిన వీడియో ఒకటి లీకైంది. మరో 28 స్థానాల్లో కూటమి పరిస్థితి మరీ హీనంగా ఉందని ఆయన ఆ వీడియోలో చెప్పారు. కడప, కర్నూలు జిల్లాల్లోని ఈ స్థానాల్లో వైఎస్సార్‌సీపీకి పది లక్షల ఓట్లు ఎక్కువగా ఉన్నాయని, ఇది చాలా ఎక్కువ మార్జిన్ అని విశ్లేషించారు.

కూటమిగా ఏర్పడినా ఫలితం లేదు

జనసేన, బీజేపీతో కూటమిగా ఏర్పడినా వైఎస్సార్‌సీపీని ఓడించడం కష్టమనే అభిప్రాయం చాలామంది టీడీపీ నేతలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఒంటరిగా వైఎస్సార్‌సీపీని ఎదుర్కొనే ధైర్యం లేకపోవడం వల్లే చంద్రబాబు ఆ రెండు పార్టీలతో జట్టుకట్టారు. అయినా గెలవడం కష్టమని తేలడంతో లోపాయికారీగా కాంగ్రెస్‌తో అవగాహనలో ఉన్నారు. అయినప్పటికీ వైఎస్సార్‌సీపీని ఓడించేందుకు బలం సరిపోదనే ఆందోళనతో నిత్యం కుట్రలు, కుతంత్రాలు రచిస్తూనే ఉన్నారు. ప్రజాక్షేత్రంలో తనకు బలం లేదని తేలిపోవడంతో చంద్రబాబు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పైనా, వైఎస్సార్‌సీపీపైనా దూషణలకు దిగారు. చివరికి దౌర్జన్యాలు, దాడులకు దిగాలని కార్యకర్తలను ఉసిగొల్పుతున్నారు. ఇప్పుడు లీకైన వీడియో కూడా కూటమికి ఓటమి తప్పదన్న విషయాన్ని తేటతెల్లం చేస్తోంది.

షర్మిల స్క్రిప్ట్ చంద్రబాబుదే
మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



రైల్వేకోడూరు/రాజంపేట: పీసీసీ అధ్యక్షురాలు షర్మిల చదువుతున్న స్క్రిప్ట్ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిదేనని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విమర్శించారు. అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు, రాజంపేటల్లో శనివారం జరిగిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశాల్లో ఆయన మాట్లాడారు. సొంత నియోజకవర్గానికి కూడా నీరివ్వలేని ఘనుడు చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. కుట్రపూరిత రాజకీయాలు చేస్తూ జనసేన, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను రాజకీయాలకు వాడుకుంటున్నారన్నారు. నేటికీ షర్మిలకు ఇచ్చే స్క్రిప్టు చంద్రబాబుదేనని పేర్కొన్నారు. రాజంపేట లోక్‌సభ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో జరిగిన ఏపీ విభజనను నేటికి రాష్ట్ర ప్రజలు మరిచిపోలేదని చెప్పారు. వైఎస్సార్ మరణానంతరం జగన్‌ను సీఎంను చేస్తారని భావించామన్నారు. కానీ కిరణ్‌కుమార్‌రెడ్డి కుట్రవల్లే జగన్ అరెస్టయ్యారని, ఆయన సీఎం అయ్యాడని చెప్పారు. ఇలాంటి నీచమైన వ్యక్తి గురించి ప్రజలు ఆలోచించాలని పెద్దిరెడ్డి కోరారు.


మూడురోజుల్లోనే వెయ్యి దాటిన నామినేషన్లు

సాక్షి, అమరావతి: ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన మూడురోజుల్లోనే అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలకు 1,059 నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిలో అసెంబ్లీకి 908, లోక్‌సభకు 151 సెట్ల నామినేషన్లున్నాయి. శనివారం లోక్‌సభకు 37 మంది 40 సెట్ల నామినేషన్లను దాఖలు చేయగా అసెంబ్లీకి 227 మంది 263 సెట్ల నామినేషన్లను దాఖలు చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం పేర్కొంది. వైఎస్సార్‌సీపీ తరఫున ఒంగోలు స్థానానికి చెవిరెడ్డి భాస్కరరెడ్డి నామినేషన్ వేశారు. లోక్‌సభ స్థానాలకు తెలుగుదేశం తరఫున బి.కె.పార్థసారథి, బైరెడ్డి శబరి, కాంగ్రెస్ తరఫున షర్మిల నామినేషన్లు వేశారు.

శిశు మరణాల బాబు పాలన
ఆదర్శమా రామోజీ?

శిశువుల మరణ మృదంగం అంటూ ఈనాడు విషప్రచారం

- బాబు పాలనలోనే ఎలుకలు కొరికి శిశువు మృతి
- నాడు 12.3 శాతంగా శిశు మరణాలు
- జగన్ ప్రభుత్వంలో 5.02 శాతానికి తగ్గుదల
- జీరోకు తెచ్చే కృషిలో వైద్యారోగ్య శాఖ..
- శిశువులకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం
- ఈ నిజాలు దాచి ఈనాడు దగాకోరు రాతలు...


పసివాడిన ప్రాణాలు!

ప్రభుత్వాసుపత్రులంటే నరకం మరెక్కడో లేదని బాబు ప్రభుత్వం రుజువు చేసింది... అందుకే నేను రాను బిడ్డో సర్కారు దవాఖానాకు .. అని జనం దడుచుకునే చందంగా ఉండేవి... ఆ రోజులు గతించాయి..జగన్ ప్రభుత్వం వచ్చీ రాగానే అత్యధిక ప్రాధాన్యం వైద్యానికి ఇచ్చారు... కోట్లు ఖర్చయినా వెరవకుండా రోగిని సురక్షితంగా ఇంటికి పంపడానికే ప్రాధాన్యమిచ్చారు. ఆ క్రమంలోనే తన నిరంతర పరిశీలన, పర్యవేక్షణలతో ప్రభుత్వ వైద్యానికి కార్పొరేట్ రూపం తెచ్చారు...ఒక్క రూపాయి ఖర్చుకాకుండా కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని నిరుపేదలు అందుకునేలా ఈ వ్యవస్థను అపూర్వంగా తీర్చిదిద్దారు..ఈ రోజు ఒక గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఒక చిన్నపాటి గాయమైన వ్యక్తి వెళ్లినా మందులు ఇచ్చి, బీపీ, షుగర్ చెక్ చేసి, వైద్యులు ఆరోగ్యంపై పూర్తి భరోసా ఇచ్చి మరీ ఇంటికి పంపిస్తున్నారు...ఇదంతా రామోజీ కుట్రపూరిత మనస్తత్వానికి కనిపించడం లేదు.. ఆడిన అబద్ధాలనే ఆడుతూ ... జగన్ ప్రభుత్వంపై వేసిన నిందలే వేస్తూ దగుల్బాజీ రాతలు రాసుకుంటూ పోతున్నారు... ఆ గాలి రాతల కనికట్టును ఛేదించే వాస్తవాలివి...

సాక్షి, అమరావతి


నాడు

గుంటూరు జీజీహెచ్‌లో ఎలుకలు కొరికి మృతి చెందిన నవజాత శిశువు(ఫైల్)

విజయవాడకు చెందిన లక్ష్మి 2015 ఆగస్టు 17న మగబిడ్డకు జన్మనిచ్చింది. శిశువుకు మూత్ర సంచి, మూత్రనాళాలు బయటకు రావడంతో మెరుగైన వైద్యం కోసం మరుసటి రోజు గుంటూరు జీజీహెచ్‌కు తీసుకువెళ్లారు. ఇదే నెల 20న ఆ శిశువుకు వైద్యులు సర్జరీ నిర్వహించారు. బిడ్డకు ఇక ఢోకా లేదని ఆ తల్లి ఊపిరిపీల్చుకుంది.. ఆమె ఆశను తుంచేస్తూ ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉన్న చిన్నారిని ఎలుకలు పీక్కుతిన్నాయి. ఎలుకల దాడిలో గాడపడ్డ ఆ బుజ్జాయి ఆగస్టు 26న లోకాన్ని చూడకుండా కన్ను మూశాడు. ఆ తల్లికి కడుపుకోత మిగిలింది.


నేడు

విజయవాడ జీజీహెచ్‌లోని చిన్న పిల్లల వైద్య విభాగం

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటకు చెందిన సంధ్య, లక్ష్మీవరప్రసాద్ దంపతులు కొద్ది నెలల క్రితం ఏకకాలంలో ముగ్గురు శిశువులకు జన్మనిచ్చారు. మొదటి శిశువు పాప 1.5 కిలోలు, రెండో శిశువు బాబు కిలో, మూడో శిశువు బాబు అత్యంత ప్రమాదకరంగా 620 గ్రాముల బరువుతో పుట్టాడు. తొలి ఇద్దరు శిశువుల బరువు పెంచి బతికించే అవకాశమున్నా.. మూడో శిశువు ఏమాత్రం బతికే పరిస్థితుల్లో లేడు. ఈ క్రమంలో కాకినాడ జీజీహెచ్‌లో శిశువును చేర్చి, 74 రోజుల సుదీర్ఘ వైద్యం అందించారు. ఊపిరితిత్తులు ఎదగక శ్వాస తీసుకోవడంలో సమస్య ఏర్పడింది. జీర్ణాశయం ఎదగక జీర్ణక్రియ సమస్య, ఇతర అవయవాలు పూర్తిగా ఎదగకపోవడంవల్ల గుండె, ఇతర ఆరోగ్య సమస్యలు శిశువును బాధించాయి. ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వ ఆస్పత్రిలోని వైద్య బృందం శరవేగంగా స్పందించింది. అరుదైన ఇంజక్షన్లు, మందులు ఇస్తూ నిరంతరాయంగా పర్యవేక్షణ కొనసాగించింది. రెండున్నర నెలల తర్వాత శిశువు బరువు 620 గ్రాముల నుంచి 1.7 కిలోలకు చేరడంతో ప్రాణాపాయం తప్పింది. ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఇదే చికిత్సలకు రూ.20 లక్షలు ఖర్చయ్యే పరిస్థితి. అలాంటిది ప్రభుత్వాస్పత్రిలోనే ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా చికిత్సలు నవజాత శిశువుకు అందాయి. రాజవొమ్మంగి మండలం దూసరపాముకు చెందిన మంగ, అప్పారావు దంపతులకు 2022 ఏడాది మే నెలలో స్థానిక పీహెచ్‌సీలో పాప పుట్టింది. పాప 800 గ్రాములే బరువు ఉంది. అవయవాలూ ఎదుగుదల లేకపోవడంతో వైద్యులు కాకినాడ జీజీహెచ్‌లోని నవజాత శివు సంరక్షణ కేంద్రానికి తరలించారు. అక్కడ మూడు నెలల పాటు దేహం . అవయవాలు వృద్ధిచెందే విధంగా వైద్యులు చికిత్స అందించారు. పాప 1.755 కేజీల బరువు పెరిగి పూర్తి ఆరోగ్యాన్ని అందుకుంది.

బాబుది అలక్ష్య బుద్ధి... జగన్‌ది లక్ష్య శుద్ధి

మొదటి ఘటన 2014–19 మధ్య బాబు పాలనలో అంపశయ్యపై ఉన్న ప్రభుత్వ వైద్యరంగానికి అద్దం పడుతుంటే.. మిగిలిన రెండు ఘటనలు సీఎం వైఎస్ జగన్ పాలనలో మెరుగుపడ్డ ప్రభుత్వ వైద్యానికి నిదర్శనంగా నిలిచాయి 2019 లో జగన్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రభుత్వాస్పత్రుల రూపురేఖలు మారి, ప్రజల్లో సర్కారీ వైద్యంపై నమ్మకం పెరిగింది. ఈ ఉదంతాలు రామోజీకి తెలియవనుకోవాలి. లేదా తెలిసినా తాననుకున్న విషప్రచారమే ధ్యేయంగా రాస్తున్నారనుకోవాలి. రోజువారీ టీడీపీ ప్రచారక్రతువులో భాగంగా జగన్ ప్రభుత్వంపై మరోసారి బురద చల్లుడులో 'పసివాడిన ప్రాణాలు' ..శీర్షికన శనివారం ఓ దుర్మార్గమైన కథనాన్ని ప్రచురించారు.. సార్వత్రిక ఎన్నికల్లో బాబు ఓటమి కళ్లెదుటే కనిపిస్తుండటంతో ఆయన ప్రాణం విలవిల్లాడుతోంది. ఎలాగైనా బాబును గద్దెనెక్కించాలన్న లక్ష్యంతో సీఎం జగన్ ప్రభుత్వంపై అవాస్తవ ఆరోపణలతో విరుచుకుపడుతున్నారు. రాష్ట్ర ఆస్పత్రుల్లో శిశువుల మరణ మృదంగం అంటూ అబద్ధాల డప్పు వాయించారు. ఆ కథనాన్ని చూస్తే కళ్లు మూసుకుని పాలు తాగి తననెవరూ చూడలేదనుకున్న పిల్లికి మల్లే రామోజీ రావు రాతలున్నాయని ఎవరికైనా అర్థమవుతుంది.



బాబు మరణ మృదంగం మరపురాని విషాదం..

2015 ఆగస్టు 26న గుంటూరు జీజీహెచ్ శిశు వైద్య విభాగంలో వెంటిలేటర్‌పై ఉన్న 10 రోజుల పసికందును ఎలుకలు కొరకడంతో ఆ చనిపోయాడు. ఈ ఘటన అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. బాబు పాలనలో దిగజారిన ప్రభుత్వ వైద్య రంగానికి ఈ ఘటన ఓ పెద్ద నిదర్శనం. వైద్య రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసి, బాబు సృష్టించిన మరణ మృదంగం నేటికీ రాష్ట్ర ప్రజల కళ్ల ముందు కదలాడుతూనే ఉంది. ఈ పెద్ద మనిషి ప్రజలకు ప్రాథమిక హక్కుగా అందించాల్సిన వైద్యాన్ని రాష్ట్రంలో 2014–19 మధ్య అంపశయ్యపైకి ఎక్కించారు. ఆ దౌర్భాగ్య పరిస్థితులను ఆహా, ఓహో ...అద్భుతం, అమోఘం ...అంటూ రామోజీరావు ఆకాశానికి ఎత్తారు. అంపశయ్యపై ఉన్న వైద్య రంగానికి సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం ఊపిరులూది ప్రభుత్వాస్పత్రులపై ప్రజలకు నమ్మకాన్ని కలిగించింది. భరోసాను పెంచింది. నాటితో పోలిస్తే నేడు ప్రభుత్వాస్పత్రుల పరిస్థితి బాగుందనడానికి స్పష్టమైన గణాంకాలు ఉన్నాయి. అయినప్పటికీ ప్రభుత్వ వైద్య రంగంపై విషం చిమ్మే ప్రయత్నాన్ని రామోజీరావు మానడం లేదు.

ఎస్‌ఎన్‌సీయూల పనితీరు సీఎం జగన్ పాలనలో మెరుగుపడింది ఇలా

సంవత్సరం	పడకలు	మరణాల రేటు
2018-19	585	12.3
2019-20	585	10.1
2020-21	595	11.4
2021-22	605	9.94
2022-23	715	8.1
2023-24	715	6.4
2024-25 (ఇప్పటి వరకూ)	1055	5.02

శిశు మరణాల రేటు నేడు 5.02 శాతానికి తగ్గుదల..

నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వాస్పత్రుల రూపురేఖలు మార్చిన సీఎం జగన్ ప్రభుత్వం చిన్న పిల్లల వైద్య విభాగాలను బలోపేతం చేస్తూ వస్తోంది. 2019 నాటికి ఉన్న వార్డులకు అదనంగా పెరిగిన వైద్య అవసరాలకు అనుగుణంగా అదనపు వార్డులను నెలకొల్పి, అన్ని చోట్ల ఆధునిక వైద్య పరికరాలను సమకూర్చడంతో పాటు, పూర్తి స్థాయిలో వైద్యులను, సిబ్బందిని సమకూర్చింది. గత టీడీపీ ప్రభుత్వ హయాంతో పోలిస్తే స్పెషల్ న్యూబార్న్ కేర్ యూనిట్స్ (ఎస్‌ఎన్‌సీయూ)లో శిశు మరణాల రేటు గణనీయంగా తగ్గింది. 2018–19లో ఎస్‌ఎన్‌సీయూల్లో ప్రతి వెయ్యి జననాలకు శిశు మరణాల రేటు 12.3గా ఉండేది. 2019 నుంచి సీఎం జగన్ ప్రభుత్వం తీసుకున్న చర్యలతో ఈ మరణాల రేటు క్రమంగా తగ్గుతూ 2024–25లో 5.02 శాతానికి తగ్గడం మంచి పరిణామమని వైద్య రంగ నిపుణులే కొనియాడుతున్నారు. శిశు మరణాలను సున్నాకు తీసుకుని వెళ్లడమే లక్ష్యంగా భవిష్యత్ ప్రణాళికతో వైద్య శాఖ అడుగులు ముందుకు వేస్తోంది. ఒకప్పుడు ఎస్‌ఎన్‌సీయూల్లో ఎన్ని పడకలున్నా ఆ సంఖ్యతో సంబంధం లేకుండా నెలకు రూ.10 లక్షల మేర బడ్జెట్‌ను కేటాయించేవారు. అలాంటిది ప్రస్తుతం ఒక్కో పడకకు రూ.లక్ష చొప్పున ప్రభుత్వం నిధులను సమకూరుస్తోంది. 2018–19లో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్‌ఎన్‌సీయూల్లో 585 పడకలు ఉండగా, 2019 నుంచి ఇప్పటి వరకూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 1055 వరకూ పడకలను పెంచింది. పెరిగిన రోగుల నవజాత శిశువుల తాకిడికి అనుగుణంగా కేజీహెచ్, విజయవాడ, గుంటూరు, కర్నూలు జీజీహెచ్‌లతో పాటు, తిరుపతి ఎస్వీఆర్ఆర్ ఆస్పత్రుల్లోని నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎన్‌ఐసీయూ)ల్లో 20 పడకల నుంచి 60 పడకల సామర్థ్యానికి ఆయా విభాగాలను అభివృద్ధి చేశారు. ఈ విభాగాల్లో ఖాళీ అయిన వైద్య, సిబ్బంది పోస్టుల భర్తీకి ఎప్పటికప్పుడే నోటిఫికేషన్లు జారీ చేసి, ప్రభుత్వం శరవేగంగా నియామకాలు చేపడుతోంది. సీప్యాప్, ఫోటోథెరపీ యూనిట్, రేడియంట్ వార్మర్, ఇతర అత్యాధునిక పరికరాలను సమకూర్చిన ఘనతా ఈ ప్రభుత్వానిదే.

చంద్రబాబు ఆదేశాలతోనే సీఎం జగన్‌పై హత్యాయత్నం

- ఇది బొండా ఉమా అనుచరులతో చేయించిన దాడి
- మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్

సాక్షి, అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఆదేశాలతోనే ఆ పార్టీ నేత బొండా ఉమా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విజయవాడలో హత్యాయత్నం చేయించారని స్పష్టమైందని మాజీ మంత్రి, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాస్ చెప్పారు. ఈ సంఘటనపై టీడీపీ నాయకులు ఇష్టం వచ్చినట్లు సోషల్ మీడియా, ఎల్లో మీడియాలో దుష్ప్రచారం చేయడం చాలా బాధాకరమన్నారు. ఆయన శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. అనుచరులతో ముఖ్యమంత్రిపై దాడి చేయించిన బొండా ఉమా తప్పించుకోలేడని చెప్పారు. తప్పు చేశాడని తెలుసు కాబట్టే ఉమా వణికిపోతున్నాడని అన్నారు. కేసు నుంచి తప్పించుకునేందుకే చంద్రబాబు, ఉమా పోలీసు అధికారులను బెదిరిస్తున్నారని చెప్పారు. అధికారులను బెదిరించడంపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానని అన్నారు. బీసీలను దాడులకు ఉసిగొల్పి.. బీసీ కార్డ్ ప్లే చేస్తున్నారన్నారు. ఉమా సానుభూతి డ్రామాలకు పడే వారెవరూ లేరని స్పష్టం చేశారు. సీఎం జగన్‌పై దాడి పట్ల వైఎస్సార్‌సీపీ కార్యకర్తలంతా ఆగ్రహంతో ఉన్నారన్నారు. నూటికి నూరు పాళ్లు చంద్రబాబు ఆదేశాలతో బొండా ఉమానే దాడి చేయించాడని, దాడి చేసిన వారంతా టీడీపీ వారేనని చెప్పారు. కచ్చితంగా ముఖ్యమంత్రిని హతమార్చే ప్రయత్నమేనని తెలిపారు. ఉమానే ఈ దాడికి ప్రేరేపించినట్టు అన్ని ఆధారాలు దొరుకుతాయన్నారు. సీఎం జగన్ మీద దాడి చేసిన సతీష్‌ను పోలీసులు పట్టుకుంటే, ఆ వెంటనే దుర్గారావును తన ఇంటికి తీసుకెళ్లి బొండా ఉమా బతిమిలాడుకున్నాడన్న విషయం అందరికీ తెలిసిపోయిందని తెలిపారు. ఇటువంటి కాల్‌మనీ సెక్స్ రాకెట్‌గాళ్లు విజయవాడలో పనికి రారని 2019లో ప్రజలు నిర్ణయించారని చెప్పారు. 2024లో కూడా ఉమాను డిపాజిట్ లేకుండా ఓడిస్తారని చెప్పారు. తప్పు చేసిన వాడిని వదలొద్దని ఉమా గురించి ప్రజలు ముక్తకంఠంతో చెప్తున్నారన్నారు. ఉమా నామినేషన్‌కి ఆయన కుటుంబ సభ్యులు తప్ప ఒక్క కార్యకర్తా రాలేదని, అతనికి నియోజకవర్గంలో ఉన్న పేరు, డిపాజిట్లు పోయే పరిస్థితికిది అద్దం పడుతోందని చెప్పారు. బొండా బార్లలో కూర్చుని విలాసాలు చేయడం తప్ప ప్రజలకు చేసిందేముందని అన్నారు. కరోనా సమయంలో ఒక్క సారైనా ప్రజల్ని చూశాడా అని ప్రశ్నించారు. అసలు జనంలో కలిసే నైజం అతనికి లేదన్నారు. కనిపించిన భూమినల్లా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తాడని, చివరకు స్వాతంత్ర్య సమరయోధుల భూములనూ వదలడని అన్నారు. ఉమా కొడుకు బైక్ ర్యాలీలతో మనుషులను చంపించేస్తారన్నారు. కాల్‌మనీ సెక్స్ రాకెట్ ద్వారా మహిళల జీవితాలతో చెలగాటమాడిన టీడీపీ నేతలు శ్రీరామచంద్రులా అని ప్రశ్నించారు.

బొండా ఉమాపై ఈసీ చర్యలు తీసుకోవాలి

సంగతి చూస్తానంటూ నగర పోలీసు కమిషనర్‌ని, అధికారులను ఉమా బెదిరిస్తున్నారని, ఈ విషయాన్ని సుమోటోగా తీసుకుని చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘం అధికారులను కోరారు. సాక్ష్యాలను తారుమారు చేయడానికి అధికారులను ఉమా బెదిరిస్తున్నారన్నారు. అధికారులందరినీ పేర్లు పెట్టి బెదిరించడం రౌడీయిజం కాదా అని ప్రశ్నించారు. గుంపులో వేశాం కదా తెలియదులే అనుకున్నారని, పోలీసులు వారిలా నిశానీలు అనుకున్నారా అని నిలదీశారు. పోలీసులు సాక్ష్యాధారాలతో నిందితులను పట్టుకున్నారని, వాస్తవాలను బయట పెడుతున్నారని, అందుకే ఉమా వణికిపోతున్నాడని చెప్పారు. తప్పు చేసిన ఉమాకు శిక్ష తప్పదని అన్నారు. ఈ దాడి ఉమా చేయించింది కాబట్టే అతని వద్ద పూర్తి సమాచారం ఉందన్నారు. సీబీఐని ఈ రాష్ట్రంలోకి రాకుండా చేసిన విపక్ష నేతలు ఇప్పుడు ఈ కేసును సీబీఐకి అప్పగించాలని ఎలా అడుగుతారని నిలదీశారు. జూన్ 4 తర్వాత 'జగన్ అనే నేను' అనే ప్రభంజనం తప్ప మరేదీ కనిపించదని తెలిపారు. వైఎస్ జగన్ మరోసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేయగానే ఈ కేసుపై సమగ్ర విచారణ జరిపించి, దోషులను శిక్షిస్తామని చెప్పారు. ప్రతిపక్షాలవి ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప పస లేదని, వాటికి గెలిచే లక్షణాలుంటే ఇన్ని పొత్తులు, జిత్తులు, గమ్మత్తులు ఎందుకని అన్నారు.

కునుకు పడనీయని కుప్పం!

- ప్రభుత్వ సంక్షేమ పథకాలతో లబ్ధిపొందిన ప్రతి కుటుంబం
- సార్వత్రిక ఎన్నికల్లో కుప్పంలోనూ టీడీపీ ఓడిపోతుందంటూ సంకేతాలు
- ఎప్పుడూ లేనిది మూడు రోజులుగా కుప్పంలోనే చంద్రబాబు సతీమణి


చంద్రబాబు పుట్టినరోజు వేడుకల సందర్భంగా కేక్ కట్ చేస్తున్న నారా భువనేశ్వరి

కుప్పం(చిత్తూరు జిల్లా) : సీఎం జగన్ సంక్షేమ పాలన కుప్పంలోనూ నారా కుటుంబానికి వణుకు పుట్టిస్తోంది. సీఎం జగన్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో కుప్పం నియోజకవర్గంలో ప్రతి కుటుంబం లబ్ధి పొందింది. ఇదే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీని దెబ్బతీసే అవకాశాలున్నాయని పలు సర్వేలు చెబుతున్నాయి. 35 ఏళ్లుగా చంద్రబాబు కుప్పం ఎమ్మెల్యేగా ఉన్నా ఆయన సతీమణి భువనేశ్వరి ఎప్పుడూ నియోజకవర్గం వైపు కన్నెత్తి చూడలేదు. అయితే ఈ ఎన్నికల నేపథ్యంలో ఆమె మూడు రోజులుగా కుప్పంలోనే ఉండిపోవడం గమనార్హం. 1989లో మొట్టమొదటిసారి కుప్పం నుంచి చంద్రబాబు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అప్పటి నుంచి ఇటువైపు కన్నెత్తి చూడలేదు. 2019 నుంచి నేటి వరకు చంద్రబాబు సతీమణి మూడు సార్లు కుప్పంలో పర్యటించడం.. ఈ ఎన్నికలకు ఆమె నేరుగా వచ్చి చంద్రబాబు తరఫున నామినేషన్ వేయడంతో పాటు, పార్టీ కేడర్‌తో సమీక్షలు జరపడం వంటివి చేస్తున్నారు. టీడీపీకి కుప్పంలో పరిస్థితులు ఆశాజనకంగా లేకపోవడమే దీనికి కారణమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. గురువారం రాత్రి కుప్పం చేరుకున్న భువనేశ్వరి పీఈఎస్ అతిథి గృహంలో నియోజకవర్గ నాయకులతో సమావేశం నిర్వహించి పరిస్థితులపై సమీక్షించారు. శుక్రవారం చంద్రబాబు తరఫున నామినేషన్ వేశారు. శనివారం చంద్రబాబు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలతో విడివిడిగా సమావేశాలు నిర్వహించారు.

కోడ్ ఉల్లంఘించి చంద్రబాబు జన్మదిన వేడుకలు

చంద్రబాబు జన్మదిన వేడుకల నిర్వహణకు టీడీపీ హై డ్రామా నడిపింది. ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌లో బాబు జన్మదిన వేడుకలు నిర్వహించి అన్నదానం చేయాలని భావించారు. ఎన్నికల కోడ్ వల్ల జన్మదిన వేడుకలు, సంబరాలు నిషేధం. కాగా రెండు రోజుల క్రితం టీడీపీ పట్టణ నాయకుడు రవిచంద్రబాబు కుమార్తె నిశ్చితార్థం జరిగింది. ఈ సాకు చూపి అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం చేయాలని ప్లాన్ చేశారు. ఆ మేరకు బస్టాండ్‌లో పందిళ్లు వేయగా.. భువనేశ్వరి కేక్ కట్ చేయడంతో పాటు అన్నదానం చేశారు. అన్న క్యాంటీన్‌లో చంద్రబాబు ఫొటోలతో బ్యానర్లు వేసుకుని సంబరాలు జరుపుకున్నారు.

ఓటమి భయంతోనే టీడీపీ ఉన్మాదం

- వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ధ్వజం
- వెంకటరెడ్డి మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించిన సజ్జల, నేతలు


వెంకటరెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న సజ్జల

సాక్షి, అమరావతి: మంగళగిరిలో పోటీచేస్తున్న లోకేశ్ ఓడిపోతాడని స్పష్టంగా తేలిపోవడంతో ఓటర్లను, వైఎస్సార్‌సీపీ నాయకులు, సానుభూతిపరులను భయభ్రాంతులకు గురిచేయాలనే ఉద్దేశంతోనే టీడీపీ నేతలు దాడులకు తెగబడుతున్నారని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీకి ఘోర పరాజయం తప్పదనే భయంతోనే ఆపార్టీ నేతలు ఉన్మాదంతో వ్యవహరిస్తూ పదేపదే దాడులకు పాల్పడుతున్నారన్నారు. విజయవాడలో సీఎం జగన్‌పై హత్యాయత్నం ఘటనను మరిచిపోకముందే మంగళగిరిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేత వెంకటరెడ్డిని టీడీపీ గూండాలు బైక్‌తో ఢీకొట్టి దారుణంగా చంపేశారని చెప్పారు. ఇది అనుకోకుండా జరిగిందనడానికి వీల్లేదని.. దురుద్దేశంతోనే చంపేశారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటివాటికి చోటు ఉండకూడదని చెప్పారు. టీడీపీ నాయకుల దాడిలో కన్నుమూసిన మేకా వెంకటరెడ్డి మృతదేహానికి రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మురుగుడు హనుమంతరావు, రుహుల్లా, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి తదితరులతో కలిసి సజ్జల రామకృష్ణారెడ్డి నివాళులర్పించారు. తాడేపల్లిలోని వెంకటరెడ్డి ఇంటికి పార్టీ నాయకులతో కలిసి వెళ్లిన సజ్జల ఆయన కుటుంబసభ్యులను ఓదార్చారు. వెంకటరెడ్డిని తిరిగి తీసుకురాలేమని, పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సజ్జల మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే..

- మేం నిగ్రహంతో ఉండటమనేది చేతగానితనంగా అర్థం చేసుకోవద్దు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు కన్నెర్రచేస్తే టీడీపీ శ్రేణులు రోడ్లపై తిరగలేరు.
- రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ఘనవిజయం సాధించబోతోందనే భయంతో టీడీపీ దాడులకు తెగబడుతోంది. వెంకటరెడ్డిది హత్యే. ఐపీసీ 302 సెక్షన్ కింద కేసు నమోదు చేసి, నిందితులను కఠినంగా శిక్షించాలని పోలీసులను డిమాండ్ చేస్తున్నాం. ఇలాంటివాటికి ఎవరు పాల్పడాలన్నా భయపడేవిధంగా శిక్షించాలి.
- వెంకటరెడ్డి లాంటి మంచి నేతను కోల్పోయినందుకు విచారం వ్యక్తం చేస్తున్నాం. ఆయన కుటుంబానికి అండగా ఉంటాం. ఆయన పిల్లల భవిష్యత్తుకు భరోసా ఇచ్చాం.
- టీడీపీ వారే దాడులకు పాల్పడి తిరిగి వారే బాధితులం అన్నట్టు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు చేస్తున్నారు. నిజానికి వైఎస్సార్‌సీపీ శ్రేణులే బాధితులుగా ఉంటున్నారనేది ప్రజలు గమనిస్తున్నారన్నది టీడీపీ గుర్తుంచుకోవాలి.
- ఓడిపోతున్నామనే దాడులు, హత్యాకాండకు టీడీపీ తెగబడుతోంది. 2024 ఎన్నికలతో టీడీపీ దుకాణం బంద్ కానుంది.. అందుకే శవాలపై పేలాలు ఏరుకునేలా వ్యవహరిస్తోంది.
- సీఎంపై హత్యాయత్నానికి తెగబడి తిరిగి డ్రామా అంటూ టీడీపీ నేతలు హేళన చేస్తున్నారు. హాయిగా బతుకుతున్న మనుషులను శవాలుగా మారుస్తున్న టీడీపీ నేతలే ఈసీ, గవర్నర్‌లకు ఫిర్యాదు చేస్తుండటం హేయం.

ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు

వైఎస్సార్‌సీపీ తాడేపల్లి నాయకుడు మేకా వెంకటరెడ్డి హత్య కేవలం లోకేశ్ టీడీపీ కార్యకర్తలను రెచ్చగొట్టే వ్యవహారశైలి వల్లే జరిగిందని పేర్కొంటూ శనివారం వైఎస్సార్‌సీపీ ఎన్నికల కమిషన్‌కి ఫిర్యాదు చేసింది. శాసనమండలిలో ప్రభుత్వ విప్ అప్పిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో గెలవలేమని తెలిసే చంద్రబాబు, లోకేశ్ టీడీపీ కార్యకర్తలను రెచ్చగొట్టి భయోత్పాతం సృష్టించాలని చూస్తున్నారన్నారు. వారిపై చర్యలు తీసుకుని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

గ్లాసుతో దాడులకు దిగాలి..

వరదయ్యపాళెం/గూడూరు రూరల్ (తిరుపతి జిల్లా)/పొదలకూరు : సీఎం వైఎస్ జగన్‌పై ప్రజలంతా తిరుగుబాటు చేయాలని.. రాష్ట్ర భవిష్యత్తు కోసం యువత సైకిలెక్కి ముందుకు రావాలని.. అవసరమైతే గ్లాసు తీసుకుని దాడులకు దిగాలని చంద్రబాబు మరోసారి ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. అలాగే, అసెంబ్లీ, పార్లమెంట్ టీడీపీ అభ్యర్థులను పరిచయం చేస్తూ 'రెడ్లు చెడ్డవారు కాదా?'.. అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన సత్యవేడు, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పొదలకూరులో బహిరంగ సభల్లో ప్రసంగించారు. గూడూరులో మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. చంద్రబాబు మాట్లాడుతూ.. సీఎం జగన్‌పై జరిగిన దాడిని పోలీసులు ఏకంగా హత్యాయత్నం జరిగిందని కేసే కట్టేశారని తప్పుబట్టారు. తనపై కర్రలతో, రాళ్లతో, చెప్పులతో అడుగడుగునా దాడులు చేశారని ఆరోపించారు. సీఎంతోపాటు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిపై విమర్శలు గుప్పించారు. జగన్.. ఐదేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమ తెచ్చావా? ఒక్క కాలేజీ నిర్మించావా? ఒక్క కాలువ తవ్వావా? అంటూ ప్రశ్నించారు. సూపర్ సిక్స్‌ను అమలుచేసి మహిళలను శక్తివంతంగా మారుస్తామన్నారు. జగనన్న కాలనీల్లో ఇంకా మెరుగ్గా ఇళ్లు నిర్మించి లబ్ధిదారులకు అందజేస్తామని, కాలనీలను తొలగించమని చంద్రబాబు అన్నారు. వలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామని.. దయచేసి వలంటీర్లు రాజీనామా చేయవద్దని ఆయన కోరారు. సీఎం జగన్ అమలుచేస్తున్న పథకాలకు పేర్లు మార్చి వాటినే అమలుచేస్తానని చంద్రబాబు పొదలకూరులో తెలిపారు. ముఖాముఖి కార్యక్రమం సందర్భంగా టీడీపీ నేతలు ఐదుగురు మహిళలకు ముందుగా శిక్షణ ఇచ్చారు. అనంతరం, చంద్రబాబు వారి పేర్లను చదివి స్క్రిప్ట్ ప్రకారం మాట్లాడించారు. వీరంతా ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందినప్పటికీ ఎలాంటి లబ్ధిపొందలేదని వారితో చెప్పించారు.

మధ్యలోనే జనం తిరుగుముఖం..

చంద్రబాబు ఉపన్యాసాలు వినలేక గూడూరులో మహిళలు మధ్యలోనే తిరుగుముఖం పట్టారు. మ.2.30 గంటలకు సభను ప్రారంభించాల్సి ఉండగా జనాలు హాజరుకాకపోవడంతో సా.4.30 గంటలకు ప్రారంభించారు. సర్వేపల్లిలోనూ జనాల్లేక చంద్రబాబు అరగంటపాటు హెలీప్యాడ్ వద్దే ఉండిపోయారు. పొదలకూరులో ఇదే పరిస్థితి.

క్లుప్తంగా...

వర్ల రామయ్యపై చర్యలు తీసుకోండి

- ఎన్నికల కమిషన్ ఆదేశం

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై టీడీపీ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య చేసిన వ్యాఖ్యలపై సమగ్ర విచారణ చేసి నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా కలెక్టర్‌ను ఎన్నికల సంఘం ఆదేశించింది. గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో ఈ నెల 8వ తేదీన వర్ల రామయ్య విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తిపై ఈ విధంగా అభ్యంతరకరమైన పదాలను ఉపయోగించడం ఎన్నికల నియమావళికి విరుద్ధమని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన ఈసీ... ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డికి ఆదేశాలు జారీ చేసింది.

ఆ ఉద్యోగ సంఘాల నేతలపై చర్యలు తీసుకోండి

- సమావేశాలు పెట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడటం కోడ్ ఉల్లంఘనే..
- పలు జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర అదనపు సీఈవో ఆదేశం

సాక్షి, అమరావతి: సాధారణ ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న ఉద్యోగ సంఘాల నేతలపై వెంటనే చర్యలు తీసుకోవాలని పలు జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి పి.కోటేశ్వరరావు ఆదేశాలు జారీచేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.సూర్యనారాయణతోపాటు మరికొంతమంది ఉద్యోగ సంఘాల నేతలు జిల్లాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, ఇది ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుందని, వారిపై చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వ ఎంప్లాయీస్ ఫెడరేషన్ చైర్మన్ కె.వెంకట్రామిరెడ్డి శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనాకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆయా సంఘాల నేతలు మాట్లాడినట్లు పత్రికల్లో వచ్చిన వార్తల క్లిపింగ్స్‌ను కూడా అందించారు. ఈ నేపథ్యంలో కె.సూర్యనారాయణతోపాటు ఆయా సమావేశాల్లో పాల్గొన్న ఉద్యోగ సంఘాల నేతలపై వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా వైఎస్సార్, విజయనగరం, విశాఖపట్నం, గుంటూరు, ఎన్టీఆర్, అనంతపురం, ప్రకాశం జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర అదనపు సీఈవో మెమో జారీ చేశారు. వెంటనే చర్యలు తీసుకుని ఆ నివేదికను తమకు సమర్పించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.

జేఏసీ చైర్మన్‌కు షోకాజ్ నోటీసు జారీ

- ఒంగోలులో ఉద్యోగ, కార్మికసంఘాలతో సమావేశం
- నిబంధనల ఉల్లంఘన కింద స్పందించిన ఎన్నికల అధికారులు

ఒంగోలు అర్బన్: ఎన్నికల నిబంధనల ఉల్లంఘన కింద ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ కె.ఆర్.సూర్యనారాయణకు ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎన్నికల అధికారులు షోకాజ్ నోటీసు జారీచేశారు. రెండు రోజుల కిందట ఒంగోలులోని రంగాభవన్‌లో ఉద్యోగ, పెన్షనర్ల, కార్మిక, ఉపాధ్యాయులకు సంబంధించి పీఆర్‌సీ, జీపీఎస్, ఏపీపీఎస్, పెన్షనర్లకు సంబంధించి ప్రభుత్వ చర్యలపై చర్చించారు. పాలనపరమైన అంశాలపై మాట్లాడితే ఎన్నికల నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుందని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో సదరు సమావేశానికి సంబంధించిన వివరాలు వార్తాపత్రికల్లో ప్రచురితమవడంతో ఎన్నికల అధికారులు సూర్యనారాయణకు షోకాజ్ నోటీసు జారీచేశారు. అంతేగాకుండా సీ-విజిల్‌లో కూడా ఫిర్యాదు వచ్చినట్లు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తెలిపారు. దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని కార్పొరేషన్ పరిధిలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ బృందం తెలిపింది.


మార్గదర్శి, రామోజీపై కేసు కొట్టివేతను

ఆక్షేపించిన సుప్రీంకోర్టు

హైకోర్టు రిజర్వ్ బ్యాంక్ వాదనలు విని ఉండాల్సింది

ఆర్‌బీఐ, రెండు ప్రభుత్వాలు, డిపాజిట్‌దారుల వాదనలు వినాలి

ఉండవల్లి అరుణ్ కుమార్ కోర్టుకు సహకరించవచ్చు



సాక్షి, అమరావతి/సాక్షి, న్యూఢిల్లీ: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) చట్ట నిబంధనలకు విరుద్ధంగా ప్రజల నుంచి వేల కోట్ల రూపాయలు డిపాజిట్లుగా స్వీకరించినందుకు మార్గదర్శి ఫైనాన్షియర్స్, దాని యజమాని రామోజీరావుపై నమోదయిన కేసును కొట్టేస్తూ 2018లో హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ఆక్షేపించింది. ఆర్‌బీఐ చట్టానికి విరుద్ధంగా మార్గదర్శి డిపాజిట్లు స్వీకరించినందున, తీర్పునిచ్చే ముందు హైకోర్టు రిజర్వ్ బ్యాంక్ వాదనలను సమగ్రంగా విని ఉండాల్సిందని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. తద్వారా ఈ వ్యవహారంలో ముడిపడి ఉన్న సంక్లిష్టతలను అర్థం చేసుకునే అవకాశం ఉండేదని తెలిపింది. డిపాజిట్లను క్లెయిమ్ చేసేందుకు ఏ డిపాజిటర్ ముందుకు రానందున మార్గదర్శిపై కేసును కొట్టేస్తున్నట్లు హైకోర్టు తెలిపిందని, డిపాజిటర్లు ముందుకు రాకపోతే పబ్లిక్ నోటీసు జారీ చేసి క్లెయిమ్‌లను ఆహ్వానించి ఉండాల్సిందని స్పష్టం చేసింది. అప్పుడే క్లెయిమ్స్ విషయంలో నిజమైన పెట్టుబడిదారులంతా సంతృప్తి చెందారని, మార్గదర్శి ఎలాంటి దురుద్దేశంతో వ్యవహరించలేదని చెప్పేందుకు అవకాశం ఉండేదని సుప్రీం కోర్టు తెలిపింది. ఈ చర్యలు తీసుకోకుండా మార్గదర్శిపై నమోదైన కేసును కొట్టేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేస్తున్నట్లు తేల్చి చెప్పింది. తాజాగా విచారణ జరిపి డిపాజిట్ల స్వీకరణ వ్యవహారాన్ని తేల్చేందుకు ఈ కేసును తిరిగి తెలంగాణ హైకోర్టుకు నివేదిస్తున్నట్లు సుప్రీంకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

చట్ట ప్రకారం విచారణ జరిపి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు, ఆర్‌బీఐ, నిజమైన పెట్టుబడిదారుల వాదనలు వినాలని తెలంగాణ హైకోర్టుకు సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఈ వ్యవహారాన్ని ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం లేదా ఏదైనా సీనియర్ న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం ముందు ఉంచాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సూచించింది. ఈ వ్యవహారంలో కోర్టుకు సహకరించేందుకు ఉండవల్లి అరుణ్ కుమార్‌కు స్వేచ్ఛనిచ్చింది. తెలంగాణ హైకోర్టు నిజమైన పెట్టుబడిదారుల నుంచి క్లెయిమ్‌లు, అభ్యంతరాలను ఆహ్వానించవచ్చని, వచ్చిన క్లెయిమ్స్‌ని పరిశీలించేందుకు అవసరమైతే హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి లేదా సీనియర్ మాజీ న్యాయాధికారిని నియమిం చవచ్చని తెలిపింది. ఈ ప్రక్రియను నిర్దిష్ట కాలపరిమితి లోపు పూర్తి చేయాలని పేర్కొంది. ఆ తరువాత మార్గదర్శిపై క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను కొనసాగించడం అవసరమా? లేదా అన్న విషయాన్ని తేల్చాలని హైకోర్టును ఆదేశించింది. ఆరు నెలల్లోపు ఈ మొత్తం వ్యవహారాన్ని తేల్చాలని తెలిపింది. ఈ కేసుతో ముడిపడి ఉన్న వారందరూ హైకోర్టు, సుప్రీంకోర్టులో లేవనెత్తిన వాదనలన్నింటినీ తిరిగి హైకోర్టు ముందు వినిపించవచ్చని తెలిపింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పు వెలువరించింది.

ఆరు నెలల్లోపు తేల్చండి

హైకోర్టు విభజన చివరి రోజున తీర్పు

ఆర్‌బీఐ చట్ట నిబంధనలకు విరుద్ధంగా రూ.2,600 కోట్లకు పైనే డిపాజిట్ల రూపంలో ప్రజల నుంచి స్వీకరించినందుకు మార్గదర్శి ఫైనాన్షియర్స్, దాని యజమాని రామోజీరావులపై నమోదైన కేసును కొట్టేస్తూ 2018లో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తెల్లప్రోలు రజనీ తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. ఉమ్మడి హైకోర్టు విభజన చివరి రోజున అందరూ హడావుడిగా ఉన్న సమయంలో జస్టిస్ రజనీ ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ఉండవల్లి అరుణ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో పాటు మార్గదర్శి, రామోజీరావు సుప్రీంకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాలపై ఈ నెల 9న విచారణ జరిపిన జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం హైకోర్టు తీర్పును రద్దు చేస్తూ తిరిగి కేసును విచారించాలని తెలంగాణ హైకోర్టును ఆదేశించింది. ఈ తీర్పు కాపీని సుప్రీం కోర్టు తాజాగా అందుబాటులోకి తెచ్చింది.

మార్గదర్శి వ్యవహారంలో

ఏడాది చివరకు లాజికల్ ఎండింగ్

- విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి..
- మాజీ ఎంపీ ఉండవల్లి



సాక్షి, రాజమహేంద్రవరం : మార్గదర్శి వ్యవహారానికి సంబంధించి ఈ ఏడాది చివరికి లాజికల్ ఎండింగ్‌కి వస్తుందని తాను భావిస్తున్నట్లు మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో శనివారం మీడియాతో మాట్లాడారు. మార్గదర్శి కేసులో సమగ్ర విచారణ చేయాల్సిందిగా తెలంగాణ హైకోర్టును సుప్రీంకోర్టు ఆదేశించిందని, ఈ విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకొస్తాయన్నారు. ఈ కేసును మొదటి నుంచి అనుసరిస్తున్న తనను.. తాను చెప్పాలనుకున్నది తెలంగాణ కోర్టులో చెప్పి సహకరించాల్సిందిగా సుప్రీంకోర్టు ఆదేశించిందని, దీంతో తన వాదన మరింత బలంగా వినిపించే అవకాశం కలిగిందని తెలిపారు. 45 ఎస్ విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఏం చెప్పిందో మార్గదర్శి తెలుసుకోవాలని సూచించారు. డిపాజిటర్లకు 2007లో జరగాల్సిన చెల్లింపులు ఆలస్యంగా 2009లో చెల్లించారని, దీనికి సంబంధించి పూర్తి స్థాయిలో చెల్లించారో లేదో నిగ్గు తేలాలన్నారు. మార్గదర్శి ఫైనాన్సియర్స్‌కు సంబంధించి విచారణాధికారిగా కృష్ణంరాజు ఉన్న సమయంలో 300 బాక్సుల డాక్యుమెంట్లు రూపొందించారని, వాటిపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోందన్నారు. మార్గదర్శి ఫైనాన్సియర్స్ కేసును తొలి నుంచి అనుసరిస్తున్న నేపథ్యంలో హైకోర్టుకు సహాయ పడాల్సిందిగా సుప్రీం కోర్టు తనను ఆదేశించిందని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ పూర్తయ్యే వరకూ రాజకీయాలపై తాను ఎలాంటి ప్రకటనలూ చేయనని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 200కు పైగా సీట్లు వస్తేనే దేశంలో ప్రజాస్వామ్యం బతుకుతుందని ఉండవల్లి అన్నారు.

చంద్రబాబు, లోకేశ్‌పై చర్యలు తీసుకోండి

- సీఎం జగన్‌పై చంద్రబాబు అసత్యప్రచారం చేస్తున్నారు
- లోకేశ్ తన ప్రసంగాలతో హత్యా రాజకీయాలను ప్రేరేపిస్తున్నారు
- తాడేపల్లిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తను టీడీపీ నాయకులు కొట్టి చంపారు
- ఉద్యోగుల సంఘ నేత సూర్యనారాయణ రాజకీయ ప్రచారంలో పాల్గొన్నారు
- ఈసీకి వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు



ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్న మల్లాది విష్ణు, రావెల కిషోర్‌బాబు, ఎ. నారాయణమూర్తి, న్యాయవాది కొమ్మసాని శ్రీనివాసరెడ్డి

సాక్షి, అమరావతి: ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరించిన టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, ప్రధాన కార్యదర్శి లోకేశ్‌తోపాటు ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణలపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు చేసింది. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, పార్టీ నాయకులు రావెల కిషోర్‌బాబు, ఎ.నారాయణమూర్తి, న్యాయవాది కొమ్మసాని శ్రీనివాసరెడ్డిలు శనివారం ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులతోపాటు తగిన ఆధారాలను అందించారు. చంద్రబాబు ఈ నెల 19వ తేదీన రాయదుర్గం, ఆలూరు నియోజకవర్గాల్లో జరిగిన బహిరంగ సభల్లో సీఎం జగన్‌పై నిరాధారమైన అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదుచేశారు. నారా లోకేశ్ టీడీపీ కార్యకర్తలను రెచ్చగొట్టేవిధంగా ప్రసంగిస్తూ హత్యారాజకీయాలను ప్రేరేపిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. లోకేశ్ ప్రసంగాలతో రెచ్చిపోయిన టీడీపీ కార్యకర్తలు హింసకుపాల్పడి గుంటూరు జిల్లా తాడేపల్లిలో వెంకటరెడ్డి అనే వైఎస్సార్‌సీపీ కార్యకర్తపై దాడి చేసి చంపేశారని తెలిపారు. మరోవైపు ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ ప్రకాశం జిల్లాలో రాజకీయ ప్రచారంలో పాల్గొన్నారని, మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌ను అనుసరించి ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు.

‘ఫ్యామిలీ డాక్టర్’ ఓ అద్భుతం

ఏపీలో ఈ కార్యక్రమం ఎంతో విప్లవాత్మకమైంది

- దేశంలో గడప గడపకు వైద్యసేవలు అందిస్తున్న రాష్ట్రం అదే
- ప్రాథమిక దశలోనే రోగాలను గుర్తించి నయంచేసే అవకాశం
- దేశంలో ఇతర రాష్ట్రాలు కూడా ఏపీని ఆదర్శంగా తీసుకోవాలి
- ఆరోగ్య రంగంలో ఇలాంటి సమగ్ర సేవలు మరే రాష్ట్రంలోనూ లేవు
- ప్రజారోగ్య వ్యవస్థ బలంగా ఉండడం వల్లే కరోనాను ఎదుర్కొన్నారు
- పెద్ద జబ్బులొచ్చినా బేఫికర్.. ఆరోగ్యశ్రీతో ఆదుకుంటున్నారు
- ‘సాక్షి’ ప్రత్యేక ఇంటర్వ్యూలో భారత ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ రంగారెడ్డి





ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ‘ఫ్యామిలీ ఫిజీషియన్’ కార్యక్రమం ఎంతో అద్భుతం.. విప్లవాత్మకమైనదని భారత ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ బుర్రి రంగారెడ్డి ప్రశంసించారు. దేశంలోని ఇతర రాష్ట్రాలు కూడా ఈ కార్యక్రమాన్ని అమలుచేయాలని ఆయన ఆకాంక్షించారు. వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలు విడుదల చేశాయని.. కానీ, అవి మూస ధోరణిలో ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ప్రజారోగ్యాన్ని కాపాడుతామని, నిధులు వెచ్చిస్తామని అంటున్నారేగానీ.. వాటిని ఏ విధంగా వినియోగిస్తున్నారు, ప్రాధాన్యాలు ఏంటనేది కీలకమని ఆయన చెప్పారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందరికీ ఆదర్శమని రంగారెడ్డి ‘సాక్షి’కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో చెప్పారు.
– సాక్షి, హైదరాబాద్

సాక్షి : ఏపీలో వైద్య రంగం పట్ల అక్కడి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంది?

రంగారెడ్డి: ఏపీలో వైద్య రంగంపై మాట్లాడాలంటే, దేశంలోనూ, ప్రపంచంలోనూ ఆ రంగంలో జరుగుతున్న పరిణామాలను బేరీజు వేయాలి. అప్పుడే ఈ రాష్ట్రంలో చేపట్టే కార్యక్రమం గొప్పతనాన్ని చెప్పగలం. ప్రపంచంలోనే మన దేశ జీడీపీలో ఆరోగ్యానికి కేటాయింపుల్లో వెనుకబడ్డాం. ఉన్న నిధులను ఖర్చుచేయడంలో ప్రణాళిక లేదు. ప్రాధాన్యాలను గుర్తించడం లేదు. ఏదో మూసధోరణిలో ఆరోగ్యరంగానికి ఖర్చుచేస్తున్నారు. దీనివల్ల అనుకున్న ఫలితాలు రావు. ప్రైవేట్ వైద్యంపైనే దృష్టిపెట్టాలన్న ధోరణి అనేక రాష్ట్రాల్లో కనిపిస్తోంది. అంటే ప్రభుత్వాలు తమ బాధ్యత నుంచి తప్పుకుంటున్నాయి. రాబోయే కాలంలో ఇది జాతీయ విపత్తుకు దారితీసే ప్రమాదం ఉంది. ఇది దేశానికి ప్రమాదకరం.

సాక్షి : ఫ్యామిలీ ఫిజీషియన్ వల్ల రాబోయే రోజుల్లో ఏపీలో వైద్య రంగంలో ఎలాంటి మార్పులు వస్తాయి?

రంగారెడ్డి: డోర్ స్టెప్ డెలివరీ ఆఫ్ హెల్త్.. గడపగడపకూ వైద్యంవల్ల రాబోయే కాలంలో ఏపీకి మంచి జరుగబోతుంది. ఎక్కడైతే ఆరోగ్యం పరిఢవిల్లుతుందో అక్కడ మిగతా వనరులన్నీ సమకూరుతాయి. అక్కడి ప్రజలు సుభిక్షంగా ఉంటారు. ‘ఈసురోమని మనుషులుంటే దేశమేగతి బాగుపడునోయ్’ అని గురజాడ చెప్పారు. మంచి ఆరోగ్య పరిరక్షణ ఏపీలో ఉంది. దీన్ని మిగతా రాష్ట్రాలు కూడా అవలంబించాలని మేం ఎప్పటినుంచో చెబుతున్నాం. ఏపీ మోడల్ కావాలంటున్నాం.

సాక్షి : కరోనాను దేశంలో ఏ రాష్ట్రాలు బాగా ఎదుర్కోగలిగాయి?

రంగారెడ్డి: ఎక్కడైతే ప్రజారోగ్య వ్యవస్థ బలంగా ఉందో అక్కడ కరోనా విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. కేరళ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు కరోనాను ప్రణాళికాబద్ధంగా ఎదుర్కోగలిగాయి. మారుమూల ప్రాంతం నుంచి వ్యవస్థను పటిష్టంగా నిర్మించడంవల్ల ఆయా రాష్ట్రాల్లో ఇది సాధ్యమైంది. ప్రభుత్వాసుపత్రుల్లో పడకలు, మౌలిక సదుపాయాలున్న రాష్ట్రాలు, దేశాలు కరోనాను సమర్థవంతంగా ఎదుర్కోగలిగాయి. అందులో ఏపీ ఉంది.

సాక్షి : ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పిన దాని ప్రకారం ఆరోగ్యరంగంలో ఆంధ్రప్రదేశ్ ఎలా ముందుకెళ్లిందంటారు?

రంగారెడ్డి: ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పిన రెండు డిక్లరేషన్లకు అనుగుణంగా ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతోంది. ఆ రాష్ట్రంలో ఏడెనిమిది వేల మంది ఫ్యామిలీ ఫిజీషియన్లను నియమించారు. ఈ విధానం ఏంటంటే.. ఎక్కడైతే ప్రజలకు ఆరోగ్య సంరక్షణ అవసరమో వారి ఇళ్ల వద్దకే వెళ్లి వారికి వైద్యసేవలు అందించడం.. అలాగే, ప్రాథమిక దశలో వ్యాధిని గుర్తించడం .. దానికి సరైన చికిత్స చేయడం.. దీనికితోడు మొబైల్ హెల్త్ వ్యాన్స్‌ను కూడా అక్కడ ప్రవేశపెట్టారు. ప్రజారోగ్యంలో ఇదో విప్లవాత్మకమైన మార్పు.

సాక్షి : ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం వల్ల ఎలాంటి ఫలితాలు వచ్చాయి?

రంగారెడ్డి : ఈ విధానంతో వైద్యానికి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరంలేకుండా పోయింది. గతంలో ఇలాంటి వ్యవస్థ లేకపోవడంవల్ల చికిత్సను వాయిదా వేసేవారు. ఫ్యామిలీ ఫిజీషియన్ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థతో ఇప్పుడా పరిస్థితి లేకుండాపోయింది. ప్రాథమిక దశలోనే ఆ జబ్బును నయం చేసుకుంటున్నారు. ఉదా.. షుగర్ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి సరైన వైద్యం అందిస్తే దానిని నియంత్రించగలిగితే కిడ్నీ సహా ఇతరత్రా జబ్బులు రావు. అంటే.. షుగర్‌ను గుర్తించడం అనే చిన్న మార్పువల్ల పెద్ద ప్రమాదం నుంచి బయటపడొచ్చు. ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచినట్లవుతుంది. ప్రజల ఖర్చులను, ప్రభుత్వ డబ్బుఆదా చెయ్యొచ్చు. అందుకే ఫ్యామిలీ ఫిజీషియన్ అనేది పెద్ద విప్లవాత్మక మార్పు అంటాను. అంతేకాదు.. దీర్ఘకాలిక వ్యాధుల మీద పెట్టే ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. అలాగే, పోషకాహార లోపాన్ని నివారించడం, యుక్త వయస్సు పిల్లలకు సరైన ఆహారం ఇవ్వడం, వారికి జబ్బులు రాకుండా చూడవచ్చు. యుక్త వయస్సులో ఉన్న యువతులకు పరీక్షలు నిర్వహించి వారికి ఐరన్ మందులిస్తే వారి డెలివరీ, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంటుంది. ఇలాంటివి పసిగట్టి ఆరోగ్యాన్ని మెరుగుపరిస్తే 40–50 ఏళ్ల వరకు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వొచ్చు.

సాక్షి : ఫ్యామిలీ ఫిజీషియన్ సరే.. పెద్ద జబ్బులొస్తే?

రంగారెడ్డి: నివారణ.. అంటే రోగమే రాకుండా చూడడం. ఆ దశలో న్యూట్రిషన్, వ్యాక్సినేషన్, పరిసరాల పరిశుభ్రత, నీటి శుభ్రత గురించి పెద్దఎత్తున కార్యాచరణ చేపడుతున్నారు. రెండోది.. సరైన సమయంలో వ్యాధిని నిర్ధారించడం జరుగుతోంది. గతంలో రోగులు ఆర్‌ఎంపీ వద్దకు వెళ్లేవారు. ఏవో మందులు వాడేవారు. దీనివల్ల జబ్బు ముదిరిపోయేది. ఇప్పుడు అలాంటి అవసరంలేదు. అందుబాటులోనే డాక్టర్ ఉంటున్నారు. ఒకవేళ ఏదైనా పెద్ద జబ్బువస్తే, దానికి ఏపీ ప్రభుత్వం ఆరోగ్యశ్రీని పకడ్బందీగా అమలుచేస్తోంది. ప్రైవేట్‌లోనూ ఈ అవకాశం కల్పించింది. ఆరోగ్యశ్రీలో ఇప్పుడు నాణ్యమైన ఎక్కువ చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి. ఎంత పెద్ద వ్యాధి వచ్చినా వైద్యం చేయిస్తున్నారు.

టీడీపీ ‘మార్ఫింగ్ ప్రచారం’పై ఈసీ సీరియస్

నోటీసులు జారీ

సాక్షి, అమరావతి: సీఎం జగన్‌పై విజయవాడలో జరిగిన హత్యాయత్నం ఒక డ్రామా, నటన అంటూ అవహేళన చేస్తూ మార్ఫింగ్ ఫొటోలతో టీడీపీ సాగించిన దుష్ప్రచారంపై ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ దుష్ప్రచారంపై వెంటనే వివరణ ఇవ్వాలని టీడీపీకి నోటీసులు జారీ చేసింది. సీఎం వైఎస్ జగన్‌పై హత్యాయత్నం గురించి టీడీపీ తన అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లోను, ఎక్స్(ట్విట్టర్)లోను అబద్ధాలు, అసత్యాలను దురుద్దేశపూరితంగా విషప్రచారానికి పాల్పడుతున్న విషయాన్ని ఈనెల 14న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తగిన ఆధారాలతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన ఎన్నికల కమిషన్ టీడీపీ సోషల్ మీడియా వేదికగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లు ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని స్పష్టంచేసింది. ఈ ఫిర్యాదుపై 48 గంటల్లోగా టీడీపీ సమాధానం ఇవ్వాలంటూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా నోటీసులు జారీచేశారు. నిర్దేశిత సమయంలోగా సమాధానం రాకపోతే తదుపరి చర్యల కోసం కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదిక పంపుతామని తెలిపారు.

ఈ చిన్న లాజిక్ ఎలా మిస్సయ్యావు రామోజీ!

- ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలపై హేతుబద్ధత లేని రాతలు
- వీరికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసింది జగన్ హయాంలోనే
- పీఆర్‌సీ సిఫార్సుల మేరకు వేతనాల పెంపు
- జీతాలు పెరగడం వల్లే పథకాలకు దూరం
- బాబు హయాంలో ఏజెన్సీలు లంచాలు తీసుకుని ఉద్యోగాల భర్తీ

సాక్షి, అమరావతి: చంద్రబాబుకు గులాంగిరీ చేస్తూ ఉన్న మతిని కూడా రామోజీ పోగొట్టుకున్నట్టున్నారు. బాబు పాలనలో అన్ని విధాలా నష్టపోయిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచి వారికి భరోసా కల్పించిన జగన్ మోహన్ రెడ్డిపై అసత్యాలే కాకుండా హేతుబద్ధత లేని రాతలు రాసి అభాసుపాలవుతున్నారు. ఉద్యోగమే సోర్స్.. పథకాలు అవుట్ శీర్షికతో అచ్చేసిన ఈ కథనంలో... అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జగన్ సర్కారు జీతాలు పెంచిందని ఒప్పుకుంటూనే, వారికి సంక్షేమ పథకాలు అందకుండా చేశారని విరుద్ధ వ్యాఖ్యలు చేసింది. గ్రామాల్లో నెలకు 10 వేలు, పట్టణాల్లో 12 వేల రూపాయల ఆదాయం గల వారు మాత్రమే సంక్షేమ పథకాలకు అర్హులు. వీటికి మించి వేతనాలు పెంచడంతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సంక్షేమ పథకాలకు అర్హులు కావడం లేదు. ఇంత చిన్న లాజిక్‌ను రామోజీ ఎలా మిస్సయ్యారో.



బాబు కాలం నాటి కష్టాలకు చెక్

రెగ్యులర్ ఉద్యోగాలు భర్తీ చేయకుండా చేతులెత్తేసిన చంద్రబాబు ఔట్ సోర్సింగ్ విధానం కోసం 2003లో జీఓ తెచ్చారు. మూడేళ్ల తరువాత వారిని తొలగించాలంటూ ఆ జీఓలో స్పష్టం చేశారు. ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా భర్తీ చేపట్టడంతో లంచాలు, సిఫార్సులు ఎక్కువయ్యాయి. అరకొర వేతనాల్లో ఏజెన్సీలు కొంత మేర కోత పెట్టేవి. ఈఎస్ఐ, పీఎఫ్‌లు ఉండేవి కావు. ఐదారు నెలలకోసారి గానీ వేతనాలు వచ్చేవి కావు. వీటన్నింటినీ ఈనాడు రామోజీ కప్పెట్టేసి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయకుండా నాలుక మడతేశారంటూ మతిలేని రాతలు రాసేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేస్తామని 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట మేరకు సీఎం జగన్‌మోహన్ రెడ్డి వారి కోసం ప్రత్యేకంగా ఏపీ కార్పొరేషన్ ఫర్ ఔట్ సోర్సెస్ సర్వీసెస్ (ఆప్కోస్) ఏర్పాటు చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యగులను ఆ కార్పొరేషన్ కిందకు తీసుకువచ్చారు. పీఆర్‌సీ సిఫార్సుల మేరకు వేతనాలు పెంచారు. పెంచిన వేతనాలు ప్రతీ నెలా సకాలంలో చెల్లిస్తున్నారు. దళారీల నుంచి వారికి విముక్తి కల్పించి పారదర్శకంగా నియామకాలు జరిపించారు. ఈఎస్ఐ, పీఎఫ్ సదుపాయాలను కల్పించారు. ఔట్ సోర్సింగ్, ఇతర విధానాల ద్వారా భారీ ఎత్తున ఉద్యోగాలు భర్తీ చేశారు. ఇప్పుడు ఆ ఉద్యోగుల సంఖ్య 3.77 లక్షలకు చేరింది. 2018–19లో 44.85 లక్షల ఈపీఎఫ్ ఖాతాలుంటే 2022–23 నాటికి ఈ సంఖ్య 60.73 లక్షలకు పెరిగింది. ప్రత్యేక ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా అదనంగా ఐదు ప్రత్యేక సాధారణ సెలవులను రెగ్యులర్ మహిళా ఉద్యోగులతో సమానంగా ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టులో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకూ జీవో నెంబర్ 39 ద్వారా వర్తింపజేశారు.

జూన్ 2019 నుంచి వివిధ శాఖల్లో ఔట్ సోర్సింగ్, ఇతర ఉద్యోగాల భర్తీ ఇలా

శాఖ పేరు	ఔట్ సోర్సింగ్-ఇతర		
వ్యవసాయ-సహకార	40	ఐటీ, ఎలక్ట్రానిక్స్	2
పశు సంవర్ధక, మత్స్య	26	కార్మిక	22
బీసీ సంక్షేమ	369	మున్సిపల్, పట్టణాభివృద్ధి	21
వినియోగదారులు-పౌరసరఫరాలు	119	స్కిల్ డెవలప్‌మెంట్	374
ఆర్థిక	7	సాంఘిక సంక్షేమ	152
జీఏడీ (ఏపీపీఎస్సీ)	22	ఏపీఎస్ఆర్టీసీ	7,001
గ్రామ, వార్డు వలంటీర్లు	2,60,867	గిరిజన సంక్షేమం	525
వైద్య ఆరోగ్య	4,678	మహిళా శిశు సంక్షేమం	3403
ఉన్నత విద్య	533	యువజన సర్వీసులు, పర్యాటక	70
పరిశ్రమలు-వాణిజ్యం	46	ఆప్కోస్	95,212
		మొత్తం	3,73,161



అబద్ధముల నాలకించు రాజునకు
ఉద్యోగస్థులందరు దుష్టులుగా నుందురు.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు
చైత్ర మాసం, **తిథి:** శు.త్రయోదశి రా.12.53 వరకు, తదుపరి చతుర్దశి, **నక్షత్రం:** ఉత్తర సా.5.08 వరకు, తదుపరి హస్త,
వర్జ్యం: రా.2.26 నుండి 4.10 వరకు,
దుర్ముహూర్తం: సా.4.37 నుండి 5.25 వరకు, **అమృతఘడియలు:** ఉ.9.03 నుండి 10.23 వరకు.

సూర్యోదయం : 5.44
సూర్యాస్తమయం : 6.32
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

మల్లికార్జున్ ఖర్గే (కాంగ్రెస్ అధ్యక్షుడు)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

ఢిల్లీలో నేను నిద్ర లేచేటప్పటికే దేశంలో పోలింగ్ మొదలైపోయింది! కర్ణాటక ఎటూ మొదటి విడత పోలింగ్‌లో లేదు కనుక ఉదయాన్నే నేను కర్ణాటక వెళ్లి ఓటేసి వచ్చేది కూడా ఏమీ లేదు.

సరిగ్గా ఉదయం 7 గంటలకు 18 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో తొలి విడతగా భళ్లున తెల్లారింది అన్నంతగా టీవీలు హడావిడి చేస్తున్నాయి.

నిజానికి మొదలైంది తొలి విడత పోలింగ్ కాదు... తొలి విడత పోరాటం! రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు మొదలైన భారత ప్రజా పోరాటం! ఏడు విడతలుగా జూన్ 1 వరకు సాగే ఈ పోరాటంలో ఓటర్లు తమకు ఎవరు కావాలన్నది పక్కన పెట్టి, తమకు ఎవరు వద్దో నొక్కి చెప్పబోతున్నారు. జూన్ 4న దేశానికి స్వేచ్ఛను ఇవ్వబోతున్నారు. విముక్తిని కల్పించబోతున్నారు!

ఎందుకో తెలీదు – ఓటేయబోతున్న పోరాట యోధులకు ఏదైనా సందేశం ఇస్తే బాగుంటుందని నాకు అనిపించింది.



సందేశాన్ని ఎలా ఇవ్వాలా అని కొన్ని క్షణాలు ఆలోచించాను.

నేరుగా "ఓట్ ఫర్..." అనేయటానికి లేదు. సందేశం ప్రచారంలా ఉంటే ఎన్నికల కమిషన్ పట్టేస్తుంది. అదే... ప్రవచనంలా ఉంటే? మోదీజీ కూడా పట్టనట్లు ఉండిపోతారు. మోదీజీనే పట్టనట్లు ఉండిపోతే.. ఎన్నికల కమిషన్ కొండను తవ్వినా ఆ ఇంత ఎలుకను కూడా పట్టలేదు.

మంచం మీద నుంచి లేవకుండానే మరికొన్ని క్షణాలు ఆలోచించాను.

దేశానికి ఇప్పడేం కావాలి? పదేళ్లుగా లేనిది ఏదైనా కావాలి. యువతకు ఉద్యోగాల్లేవు. మహిళల చేతుల్లో డబ్బుల్లేవు. రైతులకు గిట్టుబాటు ధరల్లేవు. శ్రామికులకు కష్టఫలితం లేదు. మైనారిటీలకు రక్షణ లేదు. ఇవన్నీ కావాలి.

ఇంకొన్ని క్షణాలు ఆలోచించాను. దేశానికి ఇప్పడేం అవసరం లేదు? సి.ఎ.ఎ.ల ఏలివేతలు అవసరం లేదు. శ్రీ సెవంటీల తీసివేతలు అవసరం లేదు. ఆలూమగల ట్రిపుల్ తలాక్ తగవులు, ఆలయ నిర్మాణాల అడ్జర్న్‌మెంట్‌లు అవసరం లేదు. చైనాతో చొక్కా చొక్కా పట్టుకోవటం అవసరం లేదు. మాంసాహారంపై మాటా మాటా అనుకోవటం కూడా అవసరం లేదు. ఇవన్నీ పోవాలి.

ఎలా... ఎన్నికల నియమావళిలోకి రాకుండా... ఒక్కమాటతో 'ఇవన్నీ కావాలి', 'ఇవన్నీ పోవాలి' అని ఓటర్లందరినీ మోటివేట్ చెయ్యటం?!

ట్విట్టర్‌లోకి వెళ్లి, "అడుగడుగున న్యాయం పడి లేస్తూ ఉన్నప్పుడు అన్యాయాన్ని ఓడించటమే మీ ధర్మం. న్యాయాన్ని గెలిపించటమే మీ కర్తవ్యం. ఓటే మీ అస్త్రం, శస్త్రం... ఆయుధం" అని పోస్ట్ పెట్టాను.

"భలే పెట్టారండీ ఖర్గేజీ... ఎలక్షన్ కమిషన్‌కి ఒక్క ముక్క అర్థం కాకుండా.." అని నవ్వుతూ కంగ్రాట్స్ చెప్పారు సోనియాజీ.

"థ్యాంక్యూ మేడమ్ జీ..." అన్నాను.

తొలి విడత పోటీలో ఉన్న ప్రముఖుల్ని టీవీలో చూపిస్తున్నారు. కిరణ్ రిజుజు, జితిన్ రామ్ మాంఝీ, నితిన్ గడ్కరీ, దయానిధి మారన్, ఎ. రాజా, కార్తీ చిదంబరం, కనిమొళి, ఇమ్రాన్ మసూద్, జితిన్ ప్రసాద్... లిస్ట్ సాగుతోంది. తొలి విడతలోనే మిగతా అన్ని విడతల కన్నా ఎక్కువగా 102 నియోజక వర్గాలకు పోలింగ్ జరుగుతోందని కూడా చెబుతున్నారు.

ఫోన్‌లో క్యాలిక్యులేటర్ ఓపెన్ చేశాను. మోదీజీ 400 సీట్లకు పైగా గెలుస్తాం అని అంటున్నారు. 543 కి 400 అయితే 102కి ఎంత అని ఊరికే లెక్కేశాను.

ఆ తర్వాత ఇంకో లెక్క వేశాను. 543కి 150 అయితే 102కి ఎంత అని. ఈ లెక్క మాత్రం ఊరికే వేసింది కాదు. సీరియస్‌గా వేసింది. బీజేపీకి అంతకన్న ఒక్కటి ఎక్కువొచ్చినా, ఒక్కటి తక్కువొచ్చినా నా లెక్క తప్పినట్లేం అవదు.

నా పేరు.... నారా మోదీ!



జనతంత్రం

వర్ధెల్లి మురళి



బ్రాండ్ బాబు పేరుతో ఏపీలో ఓట్లడిగే వెసులుబాటు లేదు. ఈ సంగతి చంద్రబాబుకు చాలాకాలం కిందటే అర్థమైంది. నాణ్యమైన మద్యం బ్రాండ్ల గురించి మాట్లాడుతున్నారే తప్ప తన బ్రాండ్ నాణ్యత గురించి ఆయన గొప్పగా చెప్పుకోలేకపోతున్నారు. తన ఐదేళ్ల పాలనలో మంచి జరిగితేనే తనకు మద్దతునీయండని ఒక్క పక్క ముఖ్యమంత్రి ప్రజాతీర్పును కోరుతున్నారు. ఆ ప్రయోగం బాబు చేస్తే దుస్సాహసం అవుతుంది. వేగంగా వస్తున్న వందేభారత్ రైలుకు ఎదురుగా పరుగెత్తాలనే ఆలోచన ఆయనెందుకు చేస్తారు? ఒక ఎజెండా లేని తాను జగన్‌మోహన్ రెడ్డితో ముఖాముఖి తలపడటం కూడా అటువంటి ఆలోచనేనని చంద్రబాబుకు తెలుసు.

ఆయన తనకు అలవాటైన దారిలోనే ప్రయాణం చేస్తున్నారు. నానా తంటాలుపడి తన నట్టింట్లో ఎన్డీఏ కూటమిని కూర్చోబెట్టుకోగలిగారు. అదే సమయంలో ఇంటి చావిట్లోకి 'ఇండియా' కూటమి పేరంటాలనూ పిలుచుకున్నారు. ఇటువంటి అవకాశవాద వ్యూహాలు ఎన్ని పన్నినా గెలుపు దక్కడం సులభం కాదని ఆయన ఆరో ఇంద్రియం గిల్లి చెబుతున్నది. దాంతో ఆయన తన 'షాడో బాక్సింగ్' అనే ఇంద్రజాల యుద్ధ తంత్రాన్ని కనిష్ఠ స్థాయికి దిగజార్చారు. పాత్రికేయ వృత్తిని బద్మాష్ గిరీ ట్రెండ్‌గా దిగజార్చిన యెల్లో మీడియా వారు ఈ తతంగంలో భాగంగా రోజూ కొన్ని కృత్రిమ నీడల్ని జగన్ సర్కార్ చుట్టూ ప్రయోగిస్తున్నారు. ఈ నీడలది రక్తబీజుడి అంశ. ఆ రాక్షసుడిని చంపేస్తే రాలే ఒక్కో రక్తపు బొట్టులోంచి ఒక్కో రక్తబీజుడు పుట్టుకొస్తాడు. ఈ కృత్రిమ నీడలు కూడా అంతే!

విక్రమార్కుని సింహాసనం మెట్ల మీద ఉండే సాలభంజికలకు మల్లేనే కదిలే యెల్లో నీడలు కూడా కమ్మటి కథలు చెబుతాయి. 'బేతాళ కథల' వంటివే ఇవి కూడా! అంతూ పొంతూ ఉండదు. ఈ నీడలకు తోడుగా మరికొన్ని పాత్రలను తన షాడోలుగా మార్చుకొని బాబు ప్రయోగిస్తున్నారు. శివుడు తన జటాజూటం నుంచి వీరభద్రుడిని ప్రయోగించడమే ఇన్‌స్పిరేషన్. ఈయన తన ప్యాకేజీ పేటిక లోంచి ఒక్కో షాడోను లాగి జనంలోకి ప్రయోగిస్తున్నారు. యెల్లో మీడియా ఉత్పత్తి చేసే బేతాళ కథలే ఈ షాడోల ప్రసంగ పాఠాలు. పవన్ కల్యాణ్ దగ్గర్నుంచీ ప్రశాంత్ కిశోర్ దాకా ఈ బాపతు వాళ్లు చాలామందే ఉన్నారు. షర్మిల సిస్టర్స్ కూడా ఆ తాను ముక్కలే! 'సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ' పేరుతో ఊరేగుతున్న వృద్ధనారీ పతివ్రతలంతా ఈ కోవలోనివారే!

కాలం కలిసిరాకపోతే తాడే పామై కాటేస్తుందట. చంద్రబాబు పరిస్థితి కూడా ఆ విధంగానే ఉన్నది. ఆయన షాడోల ద్వారా చెప్పిస్తున్న కథలకు ఆయన క్యాంపు నుంచే కౌంటర్‌లు పడుతున్నాయి. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య దుర్ఘటన బాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే జరిగింది. ఆయన ఆధ్వర్యంలోని పోలీసులే దర్యాప్తు జరిపారు. అప్పుడు బాబుకు కనిపించని రాజకీయ కోణం తన అవసరాలకు అనుగుణంగా ఆ తర్వాత కాలంలో కనిపించింది. హత్యను వైఎస్ అవినాశ్ రెడ్డి మెడకు చుట్టి, వైసీపీని ఆత్మరక్షణ వైపు నెట్టాలని ఆయన పన్నాగం. దీని కోసం ఓ కథను వండించారు. స్థానిక సంస్థల నుంచి శాసన మండలికి జరిగిన ఎన్నికల్లో వివేకాను పార్టీ తరఫున ముఖ్యమంత్రి నిలబెట్టారు. మెజారిటీ సభ్యుల మద్దతు ఉన్నప్పటికీ ఆయన ఓడిపోయారు. ఇందుకు అవినాశ్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి వగైరాలే కారణమని, అందువల్లనే కోపం పెంచుకున్న వివేకా ఎంపీ టిక్కెట్‌ను అవినాశ్‌కు ఇవ్వొద్దని చెబుతున్నారనీ, ఆ కారణంగా వివేకాను అడ్డు తొలగించుకునేందుకు అవినాశ్ తదితరులు హత్యకు ప్లాన్ చేశారనేది టీడీపీ అల్లిన కథ.

'ఔను అది మా కథే. వివేకాను ఓడించింది మేమే'నని ఇన్నాళ్లకు సాక్షాత్తు 'హార్స్ మౌత్' సకిలించింది. అప్పటి తెలుగుదేశం నాయకుడు, నేడు బీజేపీలో బాబు అంతేవాసిగా ఉన్న సీఎం రమేశ్ ఈ సంగతి కుండబద్దలు కొట్టారు. జర్నలిస్టు సాయికి ఇచ్చిన ఇంటర్వ్యూలో రమేశ్ దీనిపై స్పష్టత ఇచ్చారు. కడప జిల్లాలో వైఎస్ కుటుంబ సభ్యులొకరిని ఓడించడం ఇంతకు ముందెన్నడూ సాధ్యం కాలేదనీ, తన వల్లే ఆ ఘనత సాధ్యమైందనీ రమేశ్ గొప్పగా చెప్పుకున్నారు. అవినాశ్‌పై అల్లిన కుట్రకథకు దాని తల్లి వేరే బూటకమని స్పష్టమైపోయింది. దాని ఆధారంగా అల్లిన మిగతా కథ గురించి చెప్పేదేముంటుంది?

విక్రమార్కుని సింహాసనం మెట్ల మీద ఉండే సాలభంజికలకు మల్లేనే కదిలే యెల్లో నీడలు కూడా కమ్మటి కథలు చెబుతాయి. 'బేతాళ కథల' వంటివే ఇవి కూడా! అంతూ పొంతూ ఉండదు. ఈ నీడలకు తోడుగా మరికొన్ని పాత్రలను తన షాడోలుగా మార్చుకొని బాబు ప్రయోగిస్తున్నారు. శివుడు తన జటాజూటం నుంచి వీరభద్రుడిని ప్రయోగించడమే ఇన్‌స్పిరేషన్. ఈయన తన ప్యాకేజీ పేటికలోంచి ఒక్కో షాడోను లాగి జనంలోకి ప్రయోగిస్తున్నారు. యెల్లో మీడియా ఉత్పత్తి చేసే బేతాళ కథలే ఈ షాడోల ప్రసంగ పాఠాలు. పవన్ కల్యాణ్ దగ్గర్నుంచీ ప్రశాంత్ కిశోర్ దాకా ఈ బాపతు వాళ్లు చాలామందే ఉన్నారు. షర్మిల సిస్టర్స్ కూడా ఆ తాను ముక్కలే! 'సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ' పేరుతో ఊరేగుతున్న వృద్ధనారీ పతివ్రతలంతా ఈ కోవలోనివారే!

కాలం కలిసిరాకపోతే తాడే పామై కాటేస్తుందట. చంద్రబాబు పరిస్థితి కూడా ఆ విధంగానే ఉన్నది. ఆయన షాడోల ద్వారా చెప్పిస్తున్న కథలకు ఆయన క్యాంపు నుంచే కౌంటర్‌లు పడుతున్నాయి. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య దుర్ఘటన బాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే జరిగింది. ఆయన ఆధ్వర్యంలోని పోలీసులే దర్యాప్తు జరిపారు. అప్పుడు బాబుకు కనిపించని రాజకీయ కోణం తన అవసరాలకు అనుగుణంగా ఆ తర్వాత కాలంలో కనిపించింది. హత్యను వైఎస్ అవినాశ్ రెడ్డి మెడకు చుట్టి, వైసీపీని ఆత్మరక్షణ వైపు నెట్టాలని ఆయన పన్నాగం. దీని కోసం ఓ కథను వండించారు.

వివేకా హత్యను అవినాశ్ మెడకు చుట్టి ఎన్నికలయ్యేంత వరకు ప్రచారంలో పెట్టడమే సునీతా సిస్టర్స్‌కు చంద్రబాబు ఇచ్చిన కార్యక్రమం. రాష్ట్రవ్యాప్తంగా షర్మిల, కడప జిల్లాతో పాటు వీలైన ఇతర చోట్ల సునీత రోజూ ఈ విషయంపై మాట్లాడుతూ జగన్ సర్కార్‌ను అప్రతిష్ఠపాలు చేయాలి. ఇదీ వారికి చంద్రబాబు అప్పగించిన బాధ్యత. బాధ్యతను స్వీకరించడానికి వారివారి కారణాలు వారికి ఉన్నాయి. ఇదిలా వుండగా న్యాయస్థానంలో విచారణలో ఉన్న అంశంపై పబ్లిగ్గా ఎవరూ మాట్లాడకూడదని కడప కోర్టు మొన్న గట్టిగా హెచ్చరించింది. ఇదేమీ కొత్తకాదు. న్యాయస్థానం ముందున్న అంశంపై కామెంట్స్ చేయడం కోర్టు ధిక్కరణ కిందకే వస్తుంది. ఇది అందరికీ తెలిసిన విషయం.

తన స్క్రిప్టే హత్యకేసు అయినప్పుడు దానిపై మాట్లాడకుండా ఎలా వుండాలని ఇప్పటికే సునీత బయటపడిపోయింది. పై కోర్టుకు అప్పీలుకు వెళ్తానని చెప్పింది. వెళ్లొచ్చు! తప్పేముంది? కాకపోతే వైఎస్ జగన్ సర్కార్‌ను ఇరుకున పెట్టడమే తమ అసలు లక్ష్యం తప్ప ఇంకో రాచకార్యమేదీ తమకు లేదని ఈ చర్య ద్వారా నిరూపించుకుంటారు.

ఇదే తరుణంలో జాతరకత్తు మిడతంబొట్లుగా లోకానికి పరిచయమైన ప్రశాంత్ కిశోర్ (పీకే) బండారాన్ని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బట్టబయలుచేసి బయటపెట్టారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంత వరకు కొంతకాలంగా పీకే వ్యవహారం పలువురికి ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. సీఎం రమేశ్ సమకూర్చే ప్రత్యేక విమానంలో విజయవాడకు వెళ్లడం, కరకట్ట ప్యాలెస్‌లో చంద్రబాబుతో మూడు నాలుగు గంటల మంతనాలు, ఆ పిదప మీడియాతో మాట్లాడటం, ఈ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోతుందని చెప్పడం పీకేకు రివాజుగా మారింది. పైగా తాను చంద్రబాబుకు వ్యూహకర్తగా పనిచేయడం లేదనీ, తన అనుభవంతో ఫలితాలను ఊహిస్తున్నాననీ చెప్పుకొస్తున్నారు.

'టీవీ9 – బంగ్లా'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మమతా బెనర్జీ ఈ విషయంపై పూర్తి స్పష్టత ఇచ్చేశారు. ప్రశాంత్ కిశోర్ తమకు ఈ ఎన్నికల్లో పనిచేయడం లేదనీ, ఆంధ్రలో చంద్రబాబు కోసం పనిచేస్తున్నారనీ స్పష్టం చేశారు. ఈ విషయంపై తనకు పూర్తి అవగాహన ఉన్నదని కూడా ఆమె చెప్పారు. చంద్రబాబుకు ఆమె వ్యతిరేకేమీ కాదు. గత ఎన్నికల్లో చంద్రబాబుకు ఒకటి రెండు సభల్లో ప్రచారం కూడా చేసిపెట్టారు. మమతా బెనర్జీ ఇంటర్వ్యూ ద్వారా వెల్లడైన విషయమేమిటంటే చంద్రబాబు తరఫున సీనియర్ సలహాదారుగా పీకే పని చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీకి వ్యూహకర్తగా పనిచేస్తున్న రాబిన్ శర్మ ఒక దశలో చేతులెత్తేశారు. 'మీ పార్టీ గెలవడం సాధ్యం కాద'ని పార్టీ నేతల ముందే కుండబద్దలు కొట్టారని వినికిడి. ఈ దశలో రాబిన్ శర్మను బుజ్జగించడం కోసం పీకేను చంద్రబాబు ప్రవేశపెట్టారు. రాబిన్ శర్మను గైడ్ చేయడంతో పాటు టీడీపీ గెలుస్తుందనే చిలక జోస్యాలు కూడా పది రోజులకోసారి పీకే చెప్పాలని ఒప్పందం కుదిరింది.

ఇటువంటి ఒప్పందమే 'ఆంధ్రా ఆక్టోపస్'గా ప్రకటించుకున్న లగడపాటి రాజగోపాల్‌తో గత ఎన్నికల్లో చంద్రబాబు కుదుర్చుకున్నారు. ప్రచండంగా ఉన్న ప్రభుత్వ వ్యతిరేకతను దాచిపెట్టి చంద్రబాబు గెలవబోతున్నాడని జోస్యం చెప్పారు. ఫలితాల తర్వాత రాజగోపాల్ పరువు పంచనామా అయిపోయింది. నాడు రాజగోపాల్‌కు పట్టిన దుర్గతే ఈ ఎన్నికల తర్వాత మన మిడతంబొట్లు పీకేకు కూడా పట్టనున్నది.

ఒక పక్క ఈ తరహా 'షాడో బాక్సింగ్' క్రీడోత్సవాలు నిర్వహిస్తూనే కూటమి ఏర్పాటు కోసం బాబు ఎన్ని కష్టాలు పడ్డారో స్వర్గంలో ఉన్న ఎన్టీఆరే చెప్పాలి. ఢిల్లీ పెద్దల కాళ్లు కూడా పట్టుకున్నానని పవన్ కల్యాణ్ చేసిన ప్రకటన మనకింకా గుర్తే! అదీ చంద్రబాబు తరఫున! ఇందుకోసం పవన్‌ను ఏ స్థాయిలో చంద్రబాబు ఉత్తేజపరిచి ఉంటాడు? ఏ స్థాయిలో ఉద్దీపింపజేసి ఉంటాడు? ఆ ఉద్దీపనకు ఎంత 'చమురు' కాలి ఉంటుంది? చంద్రబాబుకే తెలియాలి. అదంతా ఒక ఎత్తు. ఐదేళ్ల కింద నరేంద్ర మోదీని తాను ఎన్ని మాటలన్నారు? ఉగ్రవాది అన్నారు. ఇంకా పెద్ద పెద్ద మాటలు చాలా అన్నారు. ప్రజలకవి గుర్తే! వాటిని మళ్లీ ప్రస్తావించడం ప్రధానమంత్రి గౌరవానికి కూడా భంగం కనుక వదిలేద్దాము.

'టీవీ9 – బంగ్లా'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మమతా బెనర్జీ ఈ విషయంపై పూర్తి స్పష్టత ఇచ్చేశారు. ప్రశాంత్ కిశోర్ తమకు ఈ ఎన్నికల్లో పనిచేయడం లేదనీ, ఆంధ్రలో చంద్రబాబు కోసం పనిచేస్తున్నారనీ స్పష్టం చేశారు. ఈ విషయంపై తనకు పూర్తి అవగాహన ఉన్నదని కూడా ఆమె చెప్పారు. చంద్రబాబుకు ఆమె వ్యతిరేకేమీ కాదు. గత ఎన్నికల్లో చంద్రబాబుకు ఒకటి రెండు సభల్లో ప్రచారం కూడా చేసిపెట్టారు. మమతా బెనర్జీ ఇంటర్వ్యూ ద్వారా వెల్లడైన విషయమేమిటంటే చంద్రబాబు తరఫున సీనియర్ సలహాదారుగా పీకే పని చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీకి వ్యూహకర్తగా పని చేస్తున్న రాబిన్ శర్మ ఒక దశలో చేతులెత్తేశారు. 'మీ పార్టీ గెలవడం సాధ్యం కాద'ని పార్టీ నేతలముందే కుండ బద్దలు కొట్టారని వినికిడి. ఈ దశలో రాబిన్ శర్మను బుజ్జగించడం కోసం పీకేను చంద్రబాబు ప్రవేశపెట్టారు. రాబిన్ శర్మను గైడ్ చేయడంతో పాటు టీడీపీ గెలుస్తుందనే చిలక జోస్యాలు కూడా పది రోజులకోసారి పీకే చెప్పాలని ఒప్పందం కుదిరింది.

ఇటువంటి ఒప్పందమే 'ఆంధ్రా ఆక్టోపస్'గా ప్రకటించుకున్న లగడపాటి రాజగోపాల్‌తో గత ఎన్నికల్లో చంద్రబాబు కుదుర్చుకున్నారు. ప్రచండంగా ఉన్న ప్రభుత్వ వ్యతిరేకతను దాచిపెట్టి చంద్రబాబు గెలవబోతున్నాడని జోస్యం చెప్పారు. ఫలితాల తర్వాత రాజగోపాల్ పరువు పంచనామా అయిపోయింది. నాడు రాజగోపాల్‌కు పట్టిన దుర్గతే ఈ ఎన్నికల తర్వాత మన మిడతంబొట్లు పీకేకు కూడా పట్టనున్నది.

పొత్తు కుదిరిన తర్వాత మోదీని ప్రసన్నం చేసుకోవడానికి బాబు పడిన ప్రయాస పగవాడికి కూడా రాకూడదు. చిలకలూరిపేటలో ప్రధాని పాల్గొన్న సభలో చంద్రబాబు ఎన్ని వినయాలు ఒలకబోశారో! ప్రధానికి అర్థం కావడం కోసం తనకు తెలియని హిందీ భాషలో రాసుకొచ్చుకొని మరీ భజన చేశారు. 'నగుమోము కనలేని నా జాలీ తెలిసీ...' అనే త్యాగరాజ కీర్తన గుర్తుకొచ్చింది. మొత్తానికి ప్రధాని ముందు గుంజీలు తీసినంత స్థాయిలో హావభావాలు ప్రదర్శించారు.

ఎంత కష్టపడినా ఫలితం దక్కే సూచనలు కనిపించడం లేదు. రోజురోజుకూ వైసీపీ బలం పెరుగుతున్నదని సమస్త సర్వేలు ముక్తకంఠంతో ప్రకటిస్తున్నాయి. బాబు అదుపు తప్పుతున్నారు. ముఖ్యమంత్రిపై విచక్షణా రహితంగా బూతులు కురిపిస్తున్నారు. 'రాళ్లతో కొట్టండి, చేతికి ఏది దొరికితే దానితో కొట్టండ'ని టీడీపీ శ్రేణులను ఉసిగొల్పడం మొదలుపెట్టారు. గ్లాసు (జనసేన గుర్తు) పగిలితే ఎంత పదునుగా ఉంటుందో తెలుసుగదా దాంతో..... (కంఠాన్ని కోసేయాలనే సైగ) అంటూ జనసేన కార్యకర్తలను రెచ్చగొడుతున్నారు. పర్యవసానం కనిపించింది. ముఖ్యమంత్రిపై హత్యాయత్నం జరిగింది. అదృష్టవశాత్తు ఆయన క్షేమంగా ఉన్నారు. బాబు మాత్రం విచక్షణ కోల్పోతూనే ఉన్నారు. దిగజారుడులో చివరిమెట్టుకు చేరుకున్నారు.

ఆఖరి మాటగా తనను కాదు... ఎన్డీఏను చూసి ఓటెయ్యమని చంద్రబాబు అభ్యర్థిస్తున్నారు. తన ముఖంలో నరేంద్ర మోదీ ముఖాన్ని చూసుకోండని సలహా ఇస్తున్నారు. జాతీయ స్థాయిలో మోదీ పార్టీ పరిస్థితే అంతంత మాత్రంగా ఉన్నది. ఎన్డీఏ కూటమితో కలిసి మహా అయితే బొటాబొటి మెజారిటీతో గట్టెక్కవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మోదీ ప్రభ దేదీప్యమానంగా ఉన్న రోజుల్లో ఆయన్ను తిట్టిపోసిన బాబు, వెలుగులు తగ్గుతున్న వేళ పొగడ్తలు కురిపిస్తున్నారు. భలే టైమింగ్ బాబు గారూ మనది!

vardhelli1959@gmail.com

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ–మెయిల్: editpage@sakshi.com
ఎడిట్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలను ఆ యా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలుగా గమనించాలి.

ఇదిగో ఇదీ మన విజ్ఞాన పరిణామ క్రమం

అభిప్రాయం



చార్వాక

అభివృద్ధి చెందిన నేటి సమాజంలో అశాస్త్రీయ భావజాలాలను శాస్త్రీయంగా ప్రజల్లోకి తీసుకు వెళుతున్నారు కొందరు. నిజానికి ఇప్పుడున్న నమ్మకాలూ, శాస్త్రవిజ్ఞానానికి పునాదులూ ఆదిమ సమాజంలోనే ఉన్నాయి. మానవుడి పరిణామ క్రమంలో రెండు లక్షల సంవత్సరాల క్రితం కోతి–మనిషి ఇద్దరూ ఒకే ఒక ఉమ్మడి కుటుంబం నుండి పరిణామం చెందుతూ వచ్చారు. ఈ క్రమంలో పదివేల సంవత్సరాల క్రితం ఆధునిక మానవుడిగా పరిణామం చెందాడు మనిషి.

ఆదిమ మానవుడి మొదటి అద్భుత ఆవిష్కరణ నిప్పు అయితే రెండవది చక్రం. తర్వాత రోజుల్లో కనిపెట్టిన క్యాలెండర్ (కాల పట్టిక) అంతటి ప్రాధాన్యం ఉన్నదే. ప్రతిరోజు ఉదయాన్నే తెల్ల వారడం, రాత్రిళ్ళు కాగానే చీకటి పడడం వంటి పరిస్థితుల్లో మనుగడ కోసం పోరాటం చేస్తూ ప్రకృతిని అర్థం చేసుకోవడానికి మనిషి ఘర్షణ పడుతూ ఉండేవాడు. సంవత్సర కాలంలో కొన్నిసార్లు ఎండలు ముదరడం, కొన్నిసార్లు వానలు పడడం, కొంతకాలం చలి వేయడం గమనిస్తూ వచ్చి ఋతువుల్ని గుర్తించగలిగాడు. ఉదయం తెల్లవారగానే సూర్యుడి రాక, రాత్రులు చీకటి కాగానే చంద్రుడు రావడం గమనించి క్రమ పద్ధతిలో దాన్ని ఒక రోజుగా గుర్తించడం జరిగింది. రాత్రులు నక్షత్రాల సమూహాలను గమనించిన మనిషి కుంభ రాశిలో ఎక్కువ వర్షం కురవడం గమనించాడు. నక్షత్ర రాశులను గమనించిన మనిషి ప్రాథమిక పరిశీలనలో ఆ నక్షత్ర సమూహాలకు తనకు తెలిసిన జీవుల పేర్లను, తనకు బాగా పరిచయం ఉన్న వస్తువుల పేర్లను పెట్టుకున్నాడు. అలాగే తెల్లవారగానే సూర్యుడు వచ్చే సమయానికి పగటిపూట గాను, రాత్రులు కాగానే చీకటి కమ్ముకున్న సమయంలో చంద్రుడు వచ్చే సమయాన్ని రాత్రి గాను – ఈ రెంటినీ కలిపి ఒకరోజు గాను నిర్ణయించుకున్నాడు.

ప్రపంచ దేశాల్లో బాబిలోనియన్లు, ఈజిప్షియన్లు, యూదులు, గ్రీకులు, రోమన్లు, ముస్లింలు, క్రిస్టియన్లు... ఇలా చాలామంది తమ తమ ఆచార సంప్రదాయాలు, నమ్మకాలను ఆధారంగా కాల క్రమంలో క్యాలెండర్లు తయారు చేసుకున్నారు.



మనదేశంలో దాదాపు క్రీస్తుపూర్వం 1,500 సంవత్సరాల క్రితమే 'సిద్ధాంత జ్యోతిష్యం' ప్రవేశించింది. ఆర్యభట్ట, మొదటి భాస్కరుడు, రెండవ భాస్కరుడు, బ్రహ్మగుప్తుడు, వరాహమిహిరుడు భూమి పైన జరిగే భౌతిక మార్పులను గుర్తించడమే జ్యోతిష్య శాస్త్రం అనీ, దీన్ని సిద్ధాంత జ్యోతిష్యం అని శాస్త్ర బద్ధీకరించే ప్రయత్నం చేశారు. ఒక రోజుకు 24 గంటలు ఉంటే 15 రోజులను ఒక పక్షంగానూ, నెలకు రెండు పక్షాలు – ఒకటి శుక్లపక్షం రెండవది కృష్ణ పక్షం గానూ, రెండు నెలల కాలాన్ని ఒక ఋతువు గానూ, ఒక సంవత్సర కాలంలో ఆరు ఋతువులుగానూ గుర్తించారు.

30 రోజుల కాలాన్ని ఒక నెల రోజులుగా, 12 నెలలను ఒక సంవత్సరంగా, ఇందులో 6 నెలల కాలాన్ని ఉత్తరాయణంగా, తరువాతి 6 నెలలను దక్షిణాయనంగా విభజించారు. 12 నెలల కాలాన్ని సంవత్సరంగా, ఇటువంటి సంవత్సరాలను ప్రభవ నుంచి అక్షయ వరకు 60 ఏళ్లుగా విభజించారు. సిద్ధాంత జ్యోతిష్యం ఆధారం చేసుకుని కొన్ని దశాబ్దాల క్రితమే మనం తయారు చేసుకున్న క్యాలెండర్‌లోని అంశాలు ఇవి.

అయితే నమ్మకాలు అన్నీ నిజం కావు, అలాగే నమ్మకాలు నిరూపణకు నిలబడవు. అటువంటి నిరూపణకు నిలబడని నమ్మకాలే, మూఢ నమ్మకాలుగా మారతాయి. దీనికి చక్కటి ఉదాహరణ ఫలిత జ్యోతిష్యం. ఫలిత జ్యోతిష్యం అనేది పూర్తిగా అశాస్త్రీయం. అబద్ధాలతో కూడుకున్నది. జరుగుతున్నది, జరగబోయేది దీని ప్రకారం చెప్తామంటూ ప్రజలను మోసం చేస్తున్నారు. ఫలిత జ్యోతిష్యం ఆధారంగా సమాజంలో ప్రజలను ఆర్థిక దోపిడీకి, మానసిక పీడనకు గురి చేస్తున్నారు. ప్రజలను శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా దోచుకుంటున్నారు.

ప్రజల్లో ప్రశ్నించే తత్వాన్నీ, ఆలోచించే జ్ఞానాన్నీ పెంపొందించాల్సిన బాధ్యత ప్రభుత్వాల పైన; సామాజిక మాధ్యమాలు, ప్రసార మాధ్యమాలపైన ఉంది. మూఢనమ్మకాలను నిర్మూలిద్దాం. శాస్త్రీయ సమ సమాజాన్ని నిర్మిద్దాం.

వ్యాసకర్త సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్
జాతీయ సమన్వయకర్త | 93472 84111

యోగి – భోగి – రోగి

మనిషి జీవితంలో నిద్రాహారాలకు అధిక ప్రాధాన్యం ఉంది. ప్రతి రోజు నిద్రపోయే మనిషి ఒక రాత్రి నిద్ర లేకపోయినా, ఒక రోజు ఆహారం తీసుకోకపోయినా అతడి దైనందిన జీవితం ఒకింత కుదుపుకు లోనవుతుంది. పగటి సమయం వ్యవహారాలకు, రాత్రిళ్ళు నిద్రకు అని నిర్దేశింపబడినప్పటికీ, నిద్ర లేని వారు, నిద్ర రాని వారు మనకు దర్శనమిస్తూ ఉంటారు. వారే యోగులు, భోగులు, రోగులు.



జ్యోతిర్మయం

1. యోగులు నిద్రను తమ వశంలో పెట్టుకుంటారు. కానీ నిద్ర వశంలోకి తాము వెళ్ళరు. **'యా నిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ.'** సామాన్య జనులందరూ నిద్రకు వశమయ్యే బ్రాహ్మీ ముహూర్త సమయంలో యోగి పుంగవులు మేల్కొంటారు. ఆ సమయాన్ని ధ్యానానికీ, జపతపాదులకూ, జ్ఞానార్జనకూ ఉపయోగిస్తారని భగవద్గీతలో శ్రీకృష్ణ భగవానుడు సూచించాడు.

2. భోగాలను కోరేవారు రాత్రి సమయాన్ని ఎక్కువగా ఇష్టపడతారు. అయితే రాత్రివేళ వీరు నిద్రకు ప్రాధాన్యాన్ని ఇవ్వరు. నిద్రకు వశమైతే భోగాలకు దూరం అవుతాము అనే భయంతో నిద్రపోరు, పోలేరు. **'అతి సర్వత్ర వర్జయేత్.'** ఏది ఎక్కువైనా అది మంచిది కానే కాదు అనే విషయాన్ని వీరు విస్మరించి భోగలాలసలో పడిపోతారు. రాత్రింబవళ్ళు భోగానుభవానికై పరితపిస్తారు. ఆ విధంగా కుంగి కృశించి పోతారు.

3. రకరకాల కారణాలతో శారీరక, మానసిక ఆరోగ్యాలకు దూరమై, రోగ బాధలను అనుభవించే రోగులు సుఖనిద్రకు నోచుకోరు. అటు రోగ బాధను భరించలేక, ఇటు నిద్ర పట్టక నరక యాతన పడుతుంటారు. నిద్ర మాత్రలకు అలవాటు పడతారు. ఆ మోతాదు కూడా సరిపోకపోతే జీవితం మీదనే విరక్తి చెందుతారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని భగవద్గీతలో శ్రీకృష్ణ భగవానుడు

**"యుక్తాహార విహారస్య యుక్త చేష్టస్య కర్మసు
యుక్తః స్వప్నావబోధస్య యోగోభవతి దుఃఖహా"** అన్నాడు.

ఆహార విహారాలలో, కర్తవ్య నిర్వహణలో (కర్మాచరణలో) నిద్రించడం, మేల్కొనడం అనే వాటిలో ఎక్కువ తక్కువలు లేకుండా ప్రవర్తించే వారికి దుఃఖనాశకరమైన ధ్యాన యోగం సిద్ధిస్తుందని పేర్కొన్నాడు.

దేశ కాల వయో లింగ భేదాలు లేకుండా ఆరోగ్యకరమైన రీతిలో, అందరూ శాశ్వతంగా మేలు కలిగే విధంగా నిద్రాహారాల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందనే సత్యాన్ని గుర్తిద్దాం. పాటించేందుకు కృషి చేద్దాం.

– సముద్రాల శఠగోపాచార్యులు

క్లుప్తంగా...

హనుమంతుడిపై భక్తవత్సలుడి దర్శనం

- నేడు మోహినీ అలంకారం, గరుడ వాహనంపై ఊరేగింపు



ఒంటిమిట్ట: వైఎస్సార్ జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా టీటీడీ వారు నిర్వహిస్తున్నారు. నాలుగో రోజు శనివారం కేరళ వాయిద్యాలు, కోలాటాల నడుమ నవనీత కృష్ణాలంకారంలో కోదండ రాముడు గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి హనుమంత వాహనంపై రాముల వారు విహరిస్తూ భక్తజనానికి అభయమిచ్చారు. టీటీడీ డిప్యూటీ ఈవో నటేష్‌బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

26న శ్రీశైలంలో వార్షిక కుంభోత్సవం

- ఆ రోజు అమ్మవారి ఆర్జిత సేవలు నిలుపుదల
- దేవస్థానం ఈవో డి.పెద్దిరాజు



శ్రీశైలం టెంపుల్: శ్రీశైలంలో వెలసిన శ్రీ భ్రమరాంబాదేవికి ఈ నెల 26న వార్షిక కుంభోత్సవం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆ రోజు అమ్మవారి ఆలయంలో జరిగే అన్ని ఆర్జిత సేవలు, చండీహోమం నిలుపుదల చేస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు తెలిపారు. ఉత్సవ సంబంధిత విశేషాలన్నింటిని అమ్మవారికి ఏకాంతంగానే నిర్వహించడం సంప్రదాయమన్నారు. ఈ కారణంగా 26న రాత్రి ఏడు నుంచి తొమ్మిది గంటల వరకు మాత్రమే భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తామని తెలిపారు. కుంభోత్సవం రోజున ఆర్జిత రుద్రహోమం, అలాగే మధ్యాహ్నం వరకు మాత్రమే స్వామి వారి ఆలయంలో సర్వదర్శనం, ఆర్జిత అభిషేకాలు యథావిధిగా ఉంటాయన్నారు. ఈ నెల 27న ఉదయం 7.30 గంటల నుంచి ఉభయ దేవాలయాలలో దర్శనాలు, ఆర్జిత సేవలు నిర్వహిస్తామని చెప్పారు. కుంభోత్సవం రోజున స్వామి, అమ్మవార్ల కల్యాణం, ఏకాంత సేవ నిలుపుదల చేసినట్లు తెలిపారు. దేవదాయ ధర్మాదాయ చట్టాన్ని అనుసరించి శ్రీశైలం క్షేత్ర పరిధిలో పక్షి, జంతు బలులు, జీవహింస పూర్తిగా నిషేధించామని, ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

టీడీపీకి ఆవాజ్ కమిటీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు రాజీనామా



బాబుల్లా

నంద్యాల (అర్బన్): టీడీపీ నంద్యాల పార్లమెంట్ మైనార్టీ సెల్ కార్యదర్శి, ఆవాజ్ కమిటీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఎస్‌ఏ బాబుల్లా శనివారం పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. ఎన్‌డీఏ కూటమితో చంద్రబాబు జతకట్టడం నచ్చకే పార్టీకి రాజీనామా చేశానన్నారు. స్థానిక కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఓటు వేస్తే బీజేపీకి ఓటు వేసినట్లేనని చెప్పిన చంద్రబాబునాయుడు అదే బీజేపీతో జతకట్టడం దారుణమన్నారు. ఎన్‌డీఏ ప్రభుత్వం వస్తే క్రైస్తవులు, ముస్లింల ఓట్లను తొలగించడమే కాకుండా.. పవిత్రమైన స్థలాలను కూలదోసేందుకు యత్నిస్తారని చెప్పారు. భవిష్యత్తు కార్యాచరణను త్వరలో నిర్ణయించుకుని, కుల మతాలకు అతీతంగా పనిచేసే పార్టీకి మద్దతు ఇస్తానని ప్రకటించారు.

స్టీల్‌ప్లాంట్‌కు బొగ్గు కోసం ప్రత్యామ్నాయ చర్యలు

ఉక్కు నగరం: స్టీల్‌ప్లాంట్‌లో ఉత్పత్తికి అవసరమైన బొగ్గు కోసం ప్రత్యామ్నాయ చర్యలు ప్రారంభమయ్యాయని స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం ప్రకటించింది. గంగవరం పోర్టులో చిక్కుకుపోయిన రెండు నౌకలను వైజాగ్ పోర్టుకు మళ్లించినట్టు తెలిపింది. ఒక నౌక పోర్టులో బెర్త్ చేయడంతోపాటు పోర్టులో బొగ్గు దిగుమతి జరుగుతున్నట్టు పేర్కొంది. రైల్వే సహకారంతో బొగ్గు రవాణా కొద్దిరోజుల్లో ప్రారంభమవుతుందని వెల్లడించింది. అత్యవసర వినియోగం కోసం ఇతర వనరుల నుంచి 40 వేల టన్నుల బొగ్గును సేకరిస్తున్నట్టు వివరించింది. బొగ్గు లభ్యత మెరుగుపడటంతో దశల వారీగా ఉత్పత్తి పెంచడానికి యోచిస్తున్నామని తెలిపింది. గంగవరం పోర్టులో ఉన్న 82 వేల టన్నుల లైమ్‌స్టోన్, 2.2 లక్షల టన్నుల కోకింగ్ కోల్ బదిలీ చేయడంపై ప్రయత్నాలు చేస్తున్నట్టు వివరించింది.

చేత కాక.. చావు రాతలు

రైతుల ఆత్మహత్యలపై రామోజీ అసత్యాలు

- రూ.లక్ష పరిహారం కోసమేనంటూ హేళన
- బాబు హయాంలో రూ.5 లక్షలే
- చేతికిచ్చింది రూ.లక్షన్నరే
- పరిహారాన్ని రూ.7 లక్షలకు పెంచిన జగన్ ప్రభుత్వం

సాక్షి, అమరావతి : దింపుడు కళ్లం ఆశలతో ఉన్న చంద్రబాబును ఎలాగైనా గద్దెనెక్కించడమే లక్ష్యంగా, పాత్రికేయ విలువలకు పాతరేస్తూ 'జగన్ ఏలుబడి.. బలిపీఠంపై సాగుబడి..! శీర్షికతో బాబు పెద్ద కూలి రామోజీ అవాస్తవాలు అచ్చేశారు. అన్నదాతల ఆత్మహత్యలతో రాజకీయాలు చేసేశారు. శవాలపై పేలాలు ఏరుకుంటూ, పాడె ముందు డప్పు గంతులు వేసేశారు. సింహంలా సింగిల్‌గా వస్తోన్న వైఎస్ జగన్‌ని ఎదుర్కోలేక.. దొంగకూటమి కట్టిన చంద్ర బాబును జనం నమ్మే పరిస్థితి లేదన్న ఆక్రోశంతో చావురాతలు రాసేశారు. బాబు ఏలుబడిలో రైతులు అప్పుల పాలైనా, ఆత్మహత్యలకు పాల్పడినా, పైసా పరిహారం విదల్చకపోయినా రామోజీకి కనిపించలేదు.

డబ్బు కోసమే ఆత్మహత్యలు చేసుకుంటారు!

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆత్మహత్యకు పాల్పడిన రైతులకు రూ.లక్ష పరిహారం ఇచ్చేవారు. ఆ డబ్బు కోసమే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆనాడు పతాక శీర్షికల్లో రాయడమే కాదు..ఆ పరిహారాన్ని రద్దు చేయాలంటూ సూచించారు. దాన్ని అక్షరాలా పాటించిన ఘనుడు చంద్రబాబు. 2014లో పగ్గాలు చేపట్టిన తర్వాత బాబు పాలనలో 4వేల మందికిపైగా ఆత్మహత్య చేసుకుంటే అధికారికంగా గుర్తించింది కేవలం 924 మందిని. అందులో పరిహారం ఇచ్చింది కేవలం 450 మందికే. అదీ కూడా తొలి ఏడాది రూ.1.50 లక్షలతో సరిపెట్టి ఆ తర్వాత రూ.5 లక్షలకు పెంచారు. ఈ మొత్తంలో కూడా రూ.1.50 లక్షలు అప్పులకు సర్దుబాటు చేయగా, మిగిలిన రూ.3.5 లక్షల విత్‌డ్రాకు వీలు లేకుండా డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీని వాడుకునేలా ఆంక్షలు విధించారు. ఇందులో కౌలు రైతుల ఊసే లేదు.


జగన్ ఏలుబడి..
బలిపీఠంపై సాగుబడి!
రోజుకో రైతు బలవన్మరణం

కౌలు రైతుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం

దేశంలో మరెక్కడా లేని విధంగా కౌలు రైతుల్ని గుర్తించడానికి జగన్ ప్రభుత్వం ప్రత్యేక చట్టం తెచ్చింది. సీసీఆర్‌సీ కార్డుల ఆధారంగా సంక్షేమ ఫలాలు భూ యజమానులతో సమానంగా వారికి అందించారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకిచ్చే పరిహారాన్ని రూ.7 లక్షలకు పెంచారు. బాబు ఎగ్గొట్టిన రూ.23.55 కోట్లు చెల్లించారు. 1770 మందికి రూ.114.42 కోట్ల పరిహారం జమచేశారు. వీరిలో కౌలు రైతుల సంఖ్య 495. ఈ ఐదేళ్లలో 25.92 లక్షల మందికి సీసీఆర్సీలిచ్చారు. ఈ కార్డుల ఆదారంగా 14.75 లక్షల మందికి రూ.8642 కోట్ల పంట రుణాలు అందాయి. వైఎస్సార్ రైతు భరోసా కింద 5.57 లక్షల కౌలు రైతులకు రూ.751.42 కోట్లు, అటవీ భూ సాగుదారులైన 4లక్షల గిరిజన రైతులకు రూ.541.58 కోట్లు పెట్టుబడి సాయంగా అందించారు. 3.55 లక్షల మందికి రూ.731 కోట్ల పంటల బీమా పరిహారం, 3.68 లక్షల మందికి రూ.424 కోట్ల పంట నష్ట పరిహారం, 44వేల మందికి రూ.8.9 కోట్ల వడ్డీ రాయితీ ఇచ్చారు.

ఇవీ వాస్తవాలు

- జగన్ ఏలుబడి..బలిపీఠంపై సాగుబడి కథనంలో ఉదహరించిన కర్నూలు జిల్లాకు చెందిన జయరాముడు గతేడాది ఆగస్టులో చనిపోయాడు. ఈయనకు పరిహారం మంజూరైంది. ఎన్నికల కోడ్‌తో పెండింగ్‌లో ఉంది.
- పల్నాడు జిల్లా పాకలపాడుకు చెందిన హనుమంతరావు 2020 నవంబర్ 18న, ఇదే జిల్లా మందడికి చెందిన ఎం.శ్రీనివాసరెడ్డి ఈ ఏడాది ఫిబ్రవరి 28న ఆత్మహత్య చేసుకున్నారు. వీరిరువురు వ్యక్తిగత కారణాలతోనే చనిపోయారని జిల్లా స్థాయి కమిటీ పరిశీలనలో తేలడంతో తిరస్కరణకు గురైంది.
- చిత్తూరు జిల్లా ఆర్.కురవపల్లికి చెందిన సురేంద్ర 2020 ఫిబ్రవరి 28న, ప్రకాశం జిల్లా నమశ్శివాయపురం గ్రామానికి చెందిన అవులూరి ఏడుకొండలరెడ్డి 2021 సెప్టెంబర్ 15న మృతి చెందగా సమాచారం ఇవ్వని కారణంగా ఎలాంటి విచారణ జరగలేదు. గతేడాది చివర్లో అధికారుల దృష్టికి తీసుకురాగా, విచారణ జరిపి ప్రతిపాదనలు పంపారు. ఎన్నికల కోడ్ వల్ల మంజూరుకాని పరిస్థితి ఏర్పడింది.
- కౌలు రైతుకు జగన్ కాటు కథనంలో కౌలు రైతులుగా పేర్కొన్న వారిలో ప్రకాశం జిల్లాకు చెందిన గోన వెంకటరామిరెడ్డి ఆత్మహత్య ఘటన మండల కమిటీ దృష్టికి రాలేదు. కృష్ణా జిల్లాకు చెందిన గడ్వాల్ కృష్ణంరాజు, శ్రీకాకుళం జిల్లాకు చెందిన చిగురుపల్లి శంకరరావులు అనర్హులుగా జిల్లా కమిటీ తేల్చింది. వీరిరువురు వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యకు పాల్పడినట్టు గుర్తించారు. కర్నూలు జిల్లాకు చెందిన టి.యల్లప్పకు సీసీఆర్సీ కార్డు లేదు. సొంత భూమి లేదు. కనీసం ఈ–క్రాప్‌లో కూడా నమోదు కాలేదు. ఈ కారణంగా అతనికి పరిహారం మంజూరు కాలేదు. ఈ నిజాలను దాచిపెట్టి 'ఈనాడు' అవాస్తవాలు రాసింది.

వైఎస్సార్‌సీపీ ప్రచార రథంపై టీడీపీ దాడి

3 ప్రాంతాల్లో దాడి చేసి డ్రైవర్లను తీవ్రంగా కొట్టిన టీడీపీ మూకలు



ప్రచార రథాన్ని చుట్టుముట్టి డ్రైవర్‌పై దాడులు చేస్తున్న టీడీపీ కార్యకర్తలు

మార్కాపురం: ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు సంబంధించిన మూడు ప్రచారరథాలపై శుక్రవారం రాత్రి తెలుగుదేశం వర్గీయులు దాడిచేశారు. ముగ్గురు డ్రైవర్లను తీవ్రంగా కొట్టారు. బాధిత డ్రైవర్లు వీరాంజనేయులు, ఆంథోని, రాజు కథనం మేరకు.. ఎన్నికల అధికారి అనుమతి ఉన్న ప్రచారరథాన్ని డ్రైవర్ వీరాంజనేయులు మార్కాపురం పదోవార్డులో తిప్పుతుండగా టీడీపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. 10 నుంచి 15 మంది వీరాంజనేయులును వాహనంలోంచి లాగి కొట్టి ఫ్లెక్సీలు చించేశారు. మార్కాపురం రూరల్‌లోని మిట్టమీదిపల్లి, మాల్యవంతునిపాడు గ్రామాల మధ్య తిరుగుతున్న మరో ప్రచారరథాన్ని టీడీపీ వారు అడ్డుకున్నారు. డ్రైవర్ రాజును కొట్టి ఫ్లెక్సీలు చించేయడమేగాక ఈ వైపువస్తే అంతుచూస్తామంటూ బెదిరించారు. తర్లుపాడులో ప్రచారరథం నుంచి డ్రైవర్ ఆంథోనీని బయటకులాగి కొట్టి ఫ్లెక్సీలు చించేశారు. టీడీపీ వారు పథకం ప్రకారం మూడుప్రాంతాల్లో ఈ దాడులకు దిగి ప్రచారరథాలకు ఉన్న సీఎం, ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ఫొటోలను చించేయడంపై నిరసన వ్యక్తమవుతోంది. ఈ దాడులకు సంబంధించి శేఖర్‌రెడ్డి, దూదేకు అన్వర్‌లపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్.ఐ. అబ్దుల్ రెహమాన్ చెప్పారు.



డ్రైవర్లు ఆంథోని, రాజు, వీరాంజనేయులు

భయపెట్టి గెలవాలనుకుంటే సాధ్యం కాదు

టీడీపీ కార్యకర్తలు, నాయకులు వైఎస్సార్‌సీపీ ప్రచారరథాలపై దాడులు చేయడం ద్వారా తమ ఓటమిని ముందే ఒప్పుకొన్నారని ఏపీఐఐసీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి పేర్కొన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి గెలవాలనుకుంటే ప్రజాస్వామ్యంలో సాధ్యంకాదని చెప్పారు. ఎన్నికల్లో పోటీచేసి గెలవాలే తప్ప దాడులు చేసి, బెదిరించి ఓట్లు వేయించుకోలేరన్నారు. ప్రచారరథాలపై దాడుల్ని వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు తీవ్రంగా ఖండించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, రౌడీయిజానికి, గూండాయిజానికి ఎన్నికల్లో బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.

థామస్...ఇది తప్పు కదూ!

తాయిలాలు పంచుతూ కోడ్ ఉల్లంఘించిన జీడీ నెల్లూరు టీడీపీ అభ్యర్థి

కార్వేటినగరం/గంగాధర నెల్లూరు: చిత్తూరు జిల్లా శ్రీరంగరాజపురం మండలం కటికపల్లిలో గంగాధర నెల్లూరు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి థామస్ యథేచ్ఛగా తాయిలాలను పంపిణీ చేశారు. అందులో నిత్యావసర సరుకులతో పాటు రూ.500 నగదు, 2 మద్యం బాటిళ్లు, ప్యాంట్, షర్ట్‌తో పాటు చీరలు ఉన్నాయి. దీంతో ఆగ్రహించిన కొందరు గ్రామస్తులు పంపిణీ చేస్తున్న వారిని ప్రశ్నించారు. థామస్ రంగప్రవేశం చేసి ఎన్నికల కోసం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. అలాగే, థామస్ శనివారం నియోజకవర్గ కేంద్రంలోని రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయం వద్ద హల్‌చల్ చేశారు. రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయానికి 100 మీటర్ల దూరంలో ఏ వాహనం రాకూడదని బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ దాన్ని పట్టించుకోకుండా నాలుగైదు వాహనాలతో మంది, మార్బలం, ప్రత్యేక బాడీ గార్డులు, జనసేన మండల ఇన్‌చార్జి యుగంధర్‌తో రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయం వద్దకు దూసుకెళ్లారు. అప్రమత్తమైన అధికారులు వెంటనే థామస్, అనుచర వర్గాన్ని అక్కడనుండి వెళ్లిపోవాలని, లేదంటే కేసులు పెడతామని హెచ్చరించగా.. పోలీసుల సహాయంతో థామస్ తన అనుచరులను వెనక్కి పంపించారు.



రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయం గేటు వద్ద థామస్, జనసేన నేత యుగంధర్, అతని అనుచరులు



టీడీపీ నేతలు పంపిణీ చేసిన సరుకులను తీసుకెళుతున్న మహిళ

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు

జగ్గయ్యపేట అర్బన్/పెనమలూరు/కైకలూరు: ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ఆర్టీసీ కాలనీకి చెందిన సయ్యద్ నాగుల్ మీరా, సయ్యద్ అబ్దుల్లా శనివారం టీడీపీని వీడి ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కృష్ణా జిల్లా పెనమలూరు సర్పంచ్ భాస్కరరావు ఆధ్వర్యంలో 50 మందికి పైగా టీడీపీ కార్యకర్తలు మంత్రి జోగి రమేశ్ సమక్షంలో పార్టీలో చేరారు. ప్రకాశం జిల్లా కనిగిరి మండలం చిన ఇర్లపాడుకు చెందిన టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల సమక్షంలో పార్టీలో చేరారు. చీమకుర్తి మండలం పిడతలపూడికి చెందిన టీడీపీ కార్యకర్తలు మంత్రి మేరుగు సమక్షంలో పార్టీలో చేరారు. ఏలూరు జిల్లా కలిదిండి మండలం కోరుకొల్లులో 200 మంది జనసేన, టీడీపీ కార్యకర్తలు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) సమక్షంలో పార్టీలో చేరారు.



జగ్గయ్యపేటలో వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే ఉదయభాను



పెనమలూరులో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మంత్రి జోగి రమేశ్



కనిగిరిలో ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల సమక్షంలో పార్టీలో చేరిన టీడీపీ కార్యకర్తలు



ప్రకాశం జిల్లా పిడతలపూడిలో పార్టీలో చేరిన వారితో మంత్రి మేరుగు నాగార్జున

సత్యదేవుని సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి



అన్నవరం: కాకినాడ జిల్లా అన్నవరం దేవస్థానంలో శ్రీవీర వేంకట సత్యనారాయణ స్వామిని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం దర్శించుకున్నారు. ఆలయం వద్ద వారికి పండితులు ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి వారి దర్శనానంతరం పండితులు వేద ఆశీర్వచనం పలుకగా, ప్రసాదాలను ఏఈవో కృష్ణారావు అందజేశారు.

వేసవిలో రికార్డు స్థాయిలో ప్రత్యేక రైళ్లు

- గతేడాదికంటే 2,742 ట్రిప్పులు అధికంగా నడిపాం
- వాల్తేర్ డివిజన్ సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె. త్రిపాఠి



తాటిచెట్లపాలెం(విశాఖ ఉత్తర): భారతీయ రైల్వే చరిత్రలోనే ఈ ఏడాది రికార్డు స్థాయిలో వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు నడిపినట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె. త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది వేసవి సీజన్‌లో రైల్వేశాఖ దేశం మొత్తంగా 9,111 ట్రిప్పుల ప్రత్యేక రైళ్లు నడిపిందని, ఇది గతేడాది కంటే 2,742 ట్రిప్పులు అధికమని, భారతీయ రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేర్ డివిజన్ పరిధిలో మొత్తం 52 సమ్మర్ స్పెషల్స్ నడుస్తుంటే వీటిలో వాల్తేర్ డివిజన్ మాత్రమే 12 జతల రైళ్లు నడుపుతోందని వివరించారు. డిమాండ్ ఉన్న మార్గాల్లో వెయిటింగ్ లిస్ట్ ప్రయాణికుల జాబితాల ప్రామాణికతే కాకుండా వివిధ మీడియా రిపోర్టులు, సోషల్ మీడియా నివేదికలు, రైల్వే హెల్ప్‌లైన్‌ల సహకారంతో అదనపు రైళ్ల గురించిన ప్రణాళిక, అమలు అనేది నిరంతర ప్రక్రియగా చేపట్టనున్నామని ఆయన తెలిపారు.

ప్రయాణికుల భద్రతకు ప్రత్యేక చర్యలు: డీఆర్ఎం

వేసవి రద్దీ, ఇబ్బందుల కారణంగా డివిజన్ పరిధిలో గల ఆయా స్టేషన్‌లలో మంచినీటి సదుపాయాలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరబ్ ప్రసాద్ ఆదేశించారు. ప్రయాణికుల భద్రత విషయంలో కూడా ప్రయాణికుల రద్దీ సమయంలో ఆయా ప్లాట్‌ఫాంల వద్ద, పాదచారుల వంతెనల వద్ద, రైల్వేస్టేషన్‌ల వద్ద, రైళ్ల వద్ద ఏ విధమైన తొక్కిసలాటలు జరుగకుండా నిరంతరం పర్యవేక్షించాలని, ఈ విషయంలో గవర్నమెంట్ రైల్వే పోలీసులు, రైల్వే భద్రతా దళం సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డీఆర్ఎం సూచించారు.

మహిళలపై నోరు పారేసుకున్న పార్థసారథి

- దొంగముం.. ఇంట్లో ఒకరికి మించి లబ్ధిపొందుతున్నారు..
- చేయూత పథకం గురించి మాట్లాడుతూ వివాదాస్పద వ్యాఖ్యలు
- పార్థసారథి వ్యాఖ్యలపై మహిళలు, వైఎస్సార్‌సీపీ నేతల మండిపాటు
- ఎన్నికల్లో బుద్ధిచెబుతారని హెచ్చరిక

నూజివీడు: చేయూత పథకం కింద కొంతమంది దొంగముం.. ఇంట్లో ఒకరికి మించి లబ్ధిపొందుతున్నారని ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కొలుసు పార్థసారథి మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారు. ముసునూరు మండలం కొర్లగుంటలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బహిరంగంగా ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ తర్వాత తన వ్యాఖ్యలపై క్షమాపణ కోరారు. అయితే పార్థసారథి వ్యాఖ్యలపై మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు

మహిళలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం

మహిళలను కించపరుస్తూ మాట్లాడిన ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కొలుసు పార్థసారథికి నియోజకవర్గంలోని మహిళలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని వైఎస్సార్‌సీపీకి చెందిన పలువురు మహిళా నాయకులు స్పష్టం చేశారు. కొర్లగుంటలో ఎన్నికల ప్రచారం సందర్భంగా మహిళలను అసభ్య పదజాలంతో దూషిస్తూ పార్థసారథి చేసిన వ్యాఖ్యలపై వారు మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే మేకా ప్రతాప్ కార్యాలయంలో శనివారం వారు మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు నుంచి కింది స్థాయి నాయకుల వరకూ మహిళలను కించపర్చడం, వారిని చులకనగా చూడటం అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను మూడుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా చేశా.. అని చెప్పుకొనే పార్థసారథికి మహిళల పట్ల ఉన్న గౌరవం ఇదా? అంటూ నిలదీశారు. వారిని గౌరవించడం చేతగాని మీరు.. ప్రజలకు ఏ విధంగా సేవ చేస్తారో అర్థమవుతోందని, మే 13న జరిగే ఎన్నికల్లో మహిళలు పార్థసారథిని తరిమికొట్టడం ఖాయమని హెచ్చరించారు. ఎమ్మెల్యే ప్రతాప్ చిన్న పిల్లల నుంచి.. పెద్దవాళ్ల వరకు ఎలా గౌరవిస్తారో ఎవరిని అడిగినా చెబుతారని, ఆయనను చూసి నేర్చుకోవాలని పార్థసారథికి హితవుపలికారు. సమావేశంలో హిస్టరీ అకాడమీ డైరెక్టర్ పెదగర్ల స్వరూపరాణి, ముసునూరు ఎంపీపీ కొండా దుర్గాభవాని, పెరిక కార్పొరేషన్ డైరెక్టర్ అత్తి పార్వతి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మద్దిరాల కోటమ్మ, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగిరి పూర్ణిమ, కార్యదర్శి గుడిమళ్ల లక్ష్మి, ఉపాధ్యక్షురాలు తులిమెల్లి పావనజ్యోతి సుజనకుమారి ఉన్నారు.


బొగ్గు బొక్కిందెవరో!

- విశాఖ ఉక్కులో రూ.50 కోట్ల మేర నాసిరకం బొగ్గు కొనుగోలు
- ఒకే డీలర్‌కు కాంట్రాక్టులు కట్టబెట్టిన ప్లాంట్ ఉన్నతాధికారులు
- సీబీఐ దాడులతో ఉలిక్కిపడిన స్టీల్ ప్లాంట్ వర్గాలు

సాక్షి, విశాఖపట్నం: విశాఖ ఉక్కు కర్మాగారాన్ని బొగ్గు కుంభకోణం వెంటాడుతోంది. రెండు రోజుల క్రితం సీబీఐ దాడులతో స్టీల్ ప్లాంట్ వర్గాలు ఉలిక్కిపడ్డాయి.బొగ్గు పేరుతో రూ.కోట్లు బొక్కేశారంటూ గతంలో కార్మిక సంఘాలు చేసిన ఆరోపణలకు సీబీఐ దాడులతో బలం చేకూరింది. ఒకే డీలర్‌కు కాంట్రాక్టులు కట్టబెట్టిన వైనంపై దర్యాప్తు బృందాలు దృష్టి సారించాయి.

సంక్షోభం ఒకవైపు.. కుంభకోణం మరోవైపు..

బొగ్గు కొరత కారణంగా సంక్షోభంలో చిక్కుకున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని.. బొగ్గు కుంభకోణం ఆరోపణలు కుదిపేస్తున్నాయి. గత ఏడాది ఫిబ్రవరిలో రూ.45 కోట్ల విలువైన కోకింగ్ కోల్‌ను స్టీల్ ప్లాంట్ కొనుగోలు చేసింది. అయితే.. ఈ బొగ్గు నాసిరకం అంటూ కార్మిక సంఘాలు ఆరోపణలు లేవనెత్తాయి. దీనిపై సీబీఐకి సైతం ఫిర్యాదు చేశారు. అయితే.. ఈ బొగ్గు సరఫరా చేసిన డీలర్‌కే మళ్లీ మళ్లీ కాంట్రాక్టు అప్పగించడం ఈ ఆరోపణలకు మరింత బలం చేకూర్చినట్లైంది. ముంబైకి చెందిన డీలర్ ఒక్కసారిగా విలాసవంతంగా కనిపించడంతో ఐటీ అధికారులకు అనుమానం మొదలై సీబీఐకి సైతం సమాచారం ఇచ్చింది. కార్మిక సంఘాల ఫిర్యాదుతో బేరీజు చేసుకున్న దర్యాప్తు అధికారులు స్టీల్‌ప్లాంట్‌లో ఈ నెల 19న సోదాలు నిర్వహించి ఈ వ్యవహారానికి సంబంధించి కీలక దస్త్రాలు స్వాధీనం చేసుకుని విచారణ వేగవంతం చేశారు.



అధిక ధరలకు సేకరిస్తూ..

అంతర్జాతీయ బిడ్డింగ్స్ ద్వారా కోకింగ్ కోల్‌ను స్టీల్ ప్లాంట్ సేకరిస్తుంటుంది. ఈ వ్యవహారంలో బోగస్ కంపెనీల్ని భాగస్వాములుగా చేసి.. 30 శాతం అధిక ధరలకు బొగ్గును కొనుగోలు చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్లాంట్‌కు చెందిన ఉన్నతాధికారి సహకారంతో ముంబైకి చెందిన డీలర్ ద్వారా ఈ తతంగాన్ని నడిపినట్టు తెలుస్తోంది. ఈ డీలర్ సరఫరా చేసిన బొగ్గు నాసిరకంగా ఉందంటూ ప్లాంట్ క్వాలిటీ కంట్రోల్ యూనిట్, థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ యూనిట్ నుంచి కూడా హెచ్చరికలు వచ్చినా.. పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఏకంగా 16 వేల టన్నుల బొగ్గును కొనుగోలు చేయడంపై కార్మిక సంఘాలు వరుస ఫిర్యాదులతో ఈ వ్యవహారంపై సీబీఐ కన్నేసింది.

పారదర్శకంగా నాణ్యమైన కొనుగోళ్లు

మరోవైపు కుంభకోణం ఏమీ జరగలేదని స్టీల్ ప్లాంట్ ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు. పూర్తి పారదర్శకంగా, కఠిన నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిబంధనలకు అనుగుణంగానే బొగ్గు కొనుగోళ్లు జరిగాయని చెబుతున్నారు. కొనుగోలు చేసిన బొగ్గు నాణ్యమైనదే అనే విషయాన్ని క్వాలిటీ కంట్రోల్ సంస్థలు కూడా నివేదిక అందించాయని తెలిపారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు



ఆలయం వెలుపల జస్టిస్ అమర్నాథ్ గౌడ్

తిరుమల: తిరుమల శ్రీవారిని త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అమర్నాథ్ గౌడ్, మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్, సినీనటి సంయుక్త మీనన్, తెలంగాణ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస యాదవ్, మాజీ డీజీపీ ఆర్పీ ఠాకూర్ శనివారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు పలుకగా.. టీటీడీ అధికారులు లడ్డూ ప్రసాదాలతో ఘనంగా సత్కరించారు.

ఎలాన్ మస్క్ పర్యటన వాయిదా

తర్వాత భారత్‌కు వస్తానన్న అపర కుబేరుడు

న్యూఢిల్లీ: అమెరికా అపర కుబేరుడు ఎలాన్ మస్క్ భారత పర్యటన వాయిదా పడింది. తన టెస్లా కంపెనీ బాధ్యతల ఒత్తిడి దృష్ట్యా పర్యన వాయిదా వేసుకోవాల్సి వచ్చిందని శనివారం ఆయన 'ఎక్స్'లో వెల్లడించారు. మరికొద్ది నెలల తర్వాత భారత్‌లో తన పర్యటన ఉంటుందని తెలిపారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మస్క్ ఈ నెల 21, 22వ తేదీల్లో భారత్‌లో పర్యటన, ప్రధాని మోదీతో భేటీ ఉన్నాయి. ఈ నెల 23వ తేదీన టెస్లా ఆర్థిక ఫలితాలపై చర్చించే ముఖ్యమైన కార్యక్రమం ఉన్నందున భారత్‌లో పర్యటన వాయిదా వేసుకున్నట్లు ఆ కంపెనీ సీఈవో అయిన మస్క్ వివరించారు. భారత పర్యటన సమయంలో ఎలక్ట్రిక్ కార్ల తయారీ టెస్లా కేంద్రం ప్రారంభం ప్రణాళికలను ప్రకటిస్తారని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తన స్టార్‌లింక్ ద్వారా శాటిలైట్ ఇంటర్నెట్ వ్యాపారాన్ని భారత్‌కు విస్తరించే ఆలోచనలోనూ ఉన్నారు. మస్క్ పర్యటన వాయిదాపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఓటమి ఖాయమని ముందుగానే మస్క్ గ్రహించారని, పదవి నుంచి దిగిపోయే మోదీతో భేటీకి అంతదూరం వెళ్లడం ఎందుకని పర్యటన వాయిదా వేసుకున్నారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ 'ఎక్స్'లో వ్యాఖ్యానించారు.

మా జోలికి రావొద్దు

ఇజ్రాయెల్‌కు ఇరాన్ విదేశాంగ మంత్రి హెచ్చరిక

టెహ్రాన్: ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. తమ జోలికి రావొద్దని, ప్రతీకార దాడులు చేసే ఆలోచన ఉంటే మానుకోవాలని ఇరాన్ విదేశాంగ మంత్రి హొస్సేన్ అమీర్ అబ్దల్లాహియాన్ ఇజ్రాయెల్‌ను హెచ్చరించారు. ఇస్ఫహాన్ సిటీలో వైమానిక స్థావరం, అణు కార్యక్రమాల ప్రాంతంలోకి చొచ్చుకొచ్చినవి డ్రోన్లు కాదని, అవి తమ పిల్లలు ఆడుకునే బొమ్మలు అని చెప్పారు. ఇజ్రాయెల్ ఈ డ్రోన్ల దాడికి పాల్పడినట్లు ఇంకా నిర్ధారణ కాలేదని, దీనిపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. ఒకవేళ ఇజ్రాయెల్ నిజంగా డ్రోన్ దాడులకు పాల్పడినట్లు తేలితే తమ ప్రతిస్పందన కఠినంగా ఉంటుందని అన్నారు. ఇజ్రాయెల్ దాడి చేయలేదని నిర్ధారణ అయితే ఈ వ్యవహారానికి ఇక్కడితో ముగింపు పలుకుతామని పేర్కొన్నారు. ఇస్ఫహాన్ నగరంపై శుక్రవారం ఇజ్రాయెల్ దాడి చేసినట్లు అమెరికా వెల్లడించిన సంగతి తెలిసిందే.

మీమ్స్... ఎలక్షన్ మేనియా



- ప్రత్యర్థులపై ప్రచారాస్త్రంగా వాడుతున్న పార్టీలు
- ఓటర్లలో అవగాహన కోసం ఈసీ మీమ్స్ బాట

ప్రత్యర్థి నేతలపై దుమ్మెత్తిపోయాలన్నా, సొంత అభ్యర్థిని ప్రశంసల్లో ముంచెత్తాలన్నా పార్టీలకు టక్కున గుర్తొస్తున్న సరికొత్త ప్రచారాస్త్రం... మీమ్. బాలీవుడ్ సినిమాల్లో బాగా క్లిక్కయిన సన్నివేశాల ఫొటోలకు చక్కటి క్యాప్షన్‌ను జత చేసి ఓటరు మనసును తాకేలా సూటిగా, హాస్యభరితంగా తయారవుతున్న మీమ్స్ ఎన్నికల పండుగకు కొత్త కళ తెచ్చాయి. భారీ ప్రచార సభ ద్వారా సాధించలేని దాన్ని ఒక్క ఆన్‌లైన్ పోస్టర్ మీమ్‌తో సాధించవచ్చని పార్టీలు నమ్ముతున్నాయి. అందుకే ఇన్‌స్టాగ్రామ్ మొదలుకుని ఫేస్‌బుక్, వాట్సాప్, 'ఎక్స్' దాకా ప్రతి సామాజిక మాధ్యమంలోనూ మీమ్స్‌తో హోరెత్తిస్తున్నాయి... - న్యూఢిల్లీ

ఈసీ... నేను సైతం

ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రాధాన్యతను యువ, తొలి ఓటర్లకు తెలియజేప్పేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కూడా మీమ్స్ బాట పట్టడం విశేషం! ఒక్క వాక్యంతో, ఫేమస్ సినీ మా డైలాగ్‌తో కూడిన మీమ్స్ ద్వారా ఓటర్ల ముఖంపై నవ్వులు పూలు పూయిస్తోంది. పోలింగ్‌పై ఓటర్లలో అవగాహన పెంచుతోంది. యే జవానీ హై దీవానీ సినిమాలోని స్టిల్‌తో ఈసీ బుధవారం ఎక్స్‌లో ఒక మీమ్ పోస్ట్ చేసింది. తొలిసారి ఓటర్లు 'ఎన్నికల పర్వం.. దేశానికే గర్వకారణం' అని వ్యాఖ్యానిస్తున్నట్లు ఉన్న ఒక మీమ్ కూడా నెట్టింట తెగ వైరలైంది. హిందీ ఆల్‌టైం హిట్ దిల్‌వాలే దుల్హనియా లే జాయేంగేలోని క్లైమాక్స్‌లో వచ్చే ట్రెయిన్ సీన్‌నూ ఈసీ అందమైన మీమ్‌గా మలచింది. పరుగు తీస్తున్న హీరోయిన్ కాజోల్‌తో షారుఖ్ ఖాన్ ' త్వరగా రా సిమ్రాన్, ఓటేయడానికి ఇంటికెళ్లాలి' అన్నట్టుగా సృష్టించిన మీమ్ అందరికీ తెగ నచ్చేసింది. శుక్రవారం తొలి దశ పోలింగ్ నాడు ఓటర్లు పోటెత్తిన ఫొటోలను 'నా ఓటు నా హక్కు', 'మన పోలింగ్ బూత్‌కు స్వాగతం', 'అతిపెద్ద ఓటింగ్ వేడుకకు ఇదే మా ఆహ్వానం' వంటి క్యాప్షన్లతో మీమ్స్‌ను షేర్ చేసింది. వీటిపై ఓటర్ల అభిప్రాయాలనూ కోరింది!

దూరదర్శన్ కూడా

దూరదర్శన్ సైతం తన ఎక్స్ ఖాతాలో హిట్ హిందీ సినిమా 'గంగూభాయ్ కఠియావాడీ' థీమ్‌తో ఎలక్షన్ మీమ్‌ను గురువారం పోస్ట్ చేసింది. 'ప్రపంచంలోనే గొప్పవైన ఎన్నికల్లో మీ ఓటు 'అమూల్'యం' అంటూ అమూల్ క్లాసిక్ పోస్టర్‌తో కూడిన మీమ్‌ను కూడా పోస్ట్ చేసింది!

ఎన్డీఏ వర్సెస్ ఇండియా

ఎన్డీఏ వర్సెస్ ఇండియా హ్యాష్‌ట్యాగ్‌తో బీజేపీ, ఆప్, కాంగ్రెస్ తదితర పార్టీల మధ్యా పోస్టర్ వార్ సాగుతోంది. 'ప్రాణాలైనా పణంగా పెడతాం. రాజ్యాంగంపై కన్నేస్తే ఊరుకోం' అంటూ ఆప్ ఒక డిజిటల్ బ్యానర్‌ను ఎక్స్‌లో పోస్ట్ చేసింది. మోదీని లక్ష్యంగా చేసుకుని మీమ్స్‌తో సోషల్ మీడియాను ముంచెత్తుతోంది. 'బీజేపీ హటావో, సంవిధాన్ బచావో' అంటూ మోదీ ఫొటోతో ఓ పోస్ట్‌ను జతచేసింది. ఆప్ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను కటకటాలపాలు చేసిన మోదీ సర్కార్‌ను వ్యతిరేక ఓటుతో పోటు పొడవాలంటూ పిలుపునిచ్చింది. 'జైలుకు ఓటుతో జవాబు' అంటూ ఆన్‌లైన్ ప్రచారానికీ తెరతీసింది. బీజేపీ మేనిఫెస్టోను అబద్ధాల చిట్టాగా అభివర్ణిస్తూ ఆప్ పోస్ట్ చేసిన వీడియో కూడా వైరలైంది. 'మోదీ గ్యారెంటీ, దేశాభివృద్ధి మాత్రమే కాదు, వారసత్వం కూడా' అన్న బీజేపీ పోస్టుకు వెటకారపు వీడియోలతో కాంగ్రెస్ బదులిచ్చింది. 'ఉపాధి లేక కోట్లాది మంది నిరుద్యోగులుగా మిగిలిపోయారు. సంపన్నులేమో నిక్షేపంగా ఉన్నారు' అంటూ మీమ్ ద్వారా ఎద్దేవా చేసింది. 'అవినీతి స్కూల్లో పాఠాలు బోధిస్తున్న ప్రధాని' అంటూ రాహుల్ 'ఎక్స్'లో పలు పోస్టులు చేశారు. తుది దశ పోలింగ్ జరిగే జూన్ ఒకటో తేదీ దాకా పార్టీల మధ్య మీమ్స్ వార్ ఉధృతంగా సాగేలా కన్పిస్తోంది.

దూరదర్శన్ లోగో రంగుపై రగడ

- ఎరుపు నుంచి కాషాయంలోకి మారిన లోగో
- కొత్త అవతారంలో దర్శనం ఇస్తున్నామన్న డీడీ న్యూస్
- ప్రభుత్వ రంగ సంస్థలను కాషాయీకరణ చేస్తున్నారని విపక్షాల ఆగ్రహం

న్యూఢిల్లీ: దూరదర్శన్ లోగో రంగు మారిపోయింది. ప్రేక్షకులకు సుపరిచితమైన ఎరుపు రంగులోని లోగో ఇప్పుడు కాషాయ వర్ణంలో కనిపిస్తోంది. ఈ మార్పుపై వివాదం మొదలైంది. ఇదంతా అధికార బీజేపీ కుట్ర అని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. కొత్త రంగులో ఉన్న లోగోపై వివరణ ఇస్తూ దూరదర్శన్‌కు చెందిన డీడీ న్యూస్ ఇంగ్లీష్ ఛానల్ ఒక వీడియోను 'ఎక్స్'లో పోస్టు చేసింది. విలువలు మారలేదని, కానీ మేం ఇప్పుడు కొత్త అవతారంలో దర్శనం ఇస్తున్నామని పేర్కొంది. గతంలో ఎన్నడూ లేని రీతిలో వార్తా ప్రయాణానికి స్వాగతం, డీడీ న్యూస్‌ను కొత్తగా అనుభూతి చెందండి అని సూచించింది. దూరదర్శన్ లోగో రంగును మార్చడాన్ని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ప్రసార భారతి మాజీ సీఈఓ జవహర్ సిర్కార్ తప్పుపట్టారు. ఆ లోగోను కాషాయం రంగులోకి మార్చడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మార్పు చాలా బాధగా ఉందని అన్నారు. ప్రసార భారతి ఇప్పుడు ప్రచార భారతిగా మారిపోయిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో దూరదర్శన్ లోగో రంగు మార్చడం ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లు అవుతుందని పేర్కొన్నారు. జాతీయ ప్రసార సంస్థను కాషాయీకరణ చేస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు చేశారు. లోగో రంగు మార్పుపై కాంగ్రెస్ సీనియర్ నేత మనీశ్ తివారీ సైతం స్పందించారు. ప్రభుత్వ రంగ సంస్థలను చెరబట్టడంలో భాగంగానే దూరదర్శన్ లోగో రంగును కాషాయంగా మార్చారని బీజేపీపై మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాషాయీకరణ చేస్తున్నారని ఆక్షేపించారు. తటస్థంగా పనిచేసే సంస్థగా పేరున్న దూరదర్శన్ విశ్వసనీయతను దెబ్బ తీయొద్దని సూచించారు. అయితే, 1959లో దూరదర్శన్‌ను ప్రారంభించినప్పుడు లోగో కాషాయం రంగులోనే ఉండేదని, ఆ తర్వాత ఎరుపు రంగులోకి మార్చారని బీజేపీ నేతలు చెబుతున్నారు. ఒరిజినల్ లోగోను పునరుద్ధరిస్తే అభ్యంతరం ఎందుకని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అది నారింజ రంగు: గౌరవ్ ద్వివేది

దూరదర్శన్ లోగో నారింజ రంగులో ఉందని, కాషాయం రంగు కాదని ప్రసార భారతి సీఈఓ గౌరవ్ ద్వివేది స్పష్టం చేశారు. ప్రేక్షకులకు కంటికి ఇంపుగా కనిపించడానికే ఈ రంగులోకి లోగోను మార్చినట్లు తెలిపారు. కేవలం లోగోనే కాదు.. మొత్తం లుక్, ఫీల్‌ను అప్‌గ్రేడ్ చేశామని అన్నారు. దూరదర్శన్ లోగో రంగుతో బీజేపీకి సంబంధం ఉందనడం సరైంది కాదని ప్రసార భారతి వర్గాలు వెల్లడించాయి.



ఎన్నికల వి-చిత్రం

ఓటు హక్కు ప్రాముఖ్యంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన పెయింటింగ్ కార్యక్రమంలో సృజనాత్మకతను ప్రదర్శిస్తున్న విద్యార్థులు, యువత. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ శనివారం ఇందుకు వేదికైంది.

ఎలక్షన్ బీట్

మొరాదాబాద్ బీజేపీ అభ్యర్థి మృతి



లక్నో: ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్ లోక్‌సభ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి కువర్ సర్వేశ్ కుమార్(72) అకస్మాత్తుగా కన్నుమూశారు. కొంతకాలంగా గొంతు సంబంధ రుగ్మతతో బాధపడుతున్న కుమార్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో కుటుంబసభ్యులు శుక్రవారం ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేర్పించారు. శనివారం ఆయన ఆస్పత్రిలోనే తుదిశ్వాస విడిచారని యూపీ బీజేపీ చీఫ్ భూపేంద్ర చౌదరి తెలిపారు. ఆయన బరిలో ఉన్న మొరాదాబాద్ నియోజకవర్గానికి ఈ నెల 19వ తేదీన మొదటి దశలో పోలింగ్ పూర్తయింది. 2014 ఎన్నికల్లో మొరాబాద్ నుంచి లోక్‌సభకు ఎన్నికైన కుమార్ మొరాదాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఐదు పర్యాయాలు ఎమ్మెల్యే అయ్యారు. కుమార్‌కు భార్య సాధన, కుమారుడు, కూతురు ఉన్నారు.

బీజేపీ కోసమే ఏడు దశలు: మమత

మాల్దా: అధికారాన్ని వాడుకుంటూ ప్రధాని మోదీ, ఆయన మంత్రి వర్గం విస్తృతంగా ప్రచారం చేసుకునేందుకే ఎన్నికల కమిషన్ ఏడు దశల్లో లోక్‌సభ పోలింగ్ చేపట్టిందని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. మోదీ, ఆయన కేబినెట్ సహచరులు ప్రత్యేక విమానాల్లో తిరుగుతూ ప్రతి దశ పోలింగ్‌లోనూ ప్రచారంలో ప్రతిపక్షంపై పైచేయి సాధించాలనే ఏప్రిల్ 19 మొదలుకొని జూన్ ఒకటో తేదీ వరకు సుదీర్ఘ ఎన్నికల ప్రణాళిక రూపొందించిందని ఈసీపై మండిపడ్డారు. మాల్దా జిల్లా గజోల్‌లో శనివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో మమత మాట్లాడారు. 'గతంలో మేకల్లా ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేది, ఈసారి మాత్రం జూన్ ఒకటో తేదీ వరకు పొడిగించటంతో ప్రధాని మోదీ సైనిక విమానాల్లో ఎన్నికల ప్రచారానికి తిరుగుతున్నారు. బీజేపీ నేతలు హెలికాప్టర్లను కూడా బుక్ చేసుకుంటుండటంతో ప్రతిపక్ష నేతలు ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొనే అవకాశం లేకుండా పోతోంది'అని ఆమె ఆరోపించారు.

మోదీ బీజేపీకే ప్రధాని: శరద్ పవార్

ఛత్రపతి శంభాజీనగర్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఎన్సీపీ(ఎస్పీ)చీఫ్ శరద్ పవార్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'ప్రధానమంత్రి హోదాలో ఉన్న యావత్తు దేశానికి చెందిన వ్యక్తి. దేశాన్ని ముందుకు నడపాల్సిన బాధ్యత ఆయనదే. కానీ, మోదీ ప్రసంగాల్ని చూస్తే ఆయన బీజేపీకే ప్రధాని తప్ప, దేశానికి కాదనిపిస్తోంది'అని పేర్కొన్నారు. 'మోదీ ఒక్కోసారి దేశ ప్రథమ ప్రధాని నెహ్రూను, కొన్ని సార్లు రాహుల్ గాంధీని, నన్ను విమర్శిస్తున్నారు. అందుకు బదులుగా దేశానికి ఏం చేశారో ఆయన, బీజేపీ ప్రజలకు చెప్పాలి'అని అన్నారు. మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌లో శనివారం జరిగిన ఎన్నికల ర్యాలీలో శరద్ పవార్ మాట్లాడారు.

నియంతృత్వ మోదీ ప్రభుత్వం: ప్రియాంక

పత్తనంతిట్ట: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీ వాద్రా నిప్పులు చెరిగారు. అది అహంకార, నియంతృత్వ ప్రభుత్వమన్నారు. సమరయోధుల రుధిరంతో రూపుదిద్దుకున్న భారత రాజ్యాంగాన్ని మారుస్తామంటూ అహంకారంతో మాట్లాడుతోందని ప్రియాంక మండిపడ్డారు. ప్రధాని మోదీ ఆదేశాల మేరకే రాష్ట్రాల్లో ఎన్నికైన ప్రతిపక్ష ప్రభుత్వాలను అస్థిర పరుస్తున్నారని ఆరోపించారు. సామాన్యులు పెరుగుతున్న ధరలతో ఓ పక్క సతమతమవుతుండగా తప్పుడు ఆర్థిక గణాంకాలతో ప్రజలను బీజేపీ మభ్యపెడుతోందని తెలిపారు. శనివారం ఆమె కేరళలో ఎన్నికల ప్రచార ర్యాలీల్లో పాల్గొన్నారు.

సూరత్ కాంగ్రెస్ అభ్యర్థికి తిప్పలు

సూరత్: గుజరాత్‌లోని సూరత్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయడానికి కాంగ్రెస్ టికెట్ దక్కించుకున్న నీలేశ్ కుంభానీకి కొత్త తిప్పలు మొదలయ్యాయి. ఆయన అభ్యర్థిత్వం ప్రమాదంలో పడింది. గుర్తింపు పొందిన పార్టీ అయితే.. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థిని అదే నియోజవర్గంలో ఓటరుగా ఉన్న ఒకరు ప్రతిపాదించాల్సి ఉంటుంది. అభ్యర్థి నామినేషన్ పత్రాల్లో ప్రతిపాదించే వ్యక్తి సంతకం చేయాలి. కాగా నీలేశ్ కుంభానీ ముగ్గురిని ప్రపోజర్స్‌గా పెట్టుకున్నారు. నీలేశ్ కుంభానీ సమర్పించిన నామినేషన్ పత్రాల్లో సంతకం చేసిన ఈ ముగ్గురు వ్యక్తులూ ఇప్పుడు ఎదురుతిరిగారు. తాము ఆ సంతకాలు చేయలేదని తేల్చిచెప్పారు. ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారికి ఒక అఫిడవిట్ సమర్పించారు. దీంతో నీలేశ్ కుంభానీకి జిల్లా ఎన్నికల అధికారి ఆదివారం ఉదయం 11 గంటల వరకు సమయం ఇచ్చారు. వివరణ ఇవ్వాలని ఆదేశించారు.

రిజర్వేషన్లపై కాంగ్రెస్ అబద్ధాలు: అమిత్ షా

జైపూర్: రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు కోటాను ఎత్తివేయాలని కాంగ్రెస్ అనుకుంటే బీజేపీ అలా జరగనివ్వదని ఆయన స్పష్టం చేశారు. ఇదే మోదీ గ్యారెంటీ అని ఆయన ప్రకటించారు. ఇస్లామిక్ అతివాద సంస్థ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా(పీఎఫ్ఐ)పై నిషేధాన్ని తొలగించాలని కూడా కాంగ్రెస్ భావిస్తోందని అమిత్ షా అన్నారు. 'పార్లమెంట్ మెజారిటీ సాధించిన కాంగ్రెస్ పార్టీ గతంలో దేశంలో ఎమర్జెన్సీ తెచ్చింది. 2014, 2019 ఎన్నికల్లో మెజారిటీ సాధించినా, మేం రిజర్వేషన్లను తీసేయలేదు. ఆర్టికల్ 370 రద్దు చేశాం. సీఏఏ తీసుకొచ్చాం. మహిళలకు రిజర్వేషన్లు కల్పించాం'అని ఆయన వివరించారు.

తొలి దశలో 65.5 శాతం పోలింగ్!

నేడు తుది శాతాలు వెల్లడించనున్న ఈసీ

న్యూఢిల్లీ: శనివారం అందిన తాజా గణాంకాల ప్రకారం లోక్‌సభ ఎన్నికల తొలి దశలో 65.5 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలుస్తోంది. గణాంకాలను కేంద్ర ఎన్నికల సంఘం ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 102 ఎంపీ స్థానాలకు శుక్రవారం పోలింగ్ జరిగిన విషయం విదితమే. తొలి దశలోనే ఎక్కువ స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. ఈసారి ఎక్కువగానే పోలింగ్ శాతం నమోదైందని ఈసీ ఇప్పటికే తెలిపింది. 2019లో ఇవే స్థానాలకు జరిగిన ఎన్నికల్లో 69.43 శాతం పోలింగ్ నమోదైంది. ఆనాడు 91 స్థానాలకు పోలింగ్ జరిగింది. ఎన్నికల సంఘం ఆదివారం తుది గణాంకాలు వెల్లడించే అవకాశం ఉంది.

వయనాడూ తరిమికొడుతుంది

రాహుల్‌కు మోదీ చురక



నాందేడ్/చిక్కబళ్లాపూర్: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి ప్రధాని నరేంద్ర మోదీ చురక అంటించారు. కాంగ్రెస్ యువరాజు 2019లో ఉత్తరప్రదేశ్‌లోని ఆమేథీ నుంచి పారిపోయినట్లుగానే 2024లో కేరళలోని వయనాడ్ నుంచి పారిపోవడం ఖాయమని చెప్పారు. ఈ నెల 26న జరిగే పోలింగ్ కోసం ఎదురుచూస్తున్న రాహుల్‌కు పరాభవం తప్పదన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వయనాడ్ ప్రజలు రాహుల్‌ను చిత్తుచిత్తుగా ఓడించబోతున్నారని స్పష్టం చేశారు. ఆమేథీని వదిలేసి వయనాడ్‌ను వెతుక్కున్నట్లుగా, ఇప్పుడు మరో స్థానం వెతుక్కోవాల్సిందేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక తీగలాంటిదని, దానికి వేర్లు, కొమ్మలు లేవని అన్నారు. ఆ తీగకు ఆధారం కల్పించాలని చూసినా ఎలాంటి ఉపయోగం ఉండదని చెప్పారు. కాంగ్రెస్‌ను నమ్ముకుంటే అధోగతేనని పరోక్షంగా తేల్చేశారు. శనివారం మహారాష్ట్రలోని నాందేడ్, పర్భానీ, కర్ణాటకలోని చిక్కబళ్లాపూర్‌లో సార్వత్రిక ఎన్నికల ప్రచార సభల్లో ప్రధాని మోదీ ప్రసంగించారు. 'వికసిత్ భారత్' సాకారం కావాలంటే ప్రతిపక్ష 'ఇండియా' కూటమిని ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ఫలితాలు వెలువడకముందే కాంగ్రెస్ పరాజయాన్ని అంగీకరించిందని పేర్కొన్నారు. దేశాన్ని విభజించిన పాపం కాంగ్రెస్‌దేనని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని జమ్మూకశ్మీర్‌లో అమలు చేయకుండా కాంగ్రెస్ అడ్డుకుందని ఆరోపించారు. మహారాష్ట్రలో ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్, నకిలీ శివసేన పార్టీలు ఉగ్రవాది యాకూబ్ మెమన్ సమాధిని సుందరంగా అలంకరించడంలో బిజీగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇండియా కూటమి గెలిస్తే మహారాష్ట్రలోని మరఠ్వాడాలో మళ్లీ నిజాం పాలన వస్తుందన్నారు. ఇక్కడ రజాకార్ ఆలోచనా ధోరణి అధికంగా కనిపిస్తోందని ఆక్షేపించారు.

తాను పేద కుటుంబంలో జన్మించానని, పేదరికం స్వయంగా అనుభవించానని, పేదల కష్టాలు తనకు తెలుసని ప్రధానమంత్రి మోదీ వెల్లడించారు. పేదలెవరూ తనలాగా కష్టాలు పడకుండా చూడాలన్నదే తన ప్రయత్నమని పేర్కొన్నారు. తనను పదవి నుంచి తొలగించడానికి మన దేశంలోని, విదేశాల్లోని కొందరు బడా వ్యక్తులు, శక్తివంతమైన వ్యక్తులు చేతులు కలిపారని ప్రధాని మోదీ ఆరోపించారు.

మోదీ అవినీతి పాఠశాల

రాహుల్ గాంధీ విమర్శలు



న్యూఢిల్లీ/భాగల్‌పూర్: ప్రధాని మోదీపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమ వేదికగా మరోసారి విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా మోదీ సర్కార్ కోట్లు గడించిందంటూ రాహుల్ 'ఎక్స్'లో పలు పోస్టులు పెట్టారు. '' దేశంలో 'అవినీతి పాఠశాల'ను మోదీ నడుపుతున్నారు. ఆ స్కూల్లో అవినీతి శాస్త్రాన్ని చక్కగా బోధిస్తున్నారు. విరాళాల వ్యాపారం అనే చాప్టర్‌సహా ప్రతీదీ ఆయన సోదాహరణంగా విడమరిచి చెబుతున్నారు. దర్యాప్తు సంస్థలతో దాడులు చేయించి, బెదిరించి రాజకీయ పార్టీ కోసం విరాళాలు ఎలా రాబట్టాలి?. సొమ్ము చేతికందాక ప్రభుత్వ కాంట్రాక్టులను ఎలా వంతుల వారీగా ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పాలి. అవినీతిపరులు తమ పార్టీలో చేరాక సచ్ఛీలురుగా, వారి అవినీతి మరకలను మటుమాయం చేసే వాషింగ్ మెషీన్ ఎలా పనిచేస్తుంది? బెయిలు-జైలు ఆటను ఎలా ఆడాలి? దర్యాప్తు సంస్థలను రికవరీ ఏజెంట్లుగా ఎలా వాడుకోవాలి?.. ఇలా పలు చాప్టర్లను మోదీ చక్కగా బోధిస్తారు'' అని రాహుల్ వ్యాఖ్యానించారు. బీజేపీ ఎలక్టోరల్ బాండ్ల అంశంపై కాంగ్రెస్ రూపొందించిన కొత్త అడ్వర్టయిజ్‌మెంట్‌ను రాహుల్ షేర్‌చేశారు. '' అవినీతి నేతల సామ్రాజ్యంగా బీజేపీ తయారైంది. తమ నేతలకు అవినీతి క్రాష్‌కోర్స్ నేర్పిస్తున్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ప్రజలు ఇప్పుడు భారీ మూల్యం చెల్లించుకుంటున్నారు. ఈ కరప్షన్ స్కూల్‌ను మేం అధికారంలోకి రాగానే శాశ్వతంగా మూయించేస్తాం'' అని రాహుల్ వ్యాఖ్యానించారు.

సంపన్నుల బాగోగులే పట్టించుకుంటారు

బిహార్‌లో తొలిసారిగా లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి వచ్చిన రాహుల్ శనివారం భాగల్‌పూర్‌లో సభలో ప్రసంగించారు. '' మన దేశంలో 22 మంది కుబేరులున్నారు. రోజుకు రూ.100 సంపాదించే 70 కోట్ల మంది భారతీయుల ఆస్తికి సమానమైన సంపద ఈ 22 మంది వద్దే పోగుబడింది. ఇలాంటి సంపన్నుల బాగోగులే మోదీ సర్కార్ పట్టించుకుంటుంది. దళితులు, గిరిజనులు, పేదలకు సమానంగా అన్ని దక్కాలంటూ నిర్దేశించే భారత రాజ్యాంగానికి ఈ కుబేరులు, మోదీ సర్కార్ ప్రమాదకరంగా పరిణమించారు'' అని రాహుల్ ఆరోపించారు.

గాజాలో చిన్నారులు సహా 9 మంది మృతి


రఫా: అష్ట దిగ్బంధనం చేసిన గాజాపై ఇజ్రాయెల్ ఆర్మీ నిరాటంకంగా దాడులు కొనసాగిస్తూనే ఉంది. శుక్రవారం రాత్రి రఫా శివారు టెల్ సుల్తాన్‌లోని నివాసభవనంపై జరిగిన వైమానిక దాడిలో ఆరుగురు చిన్నారులు సహా మొత్తం 9 మంది మృత్యువాతపడ్డారు. అందరూ ఒకే కుటుంబానికి చెందిన వారని బంధువులు తెలిపారు. ఇజ్రాయెల్ యథేచ్ఛగా సాగిస్తున్న దాడులతో భీతిల్లిన గాజా జనాభా 23 లక్షల మందిలో సగం మంది ఈజిప్టు సరిహద్దులకు సమీపంలో ఉన్న రఫాలోనే తలదాచుకుంటున్నారు. ఇజ్రాయెల్ దాడుల ఫలితంగా 24 గంటల వ్యవధిలో 37 మంది చనిపోగా, మరో 68 మంది గాయాలతో ఆస్పత్రులకు వచ్చారని గాజా ఆరోగ్య శాఖ శనివారం తెలిపింది. దీంతో, గతేడాది అక్టోబర్ నుంచి గాజాలో ప్రాణాలు కోల్పోయిన పాలస్తీనియన్ల సంఖ్య 34,049కు, క్షతగాత్రుల సంఖ్య 76,901కి చేరిందని వెల్లడించింది.

మరో వైపు, ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లోని నూర్ షామ్స్ శరణార్థి శిబిరం, చుట్టుపక్కల ప్రాంతాలపై శుక్రవారం జరిగిన దాడిలో 10 మంది మిలిటెంట్లు చనిపోయారని ఇజ్రాయెల్ ఆర్మీ తెలిపింది. నూర్‌షామ్స్‌కు సమీపంలోని టుల్కారెమ్‌లో ఇజ్రాయెల్ ఆర్మీతో భీకర ముఖాముఖి పోరు సాగుతోందని ఇస్లామిక్ జిహాద్ అనుబంధ సరయా అల్ ఖుద్స్ వెల్లడించింది.

అర్హతతోనే అందలం

- వారసత్వ రాజకీయాలు అనేవి ఒట్టి మాటలు
- పీటీఐ ఇంటర్వ్యూలో బీవై విజయేంద్ర

తన తండ్రి, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బీఎస్ యడియూరప్ప నుంచి రాజకీయ వారసత్వం తీసుకున్నారన్న ఆరోపణలను రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బీవై విజయేంద్ర కొట్టిపారేశారు. శనివారం పీటీఐతో ముఖాముఖిలో ప్రస్తావించిన పలు అంశాలు ఆయన మాటల్లోనే..



ఇంటర్వ్యూ

రాజకీయ వారసత్వం

''నా తండ్రి యడియూరప్ప నన్ను రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం వాస్తవమైతే పార్టీ సీనియర్ నేతలు కేఎస్ ఈశ్వరప్ప, బసవగౌడ పాటిల్ యత్నాల్ ఆరోపణలతో ఏకీభవిస్తా. కానీ నన్ను పార్టీ అధిష్టానం నియమించింది. రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించడం, నాయకత్వ లక్షణాలు ఉన్న వ్యక్తులనే పదవులు వరిస్తాయి. ఇక్కడ రాజకీయ వారసత్వం అన్న మాటే లేదు. అదంతా ఒట్టి మాటలు. పుష్కరకాలంగా నా పనితీరు మెచ్చే నాకు ఈ పదవీబాధ్యతలు అప్పగించారు.

అధ్యక్షుడిగా కొనసాగడంపై..

'కర్ణాటకలోని అన్ని ఎంపీ స్థానాలను బీజేపీ గెల్చుకుంటే పైరవీపై పొందిన పార్టీ చీఫ్ పోస్ట్‌కు ఢోకా ఉండదని కొందరు అనుకోవచ్చు. అదంతా అబద్ధం. నా లక్ష్యం లోక్‌సభ లేదంటే వచ్చే జిల్లా పంచాయతీ ఎన్నికలో కాదు. రాష్ట్రంలో పార్టీని విస్తరించాలి. పార్టీని బలపరచాలి. ఇదే నా సంకల్పం. ఒకప్పుడు రాష్ట్రం బీజేపీకి పెట్టని కోట. తర్వాత కొన్ని అనివార్యకారణాలతో బలహీనపడింది. ఇప్పుడు పాత మైసూరు, హైదరాబాద్ (కల్యాణ) కర్ణాటకసహా రాష్ట్రమంతటా కమలం పార్టీకి పూర్వ వైభవం తెస్తా.

కరిష్మా గల నేతల కొరత

'దాదాపు 40 ఏళ్లపాటు యడియూరప్ప కన్నడ బీజేపీ రాజకీయల్లో కీలకభూమిక పోషించారు. ఇప్పుడు ఆయన స్థానాన్ని భర్తీ చేసే గొప్ప సీనియర్ నేత లేరు అనేది వాస్తవమే. కానీ ఇప్పుడు యువతరానికి ప్రాధాన్యతనివ్వాల్సిన సమయం వచ్చింది. అందుకే నా లాంటి వారికి పార్టీ బాధ్యతలు అప్పగిస్తోంది. యువత రాజకీయాల్లో మరింత క్రియాశీలకంగా ఉంటూ నాయకులుగా రాణించేందుకు కష్టపడుతున్నా. ఇది సమిష్టి కృషితోనే సాధ్యం. యడియూరప్ప ముందుండి నడిపించకున్నాసరే పార్టీ ముందుకెళ్లడం సవాల్‌తో కూడిన వ్యవహారమే. ఈ క్లిష్ట పరిస్థితులను ఎలాగైనా అధిగమించాల్సిందే.

ఈశ్వరప్ప తిరుగుబాటుపై..

''పార్టీ కేంద్ర నాయకత్వం ఆజ్ఞలను ధిక్కరించి పార్టీ సీనియర్ నేత ఈశ్వరప్ప స్వతంత్ర అభ్యర్థిగా నా సోదరుడు బీవై రాఘవేంద్రపై పోటీకి నిలబడ్డారు. ఈశ్వరప్పపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో పార్టీయే నిర్ణయిస్తుంది. హవేరీలో తన కుమారుడికి టికెట్ ఇవ్వలేదనే అక్కసుతో ఈశ్వరప్ప శివమొగ్గలో పోటీకి దిగారు. పనితీరు, సమర్థతను బట్టే అభ్యర్థుల ఎంపిక జరిగింది. సిట్టింగ్ ఎంపీలు, స్థానిక నేతలు, కార్యకర్తల అభిప్రాయాలను నమో యాప్ ద్వారా తీసుకునే అధిష్టానం తుది జాబితా సిద్ధంచేసింది.

అసమ్మతి సమసిపోవడంపై..

అభ్యర్థుల ఎంపికపై కొద్దిరోజులుగా ఎగసిన అసమ్మతి ఇప్పుడు సద్దుమణిగింది. ఇది ప్రచారపర్వానికి సానుకూల బాటలు పరిచింది. పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని స్పష్టమైన అంచనా ఉన్నపుడు ప్రతి ఎంపీ స్థానంలో టికెట్ కోసం ఆరేడు మంది ఆశావహులు ఉండటం సహజం. మోదీ నాయకత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి ప్రతీక ఇది. కేంద్ర నిధుల కోసం వేచిచూడకుండా సీఎం సిద్ధరామయ్య తక్షణ ఉపశమనం కోసం రాష్ట్ర నిధులను ఖర్చుచేయొచ్చుకదా. రాష్ట్ర ప్రజలకు సీఎం అన్యాయం చేస్తున్నారు. - న్యూఢిల్లీ

తిహార్ జైలులో కేజ్రీవాల్ హత్యకు కుట్ర

- ఇన్సులిన్ ఇవ్వకుండా మృత్యువు దిశగా నడిపిస్తున్నారు
- మంత్రి భరద్వాజ్ ఆగ్రహం


సాక్షి, న్యూఢిల్లీ: మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి తిహార్ జైలులో ఉన్న ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను హత్య చేసేందుకు కుట్ర జరుగుతోందని ఆప్ నేత, ఢిల్లీ ఆరోగ్య శాఖ మంత్రి సౌరభ్ భరద్వాజ్ శనివారం ఆరోపించారు. కేజ్రీవాల్‌ను క్రమంగా మృత్యువు దిశగా నడిపిస్తున్నారని, ఇందులో భాగంగానే కేజ్రీవాల్‌కు ఇన్సులిన్ ఇవ్వడం లేదని, డాక్టర్లను సంప్రదించేందుకు అనుమతించడం లేదని విమర్శించారు. ఆయనను నెమ్మదిగా మృత్యువు కబళించేలా చేయాలన్నదే జైలు అధికారుల పన్నాగమని మండిపడ్డారు. డయాబెటిస్ బాధితుడైన కేజ్రీవాల్‌కు ఇన్సులిన్ ఇవ్వకపోవడం వెనుక బీజేపీ, కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ కుట్ర ఉందని తెలిపారు. అయితే, అరెస్టు కంటే ముందు కేజ్రీవాల్ ఇన్సులిన్ తీసుకోవడం ఆపేశారని అధికార వర్గాలు తెలిపాయి. ఢిల్లీ మద్యం కుంభకోణంలో అప్రూవర్‌గా మారిన శరత్ చంద్రారెడ్డి నుంచి బీజేపీ రూ.60 కోట్లు నొక్కేసిందని, దీనిపై ఈడీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆప్ నేత, రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ ప్రశ్నించారు. శరత్‌చంద్రారెడ్డి ఎలక్టోరల్ బాండ్ల రూపంలో బీజేపీకి రూ.60 కోట్లు సమర్పించుకున్నట్లు తేలిందని గుర్తుచేశారు.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా
ఆదివారం । 21 । ఏప్రిల్ । 2024



రూ.లక్ష విరాళం

మోపిదేవి: శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో శాశ్వత నిత్యాన్నదానానికి విజయవాడకు చెందిన హేమంత్, అశోక్ రూ. 1,00,001 విరాళం అందజేశారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 507.50 అడుగుల వద్ద ఉంది. కుడికాలువకు 5,700 క్యూసెక్కులు విడుదలవుతోంది.



చెస్ పోటీలు ప్రారంభం

రాష్ట్ర స్థాయి అండర్–17 చెస్ పోటీలు కానూరులోని గ్రీన్ స్కూల్లో శనివారం ప్రారంభమయ్యాయి. రెండురోజులు పోటీలు జరుగుతాయి. –8లో▸

న్యూస్‌రీల్

23న గిరిప్రదక్షిణ

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీదుర్గా మల్లేశ్వరస్వామివార్లు కొలువై ఉన్న ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ ఈ నెల 23వ తేదీ ఉదయం నిర్వహించడానికి దేవస్థాన వైదిక కమిటీ నిర్ణయించింది. చైత్ర పౌర్ణమిని పురస్కరించుకుని 23వ తేదీ మంగళవారం ఉదయం 5.55 గంటలకు ఇంద్రకీలాద్రి ఘాట్‌రోడ్డులోని కామధేను అమ్మవారి ఆలయం నుంచి గిరి ప్రదక్షిణ ప్రారంభం కానుంది. సుమారు 8 కిలోమీటర్ల మేర సాగే ప్రదక్షిణలో శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీపై ఊరేగిస్తారు. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ జరిగే గిరి ప్రదక్షిణలో భక్తులు పాల్గొని తరించాలని ఆలయ అధికారులు కోరుతున్నారు.

అసిస్టెంట్ కలెక్టర్‌గా శుభం నోఖ్వాల్ బాధ్యతల స్వీకరణ



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌గా ఐఏఎస్ 2023 బ్యాచ్‌కు చెందిన శుభం నోఖ్వాల్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఢిల్లీరావును మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిష్పక్షపాతంగా ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడానికి చేసిన ఏర్పాట్లను ఢిల్లీరావు నుంచి అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ కార్యకలాపాలు, ఫిర్యాదుల నిర్వహణ వ్యవస్థ, రిపోర్టింగ్ నిర్వహణ, ఎన్నికల అధికారులకు, సిబ్బందికి శిక్షణ, ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టం తదితరాలపై కలెక్టర్ ఢిల్లీరావు మార్గనిర్దేశం చేశారు.

కార్తికేయుని సన్నిధిలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి



మోపిదేవి: కృష్ణా జిల్లా మోపిదేవిలోని శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. రవిశంకర్ కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఉదయం ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. తొలుత ఆలయ ప్రదక్షిణ చేసిన ఆయన నాగపుట్టలో పాలుపోసి మొక్కుబడి చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామికి అభిషేకం నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అధికారి వెంకటాద్రి స్వామివారి చిత్రపటం, లడ్డూ ప్రసాదాలు అందజేసి ఆలయ మర్యాదలతో సత్కరించారు.

సనాతన ధర్మ పరిరక్షణకు సంస్కార భారతి



విజయవాడ కల్చరల్: భారతీయ సనాతన ధర్మ పరిరక్షణకు సంస్కారభారతి సేవా సంస్థ కట్టుబడి ఉందని సంస్కార భారతి సేవా సంస్థ విజయవాడ శాఖ గౌరవ అధ్యక్షుడు వేములు హజరత్తయ్య గుప్తా అన్నారు. విజయవాడ మహానగర్ ఆధ్వర్యంలో ఉగాది సేవా పురస్కారాలు, తెలుగు రంగస్థల దినోత్సవ సాంస్కృతిక కార్యక్రమాలను శనివారం దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు సంగీత కళాశాలలో నిర్వహించారు. గుప్తా మాట్లాడుతూ యువతలో దేశభక్తి భావాలను భారతీయ విలువలు పెంచడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పీవీఎన్ కృష్ణ మాట్లాడుతూ పద్యనాటక వైభవంపై ప్రసంగించారు. క్రోధినామ సంవత్సరం సందర్భంగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ విశ్రాంత అసిస్టెంట్ రిజిస్ట్రార్ కోగంటి జగన్నాథరావు, రంగస్థల ప్రముఖులు చింతలపాటి శూలపాణి ఉగాది పురస్కారాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో సంస్కార భారతి రాష్ట్ర అధ్యక్షుడు దర్భా శ్రీనివాస్, సంస్కారభారతి మహానగర్ అధ్యక్షుడు పశుమర్తి కామేశ్వర శర్మ, కోశాధికారి సాయి శంకర్ తదితరులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమంలో డాక్టర్ రామన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలుగు రంగస్థల దినోత్సవం సందర్భంగా మయసభ ఏకపాత్రాభినయం, శ్రీకృష్ణరాయబారంలోని పడక ఘట్టం, కూచిపూడి నృత్యాలను ప్రదర్శించారు.

నామినేషన్ల కోలాహలం

- మూడవ రోజు 21 నామినేషన్లు
- మైలవరంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సర్నాల తిరుపతిరావు నామినేషన్



రిటర్నింగ్ అధికారి గీతాంజలిశర్మకు నామినేషన్ పత్రాన్ని అందజేస్తున్న వైఎస్సార్ సీపీ గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్



సర్నాల నామినేషన్ సందర్భంగా మైలవరంలో వైఎస్సార్ సీపీ శ్రేణుల ర్యాలీ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లాలో ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ శనివారం ఊపందుకుంది. అభ్యర్థులు కోలాహలంగా ర్యాలీలుగా వెళ్లి నామినేషన్లు వేశారు. శనివారం 21 నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిలో విజయవాడ పార్లమెంట్‌కు సంబంధించి ఒకటి, ఏడు నియోజకవర్గాలకు సంబంధించి 20 నామినేషన్లు వేశారు. మొదటి రోజు 11 , రెండో రోజు 15, మూడో రోజు అత్యధికంగా 21 నామినేషన్లు దాఖలయ్యాయి. మైలవరం నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతి రావు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఐదు మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.

- విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి మూడో రోజు ఒకే నామినేషన్ దాఖలైంది. స్వతంత్ర అభ్యర్థిగా మద్దినేని అనిల్ కుమార్ నామినేషన్ వేశారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్, కలెక్టర్ ఢిల్లీరావుకు నామినేషన్ సమర్పించారు.
- మైలవరం అసెంబ్లీ నియోజకవర్గంలో మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు, తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ తరఫున సీహెచ్ నవీన్ అంబేడ్కర్, నవరంగ్ కాంగ్రెస్ నుంచి గుడిశ రాంబాబు నామినేషన్లు దాఖలు చేశారు.
- విజయవాడ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. జై భీంరావు భారత్ పార్టీ తరఫున పరసా సురేష్, తెలుగు రాజ్యాధికార సమితి నుంచి టీజే రామచంద్రరావు, నవరంగ్ కాంగ్రెస్‌పార్టీ తరఫున నక్కల సాయిబాబు, స్వతంత్ర అభ్యర్థులుగా బొబ్బిలి లక్ష్మీ, షేక్ రబ్బాని నామినేషన్లు వేశారు.
- విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఐదుగురు నామినేషన్లు సమర్పించారు. సోషలిస్ట్ యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా (కమ్యూనిస్టు) తరఫున ఎల్.హిమవద్వతి, జై భారత్ నేషనల్ పార్టీ తరఫున ఎస్.దక్షిణామూర్తి, స్వతంత్ర అభ్యర్థులు మన్నం రాజశేఖర్, కొణిజేటి ఆదినారాయణ, నవరంగ్ కాంగ్రెస్ తరఫున ఎం.ప్రశాంత్‌కుమార్ నామినేషన్లు దాఖలు చేశారు.
- విజయవాడ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పిరమిడ్ పార్టీ తరఫున శివనాగలక్ష్మి, నవరంగ్ కాంగ్రెస్ నుంచి అనిల్‌కుమార్, జై భారత్ నేషనల్ పార్టీ తరఫున వై.మురళీ కృష్ణ నాయుడు నామినేషన్లు వేశారు.
- తిరువూరు నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీ నుంచి లక్కెపోగు వందనకుమార్, గంగవరపు శామ్యూల్ దేవ సహాయం, స్వతంత్ర అభ్యర్థిగా లాము ప్రసన్న కుమార్ నామినేషన్లు వేశారు.
- నందిగామ నియోజకవర్గంలో జై భీంరావు భారత్ పార్టీ తరఫున బెజవాడ గోపి నామినేషన్ వేశారు.
- జగ్గయ్యపేటకు సంబంధించి మూడో రోజు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు.

సర్నాల సామాన్యుడే

జి.కొండూరు: ఉమ్మడి కృష్ణా జిల్లాలో అతి సామాన్య ఎమ్మెల్యే అభ్యర్థిగా వైఎస్సార్ సీపీ మైలవరం అసెంబ్లీ అభ్యర్థి సర్నాల తిరుపతిరావు ఎన్నికల బరిలో నిలిచారు. తన పేరుతో కార్లుగానీ, బంగళాలుగానీ ఏమీలేవని, పాతబడిన 2016 మోడల్ బైకు ఒక్కటే ఉందని సర్నాల తిరుపతిరావు ఎన్నికల అఫిడవిట్‌లో తెలిపారు. మైలవరం తహసీల్దార్ కార్యాలయంలో శనివారం సర్నాల నామినేషన్ వేశారు. ఆయన ఆస్తి మొత్తం కేవలం రూ.1,89,642గా ఎన్నికల అఫిడవిట్‌లో చేర్చారు. తన పేరుతో మైలవరం సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో ఉన్న అకౌంట్‌లో రూ.88, మైలవరం కెనరా బ్యాంకులో ఉన్న అకౌంట్‌లో రూ.1000, మైలవరం మండల పుల్లూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్‌లో రూ.9,823 ఉన్నట్లు చూపించారు. తన పేరుతో రూ.73,531 విలువైన 2016 మోడల్ బైకు, రూ.55,200 విలువైన 8 గ్రాముల బంగారు ఉంగరం, చేతిలో క్యాష్ రూపంగా రూ.50 వేలు ఉన్నట్లు పొందుపరిచారు. తన భార్య పేరుతో మైలవరం యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా అకౌంట్‌లో రూ.1,624, రూ.55,200 విలువైన 8 గ్రాముల రెండు బంగారు ఉంగరాలు, రూ.1,65,600 విలువైన 24 గ్రాముల బంగారు చైను, చేతిలో క్యాష్ రూపంగా రూ.15 వేలు మొత్తం రూ.2,37,424 ఉన్నట్లు అఫిడవిట్‌లో చేర్చారు.

వంశీ ఆస్తుల విలువ రూ.178 కోట్లు

గన్నవరం: గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి వైఎస్సార్ సీపీసీపీ అభ్యర్థిగా వల్లభనేని వంశీమోహన్ నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారి గీతాంజలిశర్మకు అందజేశారు. వంశీమోహన్ స్థిర, చరాస్తుల విలువ రూ. 178 కోట్లు ఉన్నట్లు ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. వీటిలో స్థిరాస్తులు రూ. 172.36 కోట్లు (ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం) ఉండగా, చరాస్తులు రూ. 5.77 కోట్లు ఉన్నాయి. ఆయన సతీమణి పంకజశ్రీ పేరున సిరాస్తులు 18.99 కోట్లు (ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం), చరాస్తులు రూ.1.29 కోట్లు ఉన్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అప్పులు వంశీమోహన్‌కు రూ. 5.05 కోట్లు, పంకజశ్రీకి రూ.1.04 కోట్లు ఉన్నాయి. వంశీమోహన్ పేరున ఆడి, బెంజ్ కారు ఉన్నాయి. వంశీమోహన్‌కు, ఆయన భార్యకు 2,930 గ్రాములు బంగారం ఉన్నట్లు పేర్కొన్నారు.

రేపు మచిలీపట్నం వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి నామినేషన్



డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు

అవనిగడ్డ: మచిలీపట్నం ఎంపీ స్థానానికి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు సోమవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. అవనిగడ్డలోని ఆయన స్వగృహం నుంచి ఉదయం ఏడు గంటలకు మచిలీపట్నంకు భారీ ర్యాలీగా వెళ్లనున్నారు. ఉదయం 10.53 గంటలకు ఆయన నామినేషన్ దాఖలు చేయనున్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలతో పాటు మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నామినేషన్ కార్యక్రమానికి స్వచ్ఛందగా తరలి వెళ్లనున్నారు.

గోదావరి జిల్లాలు జగన్‌కు బ్రహ్మరథం పట్టాయి

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సుయాత్రకు కాపులు బ్రహ్మరథం పట్టారని జాతీయ కాపు సమాఖ్య అధ్యక్షుడు నరహరిశెట్టి శ్రీహరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో బస్సుయాత్రలో భాగంగా అడుగడుగున జగన్‌కు కాపు సామాజికవర్గం ఘనంగా స్వాగతం పలకటమే కాకుండా ఆయనకు మద్దతు ప్రకటించిందన్నారు. దానికి కారణంగా టీడీపీ కూటమి కన్నా అత్యధిక సీట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాపులకు కేటాయించి గౌరవించిందన్నారు. రాష్ట్రంలో సుమారు 30కు పైగా అసెంబ్లీ సీట్లు, ఐదు పార్లమెంట్ సీట్లును కాపులకు వైఎస్సార్ సీపీ కేటాయించిందన్నారు. అంతేకాకుండా గడిచిన ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా, మంత్రులుగా, ఎమ్మెల్సీలుగా, ఎమ్మెల్యేలుగా, కార్పొరేషన్ చైర్మన్లుగా, మండలి సభానాయకునిగా అనేక పదవులు ఇచ్చి అత్యదిక ప్రాధాన్యం కల్పించిందన్నారు. కాపులను రాజ్యాధికారంలో భాగస్వాములను చేసిన జగన్‌మోహన్‌రెడ్డికి యావత్ కాపు సమాజం అండగా ఉంటుందని పేర్కొన్నారు.

రసాభాసగా టీడీపీ ఆత్మీయ సమావేశాలు

- మైలవరంలో వర్గపోరుతో సతమతమవుతున్న వసంత
- వివాదాలకు కేంద్రాలుగా సమావేశాలు
- అసహనం వ్యక్తం చేస్తూ ఆరంభంలోనే సమావేశాలను ముగిస్తున్న కృష్ణప్రసాద్

జి.కొండూరు: మైలవరం నియోజకవర్గంలో నిర్వహిస్తున్న టీడీపీ ఆత్మీయ సమావేశాలు రసాభాసగా మారుతున్నాయి. వర్గపోరు వసంత వెంకటకృష్ణప్రసాద్‌కి తలనొప్పిగా మారింది. టీడీపీ అభ్యర్థిగా వసంత వెంకటకృష్ణప్రసాద్‌ను ప్రకటించక ముందు నుంచి వ్యతిరేకిస్తున్న వర్గంతో పాటు అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత వైఎస్సార్ సీపీ నుంచి టీడీపీలో చేర్చుకున్న చిన్నా చితకా నాయకులతో మరో పోరు కొనసాగుతోంది. మైలవరంలోని సీఎంఆర్ కల్యాణ మండపంలో శనివారం రాత్రి జరిగిన ఘటన టీడీపీ నేతలను గందరగోళంలో పడేసింది. ఇటీవల వసంత వెంకటకృష్ణప్రసాద్‌తో పాటు టీడీపీలో చేరిన మైలవరానికి చెందిన ఓ యువ నాయకుడిని వేదిక మీదకు పిలవలేదని వివాదం ప్రారంభమైంది. ఇది అంతటితో ఆగక టీడీపీకి చెందిన బీసీ, ఎస్సీ నాయకులు తమకు పార్టీలో సరైన గుర్తింపు ఇవ్వడంలేదని ఎమ్మెల్యేని నిలదీయడంతో తోపులాట ప్రారంభమై టీడీపీ ఎస్సీ నాయకుడిపై దాడి చేసే వరకు వెళ్లింది. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో వసంత వెంకటకృష్ణప్రసాద్ సమావేశం నుంచి వెళ్లిపోయారు.

కులంపేరుతో దూషణ

మైలవరం మండలంలోని గణపవరం గ్రామంలో శుక్రవారం జరిగిన ఆత్మీయ సమావేశంలో ఓ ఎస్సీ నాయకుడిని కులంపేరుతో దూషించడంతో తోపులాట జరిగింది. సమావేశాన్ని ఆరంభంలోనే ముగించి వసంత వెంకటకృష్ణప్రసాద్ వెళ్లిపోయారు. ఇటీవల పలు గ్రామాల్లో నిర్వహించిన ఆత్మీయ సమావేశాల్లో వర్గపోరుతో వివాదాలు తలెత్తడంతో పాటు ఎస్సీ, బీసీ, మైనారిటీ నాయకులే టార్గెట్‌గా దాడులు జరగడంపై ఆయా వర్గాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకూ పెరిగిపోతున్న వర్గపోరుతో వెంకటకృష్ణప్రసాద్ సైతం తనకు ఓటమి తప్పదనే భావనలో ఉన్నట్లు తెలుస్తోంది.

రావణ వాహనంపై ఆది దంపతులు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై చైత్రమాస బ్రహ్మోత్సవాల్లో రెండో రోజు శనివారం దుర్గామల్లేశ్వరస్వామివార్లు రావణ వాహనంపై నగర వీధుల్లో విహరించారు. ఆలయ ప్రాంగణంలోని మహా మండపం నుంచి రావణ వాహన సేవ ప్రారంభమైంది. రావణ వాహనంపై కొలువుదీరిన శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్లకు ఆలయ ఈవో కె.ఎస్.రామరావు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ స్థానాచార్య శివప్రసాద్ శర్మ, వైదిక కమిటీ సభ్యులు రంగావజ్ఝల శ్రీనివాసశాస్త్రి, ఇతర వేద పండితులు ఉత్సవ మూర్తులకు పూజలు చేశారు. మహా మండపం నుంచి ప్రారంభమైన రావణ వాహన సేవ కనకదుర్గనగర్, రథం సెంటర్, బ్రాహ్మణ వీధి, శ్రీనివాసమహల్, కోమలవిలాస్, సామారంగం చౌక్, మెయిన్‌రోడ్డు, ఐరన్ సెంటర్, రథం సెంటర్ మీదుగా మహామండపానికి చేరుకుంది. మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ భక్తజనుల కోలాట నృత్యాల మధ్య ఊరేగింపు నగర వీధుల్లో సాగింది. శనివారం ఉదయం మల్లేశ్వరస్వామి వారి ఆలయం వద్ద మూలమంత్ర హవనం, సాయంత్రం బలిహరణ వంటి వైదిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి.

బొండా బెంబేలు..!

- రాయి దాడి మూలాలన్నీ బొండా వైపే..
- దాడికి పాల్పడిన సతీష్.. సన్నిహితుడే
- ఏ2.. ఉమా ప్రధాన అనుచరుడే
- కేసును తప్పుదోవ పట్టించేందుకు రకరకాల ఎత్తుగడలు
- పోలీసులకు బెదిరింపు ధోరణిలో హెచ్చరికలు



టీడీపీ సెంట్రల్ కార్యాలయం వద్ద నేతలు, రాధా అనుచరులు(ఫైల్)

సాక్షి ప్రతినిధి, విజయవాడ: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని హత్య చేయాలన్న పక్కా కుట్రతోనే, ఆయనపై పదునైన సిమెంట్ కాంక్రీట్ రాయితో దాడికి పాల్పడిన ఘటన వెనుక ఉన్న కుట్రదారుల పాత్రపై పోలీసులు మరింత లోతుగా విచారణ చేస్తున్నారు. ఈ సంచలనాత్మక కేసులో ఇప్పటికే కీలక పురోగతి సాధించిన పోలీసులు కుట్రదారుల గుట్టురట్టు చేసేందుకు దూకుడు పెంచారు. సంఘటన జరిగినప్పటి నుంచి కేసును బొండా ఉమా తప్పుదోవ పట్టించేందుకు చేసిన యత్నాలు తీవ్ర అనుమానాలకు దారి తీస్తున్నాయి. పోలీసులను చూసిన వెంటనే బొండా ఉమా గజగజ వణికి పోతున్నారు. వేషం మార్చుకొని పారిపోతున్నారు. బందోబస్తులో భాగంగా పోలీసులు వెళితే తనను అరెస్టు చేసేందుకు వచ్చారని టీడీపీ నాయకులు, కార్యకర్తలకు మెసేజ్ పెట్టి హంగామా చేసి, మారువేషంలో గోడదూకి పారిపోయారు. రాయి దాడి ఘటన జరిగిన తర్వాత ఉదయాన్నే ఏ2 దుర్గారావు, ఏ1 నిందితుడు వేముల సతీష్ తల్లిదండ్రులు బొండా ఉమా ఇంటికి వెళ్లి కలిశారు. విషయం తెలిసిన వెంటనే దాడి ఘటనను పోలీసులకు తెలియజేయాల్సిన ఉమా, ఏమి కాదు సైలెంట్‌గా ఉండండి నేను చూసుకుంటానని భరోసా ఇచ్చారని తెలుస్తోంది. కేసులో అనుమానాస్పద వ్యక్తులను అదుపులో తీసుకున్న వెంటనే ఆయన ఫోన్ స్విచ్చాఫ్ చేసి అజ్ఞాతంలోకి వెళ్లారు. చంద్రబాబునాయుడితో సహా టీడీపీ నేతలతో గులక రాయి డ్రామా అని వ్యంగ్యంగా మాట్లాడించారు. నిందితుల తల్లిదండ్రులతో బొండా ఉమానే వెనుకుండి పోలీసు స్టేషన్ వద్ద అతని అనుచరులతో ధర్నా చేయించారు. పోలీసుల రిమాండ్ రిపోర్టులో పదునైన సిమెంట్ రాయితో దాడి చేశారని స్పష్టంగా పేర్కొన్నారు. అది ముమ్మాటికి హత్యాయత్నమే అని పోలీసులు రిపోర్టులో తెలిపారు. రాయి దాడిలో పాల్గొన్నది తన సొంత మనుషులేనని బొండా ఉమానే మీడియాతో మాట్లాడుతూ ఒప్పుకొన్నారు. ప్రధాన నిందితుడైన వేముల సతీష్ మాజీ ఎమ్మెల్యే బొండా ఉమాతో సన్నిహితంగా పాల్గొన్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఏ2గా భావిస్తున్న దుర్గారావు తన ప్రధాన అనుచరుడు, పార్టీ కార్యాలయంలో కూడా పని చేస్తుండటం గమనార్హం. ఇతనికి సెంట్రల్ నియోజక వర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా టీడీపీలో పదవి ఉంది. ఈ లింకులన్నీ హత్యాయత్నం కేసుకు సంబంధించి బొండా ఉమాకు పాత్ర ఉందనే అనుమానాన్ని రేకెత్తిస్తున్నాయి. కేసు నుంచి తప్పించుకునేందుకు ఏకంగా పోలీసు అధికారులపైనే బెదిరింపులకు దిగుతున్నారు. ప్రధానంగా ఈ కేసులో ఏ2తోపాటు, బొండా ఉమా, ఇంకా టీడీపీ అగ్రనేతలు సైతం కుట్రలో భాగస్వాములు అయ్యారనే రీతిలో కూడా పోలీసులు అన్ని కోణాల్లో కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ఇష్టమొచ్చినట్లు మాట్లాడి ..

ప్రధాన నిందితుడు వేముల సతీష్ అరెస్టు సందర్భంగా రిమాండ్‌లో పేర్కొన్న అంశాలపైన నిర్ధారణ చేసుకోకుండా బొండా ఉమా, పట్టాభి ప్రెస్‌మీట్ పెట్టి ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఏ సాక్షిని ఏ ఆధారం కోసం విచారించారో తెలియకుండా రెచ్చిపోయారు. పచ్చ పత్రికల్లో వచ్చిన వార్తలనే వల్లెవేశారు. దానికి విజయవాడ పోలీసులు గట్టి కౌంటర్ ఇచ్చేలా సమాధానం ఇచ్చారు.

వేముల సతీష్ కుమార్ మేజర్ కాదు.. అని అతని ఆధార్ ప్రకారం తెలుస్తోందని పేర్కొన్నారు.

జస్టిస్ జువనైల్ యాక్టు ప్రకారం మున్సిపల్ బర్త్ అండ్ డెత్ రిజిస్ట్రర్‌లో నమోదైన డేటాఫ్ బర్త్‌ను ప్రాధాన్యత క్రమంలో తీసుకుంటారు. అతను మే14వ తేదీ, 2005లో జన్మించారు. అతని వయస్సు రిమాండ్ రిపోర్టులో 19 సంవత్సరాలుగా పేర్కొన్నారు. ఇది తప్పు అని వాదించారు. 18 సంవత్సరాలు పూర్తై సుమారు ఆరు నెలలు గడుస్తున్నాయి. అంటే 19 సంవత్సరంలో అడుగుపెట్టాడు కాబట్టి 19 సంవత్సరంలో ఉన్నట్లే. దీన్ని భూతద్దంలో చూపించి అదేదో తప్పు అయినట్లు పెడబొబ్బలు పెట్టారు.

రిమాండ్ రిపోర్టులోని మొదటి పేరాలో 8.30 గంటలుగా పేర్కొన్నారు. తర్వాత పేజీలో 8.04 గంటలుగా పేర్కొన్నారు. అది తప్పు అని వాదించారు.

ఫిర్యాది వెల్లంపల్లి శ్రీనివాస్ తెలిపిన సమాచారం ప్రకారం రాయి దాడి సుమారుగా రాత్రి 8.30 గంటలకు జరిగినట్లు ఇచ్చారు. ఇది వాస్తవం. తదుపరి సమగ్ర దర్యాప్తు, సాంకేతిక అంశాల ఆధారంగా తర్వాత పోలీసులు సంఘటన రాత్రి 8.04 గంటలకు అని నిర్ధారించారు. దీన్ని తప్పుగా చిత్రీకరించారు.

విట్‌నెస్ ఎగ్జామినేషన్‌లో అక్కడ లేని వారిని ప్రస్తావించారని పేర్కొన్నారు. ఇది పూర్తిగా అవాస్తవం.

ఏ సాక్షిని ఏ ఆధారం కోసం విచారించారో అనేది తెలియకుండా ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడారు. సాక్షులుగా పేర్కొన్న వెలంపల్లి శ్రీనివాస్, అవినాష్, అవుతు శ్రీశైలజ, పోతిన మహేష్, రుహుల్లా సంఘటన జరిగినప్పుడు ముఖ్యమంత్రి వెంట బస్సుపైనే ఉన్నారు. నందినేని మనోహర నాయుడు ముఖ్యమంత్రి సహాయకులుగా ఉంటారు. గాయమైన వెంటనే పోతిన మహేష్ తన కర్చీఫ్‌తో రక్తం తుడిచి, దాన్నిఆయనకే ఇచ్చారు. దాన్ని స్వాధీన పరుచుకుంటూ అతన్ని ఘటనలో సాక్షిగా విచారించారు. రవి కిరణ్ ఏసీపీ.. బస్సుకు సంబంధించి పూర్తి సెక్యూరిటీ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈడిగ ప్రదీప్ అక్కడున్న సాక్షి, వేముల దుర్గారావు, నిందితుడి నుంచి విషయం తెలుసుకున్న సాక్షి వేముల ఎల్లయ్య అతని తండ్రి, అతన్ని వీఆర్వో వద్దకు తీసుకెళ్లిన వ్యక్తి. సంతోష్, చిన్నావద్ద కూడా నిందితుడు తాను చేయబోయేపనిని గురించి తెలియజేసిన వ్యక్తి ఇవన్నీ ఘటనకు సంబంధించినవే. కేసును తప్పుదోవ పట్టించేలా మీడియాతో మాట్లాడటం తగదని పట్టాభికి హితవు పలికారు. విచారణలో వీరి జోక్యంపై సంబంధిత కోర్టుకు ఫిర్యాదు చేస్తామని పోలీసులు తెలిపారు.

క్లుప్తంగా

ఉత్సాహంగా రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు



విజయవాడస్పోర్ట్స్: రాష్ట్ర స్థాయి అండర్–17 చెస్ పోటీలు కానూరులోని గ్రీన్ స్కూల్‌లో శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు జరిగే ఈ పోటీలకు రాష్ట్ర నలుమూలల నుంచి 100 మంది బాలురు, 60 మంది బాలికలు పాల్గొన్నారు. కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్, ఎన్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్, ఆంధ్రా చెస్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, గ్రీన్ స్కూల్ ప్రిన్సిపాల్ జె.సాయి అపర్ణ, కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.ఎం.ఫణికుమార్ ఈ పోటీలను ప్రారంభించారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు అన్ని వసతులు కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు ఈ నెల 21వ తేదీన బహుమతులు అందజేస్తామన్నారు. అనంతరం జాతీయ చెస్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్లను ఎంపిక చేస్తామన్నారు.

22న పాలిటెక్నిక్ మోడల్ ఎంట్రన్స్ టెస్ట్



విద్యార్థులకు మోడల్ పేపర్స్ అందజేస్తున్న జిల్లా సైన్స్ అధికారి మైనం హుస్సేన్

పాయకాపురం(విజయవాడరూరల్): పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష రాసే విద్యార్థులకు సోమవారం, మంగళవారం మోడల్ పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ మైనం హుస్సేన్ తెలిపారు. ఈ నెల 27వ తేదీన ప్రభుత్వం నిర్వహించే పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్షకు ఎలా ప్రిపేర్ కావాలో అవగాహన కోసం విద్యార్థులకు మోడల్ ఎంట్రన్స్ పరీక్ష పుచ్చలపల్లి సుందరయ్య హైస్కూల్ నందు నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. ఈ మేరకు శనివారం జరిగిన మోడల్ పేపర్స్ పంపిణీ చేశారు. గత 20 రోజులుగా సింగ్‌నగర్, పాయకాపురం, సుందరయ్యనగర్, వాంబే కాలనీలకు చెందిన పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. విద్యార్థులు ఈ శిక్షణను, మోడల్ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తప్పు చేశారు.. అందుకే వణుకు

- దొంగచాటుగా ఎందుకు నామినేషన్ వేశారో బొండా చెప్పాలి
- వైఎస్సార్ సీపీ సెంట్రల్ నియోజకవర్గం అభ్యర్థి వెలంపల్లి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వెలంపల్లి శ్రీనివాసరావు

మధురానగర్(విజయవాడసెంట్రల్): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిలో బొండా ఉమా హస్తం ఉంది కాబట్టే ఆయన వెన్నులో వణుకు పుడుతోందని వైఎస్సార్ సీపీ సెంట్రల్ నియోజకవర్గం అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు ఆరోపించారు. విజయవాడ 30వ డివిజన్ రామకృష్ణాపురంలో శనివారం జరిగిన ఎన్నికల ప్రచారం అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేక చంద్రబాబు, బొండా ఉమా కలిపి జగన్‌పై దాడికి పన్నాగం పన్నారన్నారు. ఈ దాడిలో పట్టుబడిన నిందితులు తమ పార్టీ వారేనని బొండా ఉమా స్వయంగా ఒప్పుకున్నారని గుర్తు చేశారు. ఈ దాడి జరిగిన తర్వాత నుంచి బొండా ఉమా పూటకో మాట మారుస్తూ పోలీసులను తప్పుదోవ పట్టించి నిందితులను కాపాడే ప్రయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వయానా ఈ దాడి చేసింది టీడీపీ నాయకు లేనని తెలిసినా కూడా కావాలని బొండా ఉమా ప్రెస్‌మీట్ పెట్టి ఎంపీ కేశినేని నానితో పాటు తనపై అసత్య ఆరోపణలు చేశారని స్పష్టం. బొండా ఉమాకు వంద శాతం దాడిలో ప్రమేయం ఉందని ఏ తప్పూ చేయకపోతే ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. కనీసం ఆ ఇంట్లో వారు తప్ప ఏ నాయకుడిని తీసుకువెళ్లకుండా గుట్టుచప్పుడు కాకుండా ఎందుకు నామినేషన్ వేశారని ప్రశ్నించారు. ఈ కేసులో నుంచి తనను తాను కాపాడుకునేందుకు ఎన్నికల నియమ నిబంధనలను కూడా ఉల్లంఘిస్తూ శుక్రవారం రాత్రి టీడీపీ నాయకులతో రోడ్డుపై ఆందోళన చేయించారని దీనిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏపీ ఫైబర్‌నెట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిపై దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని, ఈ కేసుకు సంబంధించి అన్ని సాక్ష్యాలు పోలీసు వర్గాలు సేకరిస్తున్నాయని తెలిపారు.

గురువే కీచకుడు

ఎనిమిదేళ్ల బాలికపై ఉపాధ్యాయుడి లైంగికదాడి

బంటుమిల్లి: తల్లిదండ్రుల కన్నా పిల్లల పట్ల ప్రేమగా, ఆప్యాయతగా విద్యాబోధన చేయాల్సిన ఓ ఉపాధ్యాయుడు వృత్తి ధర్మానికి తిలోదకాలు ఇచ్చాడు. సభ్య సమాజం తలదించుకునేలా ఎనిమిదేళ్ల బాలికపై లైంగికదాడికి పాల్పడ్డాడు. కృష్ణా జిల్లా బంటుమిల్లి మండలంలో శనివారం ఈ ఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ జి.వాసు సమాచారం మేరకు.. పాఠశాలలో ఐదుగురు విద్యార్థులున్నారు. ముగ్గురు బాలురు, ఇద్దరు బాలికలు. వారిలో రెండో తరగతి చదువుతున్న 8 ఏళ్ల బాలికపై పాఠశాలలో ఎస్‌జీటీగా పని చేస్తున్న బొల్లిముంత రామానందసాగర్ కొద్ది రోజులుగా లైంగికదాడికి పాల్పడుతున్నాడు. బాలిక రెండు రోజులుగా పాఠశాలకు వెళ్లకుండా కడుపునొప్పితో బాధపడుతుంటే తల్లి విచారించగా జరిగిన విషయం తల్లికి చెప్పింది. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెళ్లి ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ వెంటనే పాఠశాల వద్దకు చేరుకుని విచారణ చేసి మండల విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఎంఈఓ–2 వెంకటేశ్వరరావు పాఠశాలకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులు, కుకింగ్ ఏజెన్సీ సభ్యులు, పరిసరాల వారిని విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేసి నివేదికను డీఈఓకు పంపారు. ఈ నివేదిక మేరకు డీఈఓ తాహేరాసుల్తానా రామానందసాగర్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్లు ఎంఈఓ –1 బి. త్రిపురసుందరీదేవీ తెలిపారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఎస్ఐ వాసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు పోలీసుల అదుపులోనే ఉన్నట్లు సమాచారం. ఇది ఇలా ఉంటే రామానందసాగర్ గ్రామంలో అద్దె ఇంట్లో ఉంటూ అక్కడ వేరే మరో బాలికపట్ల అనుచితంగా ప్రవర్తిస్తే వారు దేహశుద్ధి చేసి ఇల్లు ఖాళీ చేసినట్లు తెలిసింది. రామానంద సాగర్‌కు భార్య, ఓ కుమార్తె ఉన్నారు.

ప్రారంభమైన ఉచిత పుస్తకాల పండుగ



ఉచిత పుస్తకాలను ఎంపిక చేసుకుంటున్న పుస్తక ప్రియులు

పటమట(విజయవాడతూర్పు): పటమట బెంజిసర్కిల్ వద్ద ఉన్న సర్వోత్తమ గ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఏటా పుస్తక దినోత్సవం సందర్భంగా నిర్వహించే పుస్తకాల పంపిణీ శనివారం నుంచి ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బెంగళూరులోని మనసు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మన్నెం వెంకట రాయుడు మాట్లాడుతూ ఎనిమిదేళ్లుగా ఉచిత పుస్తక పంపిణీ ద్వారా వేలాదిమందికి పుస్తక విజ్ఞానాన్ని పంచుతున్న ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం వారి సేవలు నిరుపమానం అన్నారు. ఎక్కడా లభించని పుస్తకాలు ఉచితంగా అందించటం అపూర్వమన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావి శారద కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, గత ఎనిమిది సంవత్సరాలుగా రెండు లక్షన్నరకు పైగా పుస్తకాలు ఉచితంగా అందించామని చెప్పారు. ఇందులో సాధారణ, వివిధ శాస్త్ర, పోటీ పరీక్షల గ్రంథాలు, పది, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు సంబంధించిన వివిధ విద్యాసంస్థల స్టడీ మెటీరియల్స్‌తో కలిపి దాదాపు 35 వేలకు పైగా పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా రచయితల సంఘ అధ్యక్ష కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు, జీబీ పూర్ణచంద్, అశోక్ బుక్ సెంటర్ అధినేత డి. అశోక్ కుమార్, రామ్మోహన్ గ్రంథాలయం కార్యదర్శి వి. కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వీఆర్ఓ దుర్మరణం

బంటుమిల్లి: మండల పరిధిలోని కొర్లపాడు గ్రామ సమీపంలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో చోరంపూడి–1 వీఆర్ఓ సమ్మెట వెంకటవరప్రసాదు(62) మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి.. మృతుడు ప్రసాదు విధుల్లో పాల్గొనేందుకు మచిలీపట్నం నుంచి బంటుమిల్లి ద్విచక్రవాహనంపై వస్తుండగా వెనుక నుంచి వేగంగా వస్తున్న కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై ఉన్న వరప్రసాదు ఎగిరి రోడ్డు సమీపంలోని పొలాల్లో పడ్డాడు. ఈ ప్రమాదంలో తలపై ఉన్న హెల్మెట్, ద్విచక్రవాహనం ఎగిరి సమీపంలోని బోదెలో పడ్డాయి. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు గాయాలతో ఉన్న ప్రసాదును 108 ద్వారా బందరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా వరప్రసాదు మార్గమధ్యలో మరణించాడు. ఈ ప్రమాదంపై శవ పంచనామా అనంతరం కేసు నమోదు చేస్తామని ఎస్ఐ జి. వాసు తెలిపారు.

ఉచిత శిక్షణకు ఆహ్వానం

గుంటూరు ఎడ్యుకేషన్: నిరుద్యోగ యువతకు కంప్యూటర్, ట్యాలీ కోర్సుల్లో ఉచిత శిక్షణ, ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు ఉన్నతి ఫౌండేషన్ ప్రతినిధి హరిప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. టెన్త్, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ పాస్, ఫెయిల్ అయిన 18 నుంచి 28 ఏళ్ల లోపు వయసు గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. వివరాలకు 90004 87423 సంప్రదించాలని సూచించారు.

వైఎస్సార్ సీపీలో చేరిన మహిళలు



మహిళలకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న వెలంపల్లి శ్రీనివాస్, పక్కన ఎమ్మెల్సీ రుహుల్లా

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): స్థానిక 63వ డివిజన్ రాజీవ్‌నగర్ ప్రాంతానికి చెందిన 50 మంది మహిళలు శనివారం వైఎస్సార్ సీపీలో చేరారు. సింగ్‌నగర్ ఆంధ్రప్రభకాలనిలోని సెంట్రల్ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లాలు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు అవుతు శ్రీనివాస్ రెడ్డి, ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నాగుల్‌మీరా, కొండా పద్మ తదితరులు పాల్గొన్నారు.

నవ వరుడు ఆత్మహత్య

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): ఆర్థిక ఇబ్బందులతో నవ వరుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని జక్కంపూడి కాలనీలో చోటు చేసుకుంది. ఘటనపై భార్య పోలీసులకు ఫిర్యాదు చేయగా శనివారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జక్కంపూడి కాలనీ బ్లాక్ నంబర్ 24లో తుమ్మ మేరీ గ్రేసీ, వెంకట్ నివాసం ఉంటున్నారు. నెల రోజుల కిందటే గ్రేసీ, వెంకట్‌లు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. తల్లిదండ్రులు మరణించడంతో వెంకట్ తన అక్కతో కలిసి ఉండేవాడు. కారు డ్రైవర్‌గా పని చేసే వెంకట్ గతంలో పలువురు వద్ద అప్పులు చేశాడు. దీనికి తోడు మద్యం తాగే అలవాటు ఉన్న వెంకట్ కొద్ది రోజుల కిందట భార్యతో గొడవ పడ్డాడు. దీంతో గ్రేసీ కొత్త రాజరాజేశ్వరిపేటలో నివాసం ఉంటున్న తల్లిదండ్రుల వద్దకు వెళ్లిపోయింది. శనివారం తెల్లవారుజామున వెంకట్ బావ ఫిరోజ్ గ్రేసీకి ఫోన్ చేసి నీ భర్త ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని చెప్పారు. దీంతో హుటాహుటిన ఇంటికి వచ్చి వెంకట్‌ను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వెంకట్‌ను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. దీంతో ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

క్లుప్తంగా

మంచి చేసిన వారిని ఆశీర్వదించండి



లబ్బీపేట(విజయవాడతూర్పు):నాలుగున్నరేళ్లుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రతి సమస్యను పరిష్కరించి ప్రజలకు మంచి చేసిన వారిని రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ తూర్పు అభ్యర్థి దేవినేని అవినాష్ సతీమణి దేవినేని సుధీర ప్రజలను కోరారు. ఆమె శనివారం 4వ డివిజన్‌లోని భారతీనగర్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి, ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించిన వారికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. మోసపూరిత హామీలు ఇవ్వకుండా, చెప్పిన ప్రతిమాటను నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్సార్ సీపీ పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి జరగాలన్నా, సంక్షేమ పథకాలు నిరంతరాయంగా కొనసాగాలన్నా మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి తీసుకు రావాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గల్లా రవి, తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



పటమట(విజయవాడతూర్పు):వాణిజ్య కార్యాలయాలు, సంస్థల్లో విధులు నిర్వహించే సిబ్బంది అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని అసిస్టెంట్ డిస్ట్రిక్ ఫైర్ అధికారి వినయ్‌కుమార్ తెలిపారు. నగరంలోని హోటల్ డీవీ మేనర్‌లో అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన మాక్‌డ్రిల్ నిర్వహించామని చెప్పారు. ఈ డ్రిల్‌లో హోటల్‌ల్లో విధులు నిర్వహించే అన్ని విభాగాల సిబ్బందికి వివిధ అంశాలపై అవగాహన కల్పించామన్నారు.

మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ




కృష్ణలంక(విజయవాడతూర్పు):కృష్ణలంక, 20వ డివిజన్‌లోని నల్లగేటు డౌన్‌లో సూపర్‌స్టార్ కృష్ణ, మహేష్ అభిమానుల సంఘం నాయకుడు లొల్లా కృష్ణమోహన్ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రం ప్రారంభించారు. బాటచారులకు చల్లని మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ వేసవి ఎండ తీవ్రత దృష్ట్యా పాదచారుల దాహార్తిని తీర్చేందుకు గత ఏడేళ్లుగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లొల్లా సరోజిని, సురేష్, రమేష్, మధు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



ఆటోనగర్(విజయవాడతూర్పు): ఆటోనగర్ సాయి హోటల్ ముందు రోడ్డులో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుంచి ఎండలు తీవ్రంగా కాస్తున్నాయని తెలిపారు. కార్మికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ప్రారంభించేందుకు ముందుకు రావాలని కోరారు. తాము ఏర్పాటు చేసిన చలివేంద్రం రెండు నెలల పాటు కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో కొట్టి కృష్ణ, కె. మల్లేశ్వరరావు, పి.వెంకటేశ్వరరావు, సురేష్, విజయకుమార్, కె. కిషోర్, వేణు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నూకాలమ్మ సంబరం



చిట్టినగర్(విజయవాడపశ్చిమ):సొరంగం సమీపంలోని నూకాలమ్మ ఆలయంలో శనివారం అమ్మవారి సంబరాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నూకాలమ్మ దేవస్థాన నిర్వాహకులు అమ్మవారి ఉత్సవమూర్తితో తొలుత ఊరేగింపు చేశారు. అమ్మవారి భక్తులు, ఉభయదాతలు కలశాలతో ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం కలశాలతో తీసుకొచ్చిన జలాలతో నూకాలమ్మకు అభిషేకాలు చేశారు. అనంతరం అమ్మవారికి విశేష అలంకరణ, పూజలు నిర్వహించారు.

అసత్య ప్రచారమే వారి ఎజెండా

- పోలింగ్ కేంద్రాలు మార్పుపైనా దుష్ప్రచారమే
- టీడీపీ అభ్యర్థి గద్దే నోరు తెరిస్తే అబద్ధాలే
- తాను చేసిందేమి లేక, ఎదుటి వారిపై బురద జల్లడమే ఆయన పని
- గద్దె తీరుపై మండి పడుతున్న ప్రజలు
- ప్రజలకు చేరువుగా పోలింగ్ కేంద్రాలు ఉండాలనేదే అందరి అభిమతం



పోలింగ్ కేంద్రాల మార్పు ఇలా...

లబ్బీపేట(విజయవాడతూర్పు):అబద్ధాలే వారి ఏజెండా.. అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేయడమే వారి లక్ష్యం. తానా అంటే తందానా అనే రెండు పచ్చ పత్రికలను అడ్డుపెట్టుకుని వైఎస్సార్ సీపీపై బురద జల్లడమే పనిగా పెటుకున్నారు. పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్నా , తూర్పు నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదు. దీంతో ప్రతి అంశాన్ని రాజకీయం చేస్తూ ఎదుటి వారిపై నిందలు వేయడమే పనిగా పెట్టుకున్నట్లు తూర్పు ప్రజలు మండిపడుతున్నారు. అందులో భాగంగానే ఎన్నికల కమిషన్ తూర్పులో పలు పోలింగ్ కేంద్రాలను మార్పు చేసింది. దానిని కూడా రాజకీయం చేస్తూ వైఎస్సార్ సీపీ అడ్డుకునే ప్రయత్నం చేసిందంటూ నిస్సిగ్గుగా గద్దే రామ్మోహన్ మాట్లాడటంపై ప్రజలు మండిపడుతున్నారు.

నియోజకవర్గంలోని ఆరు వేల మంది ఓటర్లకు సంబంధించిన 3, 4 డివిజన్‌లలోని కరెన్సీనగర్, కామినేనినగర్, కనకదుర్గ నగర్, నాగార్జుననగర్‌లకు సంబంధించిన 27, 28, 29, 30, 31, 32 పోలింగ్ కేంద్రాలు గుణదలలోని సెయింట్ జోసెఫ్ బాలికల పాఠశాలల ఉండేవి. అలాగే సీయోను ఉన్నత పాఠశాలలో 43వ బూత్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, బారతీనగర్‌కు సంబంధించిన బూత్ నం. 60 ఆంధ్రా లయోలా కళాశాలలో ఉండేది. ఆయా పోలింగ్ కేంద్రాలు ప్రజలకు దూరంగా ఉంటున్నాయనే విజ్ఞప్తి మేరకు ఎన్నికల సంఘం కరెన్సీనగర్‌లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో 27, 28, 29 పోలింగ్ కేంద్రాలు, కామినేనినగర్‌లోని దేవినేని బాజీప్రసాద్ మున్సిపల్ స్కూల్‌లో 30, 32, 60 పోలింగ్ కేంద్రాలు, నాగార్జుననగర్‌లోని నందమూరి త్రివిక్రమరావు సామాజిక భవనంలో 31, 43 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ఆదేశాలు జారీ చేసింది.

మార్పుపైనా దుష్ప్రచారమే...

తూర్పులో పోలింగ్ కేంద్రాల మార్పుకు ఎవరూ అభ్యంతరం వ్యక్తం చేయలేదు. ప్రజలకు చేరువలో పోలింగ్ కేంద్రాలు ఉండాలని అందరూ భావించారు. కానీ వైఎస్సార్ సీపీ మార్పును అడ్డుకుందంటూ ఎమ్మెల్యే గద్దే రామ్మోహన్‌తో పాటు, తానా తందాన పత్రికల్లో ప్రచురించడంపై ప్రజలు మండిపడుతున్నారు. నియోజకవర్గంలో ఉనికి కోల్పోయిన గద్దే రామ్మోహన్ అసత్యాలు, అబద్ధపు ప్రచారం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాడని ప్రజలు అంటున్నారు. నియోజకవర్గంలో రూ.650 కోట్లు అభివృద్ధి జరిగితే కళ్లులేని కబోధుల్లా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల మార్పు విషయంలో సైతం అబద్ధపు ప్రచారం చేస్తున్నట్లు ప్రజలు చెబుతున్నారు.



వాళ్లు చెప్పేవన్నీ అబద్ధాలే

పోలింగ్ కేంద్రాలు మార్పును ఎవరూ అడ్డుకోలేదు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చేరువలోనే పోలింగ్ కేంద్రాలు ఉండాలని మేము కోరాము. ఈ విషయంలో గద్దే రామ్మోహన్, వారి పచ్చ పత్రికలు అబద్ధాలు ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాయి. వారి తీరును ప్రజలు గమనిస్తున్నారు. పదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి ప్రజలకు చేసింది ఏమీ లేదు. మంచి చేసిన వారిపై బురదజల్లే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు.

–దేవినేని అవినాష్, తూర్పు అభ్యర్థి



బూత్‌లు అందుబాటులో

పోలింగ్ కేంద్రాలు మార్పుపై కావాలని టీడీపీ, పచ్చ పత్రికలు దుష్ప్రచారం చేస్తున్నాయి. ఓటర్లకు పోలింగ్ బూత్‌లు అందుబాటులో ఉండాలనే అందరూ భావిస్తారు. ఈ విషయంలో గద్దే రామ్మోహన్, పచ్చపత్రికల తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజలకు మంచి చేసి, ఓట్లు అభ్యర్థించాలే కానీ, మంచి చేసే వారిపై బురద జల్లడమే వాళ్లు పనిగా పెట్టుకున్నారు. ప్రజల ఆశీస్సులు అవినాష్‌కే ఉన్నాయి.

–గల్లా రవి, భారతీనగర్

టీడీపీ చిల్లర రాజకీయాలు మానుకోవాలి

వైఎస్సార్ సీపీ అభ్యర్థి దేవినేని అవినాష్



ఫకీరుగూడెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దేవినేని అవినాష్


లబ్బీపేట(విజయవాడతూర్పు):అబద్ధపు హామీలు, అసత్య ప్రచారం చేస్తున్న టీడీపీ అభ్యర్థి గద్దే రామ్మోహన్ చిల్లర రాజకీయాలు మానుకోవాలని వైఎస్సార్ సీపీ తూర్పు అభ్యర్థి దేవినేని అవినాష్ అన్నారు. ఆయన తన ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం 19వ డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఫకీరుగూడెంలో పర్యటించిన ఆయనకు స్థానిక ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. ఏ ఇంటికి వెళ్లినా ఎదురేగి స్వాగతం పలికారు. పలువురు ఇళ్ల ముందుకు వెల్‌కం టు అవినాష్ అన్నా అంటూ పూలతో అలంకరించారు. ఈ సందర్భంగా దేవినేని అవినాష్ మాట్లాడుతూ ఈ డివిజన్‌లో దశాబ్దాలుగా ఉన్న సమస్యలకు నాలుగున్నరేళ్లలో పరిష్కారం చూపినట్లు చెప్పారు. అందులో భాగంగా షాదీఖానా నిర్మాణం వేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. రజకులకు బందరు కాల్వ ఒడ్డున దోబీఖానా, షెడ్డు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఫకీరుగూడెం, పటమటలంక మధ్య రాకపోకల కోసం స్క్రూబిడ్జి కింద అండర్‌పాస్ ఏర్పాటు చేసేందుకు మార్గం సుగమం చేశామన్నారు. రోడ్లు, డ్రెయిన్ పనులు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గానికి పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న గద్దే రామ్మోహన్ అభివృద్ధి చేసిందేమి లేక అసమర్థుడుగా నిలిచారన్నారు. కరోనా సమయంలో ప్రజల ఇబ్బందులు పడుతుంటే, ఎలా ఉన్నారో కూడా గద్దె పట్టించుకోలేదని అవినాష్ ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో తూర్పు గెలుపుతో నాంది పలుకుతామన్నారు. గద్దే రామ్మోహన్ ప్రచారానికి ప్రజల నుంచి స్పందన లేదని, కానీ ఎల్లో మీడియా జాకీలతో లేపుతుందని ఎద్దేవా చేశారు. వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం విజయ యాత్రలా సాగుతుంటే, టీడీపీ ప్రచారం శవయాత్రలా సాగుతుందన్నారు. ప్రజలంతా ఎంపీ, ఎమ్మెల్యే రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్ ఎండీ రెహానా నాహీద్, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ అలీం, మాజీ కార్పొరేటర్ చోడిశెట్టి సుజాత, పార్టీనేతలు చింతగుంట విజయ్, మునీర్ అహ్మద్ , ఎస్‌కే వలీ, బుర్రి జగ్జీవన్‌రావు, రంగా తదితరులు పాల్గొన్నారు.




వృద్ధురాలితో మాట్లాడుతున్న అవినాష్

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ముస్తాబు

- 22 నుంచి ప్రారంభం
- 27వ తేదీ వరకు నిర్వహణ





ముస్తాబైన ఆలయం (ఇన్‌సెట్).. వెంకటేశ్వర స్వామి

తిరుమలగిరి(జగ్గయ్యపేట): ప్రముఖ పుణ్యక్షేత్రం వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 22 నుంచి 27 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. అందుకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. రాష్ట్ర సరిహద్దులో ఉండటంతో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో రానుండటంతో అధికారులు భక్తులకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఆలయం వద్ద చలువ పందిళ్లు, తాగునీరు, ఆలయానికి విద్యుత్ దీపాలంకరణ, ప్రసాదాల ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద పారిశుద్ధ్య పనులకు ప్రత్యేక సిబ్బందిని నియమించారు. ఆరు రోజుల పాటు జరగనున్న బ్రహ్మోత్సవాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అర్చకులు, వేద పండితుల సూచనల మేరకు అధికారులు అన్ని వసతులు సమకూర్చారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేస్తున్నారు.

కల్యాణ ఉత్సవాలు ఇలా...

22న అంకురారోపణ (స్వామి వారిని పెండ్లి కుమారుని చేయట), దీక్షా స్వాముల ఇరుముడి సమర్పణ, 23న రాత్రి తొమ్మిది గంటలకు స్వామి వారి కల్యాణం, మధ్యాహ్నం అన్నదానం, 24న రాత్రి రథోత్సవం, 25న హోమం, బలిహరణ, సప్త కలశస్నాపనం, 26న వసంతోత్సవం, పూర్ణాహుతి, ధ్వజారోహణం, 27న పవళింపు సేవ, అశ్వవాహనోత్సవం, ఉత్సవాలు ముగియనున్నాయి. చివరి రోజు మహిళా భక్తులకు కుంకుమ భరిణలు అందించేందుకు ఏర్పాట్లు చేశారు.

ఆలయానికి చేరుకొనే మార్గాలు..

జగ్గయ్యపేట నుంచి చిల్లకల్లు మీదుగా తిరుమలగిరికి బస్సు, ఆటో సౌకర్యం ఉంది. 24 గంటల పాటు ఆటోలు రాకపోకలు సాగిస్తుంటాయి. అంతే కాకుండా ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉంది.

అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం



ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేశాం. కల్యాణ వేదికపై అర్చకులు, అన్నిశాఖల అధికారులకు మాత్రమే అనుమతి. వీఐపీ పాస్‌లు కూడా రద్దు. తాగునీటి కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు చేశాం. అంతే కాకుండా మజ్జిగతో పాటు దాతల సహాయంతో కూలర్‌లు ఏర్పాటు చేశాం.

–నూతక్కి వెంకట సాంబశివరావు, ఆలయ ఇన్‌చార్జ్ ఈవో

రేపటి నుంచి మరకత శివలింగ వాయు ప్రతిష్ట

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఆంధ్రాషిర్డీగా విరాజిల్లుతున్న ముత్యాలంపాడు శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు మరకత శివలింగ వాయు ప్రతిష్ట మహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు మందిర గౌరవాధ్యక్షుడు డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి తెలిపారు. ముత్యాలంపాడు శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో శనివారం మరకత శివలింగ వాయు ప్రతిష్ట కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు స్వయంగా అభిషేకం చేసుకునే విధంగా మందిరంలో మరకత శివలింగ వాయు ప్రతిష్ట చేస్తున్నామని తెలిపారు. సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు గోపూజతో ప్రతిష్ఠ మహోత్సవాలు ప్రారంభమవుతాయని అన్నారు. ఆలయ ప్రదక్షిణ, అధిష్టాన దేవతల అనుజ్ఞ, శ్రీ మహాగణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధన, దీక్షావస్త్రధారణ, కలశస్థాపనలు, మూమంత్ర హోమాలు జరుగుతాయన్నారు. మండప పూజలు, విగ్రహాలకు జలాధివాసం చేస్తామన్నారు. 23న మంగళవారం ప్రత్యేక పూజలు అభిషేకాలు, హోమాలు జరుగుతాయన్నారు. 24న బుధవారం ఉదయం 10.43 గంటలకు రత్న ధాతు, దాన్య యంత్ర సహిత శివలింగ ప్రతిష్ట జరుగుతుందని చెప్పారు.

నేడు మాంసం విక్రయాలు బంద్

పటమట(విజయవాడతూర్పు):మహావీర్ జయంతి సందర్భంగా ఆదివారం నగరంలో మాంసం విక్రయాలపై నిషేధం విధించినట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కబేళాకు సెలవని పేర్కొన్నారు. నగరంలోని అన్ని మాంసం దుకాణాలను మూసివేయాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించి మాంసం విక్రయించే దుకాణ యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణ యజమానులు, ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.

మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తా

తూర్పు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్



ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఓట్లు అభ్యర్థిస్తున్న దేవినేని అవినాష్

కృష్ణలంక(విజయవాడతూర్పు):ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో తూర్పు నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి పనులను చూసి తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని తూర్పు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ కోరారు. గత ఐదేళ్లలో నియోజకవర్గంలో రూ.650 కోట్లతో అభివృద్ధి చేసి చూపించానని తెలిపారు. అభివృద్ధిని చూసి తనను ఆదరించి ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్రంలోనే తూర్పును మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తానన్నారు. శనివారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి కృష్ణలంక, 20వ డివిజన్‌లోని పలు వీధుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనను వివరించి కరపత్రాలు అందించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ వరదలు వస్తే ముంపునకు గురై ఇబ్బందులు పడుతున్న కరకట్ట వాసులకు జీవననాడిలా రిటైనింగ్ వాల్ నిర్మించిన దమ్మున్న నాయకుడు జగన్ అని చెప్పారు. ఐదేళ్లలో అవినీతి రహిత పాలన అందించారని తెలిపారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించారని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఆయన అనుచరులు, టీడీపీ నాయకులు ఇళ్లకే పరిమితమయ్యారని విమర్శించారు. తనతో పాటు వైఎస్సార్ సీపీ నాయకులందరూ ప్రజలకు అండగా నిలిచారన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేశామన్నారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన వెంటనే డివిజన్‌లోని ఇందిరా కాలనీ ఇళ్ల పట్టాల సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్నను సీఎం చేసుకోవాలన్నారు. వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎంపీగా కేశినేని శ్రీనివాస్ (నాని)ను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పల్లెం రవి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే రాష్ట్రం సుభిక్షం



13వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న క్రాంతి

పటమట(విజయవాడతూర్పు): సుభిక్ష పాలన సాగాలన్నా, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలన్నా మళ్లీ వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావాలని దేవినేని కుటుంబ సభ్యులు తెలిపారు. వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ విజయాన్ని కాంక్షిస్తు ఆయన సోదరి క్రాంతి శనివారం 13వ డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు. గడప గడపను సందర్శించి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. దేవినేని అవినాష్ చేసిన అభివృద్ధిని గుర్తుచేస్తూ స్థానికంగా ప్రచారం నిర్వహించారు. మే నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్‌ను, విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని)లను అఖండ మెజారిటీతో గెలింపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ 13వ డివిజన్ ఇన్‌చార్జ్ ఆర్.శ్రీనివాస్ డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నలందలో అదనపు కోర్సుల్లో శిక్షణ



శిక్షణ పొందిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ అనురాధ తదితరులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): పోటీ ప్రపంచంలో రాణించాలంటే సిలబస్‌తో పాటు, అదనపు నైపుణ్యాలు ఎంతో అవసరమని నలంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.అనురాధ అన్నారు. ఆ కళాశాలలో అదనపు కోర్సుల సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనురాధ మాట్లాడుతూ అధునాతన టెక్నాలజీలలో ప్రావీణ్యం పొందేలా వివిధ సర్టిఫికేషన్ కోర్సులు నేర్చుకోవాలని సూచించారు. ఇండస్ట్రీల్లో అవసరాలకు ఉపయోగపడే నైపుణ్యాలను తమ విద్యార్థులకు అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. సెలోనిస్ అకాడమీ ద్వారా రెండో ఏడాది బీబీఏ, బీకామ్ విద్యార్థులు 77 మందికి ప్రాసెస్ మైనింగ్ సర్టిఫికేషన్, రెండో ఏడాది బీఎస్సీ , బీబీఏ బిజినెస్ ఎనలిటిక్స్‌కు చెదిన 60 మందికి బ్లూప్రిజమ్ సర్టిఫికేషన్, బీఎస్సీ చదువుతున్న 90 మందికి గూగుల్ ఆండ్రాయిడ్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ అందించినట్లు వెల్లడించారు. శిక్షణలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ బి.చంద్రగిరి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన భక్తి సంగీత విభావరి



భక్తి గీతాలు ఆలపిస్తున్న ఆదినారాయణ

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ):ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలోని ధర్మపథం వేదికపై ఆలయ అర్చకులు చెరువు ఆదినారాయణ ఆలపించిన భక్తి గీతాలు భక్తులను అలరించాయి. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో అర్చకులుగా విధులు నిర్వహిస్తున్న చెరువు ఆదినారాయణ స్టేజీపై నాటకాలు, పద్యాలు, భక్తి గీతాలను ఆలపిస్తుంటారు. చైత్రమాస బ్రహ్మోత్సవాల్లో భాగంగా దేవస్థానం పలువురు భక్తులకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించే అవకాశం కల్పిస్తుంది. చెరువు ఆదినారాయణ పలు భక్తి గీతాలను ఆలపించారు. దీంతో అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులు సంగీత విభావరిని ఎంతో ఆసక్తిగా విని ముగ్ధులయ్యారు. అనంతరం ఆదినారాయణను ఆలయ ఈవో కేఎస్ రామరావు అభినందించడంతో పాటు శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాలు అందచేశారు.

శేషవాహనంపై కొలువుదీరిన కోదండరాముడు



శేషవాహనంపై కోదండరాముడు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ):కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవస్థానం (కొత్తగుళ్ళు) ప్రాంగణంలో వేంచేసి ఉన్న కోదండరామస్వామి శనివారం శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో పలు ప్రత్యేక వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి దర్బార్ సేవ చేశారు. ఉత్సవంలో పాల్గొన్న అందరికీ స్వామి వారి ఆశీస్సులను అర్చకస్వాములు అందజేశారు. అనంతరం స్వామి వారికి ప్రీతికరమైన శేషవాహనంపై కొలువుదీరి భక్తులకు నేత్రానందాన్ని కలిగించారు. నగరేశ్వరస్వామి వారి భజనమండలి వారిచే భజన నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారికి విశేష పూజలు చేశారు. ఆలయంలోని మూలవిరాట్‌లకు కూడా విశేష అర్చనలను నిర్వహించారు. అర్చకస్వాములు పులిపాక రాఘవాచార్యులు ఆంజనేయాచార్యులు వైదిక కార్యక్రమాలు చేశారు.

నేడు ఆత్మీయ సమావేశం

ఆటోనగర్(విజయవాడతూర్పు): వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ఏపీఐఐసీ కాలనీలో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్టు వైఎస్సార్ సీపీ నాయకులు త్రిపురనేని హనుమాన్ నాగచందు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ప్రతి కార్యకర్త తో పాటు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

- మధురానగర్(విజయవాడసెంట్రల్): ప్రతి రోజూ మెడిటేషన్ చేయడం ద్వారా శారీరక, మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే భాగ్యలక్ష్మి అన్నారు. కళాశాలలో శనివారం 'మెడిటేషన్ అండ్ మైండ్ ఫుల్‌నెస్' సర్టిఫికెట్ కోర్సు ముగింపు కార్యక్రమం జరిగింది. మెడిటేషన్‌తో బుద్ధి వికాసం శక్తి సామర్థ్యాలు మెరుగుపర్చుకోవచ్చని అన్నారు.



"నేను బచ్చానైతే నా చేతిలో చిత్తుచిత్తుగా ఓడిపోయి కేవలం 23 మంది ఎమ్మెల్యేలను మాత్రమే గెలిపించుకున్న నువ్వు ఎవరయ్యా? నేను బచ్చా అయితే ఐదేళ్ల తరువాత కూడా నాతో పోటీకి ఒక్కడివే రావటానికి ధైర్యం చాలక అర డజను మందిని వెనకేసుకుని వస్తున్న నిన్ను ఏమనాలి? ఓ బాబూ.. నిన్నే అడుగుతున్నా!"

- చింతలపాలెం సభలో సీఎం జగన్



అనకాపల్లి జిల్లా చింతలపాలెంలో జరిగిన మేమంతా సిద్ధం సభకు హాజరైన అశేష జనవాహినికి అభివాదం చేస్తున్న సీఎం వైఎస్ జగన్



చెప్పవయ్యా చంద్రబాబూ..!

బచ్చా అంటూ భయమెందుకు?

చింతలపాలెం మేమంతా సిద్ధం సభలో సీఎం జగన్ ధ్వజం

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం

మీ బిడ్డ జగన్ 58 నెలలుగా ప్రతి ఇంటికీ చేసిన మంచిని గుర్తు చేసి ఓట్లు అడుగుతుంటే, చంద్రబాబు మాత్రం తన హయాంలో పేదలకు చేసిన ఒక్క మంచి పని కూడా లేకపోవడంతో ఉక్రోషంతో రాళ్లు వేయమంటున్నారని ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. పేద పిల్లలకు ఇంగ్లీషు మీడియం చదువులు వద్దంటూ ఏకంగా ఉద్యమాలు చేయించిన వ్యక్తి దేశంలో ఒక్క చంద్రబాబు మాత్రమేనని మండిపడ్డారు. జగన్ ఓ బచ్చా అని విమర్శిస్తున్న చంద్రబాబు 14 ఏళ్లు అధికారంలో ఉండి కూడా గత 58 నెలల్లో తాను చేసిన మాదిరిగా మంచి పనులు ఒక్కటైనా ఎందుకు చేయలేకపోయారని సూటిగా ప్రశ్నించారు. 'మేమంతా సిద్ధం బస్సు యాత్ర' సందర్భంగా శనివారం అనకాపల్లి జిల్లా చింతలపాలెం వద్ద నిర్వహించిన సిద్ధం సభలో సీఎం జగన్ ప్రసంగించారు. ఆ వివరాలివి..

పెత్తందార్లపై ప్రజా సైన్యం యుద్ధం..

ఉత్తరాంధ్రలో ఇవాళ రెండు సముద్రాలు కనిపిస్తున్నాయి. ఒకటి బంగాళాఖాతమైతే మరొకటి ఇక్కడున్న జన సముద్రం. మంచి చేసిన ప్రభుత్వానికి మద్దతుగా, ఇంటింటికీ మంచి కొనసాగాలని, దానికి అడ్డుపడుతున్న పెత్తందార్లపై యుద్ధం ప్రకటించేందుకు వచ్చిన ప్రజా సైన్యమిది. మరో మూడు వారాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఇవి కేవలం ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునేవి కాదు. వచ్చే ఐదేళ్ల ప్రజల భవిష్యత్తు, తలరాతలను నిర్ణయించే ఎన్నికలివి. జగన్‌ను ఓడించాలని వారు.. పేదలను గెలిపించాలని మనం తలపడుతున్నాం. చరిత్రలో నిలిచిపోయే ఈ ఎన్నికల యుద్ధానికి మీరంతా సిద్ధమేనా?

కంసుడు, పూతన, కాళిందిలా వ్యాన్‌పై..

బాబు ఈమధ్య జగన్ ఒక బచ్చా అంటున్నాడు! ఇలాంటి వ్యాఖ్యలు విన్నప్పుడు నాకు కొన్ని పురాణగాథలు గుర్తుకొస్తాయి. కృష్ణుడిని బచ్చా అనుకున్న కంసుడు, పూతన, కాళింది మాదిరిగా బాబు వ్యాన్‌పై నిలబడ్డ ఆ ముగ్గురూ గుర్తుకొస్తున్నారు. శ్రీరాముడిని బచ్చా అనుకున్న మారీచుడు, సుబాహుడు వేషాల్లో ఇప్పుడు రామోజీ, ఓ ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ కనిపిస్తున్నారు. హనుమంతుడిని బచ్చా అనుకున్న రావణుడు కూడా వీళ్లలో గుర్తుకొస్తున్నాడు. చరిత్రలో పోయే కాలం వచ్చినప్పుడు.. ఓడిపోయే కాలం వచ్చినప్పుడు విలన్లందరికీ కూడా హీరోలు బచ్చాలుగానే కనిపిస్తారు.

ఇన్ని నక్కలు ఏకమై కూడా భయపడుతున్నాయ్

ఇంటింటికీ మంచి చేసిన మీ బిడ్డ ఒక్కడి చుట్టూ ఎంతమంది బాణాలు పట్టుకుని ఉన్నారో గమనించమని కోరుతున్నా. మీ బిడ్డ ఒక్కడూ ఒకవైపున.. మరోవైపున ఓ చంద్రబాబు, ఓ ఈనాడు, ఓ ఆంధ్రజ్యోతి, ఓ టీవీ 5, ఓ దత్తపుత్రుడు, ఓ బీజేపీ, ఓ కాంగ్రెస్.. వీరంతా సరిపోరన్నట్లుగా కుట్రలు, మోసాలు, అబద్ధాలు! వీరంతా కలసి మీ బిడ్డ ఒక్కడి మీద బాణాలు పట్టుకుని చుట్టూ నిలబడి ఉన్నారు. ఇంతమంది నా చుట్టూ బాణాలు, రాళ్లు, ఆయుధాలు పట్టుకుని ఉన్నారు. వీరందరి మధ్య మీకు మంచి చేసిన మీ బిడ్డ ఒక్కడే నిలబడి ఉన్నాడు. మరి మీ బిడ్డకు, మీ జగన్‌కు తోడు ఎవరు? జగన్‌కు తోడుగా ఆ దేవుడు, కోట్ల మంది పేదలు, ఇంటింటా అక్క చెల్లెమ్మలు ఉన్నారని గర్వంగా చెబుతున్నా. మీ బిడ్డ సింగిల్‌గా వస్తున్నా కూడా ఎదుర్కొనేందుకు ఎందుకయ్యా బాబూ.. నీకింత భయం? అని అడుగుతున్నా. ఒకే ఒక్కడిని ఎదుర్కొనేందుకు ఇన్ని నక్కలు ఏకమై కూడా భయపడుతున్న పరిస్థితి ఈరోజు కనిపిస్తోంది.

బచ్చా చేసిన పనులు నువ్వెందుకు చేయలేకపోయావు?

నేను బచ్చా అయితే.. ఈ 58 నెలల్లో గ్రామాలకు, రైతులకు, పేదలకు, అక్క చెల్లెమ్మలకు, పిల్లలకు, అవ్వాతాతలకు, సామాజిక వర్గాలకు, ఇంటింటికీ చేసిన మంచిని నువ్వు 14 ఏళ్లు సీఎంగా ఉండి కూడా ఎందుకు చేయలేకపోయావ్ చంద్రబాబూ? ఈ బచ్చా చేసిన పనులను నువ్వెందుకు చేయలేకపోయావు? మరి నిన్ను ఏమనాలి?

మీ బ్యాంకు ఖాతాలే సాక్ష్యం

ఎన్నికల ప్రచారంలో మీ బిడ్డ జగన్ ఏం చెబుతున్నాడు? చంద్రబాబు ఏం చెబుతున్నాడో మీరే గమనించండి. మీ జగన్ 58 నెలలుగా చేసిన మంచిని చెప్పుకుని ఓట్లు అడుగుతున్నాడు. గతంలో ఎన్నడూ చూడని విధంగా మీ బిడ్డ ఏకంగా రూ.2.70 లక్షల కోట్లు లంచాలు, వివక్ష లేకుండా బటన్ నొక్కి నేరుగా పేదలకు అందచేశాడు. ఇందులో సింహభాగం అక్కచెల్లెమ్మలకే లబ్ధి చేకూరింది. మీ బిడ్డ చేసిన మంచికి మీ బ్యాంకు ఖాతాలే సాక్ష్యం. 31 లక్షల ఇళ్ల పట్టాలు అందించడంతో పాటు 22 లక్షల గృహ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి. గతంలో అక్కచెల్లెమ్మలను ఇంతగా పట్టించుకున్న ప్రభుత్వాలను ఎప్పుడైనా చూశారా? అవ్వాతాతలకు ఒకటో తేదీనే ఇంటికే వచ్చే పెన్షన్, అమ్మ ఒడి, ఆసరా, సున్నావడ్డీ, చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, ఉన్నత చదువులు అభ్యసిస్తున్న 93 శాతం మంది విద్యార్థులకు వంద శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో విద్యాదీవెన, ఖర్చుల కోసం ఇబ్బంది పడకుండా వసతి దీవెన లాంటి పథకాలను గతంలో ఎప్పుడైనా చూశారా? నేను చంద్రబాబును కూడా అడుగుతున్నా.. ఇలాంటివి గతంలో ఎప్పుడైనా చూశావా చెప్పవయ్యా! చెప్పు! స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తూ రైతన్నలకు రైతు భరోసా, నేతన్నలకు నేతన్న నేస్తం, మత్స్యకారులకు మత్స్యకార భరోసా, సొంత వాహనాలున్న డ్రైవర్లకు వాహన మిత్ర, చేదోడు, తోడు, లా నేస్తం లాంటి పథకాలను గతంలో ఎప్పుడైనా, ఏ ప్రభుత్వంలోనైనా చూశారా?



మన అభ్యర్థులను ఆశీర్వదించండి

అనకాపల్లి ఎంపీ అభ్యర్థి, బీసీ నేత బూడి ముత్యాలనాయుడు, అసెంబ్లీ అభ్యర్థులు నర్సీపట్నం నుంచి గణేష్, అనకాపల్లి నుంచి భరత్, చోడవరం నుంచి ధర్మశ్రీ, పెందుర్తి నుంచి అదీప్ రాజ్, పాయకరావుపేట నుంచి జోగులు, యలమంచిలి నుంచి కన్నబాబు, మాడుగుల నుంచి అనురాధను మీరంతా ఆశీర్వదించి గొప్ప మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నా.

ప్రతి గ్రామానికి ఏడు వ్యవస్థలు..

మీ బిడ్డ 58 నెలల పాలనలో ప్రతి గ్రామానికి ఏడు వ్యవస్థలను తెచ్చాడు. గ్రామ, వార్డు సచివాలయాలు, పథకాలను ఇంటికే అందించే వలంటీర్ వ్యవస్థ, రైతన్నలను గ్రామంలో చేయి పట్టుకుని నడిపించే ఆర్బీకేలు, విలేజీ, అర్బన్ హెల్త్ క్లినిక్స్, ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్, గ్రామాల్లో మహిళా పోలీసులు, నాడు–నేడుతో తీర్చిదిద్దిన ప్రభుత్వ స్కూళ్లు, ఇంగ్లీషు మీడియం చదువులు.. ఇవన్నీ ఎవరు తెచ్చారు? ఎవరు కట్టారంటే సమాధానం.. మీ బిడ్డ జగన్. గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న డిజిటల్ లైబ్రరీలు, ఫైబర్ గ్రిడ్ కూడా కూడా కనిపిస్తున్నాయి. మీ బిడ్డ రాక ముందు, వచ్చాక పాలనలో ఎంత వ్యత్యాసం ఉందో ఒక్కసారి ఆలోచన చేయండి. ఇది జగన్ మార్కు పాలన. మరి నీ మార్కు పాలన ఏముందో చెప్పవయ్యా చంద్రబాబూ!



సభలో మేమంతా సిద్ధం అంటూ నినదిస్తున్న ప్రజలు

మా మామే సీఎంగా ఉన్నారనే భరోసా

రాష్ట్రంలో ప్రతి పాప, బాబుకు ఇంగ్లీషు మీడియం విద్య, గోరుముద్ద, విద్యా కానుక, బైలింగ్యువల్ టెక్ట్స్‌బుక్స్, 3వ తరగతి నుంచే టోఫెల్ శిక్షణ, సబ్జెక్టు టీచర్లు, 6వ తరగతి నుంచి డిజిటల్ బోధన, ఐఎఫ్‌పీ ప్యానళ్లు, 8వ తరగతి నుంచి పిల్లల చేతుల్లో ట్యాబ్‌లు, 100 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన, డిగ్రీ విద్యార్థులకు సర్టిఫైడ్ ఆన్‌లైన్ వర్టికల్స్ ద్వారా విదేశీ విశ్వవిద్యాలయాలతో మన కాలేజీల అనుసంధానం, తొలిసారిగా డిగ్రీలో తప్పనిసరి ఇంటర్న్‌షిప్‌తో చదువుల విప్లవాన్ని తెచ్చింది ఎవరంటే?.. వారి మేనమామ అని గర్వంగా చెబుతున్నా. ఇవాళ పెద్ద చదువులు చదివే పిల్లలంతా మా మామ ముఖ్యమంత్రిగా ఉన్నారనే భరోసాతో ఉన్నారు.

నీ కుళ్లు మెదడుకు ఏనాడైనా తట్టాయా?

వైద్యాన్ని ఇంటి గడప వద్దకే తెచ్చిన ప్రభుత్వం మీ బిడ్డదే. గ్రామంలోనే విలేజీ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్, ఇంటికే ఆరోగ్య సురక్ష, కంటి వెలుగు, 3,300కి పైగా విస్తరించిన ప్రొసీజర్లతో ఆరోగ్యశ్రీ, రూ.25 లక్షల వరకు ఉచితంగా వైద్యం, ఆపరేషన్ అనంతరం కోలుకునే సమయంలో ఆరోగ్య ఆసరా, 108, 104 సేవల కోసం ఏకంగా 2,200 వాహనాలు, తల్లీబిడ్డా ఎక్స్‌ప్రెస్, నాడు–నేడుతో రూపురేఖలు మారిన ప్రభుత్వ ఆస్పత్రులు, 17 కొత్త మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టడంతోపాటు వైద్య ఆరోగ్యశాఖలో 54 వేల పోస్టులను భర్తీ చేశాం. ఇలాంటి ఆరోగ్యకరమైన ఆలోచనలు నీ కుళ్లు మెదడుకు ఏనాడైనా వచ్చాయా చంద్రబాబూ? ఇవాళ రాష్ట్రంలో నాలుగు కొత్త సీ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతుండగా ఇందులో ఒకటి మన ఉత్తరాంధ్రలోనే మూలపేటలో ఉంది. కొత్తగా 10 ఫిషింగ్ హార్బర్లు, ఆరు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల పనులు వేగంగా జరుగుతున్నాయి. 26 కొత్త జిల్లాలు, 15 వేలకుపైగా సచివాలయాలు, మరో 15 వేలకుపైగా విలేజీ, వార్డు క్లినిక్స్, 11 వేలకుపైగా ఆర్బీకేలు ఏర్పాటైంది మీ బిడ్డ హయాంలోనే. రాష్ట్రంలో రూ.లక్ష కోట్లకుపైగా పెట్టుబడులతోపాటు ఎయిర్‌పోర్టుల విస్తరణ, మూడు ఇండస్ట్రియల్ కారిడార్లు, పది ఇండస్ట్రియల్ నోడ్స్, ఎంఎస్‌ఎంఈలకు ఆపన్న హస్తం అందిస్తోంది మీ బిడ్డ ప్రభుత్వమే. చంద్రబాబు హయాంలో 28 / 29వ స్థానంలో ఉన్న మన రాష్ట్రం ఈ రోజు ఐదో స్థానానికి ఎగబాకిందంటే దానికి కారణం మీ బిడ్డ ప్రభుత్వమే. లంచాలు, వివక్ష లేకుండా ఇంటికే పెన్షన్లు, రేషన్, గడప వద్దకే పథకాలు, పౌర సేవలు డెలివర్ చేస్తూ ఓ మహా వ్యవస్థను ఏర్పాటు చేసింది ఎవరంటే మీ బిడ్డేనని గర్వంగా చెబుతున్నా.

భారీ జనసందోహానికి ర్యాంప్‌పై వెళుతూ అభివాదం చేస్తున్న సీఎం వైఎస్ జగన్



జగన్ ఉంటేనే పేదలకు పథకాలు..

ఓ లంచాల బాబూ.. జన్మభూమి కమిటీల బాబూ.. మీ పాలనలో ఏముందయ్యా గర్వ కారణం? నీ పేరు చెబితే పేదలకు నువ్వు చేసిన ఒక్క మంచి పనైనా గుర్తుకొస్తుందా? చంద్రబాబు పేరు చెబితే గుర్తుకొచ్చేవి వెన్నుపోట్లు, మోసాలు, అబద్ధాలు, కుట్రలే. జగన్ ఉంటేనే పేదలకు పథకాలన్నీ కొనసాగుతాయి. లేదంటే మళ్లీ మోసపోయి పథకాలన్నీ ముగింపే. పేదల భవిష్యత్తు అంధకారమయం కాకుండా మధ్యలో నిలబడి ఉన్న వ్యక్తి మీ జగన్. ఏ పార్టీకైనా, నాయకుడికైనా ఓటు వేయాలంటే మీరు ఏం చూస్తారో ఒక్కసారి ఆలోచన చేయండి. మోసపూరిత, రంగురంగుల మేనిఫెస్టోను చూసి ఓటు వేస్తారా? లేక జరిగిన మంచిని గమనించి ఎవరు ఉంటే అది కొనసాగుతుందని ఆలోచన చేసి ఓటు వేస్తారా? 2014లో కూడా ఇదే కూటమిగా ఏర్పడిన చంద్రబాబు తాను సంతకం చేసిన హామీలను ఇంటింటికీ పంపించి గద్దెనెక్కాక దగా చేసిన విషయాన్ని మరచిపోవద్దు. ఇన్ని మోసాలతో పోరాడుతూ రాష్ట్రం, పేదల భవిష్యత్తును కాపాడుకునేందుకు జరుగుతున్న ఈ యుద్ధానికి మీరంతా సిద్ధమేనా? వారి చీకటి యుద్ధాన్ని, ఆ ఎల్లో మీడియా, సోషల్ మీడియా అసత్యాల యుద్ధాన్ని ఎదుర్కొనేందుకు మీ జేబు నుంచి సెల్‌ఫోన్లు తీసి టార్చిలైట్లు వెలిగించండి. వలంటీర్లు మళ్లీ మన ఇంటికే రావాలన్నా, పథకాలన్నీ కొనసాగాలన్నా, లంచాలు లేని వ్యవస్థలు, మన చదువులు, పిల్లలు, రైతన్నలు బాగుండాలన్నా ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై రెండు బటన్లు నొక్కి 175 అసెంబ్లీ, 25 ఎంపీ స్థానాల్లో భారీ మెజార్టీతో గెలిపించాలి.

దేశంలో అలాంటి వ్యక్తి బాబే

ప్రతి కుటుంబం ఎదగాలి... పేదరికం నుంచి బయట పడాలి. అందుకు మార్గం కేవలం ఉత్త చదువులు కాదు.. నాణ్యమైన చదువులు అని నమ్మి పేదరికం సంకెళ్లు తెంచుకునేందుకు విద్యా విప్లవాన్ని తెస్తుంటే ఆ 14 ఏళ్ల ముఖ్యమంత్రి, 75 ఏళ్ల ముసలాయన అడ్డుపడ్డారు. గవర్నమెంట్ బడుల్లో పేద పిల్లలకు ఇంగ్లీషు మీడియం వద్దంటూ ఏకంగా ఉద్యమాలు చేయించిన వ్యక్తి దేశంలో ఎవరైనా ఉన్నారా? అంటే అది చంద్రబాబే. అలాంటి వ్యక్తిని ఐదేళ్ల క్రితం వరకు మన ఖర్మకొద్దీ ముఖ్యమంత్రి అని అన్నాం.



2014లో బాబు మోసాలివీ..

- రైతులకు రూ.87,612 కోట్ల వ్యవసాయ రుణాల మాఫీ జరిగిందా?
- పొదుపు సంఘాల రుణాలు పూర్తిగా రూ.14,205 కోట్లు మాఫీ చేస్తామని చెప్పి కనీసం ఒక్క రూపాయైనా మాఫీ చేశాడా?
- ఆడబిడ్డ పుట్టిన వెంటనే మహాలక్ష్మి పథకం కింద రూ.25 వేలు చొప్పున బ్యాంకులో డిపాజిట్ చేస్తామన్నాడు. ఎవరికైనా ఒక్క రూపాయి డిపాజిట్ చేశారా?
- ఇంటికో ఉద్యోగం లేదంటే రూ.2 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామన్నాడు. ఐదేళ్లలో అంటే 60 నెలల పాటు నెలకు రూ.రెండు వేలు చొప్పున ప్రతి ఇంటికి రూ.1.20 లక్షలు ఇచ్చాడా?
- అర్హులందరికీ మూడు సెంట్ల స్థలం, కట్టుకునేందుకు పక్కా ఇల్లు ఇస్తామన్నారు. ఏ పేదవాడికైనా ఒక్కటంటే ఒక్క సెంటు స్థలం ఇచ్చాడా?
- రూ.10 వేల కోట్లతో బీసీ సబ్‌ప్లాన్ అన్నాడు. చేనేత, పవర్‌లూమ్స్ రుణాలు మాఫీ అన్నాడు. మరి అయ్యాయా?
- మహిళా ప్రొటెక్షన్ ఫోర్స్ ఏర్పాటు చేస్తామన్నారు. మరి చేశాడా?
- సింగపూర్‌కు మించి అభివృద్ధి చేస్తామన్నాడు.. చేశాడా?
- ప్రతి నగరంలో హైటెక్ సిటీ నిర్మిస్తామన్నాడు. మరి నిర్మించాడా? అనకాపల్లిలో ఏమైనా కనిపిస్తోందా?
- పోనీ ప్రత్యేక హోదా తెచ్చాడా? అదీ లేదు.
- ఇప్పుడు సూపర్ సిక్స్, సెవెన్, ఇంటికి కేజీ బంగారం, బెంజి కార్ అంటూ మళ్లీ మోసాలకు తయారయ్యారు.

ఉక్రోషంతో రాళ్లు వేయమంటున్నాడు..

మన సిద్ధం సభలను చూసి ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు, బస్సులు పరుగెడుతున్నాయి. చంద్రబాబుకు ఉక్రోషం, కడుపు మంట భగ్గుమనడంతో నాపై రాళ్లు వేయమంటున్నాడు. నన్ను దగ్ధం చేస్తానంటున్నాడు. జగన్‌ను కొట్టటానికి.. జగన్‌కు హాని చేయటానికి.. రాష్ట్రాన్ని దోచుకోవటానికి .. ఆ దోచుకున్నది పంచుకోవటానికి వాళ్లకు అధికారం కావాలట! ఇది చంద్రబాబు, దత్తపుత్రుడు, వదినమ్మ అజెండా!



సీఎం పిలుపు మేరకు సెల్‌లో టార్చ్‌లైట్లు ఆన్ చేసి మేమంతా సిద్ధం అంటూ నినాదాలు చేస్తున్న ప్రజలు



సీఎం జగన్‌కు మద్దతుగా సభలో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న యువకులు



పులపర్తి: సీఎం జగన్‌తో కరచాలనం కోసం...



సభ వద్ద ఉత్సాహంగా సీఎం వైఎస్ జగన్ అభిమానులు

నేడు మేమంతా సిద్ధం బస్సు యాత్ర ఇలా..

- ఉదయం 9 గంటలకు చిన్నయపాలెం నుంచి ప్రారంభం
- వేపగుంట జంక్షన్ తర్వాత భోజన విరామం
- ఎంవీపీ సిటీ ఎండాడ వద్ద రాత్రి బస



సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర 20వ రోజైన ఆదివారం(ఏప్రిల్ 21) షెడ్యూల్‌ను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం శనివారం విడుదల చేశారు. ఈ యాత్రలో భాగంగా సీఎం వైఎస్ జగన్ శనివారం రాత్రి బస చేసిన చిన్నయపాలెం ప్రాంతం నుంచి ఉదయం 9 గంటలకు బయలుదేరుతారు. పినగాడి జంక్షన్, లక్ష్మీపురం మీదుగా వేపగుంట జంక్షన్ దాటిన తర్వాత భోజన విరామం తీసుకుంటారు. గోపాలపట్నం, ఎన్‌ఏడీ జంక్షన్, కంచరపాలెం, అక్కయ్యపాలెం, మద్దిలపాలెం, వెంకోజీపాలెం, హనుమంతువాక మీదుగా ఎంవీపీ సిటీ ఎండాడ వద్ద ఏర్పాటు చేసిన రాత్రి బస శిబిరానికి సీఎం జగన్ చేరుకుంటారు.

అనకాపల్లి జిల్లా సిద్ధమా..?

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సీఎం జగన్ చేపట్టిన బస్సు యాత్ర శనివారం అనకాపల్లి జిల్లాలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా 'అనకాపల్లి జిల్లా సిద్ధమా?' అంటూ సీఎం జగన్ ట్వీట్ చేశారు. ప్రజలు కూడా ఎండను సైతం లెక్క చేయకుండా భారీగా తరలివచ్చి సీఎం జగన్‌తో కలిసి బస్సు యాత్రలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.

- సాక్షి, అమరావతి

19 వ రోజు

స్టార్ క్యాంపెయినర్‌లతో

సీఎం వైఎస్ జగన్

'మేమంతా సిద్ధం యాత్రలో 19వ రోజున నా స్టార్ క్యాంపెయినర్లతో..' అంటూ సీఎం జగన్ శనివారం పలు ఫొటోలను సామాజిక మాధ్యమం(ఎక్స్)లో పోస్టు చేశారు. ఓ దివ్యాంగుడు సీఎం జగన్‌ను కలిసి తన సమస్య చెప్పుకోగా.. సావధానంగా విని తానున్నానంటూ భరోసా ఇచ్చారు. మండే ఎండను సైతం లెక్కచేయకుండా వచ్చిన పలువురు మహిళలు సీఎం జగన్‌ను కలిసేందుకు ఉత్సాహం చూపించగా.. సీఎం కూడా వారిని ఆప్యాయంగా పలకరించారు. అన్ని వర్గాల ప్రజలతో సీఎం జగన్ మమేకమయ్యారు. - సాక్షి, అమరావతి










బయ్యవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోసం ఎదురుచూస్తున్న భారీ జనసందోహం

జనజాతర

కోలాహలంగా 19వ రోజు మేమంతా సిద్ధం యాత్ర



అడ్డరోడ్డు సెంటర్: మాకు అండ.. ఈ జెండా..


నక్కపల్లి: రోడ్‌షోకు భారీగా తరలివచ్చిన జనసందోహానికి అభివాదం చేస్తున్న సీఎం వైఎస్ జగన్

('మేమంతా సిద్ధం' బస్సుయాత్ర నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి)

ఒక్కో బిందువు కలిసి సింధువు అయినట్లు 'మేమంతా సిద్ధం' యాత్రకు తరలివచ్చిన జనసందోహం సాగరాన్ని తలపించింది. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలోని గొడిచర్ల వద్ద ఏర్పాటుచేసిన సీఎం వైఎస్ జగన్ నైట్ స్టే క్యాంపు చుట్టుపక్కల ప్రాంతమంతా జనంతో నిండిపోయింది. ఉ.6 గంటలకే పాయకరావుపేట–నక్కపల్లి జాతీయ రహదారి వెంట దాదాపు 12 కి.మీ మేర అశేష జనవాహిని తమ అభిమాన జననేత కోసం వేచి చూశారు. అడుగడుగునా మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, అభిమానుల జయజయధ్వానాలు, జగన్నినాదాల మధ్య సీఎం బస్సుయాత్ర 19వ రోజు శనివారం గొడిచర్ల నుంచి ప్రారంభమైంది. ఎండవేడిని సైతం లెక్కచేయకుండా కి.మీ.కొద్దీ రోడ్డుకిరువైపులా బారులు తీరిన జనం.. చంటిబిడ్డలను చంకనేసుకుని బస్సు వెనుక పరుగులు తీసిన ఆడబిడ్డలు.. గంటల తరబడి నిరీక్షించిన అవ్వాతాతలు.. బైక్ ర్యాలీలతో హోరెత్తించిన యువకెరటాలు.. సీఎం వైఎస్ జగన్ 'మేమంతా సిద్ధం' బస్సుయాత్ర జనజాతరను తలపించింది. సీఎం జగన్ నాయకత్వంపై ప్రజల్లో గూడుకట్టుకున్న నమ్మకానికి ఈ దృశ్యాలు ప్రతీకగా నిలిచాయి. అక్కడనుంచి పాయకరావుపేట మండలం చిన దొడ్డిపల్లి, నక్కపల్లి మీదుగా జగన్ బస్సు పైనుంచి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. మార్గమధ్యంలో ఆయనకు మహిళలు పెద్దఎత్తున హారతులు పట్టారు. 'మా ఊరి బడి బాగుపడింది.. ఆస్పత్రి వచ్చింది, ఏ సమయంలోనైనా ఆరోగ్య సమస్య వస్తే స్థానికంగానే ఆస్పత్రి సిబ్బంది అందుబాటులో ఉంటున్నారు.. ఇంటికే వచ్చి పెన్షన్ ఇస్తున్నారు.. చంద్రబాబు పరిపాలనలో పెన్షన్ రావాలంటే ఊళ్లో ఎవరైనా చనిపోతేనే వారి పెన్షన్ మరొకరికి ఇచ్చేవారు.. కానీ, ఇప్పుడు అర్హత ఉంటే చాలు.. అన్నీ ఇంటికే వస్తున్నాయి'.. అంటూ గొడిచర్లకు చెందిన 65 ఏళ్ల చినతల్లి తన అభిప్రాయాన్ని పంచుకుంది. ఇలాంటి వృద్ధులు పెద్దఎత్తున జగన్‌ను చూసేందుకు.. తమ కృతజ్ఞత చాటుకునేందుకు దారివెంట జననేత కోసం నిరీక్షించారు.

అడుగడుగునా బస్సు దిగి మరీ..

ఇక సీఎం జగన్ వస్తున్నారని తెలిసి జాతీయ రహదారికి సమీప గ్రామాల ప్రజలు పెద్దఎత్తున జగన్‌ను తిలకించేందుకు తరలివచ్చారు. ఇందులో అనేకమంది జగన్ ప్రభుత్వ సాయంతో ఆరోగ్యం బాగుపడిందని చెప్పడానికి వచ్చిన వారున్నారు. గొడిచర్ల నుంచి యలమంచిలి వరకు సుమారు 30 కి.మీ ప్రయాణంలో సీఎం జగన్ అనేకసార్లు బస్సు దిగి తన కోసం ఎంతో ఆతృతతో ఎదురుచూస్తున్న రోగులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని అవసరమైన సాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. పులపర్తి, గోగులపాడు, పురుషోత్తపురం వద్ద కూడా దారిలో కనిపించిన రోగులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

ఇంత గొప్ప సీఎంను చూడలేదు..



నా వయసు 85 ఏళ్లు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి రాజకీయాలు చూస్తున్నాను. గతంలో రాష్ట్రాన్ని కాంగ్రెస్ పాలించింది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో పేదలకు మేలు జరిగింది. తెలుగుదేశంలో చేరి వెన్నుపోటుతో వచ్చిన చంద్రబాబు పేదలను కొట్టి పెద్దలకు పెట్టాడు. ఇన్నేళ్లకు జగన్ వచ్చాడు. ఇప్పుడు మా ఊళ్లో బడి బాగుపడింది.. గుడి బాగుంది.. పిల్లలు ఇంగ్లిష్‌లో మాట్లాడుతున్నారు.. అన్ని సేవలు గ్రామంలోనే ఇంటికే వచ్చి అందిస్తున్నారు. ప్రతి పేద కుటుంబం ఆనందంగా ఉందంటే అది జగన్‌వల్లే. నా ఇన్నేళ్ల జీవితంలో ఇంత గొప్ప సీఎంను చూడలేదు. మళ్లీ ఆయన సీఎం అవుతారు. ఆయన్ను చూడ్డానికి ఉదయమే ఇక్కడి వచ్చా. వయస్సు సహకరించకపోయినా జగన్ బాబును చూశాక ఇంటికెళ్తా.

– గర్లంక రామారావు, గొడిచర్ల

జగన్ చెప్పాడంటే చేస్తాడు



జగన్ పరిపాలనలో ఉన్నవాడు లేనివాడు అన్న భేదంలేదు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాలు అందుతున్నాయి. పేదలు, రైతులు బాగుపడ్డారంటే అది ఈ ప్రభుత్వంలోనే. అలాంటి గొప్ప మనిషిని చూడాలని ప్రతి ఒక్కరికీ ఉంటుంది. కూలిపనులు చేసుకునే నాలాంటి వారు పిల్లల్ని ఉన్నత చదువులు చదివించగలుగుతున్నామంటే అది జగన్ చలవవల్లే. చంద్రబాబు ఎన్ని చెప్పినా ఒక్కటీ అమలుచేయడు. పచ్చి అబద్ధాలకోరు. కానీ, జగన్ మాత్రం మాటమీద నిలబడే వ్యక్తి, ఆయన చెప్పాడంటే చేసి తీరతాడు. ఆయన గొడిచర్ల వచ్చాడని రాత్రి తెలిసింది. జగన్ చూడాలని పొద్దున్నే ఇక్కడి వచ్చాను.

– ప్రకాశరావు, దేవవరం (యలమంచిలి నియోజకవర్గం)

మనసున్న మారాజు..

- కొక్కిరాపల్లి హైవే వద్ద ఆస్పత్రికి వెళ్తున్న రోగిని పరామర్శించిన సీఎం జగన్
- వైద్యానికయ్యే ఖర్చంతా భరిస్తామని వారికి హామీ


సీఎం నుంచి భరోసా పొందిన లక్ష్మణరావు

యలమంచిలి రూరల్ (అనకాపల్లి జిల్లా): బస్సుయాత్రలో భాగంగా యలమంచిలి సమీపంలో కొక్కిరాపల్లి హైవే కూడలి వద్ద అంబులెన్స్‌లో విశాఖపట్నం వెళ్తున్న రోగిని చూసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బస్సు దిగి పరామర్శించారు. రెండు నెలల క్రితం సుందరపు లక్ష్మణరావు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. తర్వాత 10రోజులు విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందాడు. మెరుగైన వైద్యం కోసం ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరాడు. ఆస్పత్రి బిల్లు చెల్లించలేక కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకొచ్చేశారు. మళ్లీ పరిస్థితి విషమించడంతో శనివారం మధ్యాహ్నం అంబులెన్సులో విశాఖ తీసుకెళ్తుండగా సీఎం జగన్ అంబులెన్సు వాహనాన్ని ఆపి పరిస్థితిని వాకబు చేసిన ఘటన అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఆ రోగి వైద్యానికయ్యే ఖర్చంతా తామే భరిస్తామని సీఎం వారికి హామీ ఇవ్వడంతో ఆ కుటుంబానికి కొండంత భరోసా కల్పించినట్లయింది. ఈ విషయం చూసిన, తెలుసుకున్న వారంతా మనసున్న మారాజు అంటూ సీఎం మానవతా దృక్పథాన్ని ప్రశంసించారు.

అభిమానులతో ఊగిపోయిన చింతలపాలెం

సాయంత్రం 4.30 గంటలకు జరిగే సభ కోసం అనకాపల్లి జిల్లాలోని పాయకరావుపేట, నర్సీపట్నం, చోడవరం, మాడుగుల, పెందుర్తి, అనకాపల్లి నియోజకవర్గాలతో పాటు విశాఖ జిల్లా ప్రజలు సైతం మధ్యాహ్నం ఒంటిగంటకే పెద్దఎత్తున తరలివచ్చారు. ఓపక్క ఎండ, ఉక్కబోత ఉన్నా లెక్కచేయకుండా జగన్‌ను చూడాలన్న తపనతో సభా ప్రాంగణంలో ఎంతో ఉత్సాహంగా ఎదురుచూశారు. ఇసుకేస్తే రాలనంతగా జాతీయ రహదారి అభిమానులతో కిటకిటలాడింది. చింతలపాలెం నుంచి తాళ్లపాలెం వరకు సుమారు 7 కి.మీ మేర జనసందోహం కనిపించింది. సీఎం మాట్లాడుతున్నప్పుడు ఈలలు, జగన్నినాదాలతో హోరెత్తించారు. తమకు జగన్ చేసిన మేలును వారు గుర్తుచేసుకున్నారు. గతంలో ప్రతి చిన్న పనికి డబ్బులు తీసుకునేవారని.. గ్రామ సచివాలయాలు, వలంటీర్లు రావడంతో ఇప్పుడన్ని పథకాలు ఇంటికే వచ్చి ఇస్తున్నారని కొనియాడారు. గతంలో జన్మభూమి కమిటీలు చేసిన అరాచకాలతో పేదలు దోపిడీకి గురయ్యారని గతాన్ని గుర్తుచేసుకుని ఆగ్రహం వ్యక్తంచేశారు. మళ్లీ జగన్ సీఎం కావాలని, చంద్రబాబు వస్తే మాత్రం తిరిగి జన్మభూమి కమిటీలు రాజ్యమేలుతాయని ఆందోళన వ్యకంచేశారు. ఎట్టి పరిస్థితుల్లోను జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తామన్నారు. సభానంతరం తాళ్లపాలెం సెంటర్‌లో బస్సుపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ సీఎం జగన్ అనకాపల్లి మండలం రేబాక, శంకరం గ్రామాలు మీదుగా సబ్బవరం మండలం చింతలపాలెం వద్ద ఏర్పాటుచేసిన రాత్రి బసకు చేరుకున్నారు.

జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరికలు


సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ యువజన విభాగం నేత ఆడారి కిషోర్ తదితరులు


సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన జనసేన నేత డీఎంఆర్ శేఖర్ తదితరులు

గొడిచర్లలోని రాత్రి బస వద్ద సీఎం జగన్ సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి జగన్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో అమలాపురం జనసేన సీనియర్ నేత, ఆలిండియా ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షుడు డీఎంఆర్ శేఖర్, దుర్గాభవాని ఉన్నారు. శేఖర్ 2019లో జనసేన పార్టీ తరఫున అమలాపురం ఎంపీగా పోటీచేశారు. నర్సీపట్నం నుంచి టీడీపీ సీనియర్ నేత రుత్తల ఎర్రాపాత్రుడు, పాపయ్యపాలేనికి చెందిన వి.లక్ష్మి, అనకాపల్లి నుంచి టీడీపీ యూత్ విభాగం నేత ఆడారి కిషోర్ కూడా వైఎస్సార్‌సీపీలో చేరారు.

అపూర్వ స్వాగతం: పాయకరావుపేట, యలమంచిలి, అనకాపల్లి, నర్సీపట్నం, మాడుగుల, చోడవరం నియోజకవర్గాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నేతలను, సీనియర్ కార్యకర్తలను జగన్ పేరుపేరునా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకుని వారికి దిశానిర్దేశం చేశారు. ఇక నక్కపల్లి, నర్సీపట్నం అడ్డరోడ్డు జంక్షన్‌లో సీఎం జగన్ బస్సుయాత్రకు అపూర్వ స్వాగతం లభించింది. యలమంచిలి వరకు మహిళలు హారతులు పట్టారు.


అడ్డరోడ్డు సెంటర్: రోడ్‌షోకు వచ్చిన అశేష జనవాహిని


బయ్యవరం: సీఎం వైఎస్ జగన్ కోసం రహదారి వెంట ఎదురుచూస్తున్న జనసందోహం


బయ్యవరం: జగనన్నను చూసిన ఆనందంలో...


అడ్డరోడ్డు సెంటర్: అన్నకు రాఖీ కడుతున్న ఓ చెల్లెమ్మ


యలమంచిలి బైపాస్: మహిళల సమస్యలు తెలుసుకుంటూ...


అడ్డరోడ్డు సెంటర్: సీఎం జగన్‌కు దిష్టితీస్తున్న మహిళలు


పులపర్తి: యోగక్షేమాలు తెలుసుకుంటూ..


నక్కపల్లి: మహిళ సమస్యలు వింటూ..


అడ్డరోడ్డు సెంటర్: జగనన్న వెంట నేను సైతం..

క్లుప్తంగా...

ఓటమి భయంతోనే టీడీపీ హత్యా రాజకీయాలు

మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ



సాక్షి, అమరావతి: టీడీపీకి ఓటమి భయం పట్టుకుందని అందుకే హత్యారాజకీయాలకు, దౌర్జన్యపూరిత సంఘటనలకు పాల్పడుతోందని మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ మండిపడ్డారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల తేదీ దగ్గర పడే కొద్దీ టీడీపీ నేతల్లో ఫ్రస్టేషన్ పెరిగిపోయి హింసకు పాల్పడుతున్నారని చెప్పారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పైనే హత్యాయత్నానికి పాల్పడ్డారని, తాడేపల్లిలో వైఎస్సార్ సీపీ క్రియాశీలక కార్యకర్త వెంకటరెడ్డిని వాహనంతో గుద్దించి చంపేశారని చెప్పారు. ఒంగోలు, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో వైఎస్సార్ సీపీ నేతలు, సానుభూతిపరులపై దాడులు చూస్తుంటే ఏరకమైన అజెండాతో వెళ్తున్నారో అర్థమవుతుందని చెప్పారు. తన పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా చంద్రబాబు ప్రసంగాలు చేశారన్నారు. లోకేశ్ సైతం దాడులను ప్రోత్సహించే విధంగా మాట్లాడుతున్నారని చెప్పారు. దాడులకు పాల్పడుతున్నారంటే వాళ్ల యుద్ధం నుంచి పారిపోతున్న పిరికిపందలు అని భావించాలన్నారు. పచ్చమీడియా ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు నమ్మడం లేదని, అందుకే చంద్రబాబు కూటమిని చూసి ఓటేయండని అడుగుతున్నారని ఎద్దేవా చేశారు.

నాలుగు నియోజకవర్గాలు మార్చిన పురందేశ్వరి

కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు



రాజమహేంద్రవరం సిటీ: బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పిల్లి పిల్లలను మార్చినట్లు నాలుగు నియోజకవర్గాలు మారి, చివరకు రాజమహేంద్రవరం చేరుకున్నారని సీడబ్ల్యూసీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు ఎద్దేవా చేశారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజమహేంద్రవరం అభివృద్ధికి బీజేపీనే కారణమని పురందేశ్వరి ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని గిడుగు రుద్రరాజు అన్నారు. దేశాన్ని ఏళ్ల తరబడి కాపాడిన పార్టీ కాంగ్రెస్ అని, దేశం కోసం త్యాగాలు చేసినది గాంధీ కుటుంబమని చెప్పారు. విభజన హామీలు నెరవేర్చకుండా బీజేపీ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. మహనీయుడు టంగుటూరి ప్రకాశం పంతులుతో పురందేశ్వరి పోల్చుకోవడం దురదృష్టకరమని.. ఆయన చేసిన త్యాగాలేమిటో.. బీజేపీ చేసినదేమిటో ప్రజలు తెలుసుకోవాలని కోరారు. రాజమహేంద్రవరం సిటీ, రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థులు బోడా వెంకట్, బాలేపల్లి మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

కళ్లెదుటే ఇళ్లుంటే కబోది రాతలా?

ఇళ్ల పేరుతో వంచించింది మీ బాబే రామోజీ

- ఇళ్లిప్పిస్తామని పేదలను దోచుకున్న జన్మభూమి కమిటీలు
- గూడులేని పేదలకు అండగా నిలిచింది సీఎం వైఎస్ జగన్
- 71,811.49 ఎకరాల్లో ఉచితంగా ఇళ్ల స్థలాలు
- దాని మార్కెట్ విలువ రూ.75 వేల కోట్ల పైనే
- స్థలం, ఇంటి రూపంలో ఒక్కో లబ్ధిదారుకు రూ.20 లక్షల విలువైన ఆస్తి
- అక్క చెల్లెమ్మలకు సీఎం జగన్ మేలు ఇది


పేదలతో చెడుగూడు!

సాక్షి, అమరావతి: కులం, మతం, ప్రాంతం, రాజకీయాలు చూడకుండా 31.19 లక్షల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. అనతికాలంలోనే 21.75 లక్షల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించారు. ఇంటి నిర్మాణానికి అండగా నిలిచి, స్థలం, ఇంటి రూపంలో సీఎం వైఎస్ జగన్ రూ.20 లక్షల వరకూ ఆస్తిని నిరుపేద అక్కచెల్లెమ్మల పేరిట సమకూర్చారు. అన్ని మౌలిక వసతులతో ప్రతి కాలనీని ఓ ఊరులా రూపుదిద్దుతున్నారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో 14ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ఎప్పుడైనా, ఎక్కడైనా ఒక్క కాలనీ అయినా ఇలా పేదల కోసం నిర్మించారా? రామోజీరావు ఈనాడు స్థాపించినప్పటి నుంచి ఈ 50 ఏళ్లలో ఎన్నడైనా ఇలాంటివి చూశారా? ఉమ్మడి రాష్ట్రంలో, విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు సీఎంగా ఉండగా పేదలకు పంచిన ఇళ్లున్నాయా?.. ఇలాంటి ప్రశ్నలకు లేదనే సమాధానాలు వినిపిస్తాయి. ఈ క్రమంలో పేదలను అక్కున చేర్చుకుని వారి సొంతింటి కలను సాకారం చేసిన సీఎం జగన్‌కు మరోసారి పట్టం కడతారని నిశ్చయించుకుని రామోజీరావు తన పత్రిక ఈనాడులో 'నవరత్నాలు–పేదలందరికీ ఇళ్ల పథకం'పై అక్కసు వెళ్లగక్కారు. ఒక వైపు రాష్ట్ర వ్యాప్తంగా లక్షల్లో పూర్తయిన, పూర్తవుతున్న పేదల ఇళ్లు, జగనన్న కాలనీలు కళ్లెదుటే కనిపిస్తుంటే అవేమీ పట్టనట్టు 'పేదలతో చెడుగూడు!' అంటూ శనివారం కబోది రాతలు రాసుకొచ్చారు. మేం కట్టేది ఇళ్లు కాదు ఊళ్లని సీఎం జగన్ ప్రగల్భాలు పలికారని ఎద్దేవా చేశారు. ఈ క్రమంలో వాస్తవాలను ఓ సారి పరిశీలిస్తే ప్రగల్భాలు పలికింది ఎవరో స్పష్టంగా అర్థమవుతుంది.

కోతలు కోసిందెవరు?

రాష్ట్రంలో నిరుపేదల సొంతింటి కలను నెరవేరుస్తామని 2014లో గద్దెనెక్కిన టీడీపీ పేదలను నిలువునా దగా చేసింది. పేదలకు మూడు సెంట్ల స్థలం ఇవ్వడంతో పాటు, ఇంటి నిర్మాణానికి అండగా నిలుస్తామని మేనిఫెస్టో ద్వారా హామీ ఇచ్చింది. గుడిసెలు లేని ఆంధ్రప్రదేశ్‌ను ఆవిష్కరిస్తామంటూ చంద్రబాబు ప్రగల్భాలు పలికారు. తీరా అధికారం చేపట్టాక హామీలన్నింటినీ తుంగలో తొక్కారు. ఇళ్లిప్పిస్తామంటూ జన్మభూమి కమిటీలు వేసి పేదలను అడ్డంగా దోచుకున్నాయి. ఇంత జరుగుతున్నా అప్పట్లో రామోజీరావుకు చీమ కుట్టినట్టు కూడా అనిపించలేదు.

ఇన్ని ఇళ్లు మీ బాబు ఎన్నడైనా కట్టాడా?

నవరత్నాల్లో భాగంగా పేదలందరికీ ఇళ్ల పథకం కింద 21.75 లక్షల ఇళ్లు (19.13 లక్షల సాధారణ ఇళ్లు, 2.62 లక్షల టిడ్కో ఇళ్లు) నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. వీటిలో ఇప్పటికే 9.02 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తవగా, మిగిలిన ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతున్నాయి. సాధారణ ఇళ్లలో 11.61 లక్షలు పునాదుల స్థాయి దాటి వివిధ దశల్లో నిర్మాణం పూర్తి చేసుకుంటున్నాయి. 2020 డిసెంబర్ 25న ఇళ్ల పట్టాల పంపిణీ చేయడంతో పాటు, పేదల ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ లెక్కన పరిశీలిస్తే కేవలం మూడేళ్లలోనే రికార్డు స్థాయిలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి ప్రభుత్వం పేదలకు అందించింది. పేదలకు పక్కా గృహయోగం కల్పించడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన నాటి నుంచి అడుగడుగునా టీడీపీ అడ్డుతగిలింది. కోర్టుల ద్వారా పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయకుండా అడ్డంకులను సృష్టించారు. వీటిని అధిగమించి సీఎం జగన్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇళ్ల నిర్మాణం చేపట్టింది.

బాబు ఏ రోజైనా ఇలా ఆదుకున్నారా?

31.19 లక్షల పేద కుటుంబాలకు గృహ యోగం కల్పిస్తూ ఇళ్ల పట్టాలను అందజేశారు. పేదలకు పంపిణీ చేసిన 71,811.49 ఎకరాల భూమి మార్కెట్ విలువ రూ.75 వేల కోట్ల పైనే ఉంటుంది. పంపిణీ చేసిన ఇళ్ల స్థలాల మార్కెట్ విలువ ప్రాంతాన్ని బట్టి రూ.2.5 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ఉంటుంది. ఇక ఇంటి నిర్మాణం కూడా పూర్తయితే ఆ ఆస్తి విలువ ప్రాంతాన్ని బట్టి రూ.20 లక్షలు.. అంతకంటే ఎక్కువే ఉంటుంది. చంద్రబాబు ఏ రోజైనా పేదలకు ఇంత పెద్దఎత్తున మేలు చేకూర్చారా? సీఎం జగన్ ప్రభుత్వం కేవలం ఇళ్ల పట్టాలు పంచి చేతులు దులుపుకోకుండా ఇంటి నిర్మాణానికి అండగా నిలిచింది. యూనిట్‌కు రూ.1.80 లక్షలు ఇవ్వడంతో పాటు, పావలా వడ్డీకి రూ.35 వేల రుణం మంజూరు చేసింది. ఉచితంగా ఇసుక సరఫరా ద్వారా రూ.15 వేలు, సబ్సిడీపై నిర్మాణ సామాగ్రి రూపంలో రూ.40 వేలు చొప్పున మొత్తం రూ.2.70 లక్షలు మేలు చేకూరుస్తోంది. జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.36,509 కోట్ల మేర వెచ్చిస్తున్నారు. ఇలాంటి మేలు చంద్రబాబు హయాంలో ఎప్పుడైనా జరిగిందా? చెప్పగలవా రామోజీ?

ప్రజలంతా వైఎస్సార్‌సీపీవైపే ఉన్నారు

- జగన్ సీఎం అయితేనే పింఛన్, పథకాలు వస్తాయని భావిస్తున్నారు
- వైఎస్సార్‌సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి


నామినేషన్ దాఖలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి

ఒంగోలు అర్బన్: ప్రజలంతా వైఎస్సార్‌సీపీ వైపు బలంగా నిలబడి ఉన్నారని, ప్రకాశం జిల్లాతోపాటు రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో విజయం ఖాయమని వైఎస్సార్‌సీపీ ఒంగోలు పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. ఒంగోలు కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారికి శనివారం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు వైఎస్సార్ సీపీకి బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. వైఎస్ జగన్ సీఎం అయితేనే పింఛన్, పథకాలు ఇంటికి వస్తాయని ప్రజలు గట్టిగా భావిస్తున్నారని తెలిపారు. అన్నివర్గాల ప్రజలకు తమ పార్టీ అండగా ఉంటుందని, సామాజిక న్యాయం వైఎస్సార్‌సీపీకి సాధ్యమన్నారు.

లక్ష ఓట్ల మెజార్టీ ఖాయం: బాలినేని

కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి లక్ష ఓట్ల మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి తాను ప్రజలకు మంచి చేస్తేనే ఓటు వేయండని అడగలేదని, ఒక్క జగన్మోహన్‌రెడ్డి మాత్రమే అడిగారంటే చేసిన మంచి పనులపై, ప్రజలు చూపిస్తున్న ఆదరణపై ఎంత నమ్మకం ఉందో అర్థమవుతుందన్నారు. ఓటమి భయంతో కూటమి పార్టీలు వైఎస్సార్ సీపీ నేతలపై, ప్రచార వాహనాలపై దాడులు చేస్తున్నారని అన్నారు. మార్కాపురంలో జరిగిన ఘటనపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు మాట్లాడుతూ జనసేన పార్టీ కాపులకు తీరని ద్రోహం చేస్తోందన్నారు. కూటమికట్టి జనసేనాని జిల్లాలో ఒక్క స్థానంలో అయినా కాపు సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని ఉంచాడా అని ప్రశ్నించారు. కూటమి పార్టీలకు అధికారమే పరమావధి తప్ప సామాజిక న్యాయం లేదన్నారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు పాల్గొన్నారు.

ఉన్నత విద్యావంతుడు.. చెవిరెడ్డి భాస్కరరెడ్డి

ఒంగోలు అర్బన్: వైఎస్సార్‌సీపీ తరఫున ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి శనివారం నామినేషన్ దాఖలు సందర్భంగా తన ఆస్తులు, అప్పుల వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించారు. ఆయన తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎంఏ, బీఎల్ చదివారు. అలాగే సైకాలజీలో పీహెచ్‌డీ చేశారు. తన వద్ద చేతిలో రూ.66 లక్షలు ఉండగా, భార్య వద్ద రూ.13 లక్షలు ఉన్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అలాగే తన చరాస్తుల విలువ రూ.1,18,31,509, భార్య చరాస్తుల విలువ రూ.6,57,06,103 ఉన్నట్టు చూపారు. అదేవిధంగా వార్షికాదాయంతో కలిపి తన స్థిరాస్తుల విలువ రూ.5,62,36, 418 తన భార్య స్థిరాస్తుల విలువ రూ.12,64,78,839 ఉన్నాయని పేర్కొన్నారు. ఇక తనకు అప్పులు రూ.2,05,70,661 ఉండగా, తన భార్యకు రూ.6,53,49, 535 రుణాలు ఉన్నట్లు వెల్లడించారు. వీటితోపాటు పలు ప్రాంతాల్లో తనపై కేసులు నమోదైనట్టు చెవిరెడ్డి భాస్కరరెడ్డి ప్రకటించారు.

టీడీపీ, జనసేన అభ్యర్థుల ఆస్తులు వివరాలు

సాక్షి నెట్‌వర్క్: రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న టీడీపీ, జనసేనకు చెందిన పలువురు అభ్యర్థులు శనివారం ఆయా స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా తమ ఆస్తులు, అప్పులు, తమపై నమోదైన కేసుల వివరాలను అఫిడవిట్లో పేర్కొన్నారు.

బీసీ జనార్దన్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు.. రూ.వందల కోట్ల ఆస్తులు



బనగానపల్లె టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, ప్రభుత్వ కార్యాలయాల్లోకి అక్రమంగా చొరబడటం, సాధారణ ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం వంటి 9 కేసులు ఉన్నాయి. తన భార్య ఇందిరకు రూ.18.20 లక్షలు విలువ చేసే 280 గ్రాముల బంగారం, తనకు రూ.1.94 కోట్లు విలువ చేసే మూడు కిలోలు బంగారం ఉన్నట్టు పేర్కొన్నారు. అలాగే రూ.82.79 కోట్లు విలువ చేసే వ్యవసాయేతర భూమి, రూ.1.07 కోట్లు విలువ చేసే వ్యవసాయ భూమి ఉన్నట్టు ప్రకటించారు. అదేవిధంగా రూ.90.29 కోట్లు విలువ చేసే భవనాలు ఉన్నాయని వెల్లడించారు. బ్యాంకు రుణాలు తన పేరుపై రూ.16.95 కోట్లు, భార్య పేరుపై రూ.6.40 కోట్లు ఉన్నట్లు చూపించారు. 74 మందికి రూ.31.67 కోట్లు అప్పు ఇచ్చినట్లు, అలాగే చేబదులు కింద 76 మందికి రూ.13.47 కోట్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

శబరి స్థిరాస్తులు రూ.33 కోట్లు.. పాపం కారే లేదట



నంద్యాల టీడీపీ అభ్యర్థి బైరెడ్డి శబరి తనకు రూ.33 కోట్లకు పైగా స్థిరాస్తులు ఉన్నట్టు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఆస్తులు రూ.కోట్లలోనే ఉన్నా కారు మాత్రం ఆమెకు లేదట. శబరి భర్త శివచరణ్ రెడ్డికి బీఎండబ్ల్యూ, ఇన్నోవా, బేరాజ్ కార్లు ఉన్నాయి. తన చేతిలో నగదు రూ.30 వేలు, రూ.20 లక్షలు విలువ చేసే 30 తులాల బంగారం ఉన్నట్టు శబరి పేర్కొన్నారు. అలాగే రూ.10 కోట్లు విలువ చేసే నివాస భవనాలు, రూ.15.36 లక్షల విలువ చేసే వ్యవసాయ భూమి, రూ.27.36 కోట్లు విలువ చేసే వ్యవసాయేతర భూమి ఉంది. నందికొట్కూరులో ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసు నమోదైనట్లు పేర్కొన్నారు.

బీకే పార్థసారథిపై 17 కేసులు.. అక్రమార్జనలో దిట్టయినా ఆస్తులు ఇంతేనట



హిందూపురం టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి బీకే పార్థసారథి ఆ పార్టీలో మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు భారీ ఎత్తున అవినీతి, అక్రమాలకు, దోపిడీ పర్వానికి పాల్పడ్డట్టు ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. అయితే ఆయన తన ఎన్నికల అఫిడవిట్‌లో తన మొత్తం ఆస్తుల విలువను కేవలం రూ.11.94 కోట్లుగా చూపారు. అందులో చరాస్తులు రూ.26 లక్షలు, స్థిరాస్తులు రూ.11.68 కోట్లుగా పేర్కొన్నారు. మొత్తం అప్పులు రూ.1.64 కోట్లుగా తెలిపారు. తన భార్య కమలమ్మ పేర రూ.4.52 కోట్ల ఆస్తి ఉందని ప్రకటించారు. తన కుమార్తె సౌమ్య పేరుతో రూ.18.5 లక్షల విలువైన ఆస్తులు, కుమారుడు బీకే సాయి కళ్యాణ్ పేరు మీద రూ.22.68 లక్షల విలువైన ఆస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. అలాగే తనపై 17 కేసులు ఉన్నట్లు బీకే పార్థసారథి పేర్కొన్నారు.

వీరభద్ర గౌడ్‌కి రూ.45.87 కోట్ల ఆస్తులున్నా.. గ్రాము బంగారం కూడా లేదట



ఆలూరు టీడీపీ అభ్యర్థి వీరభద్రగౌడ్ ఎప్పుడు చూసినా తన రెండు చేతులకు బంగారు రింగ్‌లు, మెడలో బంగారు గొలుసు, చేతికి బంగారు కడియం వాడుతుంటారు. అయితే ఆయన తన ఎన్నికల అఫిడవిట్‌లో మాత్రం తనకు అసలు బంగారమే లేదంటూ చూపించడం గమనార్హం. ఇక ఆయన భార్య బి.పరిమళకు కూడా రూ.66,772 విలువ చేసే బంగారం మాత్రమే ఉన్నట్లు పేర్కొన్నారు. ఇద్దరు కుమార్తెలు ఉన్నా వారి కోసం గ్రాము బంగారం కూడా కొనలేదని తెలిపారు. అలాగే తన కుటుంబం మొత్తం ఆస్తిని రూ.45,87,82,370గా పేర్కొన్నారు. ఇందులో వీరభద్రగౌడ్ పేరిట రూ.40,70,81,475, భార్య పరిమళ పేరిట రూ.4,49,60,549, కుమార్తె బి.ఆశాగౌడ్ పేరిట రూ.15,21,331, మరో కుమార్తె ఐశ్వర్య గౌడ్ పేరిట రూ.1,13,31,865, కుమారుడు బి.గిరి మల్లేష్ గౌడ్ పేరిట రూ.38,87,150 ఆస్తి ఉన్నట్లు ప్రకటించారు.

పరిటాల శ్రీరామ్‌పై 3 హత్యాయత్నం కేసులు.. మరో 22 క్రిమినల్ కేసులు..



పరిటాల శ్రీరామ్‌పై 22 క్రిమినల్ కేసులు ఉన్నాయి. అలాగే మూడు హత్యాయత్నం కేసుల్లో నిందితుడిగా ఉన్నారు. తనకు స్థిరాస్తులు రూ.6.03 కోట్లు, చరాస్తులు రూ.1.42 కోట్లు మాత్రమే ఉన్నట్టు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తన భార్య పేరిట రూ.44.28 లక్షల విలువ చేసే స్థిరాస్తులు, రూ.31.04 లక్షల చరాస్తులు ఉన్నాయి. అలాగే రాప్తాడు నుంచి టీడీపీ తరఫున పోటీ చేస్తున్న పరిటాల సునీత తన ఆస్తుల విలువ దాదాపు రూ.30 కోట్లుగా పేర్కొన్నారు. ఇందులో రూ.28.53 కోట్లు స్థిరాస్తులు ఉండగా చరాస్తులు రూ.1.12 కోట్లు ఉన్నాయి. అలాగే తనపై 9 కేసులు నమోదైనట్టు చూపారు.

జనసేన అభ్యర్థికి బంజారాహిల్స్‌లో ఖరీదైన భవనం



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు అసెంబ్లీ నియోజకవర్గ జనసేన అభ్యర్థి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దేవ వరప్రసాద్ తనకు హైదరాబాద్ బంజారాహిల్స్‌లో రూ.5 కోట్లు విలువ చేసే నివాస భవనం ఉన్నట్టు పేర్కొన్నారు. సెకండ్ హ్యాండ్ కారు మాత్రమే ఉన్నట్టు చూపారు. చేతిలో రూ.10.50 లక్షల నగదు, వివిధ బ్యాంకుల్లో రూ.2.21 కోట్ల డిపాజిట్లు, రూ.3.10 లక్షల విలువైన 50 గ్రాముల బంగారు ఆభరణాలు ఉన్నాయని ప్రకటించారు. అలాగే ఆయన భార్యకు రూ.31 లక్షల విలువ చేసే అర కిలో బంగారు ఆభరణాలున్నాయని తెలిపారు. మలికిపురం మండలం దిండిలో అరెకరం వ్యవసాయ భూమి, అమరావతి పరిధిలోని ఐనవోలులో 4,500 చదరపు అడుగుల వ్యవసాయేతర భూమి ఉన్నాయి.

కాలవా.. నువ్వు ఒక్క నియోజకవర్గం నేతవి

- సీఎం జగన్‌ని విమర్శించే ముందు స్థాయి తెలుసుకోవాలి
- సీఎం జగన్ – చంద్రబాబు ఎవరేమి చేశారో తేల్చుకుందాం
- దమ్ముంటే చర్చకు రా
- చంద్రబాబు, లోకేశే నయవంచకులు
- వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతుల సునీత



సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న టీడీపీ నేత కాలవ శ్రీనివాసులు ముందుగా ఆయనేమిటో, ఆయన స్థాయి ఏమిటో తెలుసుకోవాలని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు పోతుల సునీత చెప్పారు. ఒక్క నియోజకవర్గానికే పరిమితమైన ఆయన చంద్రబాబు మెప్పు పొందేందుకు సీఎం జగన్‌పై ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు. ఆమె శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. చంద్రబాబు ప్రజా క్షేత్రంలో సీఎం జగన్‌ను ఢీకొట్టలేక హత్యాయత్నాలకు పాల్పడుతున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రజలను నిత్యం మోసం చేసే చంద్రబాబు, లోకేశే నయవంచకులని మండిపడ్డారు. రాష్ట్రంలో విధ్వంసం సృష్టించింది, అమరావతి రాజధాని పేరుతో వేల కోట్లు దోచుకున్నదీ చంద్రబాబేనన్నారు. ఓటమి ఖాయం కావడంతో దిక్కుతోచని స్థితిలో చంద్రబాబు, కాలవ శ్రీనివాసులు లాంటి వాళ్లు సీఎం జగన్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. శ్రీనివాసులుకు దమ్ముంటే సీఎం జగన్ పాలన, చంద్రబాబు పాలనలో ఏది ప్రజలకు మేలు చేసిందనే అంశంపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. శ్రీనివాసులు ఆరోపించిన ప్రతి మాట పైనా చర్చిద్దామన్నారు. ప్రజలు సీఎం జగన్ పాలనను మెచ్చుకున్నారు కాబట్టే సిద్ధం సభలకు, మేమంతా సిద్ధం బస్సు యాత్రకు తండోపతండాలుగా వచ్చి మద్దతు తెలియజేస్తున్నారని చెప్పారు. ప్రజలు చంద్రబాబును తిరస్కరిస్తున్నందునే ఆయన సభలు వెలవెలబోతున్నాయని ఎద్దేవా చేశారు. మీ ప్రాంతానికి కృష్ణాజలాలు రాలేదనడానికి సిగ్గు లేదా అని శ్రీనివాసులును ప్రశ్నించారు. చంద్రబాబు పోలవరాన్ని ఏటీఎంలా వాడుకున్నారని ప్రధాని మోదీనే చెప్పారన్నారు. చంద్రబాబు రైతులు, మహిళలు, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనారిటీలను మోసం చేశాడో మర్చిపోయావా అని ప్రశ్నించారు. కార్పొరేట్ కాలేజీలకు వంతపాడింది చంద్రబాబేనన్నారు. సీఎం జగన్ పేదల పిల్లలకు మంచి విద్య, ప్రజలకు మంచి వైద్యం అందిస్తున్నారని చెప్పారు. ప్రజలకు మంచి చేస్తుంటే ఓర్వలేకపోతున్నారని అన్నారు. జగనన్న ప్రభుత్వం ప్రజల పక్షపాత ప్రభుత్వమని చెప్పారు. రైతు భరోసా కేంద్రాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. రాష్ట్రంలో పోర్టులు, హార్బర్లు ఏర్పాటు చేస్తున్నారన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక ఏ నాయకుడూ చేయలేనంత సంక్షేమం సీఎం జగన్ అందిస్తున్నారని, సంక్షేమానికి కొత్త నిర్వచనం చెప్పారని తెలిపారు.

దళిత ద్రోహి చంద్రబాబు తొత్తు రామోజీ

మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు



తణుకు అర్బన్: మనిషి రూపంలో ఉన్న రాక్షసుడు చంద్రబాబుకు తొత్తుగా రామోజీరావు పచ్చరాతలు రాస్తూ తన వికృతరూపాన్ని ప్రదర్శిస్తున్నాడని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు తీవ్రంగా ధ్వజమెత్తాడు. మొదటి నుంచీ దళితులను అణచివేయడమే తన అజెండాగా పెట్టుకున్న క్రూరుడు చంద్రబాబు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దళితులుగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అని చంద్రబాబు అన్నప్పుడు గానీ, దళితులను గుర్రాలతో తొక్కించినప్పుడు గానీ, కారంచేడు, చుండూరు, నీరుకొండ, పదిరికుప్పంలో దళితులను ఊచకోత కోసినప్పుడు, కంచికచర్ల కోటేషును సజీవ దహనం చేసినప్పుడు గానీ చంద్రబాబుకు వ్యతిరేకంగా ఎప్పుడైనా దళితులకు అనుకూలంగా ఒక్క కథనమైనా రాశావా రామోజీ అని ప్రశ్నించారు. దళితులంటే ఎప్పుడూ చిన్నచూపు చూసే చంద్రబాబు కులగజ్జి ముఠా సభ్యుడైన రామోజీకి ఎన్నికల సమయంలో దళితులు గుర్తొచ్చినట్టుగా వ్యాసాలు ప్రచురిస్తున్నాడని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పక్షాన దళిత వర్గాలు అండగా నిలబడడాన్ని చంద్రబాబు జీర్ణించుకోలేకపోతున్నాడని దుయ్యబట్టారు.

మంత్రాలయంలో తమ్ముళ్ల తన్నులాట

టీడీపీ జిల్లా అధ్యక్షుడు, అభ్యర్థి వర్గాల బాహాబాహీ


కర్రలతో ఘర్షణ పడుతున్న తిక్కారెడ్డి, రాఘవేంద్రరెడ్డి వర్గీయులు

మంత్రాలయం: కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గంలో టీడీపీలోని రెండు వర్గాలు బాహాబాహీకి దిగాయి. కొత్త వ్యక్తిని అభ్యర్థిగా నిలబెట్టడంతో వర్గపోరు మొదలైంది. ఈ నేపథ్యంలో శనివారం పార్టీ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి, మంత్రాలయం నియోజకవర్గ పార్టీ అభ్యర్థి ఎన్.రాఘవేంద్రరెడ్డి వర్గీయులు కోసిగి మండల కేంద్రం మౌంట్ కార్మెల్ సమీపంలో కొట్టుకున్నారు. ఇటీవలి వరకు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న తిక్కారెడ్డికి టికెట్ ఇవ్వకుండా పార్టీ అధిష్టానం వాల్మీకి నేత ఎన్.రాఘవేంద్రరెడ్డిని బరిలో నిలిపింది. వైఎస్సార్‌సీపీ నుంచి వచ్చిన ఐదునెలల్లోనే రాఘవేంద్రరెడ్డికి టికెట్ ఇవ్వడంతో పార్టీలో వర్గవిభేదాలు భగ్గుమన్నాయి. కోసిగికి చెందిన తిక్కారెడ్డి వర్గీయుడు నాడిగేని చిన్నతాయన్న ఇటీవల రాఘవేంద్రరెడ్డితో కలిసిపోయారు. ఆయన సోదరుడు నాడిగేని రంగడు వర్గం కూడా అండగా ఉంది. శనివారం తిక్కారెడ్డి వర్గానికి చెందిన మరో నాయకుడు అయ్యన్నను తమ వర్గంలో కలుపుకొనేందుకు రాఘవేంద్రరెడ్డి సిద్ధపడ్డారు. అయ్యన్న వచ్చి రాఘవేంద్రరెడ్డితో చేతులు కలిపితే తమకు ఇబ్బందని నాడిగేని చిన్నతాయన్న, నాడిగేని రంగడు గొడవకు దిగారు. ఇంటి ముందు ఉన్న బైకులను చిన్నతాయన్న కుటుంబసభ్యులు ధ్వంసం చేయబోవడంతో అయ్యన్న వర్గీయులు ఎదురుదాడికి దిగారు. రెండువర్గాలు కర్రలతో కొట్టుకున్నారు. నాలుగు మోటార్ సైకిళ్లు దెబ్బతిన్నాయి. ఎన్.రాఘవేంద్రరెడ్డి ఈ గొడవను చూసి అక్కడి నుంచి జారుకున్నారు. విషయం తెలుసుకున్న ఎస్.ఐ. సతీష్‌కుమార్ అక్కడికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు.

బండారుకు భంగపాటు

- రైవాడలో టీడీపీ అభ్యర్థి వాహనం అడ్డగింత
- గవిరెడ్డి, పైలా వర్గీయుల కుమ్ములాట
- చేదు అనుభవంతో వెనుదిరిగిన బండారు


బండారు సత్యనారాయణ ఎదుట కుమ్ములాటకు దిగిన తమ్ముళ్లు

దేవరాపల్లి: అనకాపల్లి జిల్లా మాడుగుల టీడీపీ అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తికి దేవరాపల్లి మండలం రైవాడలో భంగపాటు ఎదురైంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పీవీజీ కుమార్‌తో కలిసి శనివారం బండారు గ్రామంలోకి రాగా.. అదే పార్టీకి చెందిన పైలా ప్రసాదరావు (తొలుత ఈయననే అభ్యర్థిగా ప్రకటించారు) వర్గీయులు అడ్డుకున్నారు. తమకు సమాచారం ఇవ్వకుండా గవిరెడ్డి అనుచరుడు చల్లా నానాజీ ఇక్కడ బేతపూడి కాలనీలో సమావేశం ఎలా నిర్వహిస్తారని పైలా వర్గానికి చెందిన వారాది అప్పారావు, వారాది రమణ తదితరులు నిలదీశారు. వాహనాలకు అడ్డంగా నిలబడి నిరసనకు దిగారు. దీంతో అరగంటకు పైగా బండారు, గవిరెడ్డి, పీవీజీ సహా తమ వాహనాల్లోనే ఉండిపోవాల్సి వచ్చింది. కొందరు టీడీపీ నేతలు వారిని సముదాయించేందుకు ప్రయత్నించినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. ఈ క్రమంలో బండారు ఎదుటే పైలా, గవిరెడ్డి వర్గీయులు నడిరోడ్డుపై తోపులాటకు దిగారు. గవిరెడ్డి, పీవీజీ కుమార్ నియోజకవర్గంలో గ్రూపులను ప్రేరేపిస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. దేవరాపల్లి మండలంలో తొలిసారిగా రైవాడ విచ్చేసిన బండారుకు చేదు అనుభవం ఎదురుకావడంతో ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. చివరకు సమావేశం నిర్వహించకుండానే గ్రామ దేవత ఎరకాలమ్మను దర్శించుకుని వెనుదిరిగారు.

ఇద్దరు టీడీపీ నేతల అరెస్టు

పోలీసులపై రాళ్లదాడి ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు

తంబళ్లపల్లె: అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లెలో శుక్రవారం టీడీపీ అభ్యర్థి జయచంద్రారెడ్డి నామినేషన్ కార్యక్రమం సందర్భంగా టీడీపీ శ్రేణులు పోలీసులపై రాళ్లదాడి చేసిన ఘటనలో ముగ్గురు టీడీపీ నాయకులపై కేసు నమోదు చేశారు. వీరిలో ఇద్దరిని శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్.ఐ.లు తిప్పేస్వామి, వెంకటశివకుమార్ తెలిపారు. పెద్దమండ్యం మండలం దిగువపల్లెకు చెందిన ప్రతాప్‌నాయుడు, బి.కొత్తకోట మండలం గట్టు పంచాయతీ రెడ్డివారిపల్లెకు చెందిన ఆనంద్‌లను అరెస్టు చేసినట్లు చెప్పారు. మరో వ్యక్తి ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

కడప ఎంపీ స్థానానికి షర్మిల నామినేషన్


నామినేషన్ దాఖలు చేస్తున్న షర్మిల

కడప వైఎస్‌ఆర్ సర్కిల్/కడప సెవెన్ రోడ్స్: పీసీసీ అధ్యక్షురాలు షర్మిల కడప లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా శనివారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ సందర్భంగా కడప కలెక్టరేట్ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలోనూ, కర్నూలు జిల్లా కోడుమూరులోనూ షర్మిల మాట్లాడుతూ ప్రజలు వైఎస్సార్‌ను, వైఎస్ వివేకాను మరిచిపోలేదన్నారు. ఈసారి వాళ్లను గుర్తుపెట్టుకొని కాంగ్రెస్‌కు ఓటు వేస్తారనే నమ్మకంతో ఉన్నామని తెలిపారు. తమను మాట్లాడనీయకుండా కోర్టు నుంచి ఆదేశాలు తెచ్చుకున్నారని మండిపడ్డారు. 2019లో వివేకా హత్య జరిగితే చంద్రబాబు చేయించారని.. నారాసుర రక్త చరిత్ర అంటూ జగన్ సొంత మీడియాలో కథనాలు ప్రచురించారని గుర్తు చేశారు. ఆ ఎన్నికల్లో వాళ్ల మాట్లాడొచ్చు కానీ.. ఐదేళ్లయినా న్యాయం జరగలేదని తాము మాట్లాడుతుంటే తమ నోరు మూయిస్తారా? అని ప్రశ్నించారు. జగన్‌కు చిన్న రాయి తగిలితే హత్యాయత్నం అంటూ పెద్ద బ్యానర్ ఐటెమ్‌గా చూపించారని ఎద్దేవా చేశారు. చిన్న రాయితో కొడితేనే హత్యాయత్నం అయితే వివేకాను ఏడుసార్లు నరికారని.. తలలో నుంచి మెదడు కూడా బయటకు వచ్చిందని, దీని గురించి ఏమనాలన్నారు. ఇది హత్య కాదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ, టీడీపీ, వైఎస్సార్‌సీపీ మధ్య ట్రయాంగిల్ లవ్ స్టోరీ నడుస్తోందని ఆరోపించారు.





వైరల్

ది అశోకా మేకప్ ట్రెండ్

కొత్త వైరల్ మేకప్ ట్రెండ్ ఇంటర్‌నెట్‌లో హల్‌చల్ చేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రియేటర్‌లు, మేకప్ ఆర్టిస్ట్‌లు ఈ ట్రెండ్‌లో జాయిన్ అవుతున్నారు. ఇంతకీ ఏమిటీ మేకప్ ట్రెండ్ అనే విషయానికి వస్తే....

షారుఖ్ ఖాన్–కరీనా కపూర్ 'అశోకా' సినిమాలోని 'సన్ సనానన' పాటలోని కరీనా కపూర్ మేకప్‌ను ఫాలో కావడమే ఈ ట్రెండ్‌కు సెంట్రల్ పాయింట్. హెన్నా డిజైన్ నుంచి జువెలరీ మెరుపుల వరకు ఈ ట్రెండ్‌లో భాగం అవుతున్నాయి. ఈ ట్రెండ్‌ను 'ది అశోకా మేకప్ ట్రెండ్' అని కూడా పిలుస్తున్నారు.

కొన్ని నెలల క్రితం బ్లాగర్, ఆర్టిస్ట్ అజ్కా టేగర్ 'అశోక' సినిమాలోని కళింగ మహారాణి ఆహార్యాన్ని అనుసరిస్తూ చేసిన వీడియో వైరల్ అయింది. ఒక్కముక్కలో చెప్పాలంటే అప్పుడెప్పుడో వచ్చిన 'అశోక' సినిమా డ్యాన్స్ నుంచి మేకప్ వరకు ఏదో రకంగా 'ట్రెండ్' రూపంలో పలకరిస్తోంది.

వరల్డ్ క్లాస్ డ్యాన్స్

హృతిక్ రోషన్ కాలు తిరిగిన డ్యాన్సర్. అతడి డ్యాన్స్‌కు ఎంతోమంది అభిమానులు ఉన్నారు. అలాంటి సూపర్ డాన్సరే ఈ వైరల్ డ్యాన్స్ వీడియోను చూసి 'వరల్డ్ క్లాస్' అంటూ ప్రశంసల వర్షం కురిపించాడు. ఒక రియాల్టీ షోలో ఒక డ్యాన్స్ గ్రూప్ బాలీవుడ్ సినిమా 'భుల్ భులైయా' లోని 'అమి జే తోమార్' పాటకు అద్భుతంగా డ్యాన్స్ చేసింది. ఈ వీడియో 7 లక్షల వ్యూస్‌ను దక్కించుకుంది. ఇక మరో డ్యాన్స్ వైరల్ వీడియో విషయానికి వస్తే...'పుష్ప' సినిమాలోని 'ఊ అంటావా' పాటలో సమంత డ్యాన్స్ మూమెంట్స్‌ను అక్షరాలా అనుసరిస్తూ అద్భుతంగా డ్యాన్స్ చేసింది ఆర్యా మార్యమ్ అనే చిన్నారి. ఆర్యా నృత్యప్రతిభకు సమంత, త్రిషా క్రిష్ణన్‌లాంటి సెలబ్రిటీలు కూడా శభాష్ అన్నారు.





అయ్యా... ఇదిగో ఆమ్యామ్యా



పరీక్ష పేపర్‌లో ఏముంటాయి? ప్రశ్నలు, జవాబులు.

అయితే ప్రశ్నలకు జవాబులు రాయలేని విద్యార్థులు మాత్రం 'వి న్నపాలు వినవలె' టైప్‌లో రకరకాల కామెంట్స్ రాస్తుంటారు. 'నా మీద దయ ఉంచి ఈ పేపర్‌లో పాస్ మార్కులు వేయండి. నా చర్మంతో మీకు చెప్పులు కుట్టిస్తాను'... ఇలాంటి కామెంట్స్ పరీక్ష పత్రాలలో కనిపించడం కొత్తేమీ, వింతేమీ కాదు. అయితే ఒక స్టూడెంట్ మాత్రం 'ఆమ్యామ్యా' రూట్‌లో వెళ్లాడు. పరీక్ష పేపర్ మడతలో రెండు వందల నోటు పెట్టి 'నన్ను పాస్ చేయగలరు' అని రిక్వెస్ట్ చేశాడు. సదరు స్టూడెంట్ ప్రశ్నలకు జవాబు రాయకుండా ఆ ప్రశ్నలనే తిరిగి రాసి తన అపూర్వ ప్రతిభను ప్రదర్శించాడు. ఈ ఆన్సర్ షీట్ వీడియో వైరల్ అయింది.

ఎంజాయ్ చేయండి... రొట్టెలు చేయకండి!



ఈ వైరల్ వీడియోను చూస్తూ రోటీ అభిమానులు కిచెన్‌లో ఎగిరి గంతేస్తున్నారు. తీరా విషయం తెలిశాక ఉత్సాహాన్ని ఉట్టిలో పెట్టి కామ్ అయిపోతున్నారు. ప్రెషర్ కుకర్‌తో నిమిషాల వ్యవధిలోనే 'రోటీ రెడీ' కాన్సెప్ట్‌ను ఆవిష్కరించింది ఒక గృహిణి. అయితే ఇది 'ఉత్తుత్తి మానిప్యులేటెడ్ వీడియో. అన్‌సేఫ్. ప్రమాదాలు జరుగుతాయి' అంటూ చాలామంది హెచ్చరించారు. సారాంశం ఏమిటంటే ఈ వీడియో చూసి ఎంజాయ్ చేయాలే కానీ, రొట్టెలు చేయాలనుకోకూడదు. ఎందుకొచ్చిన లొల్లి!

అయిగిరి నందిని... ఆహా జల తరంగిణి



ప్రాచీన సంగీత వాయిద్యం 'జల్ తరంగ్'తో శశికళ ధని 'అయిగిరి నందిని' పాట ట్యూన్‌ను అద్భుతంగా, అలవోకగా ప్లే చేసింది. ఈ వైరల్ వీడియో 3.2 మిలియన్ వ్యూస్‌ను సొంతం చేసుకుంది. వీడియో వైరల్ కావడం మాట ఎలా ఉన్నా పదిహేడవ శతాబ్దానికి చెందిన ఈ సంగీత పరికరం గురించి నెటిజనులు బోలెడు విషయాలు షేర్ చేసుకుంటున్నారు. ఈ సంగీత పరికరాన్ని 'జల్–యంత్ర' అని కూడా పిలుస్తారు.

'ఆహ్లాదకరమైన అద్భుత సౌండ్. ఇక నుంచి ఇదే నా రింగ్‌టోన్'

'జల్ తరంగ్ నేర్చుకోవాలని డిసైడైపోయాను'... ఇలాంటి కామెంట్స్ ఎన్నో నెటిజనుల నుంచి వచ్చాయి.

అతనో సామాన్య ఉద్యోగి.
లంచ్ టైమ్‌లో తోటి ఉద్యోగులతో భోం చేస్తున్నాడు ఆఫీసులో.
ఒక కుర్రాడు దర్జాగా తలుపు తీసుకొని వచ్చాడు.
'లేచి నిలబడు నాన్నా' అన్నాడు.
'ఎందుకురా?' అన్నాడు తండ్రి.
'ఒక పై అధికారి వస్తే లేచి నిలబడాలి కదా' అన్నాడు.
ఆ తర్వాత ఏం జరిగింది.
సివిల్స్‌లో 441వ ర్యాంక్ సాధించిన క్షితిజ్ అనే కుర్రాడు
తన తండ్రికి ఇచ్చిన సర్‌ప్రైజ్.
ఇది వైరల్ అవకుండా ఎలా ఉంటుంది?

పై అధికారి వచ్చాడు నాన్నా



అదేదో సినిమాలో వెంకటేశ్ 'నేను కలెక్టరయ్యి మీటింగ్‌లో ఉంటే బయట మా బాబు నన్ను కిటికీలో నుంచి చూస్తూ ఆనందబాష్పాలు రాలుస్తూ ఉంటే' అని కలలు కంటాడు. అతనిది ఉత్తుత్తి కలే అయినా నిజంగా దాదాపు అలాంటి ఘటన మొన్న సివిల్స్ రిజల్ట్స్ వచ్చిన రోజున జరిగింది. రూర్కీ (హరిద్వార్ జిల్లా, ఉత్తరాఖండ్)లో క్షితిజ్ గుర్జర్ అనే కుర్రాడు తన తండ్రిని ఆఫీసులో కలిసి ఆనందపరిచాడు. కలీగ్స్‌తో భోజనం చేస్తున్న తండ్రి గదిలోకి దూసుకెళ్లి 'లేచి నిలబడు నాన్నా' అన్నాడు. అర్థం కాని తండ్రి 'ఏంట్రా' అన్నాడు.



'పెద్ద ఆఫీసరొస్తే లేచి నిలబడాలి కదా' అన్నాడు. అప్పటికే తండ్రికి కొడుకు సివిల్స్ రాశాడని తెలుసు కనుక ఆనందంతో లేచి తబ్బిబ్బవుతూ హత్తుకుని ముద్దు పెట్టుకున్నాడు. రూర్కీ ఐఐటీలో చదువుకున్న క్షితిజ్ 'రెండేళ్ల కష్టపడి 441 ర్యాంక్ సాధించి మా నాన్నను సంతోష పెట్టాను' అని ఇన్‌స్టాలో ఆ వీడియోను పోస్ట్ చేశాడు. దాంతో ఈ వీడియోకి 25 లక్షల లైకులు.. పది వేల కామెంట్లు వచ్చాయి.'ఉప్పొంగిన తండ్రి ఛాతీని హత్తుకోవాలంటే కొడుకు అంత కష్టపడాలి' అని చాలామంది రాశారు. కొంతమంది సరదా కామెంట్లు కూడా చేశారు. తండ్రితో పాటు ఉన్న ముగ్గురు కలీగ్స్‌ను ఉద్దేశిస్తూ 'వాళ్ల పిల్లలకు ఇవాళ బడితె పూజే' అని కొందరన్నారు. తండ్రి పక్కన ఉన్న ఒక కలీగ్‌ని ఉద్దేశిస్తూ 'అతని ఉత్సాహం చూస్తే అల్లుడు దొరికేసినట్టే అనుకుంటున్నట్టున్నాడు' అని మరికొందరు కామెంట్ చేశారు. పుత్రోత్సాహం అనే పద్యం మనకుంది. ఆ పద్యాన్ని గుర్తు చేసుకునే సందర్భం మాత్రం ఇదిగో ఇలాంటి సమయాల్లోనే వస్తుంది.

హెల్త్



మనిషి గుండెలో నాలుగు గదులూ (ఛాంబర్స్), నాలుగు కవాటాలూ (వాల్వ్స్) ఉంటాయి. వీటిల్లో కుడివైపున ఉండే వాటిని ట్రైకస్పిడ్ వాల్వ్, పల్మనరీ వాల్వ్ అని, ఎడమవైపున ఉండే వాటిని మైట్రల్ వాల్వ్, అయోర్టిక్ వాల్వ్ అనీ అంటారు. వీటి మార్పిడి జరగాలంటే నిన్న మొన్నటివరకు తప్పనిసరిగా గుండెను పూర్తిగా తెరిచే ఓపెన్‌హార్ట్ సర్జరీ చేయాల్సి వచ్చేది. దాంతో గాయం మానడానికి చాలా సమయం పట్టేది. హాస్పిటల్‌లో ఉండాల్సిన వ్యవధీ పెరిగేది. కానీ ఇప్పటి పురోగతి, సదుపాయాల వల్ల శస్త్రచికిత్స లేకుండా కూడా కవాటాల మార్పిడి జరుగుతోంది. అందువల్ల ఎన్నో ప్రయోజనాలు చేకూరతాయి. ఆ వివరాలివి...

శస్త్రచికిత్స లేకుండానే గుండె కవాటాల మార్పిడి!

గుండె కవాటాలు దెబ్బతినడానికి అనేక కారణాలు ఉంటాయి. ప్రధానంగా మన దేశంలో రుమాటిక్ హార్ట్ డిసీజ్ అనే జబ్బు కవాటాలను ఎక్కువగా ప్రభావితం చేస్తోంది. ఇదేకాకుండా పెరుగుతున్న వయసుతో పాటు క్రమంగా క్యాల్షియం చేరుతుండటం వల్ల గానీ, లేదా గుండెకు సంబంధించిన రక్తనాళాల జబ్బులతో, అలాగే పుట్టుకతోనే బలహీనంగా ఉన్న కవాటాల వల్ల, వాటితో పాటు ఇన్ఫెక్షన్లు లేదా డయాబెటిస్ వల్ల కూడా గుండె కవాటాలు దెబ్బ తినే ప్రమాదం ఉంది.

లక్షణాలు...

ఆయాసం, కళ్లు తిరగటం, ఛాతీలో నొప్పి, కాళ్ల వాపులు, గుండె దడ, నిస్సత్తువ, జ్వరం వంటి లక్షణాలతో కవాటాల జబ్బులు వ్యక్తం అవుతాయి. కొన్ని రకాల కవాటాల జబ్బుల్లో ముఖ్యంగా అయోర్టిక్ వాల్వ్ జబ్బుల్లో ఆకస్మిక మరణాలూ సంభవించే ముప్పూ ఉంటుంది.

చికిత్స...

గుండె కవాటాల జబ్బుల్లో నాలుగుదశలు ఉంటాయి. వీటిలో మొదటి మూడు దశల్లో మందులతోనే చికిత్స చేస్తారు. నాలుగోదశలో జబ్బు తీవ్రతను బట్టి శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం రావచ్చు. సాధారణంగా ఇప్పటి వరకు వాల్వ్‌లో సమస్యలు ఉన్నవాళ్లకి వాల్వ్ మార్చటమే ప్రధానమైన చికిత్సగా ఉండేది. ఒక్క మైట్రల్ స్టినోసిస్ అనే జబ్బుకి మాత్రం బెలూన్ సహాయంతో కవాటాన్ని రిపేర్ చేయగలిగే అవకాశం ఉండేది. గుండె కవాటాల పరిమాణం మూడు నుంచి ఐదు సెంటీమీటర్లు ఉండటంతో వీటిని మార్చడమనేది కేవలం శస్త్ర చికిత్స ద్వారా మాత్రమే సాధ్యమయ్యేది. సాధారణంగా గుండె రక్తనాళాలకు ఉపయోగించే స్టెంట్లు కేవలం రెండు నుంచి నాలుగు మిల్లీమీటర్ల వ్యాసంతో ఉంటాయి. వీటిని చేతి మణికట్టు ద్వారా లేదా తొడ రక్తనాళం నుంచి అమర్చే అవకాశం ఉంటుంది. అయితే వాల్వ్‌ల విషయంలో మాత్రం ఇది ఇప్పటివరకూ వీలు కాలేదు.

కవాటాల చికిత్సలో ఇప్పుడు కొత్తగా వచ్చిన పరిణామాలివి...

మునుపటిలా కాకుండా ఇప్పుడు గుండె కవాటాల మార్పిడి తొడ ద్వారా కూడా అమర్చే ప్రక్రియ అందుబాటులోకి వచ్చింది. గడచిన పది సంవత్సరాల్లో జరిగిన సాంకేతికమైన అభివృద్ధి ఇందుకు దోహదపడింది. గుండెలో నాలుగు కవాటాలనూ కాలి నుంచే మార్చేందుకు తగిన సాంకేతిక పరిజ్ఞానం ఇప్పుడు సమకూరింది. వీటిలో అత్యధికంగా చేస్తున్న ప్రక్రియ అయోర్టిక్ వాల్వ్ రీప్లేస్మెంట్. దీన్ని టావర్ (టీఏవీఆర్) అనీ, టావి (టీఏవీఐ) అని గాని పిలుస్తారు.

శస్త్రచికిత్సతో పోలిస్తే టావర్‌తో ప్రయోజనాలివి...


కవాటాలకు సంబంధించిన శస్త్రచికిత్సలో ఛాతీని పూర్తిగా తెరిచిన తర్వాతే కవాటాన్ని మార్చడం సాధ్యమవుతుంది. అందువల్ల ఈ తరహా శస్త్రచికిత్సలన్నీ ఓపెన్ హార్ట్ పద్ధతిలోనే జరగాల్సి ఉంటుంది. దీని కోసం పూర్తిస్థాయిలో మత్తు ఇవ్వాల్సి ఉంటుంది. అయితే 'టావర్' చేసేటప్పుడు మత్తు ఇవ్వాల్సిన అవసరం కాని, గుండెని ఓపెన్ చేయాల్సిన అవసరం కానీ ఉండదు. తద్వారా టావర్లో త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది. శస్త్ర చికిత్సకు సంబంధించిన అనేక దుష్ఫలితాలు ఉండవు. ముఖ్యంగా ఊపిరితిత్తుల జబ్బు, పక్షవాతంలాంటి సమస్యలు ఉన్నవారికి, ఎక్కువ వయసు ఉన్నవారికి, గుండె పంపింగ్ సామర్థ్యం బాగా తక్కువగా ఉన్న వాళ్లకి శస్త్రచికిత్స కన్నా టావర్ బాగా ఉపయోగపడుతుంది.

శస్త్రచికిత్స లేకుండా కూడా మైట్రల్ వాల్వ్ చికిత్స పద్ధతులు

ఇందులో మైట్రా క్లిప్ అని, టిఎమ్‌వీఆర్ అనే రెండు ప్రధానమైన పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో కూడా గుండెని ఓపెన్ చేయకుండానే అంటే... శస్త్ర చికిత్స చేయకుండానే మైట్రల్ వాల్వ్‌ని రిపేర్ లేదా రీప్లేస్ చేయవచ్చు. ఇదేవిధంగా గుండెకి కుడివైపు ఉన్న కవాటాలకు టీపీవీఆర్ లేదా ట్రిక్ వాల్వ్ అనే పద్ధతులూ అందుబాటులో ఉన్నాయి.

ఈ సాంకేతికత మన దగ్గర ఉందా?

తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రధానమైన ఆసుపత్రుల్లో ఇలా కాలి ద్వారా చేసే చికిత్స ఇప్పటికే అందుబాటులో ఉంది. అయితే ఇప్పటికి ఈ చికిత్స కాస్త ఖరీదైనదే. భారతదేశంలో తయారైన కృత్రిమ కవాటాలు అమర్చేందుకు సుమారుగా 15 లక్షలు, పాశ్చాత్య దేశాల నుండి దిగుమతి అయిన కవాటాలను అమర్చేందుకు సుమారుగా 25 లక్షల వరకు ఖర్చు అవుతుంది. త్వరలోనే మరింత చవకగా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.



డా. ఎమ్.ఎస్.ఎస్. ముఖర్జీ,
సీనియర్ కార్డియాలజిస్ట్

కోలోరెక్టల్ క్యాన్సర్ అంటే...?

పెద్దపేగు కోలన్ జీర్ణమైన ఆహారంలోని నీటిని పీల్చుకుంటుంది. ఇక మిగిలిన పిప్పి (వ్యర్థాలన్నీ) మలంగా మారి మలాశయం వద్దకు చేరుతుంది. ఇలా పెద్దపేగూ, మలాశయం... ఈ రెండూ కలిసే చోట లేదా జీర్ణ వ్యవస్థ చివరి భాగాల్లో వచ్చే క్యాన్సర్‌ను కోలో-రెక్టల్ క్యాన్సర్ అంటారు. గతంలో ఈ క్యాన్సర్ పాశ్చాత్య దేశాల్లోనే ఎక్కువగా కనిపించేది. ఇటీవల మన దగ్గరా పెరిగింది. మనకు వచ్చే క్యాన్సర్లలో ఇది నాలుగో అతి ప్రమాదకరమైన క్యాన్సర్. దీనిపై అవగాహన కోసమే ఈ కథనం.



పెద్దపేగు లేదా మలద్వారానికి ముందు భాగం తాలూకు లోపలి పొరల్లో మొదట కండ (పాలిప్స్) పెరగడంతో మొదలై... తర్వాత అది క్యాన్సర్‌కు దారితీయవచ్చు. అయితే తొలుత ఇలా పెరిగిన కండ క్యాన్సర్‌ది కాకపోవచ్చు. కానీ ఇలా పెరిగే క్రమంలో అక్కడి కణాల్లోని జన్యుపదార్థంలో మార్పుల వల్ల ఇది క్యాన్సర్‌గా మారే ప్రమాదం ఉంటుంది. ఒకసారి కణం క్యాన్సర్‌గా మారాక అది నిరంతరం పెరుగుతూ క్యాన్సర్ గడ్డలా పెరగవచ్చు. ఈ క్యాన్సర్ కణాలు రక్తప్రవాహంలోకి చేరి, పేగు, కాలేయం, ఊపిరితిత్తుల వంటి చోట్లకు పాకవచ్చు.

రిస్క్ ఫ్యాక్టర్లు...

● పెరిగే వయసు అనివార్యమైన ముప్పు. అందుకే 45 ఏళ్ల దాటినవారిలో ఇది కనిపిస్తుంది (ఇటీవల 20, 30లలో ఉన్న కొందరిలోనూ ఇది కనిపించింది). ● మద్యం అలవాటు, పొగతాగడం ● స్థూలకాయం, మధుమేహం (డయాబెటిస్) ● ఆహారంలో వేటమాంసం (రెడ్ మీట్) లేదా పీచుపదార్థాలు తక్కువగా ఉంటూ, కొవ్వులు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం (పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు బాగా తక్కువగా తీసుకునే వారిలో ఇది కనిపించడం సాధారణం). ● క్రోన్స్ డిసీజ్ లేదా అల్సరేటివ్ కొలైటిస్ వంటి ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్‌ల వల్ల. ● కుటుంబ ఆరోగ్య చరిత్రలో ఈ వ్యాధి ఉన్న వారి కుటుంబ సభ్యులకు. ● జన్యుపరంగా వచ్చే కొన్ని వ్యాధులు ఉండటం కూడా కోలోరెక్టల్ క్యాన్సర్‌కు ఒక ముప్పు కావచ్చు. ఉదాహరణకు లించ్ సిండ్రోమ్, ఫెమీలియల్ అడినొమాటోసిస్ పాలిపోసిస్ సిండ్రోమ్, కౌడెన్స్ సిండ్రోమ్ వంటివి.

లక్షణాలు...

● మలంలో రక్తం పడటం లేదా మలం నల్లగా రావడం. ● రక్తహీనత (పెద్దపేగులో పెరిగిన కండ నుంచి నిరంతర రక్తస్రావం వల్ల ఇలా రక్తహీనత ఏర్పడుతుంది). ● మలవిసర్జక అలవాట్లు మారడం (అంటే గతంలో పోలిస్తే ఎక్కువసార్లు లేదా తక్కువసార్లు మలవిసర్జనకు వెళ్లడం. కొన్నిసార్లు విరేచనాలు లేదా కొన్నిసార్లు మలబద్ధకం. అలాగే కొన్ని సందర్భాల్లో మలవిసర్జన తర్వాత కూడా కొంత లోపలే ఉండిపోయిందన్న ఫీలింగ్. అలాగే కొన్నిసార్లు మలంతో పాటు బంక పడటం. ● ఇటీవలే గుర్తించిన కొత్త లక్షణం ఏమిటంటే... మలధార పెన్సిల్ అంత సన్నగా ఉండటం. అందుకే దీన్ని 'పెన్సిల్ థిన్ / న్యారో స్టూల్స్' అంటారు.

నిర్ధారణ...

సీబీపీ, సీరమ్ ఫెరిటిన్, ఎల్‌ఎఫ్‌టీ వంటి రక్తపరీక్షలు, ఫీకల్ అక్కల్ట్ బ్లడ్ టెస్ట్, ఫీకల్ ఇమ్యునలాజికల్ టెస్ట్ వంటి కొన్ని మలపరీక్షలతో పాటు కోలనోస్కోపీ, సీటీ కొలనోగ్రఫీ, ఎమ్మారైతో పాటు కొన్ని సందర్భాల్లో పెట్ సీటీ వంటి పరీక్షలు.

చికిత్స...


కోలోరెక్టల్ క్యాన్సర్ వ్యాధి ఏ దశలో ఉంది, అది ఏ మేరకు వ్యాపించింది, క్యాన్సర్ గడ్డలు ఎంత పెద్దగా ఉన్నాయి, బాధితుల ఆరోగ్యపరిస్థితి ఎలా ఉందనే... అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుని చికిత్స ప్రక్రియను నిర్ణయిస్తారు. శస్త్రచికిత్స, కీమోథెరపీ, రేడియోథెరపీ, ఇమ్యూనోథెరపీ వంటి ప్రక్రియలతో చికిత్స జరుగుతుంది.

చికిత్సల్లో ఇటీవలి పురోగతి

గతానికి భిన్నంగా... సర్జరీకి ముందుగానే రేడియేషన్, కీమో చికిత్స ఇచ్చి గడ్డ సైజు బాగా తగ్గిపోయాక అప్పుడు శస్త్రచికిత్స నిర్వహించే 'టోటల్ నియో అడ్జువెంట్ ట్రీట్‌మెంట్ – (టీఎన్‌టీ) ప్రక్రియను ఇటీవల ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. దీనితో ఫలితాలు బాగుండటంతో పాటు మలద్వారపు ముడి (స్ఫింక్టర్) గట్టిగా బిగుసుకునే ఉండటం (లీక్ కాకపోవడం) వంటి ప్రయోజనాలు ఉండటంతో పాటు ఆ తర్వాత ఇచ్చే మందులకు బాధితులు బాగా స్పందించడం వల్ల ఇటీవల డాక్టర్లు ఈ మార్గాన్ని ఎక్కువగా అవలంబిస్తున్నారు.

నివారణ / జాగ్రత్తలు

ప్రజలందరితో పాటు ముఖ్యంగా 45 ఏళ్లు నిండినవారంతా... ● దేహానికి పీచుపదార్థాలు అందేలా మంచి ఆకుకూరలు, కాయగూరలు, తాజాపండ్లతో సమతులాహారం తీసుకోవడం, మాంసాహారంలో వేట మాంసం చాలా పరిమితంగా తీసుకుంటూ ఉండటం. (దానికి బదులు వైట్‌మీట్ అంటే చికెన్, చేపలు తీసుకోవడం మంచిది). ● క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం. ● పొగతాగడం, మద్యం వంటి అలవాట్లకు దూరంగా ఉండటం. ● బరువు పరిమితికి మించి పెరగకుండా జాగ్రత్తపడటం.



డా. శరత్ కుమార్ రెడ్డి ఆవుల,
సీనియర్ కోలోరెక్టల్ క్యాన్సర్ సర్జన్

మెడి టిప్
నడుము చుట్టూ నలుపు చారిక తగ్గేదెలా?

మహిళలు నాడా లేదా పురుషులు బెల్ట్ బిగుతుగా కట్టుకుంటుంటే ఆ ప్రదేశంలో నడుము చుట్టు నల్లగా మచ్చ ఏర్పడే అవకాశం ఉంటుంది. ఆ నలుపును నివారించేందుకు కొన్ని సూచనలు...

● మరీ గట్టిగా లాగి లేదా బాగా బిగుతుగా కట్టుకోవడం కాకుండా సౌకర్యవంతంగా కట్టాలి. వీలైతే నడుము సైజుకు సరిగ్గా అమరేలా ఎలాస్టిక్ నాడాలు వాడటం మంచిది. ● అదేపనిగా కూర్చోవడం లేదా నిల్చుని ఉండటం నడుము చుట్టూ నలుపు మచ్చ పడటానికి దారితీస్తుంది. కొన్ని భాగాల్లో రక్తప్రసరణ సరిగా జరగకపోవడమే ఇందుకు కారణం. అందుకే గంటకు ఒకసారైనా కనీసం 5 – 10 నిమిషాలపాటు అటూ ఇటూ నడుస్తూ ఉండాలి. ● కాళ్ల కింద తలగడ పెట్టుకోవడం, పడక కంటే కాళ్లు కాస్త పైకి ఉండేలా చూసుకోవడం వల్ల నడుము చుట్టూ ఉండే మరక తాలూకు నలుపు క్రమంగా తగ్గిపోవచ్చు. ● ఆహారంలో పీచు పదార్థాలు (ఫైబర్) ఎక్కువగా ఉండేవాటిని తీసుకోవడం వల్ల శరీరం నునుపుగా కనిపిస్తుంది.


సాక్షి స్పోర్ట్స్
ఆదివారం
21-4-2024



రెండో టి20లో పాకిస్తాన్ విజయం

రావల్పిండిలో న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టి20 మ్యాచ్‌లో పాకిస్తాన్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ముందుగా కివీస్ 18.1 ఓవర్లలో 90 పరుగులకే ఆలౌటైంది. చాప్‌మన్ (19)దే అత్యధిక స్కోరు. పాక్ బౌలర్లలో షాహిన్ అఫ్రిది 3 వికెట్లతో ప్రత్యర్థిని దెబ్బ తీయగా... మొహమ్మద్ ఆమిర్, అబ్రార్, షాదాబ్ తలా 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం పాక్ 12.1 ఓవర్లలో 3 వికెట్లకు 92 పరుగులు సాధించింది. మొహమ్మద్ రిజ్వాన్ (34 బంతుల్లో 45 నాటౌట్; 4 ఫోర్లు, 1 సిక్స్) ధాటిగా ఆడాడు. అంతర్జాతీయ టి20ల్లో అత్యంత వేగంగా (79 ఇన్నింగ్స్‌లలో) 3 వేల పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా విరాట్ కోహ్లి (81 ఇన్నింగ్స్‌లు) రికార్డును రిజ్వాన్ సవరించాడు. తాజా ఫలితంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో పాక్ 1–0తో ఆధిక్యంలో నిలిచింది. తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కాగా... మూడో టి20 నేడు ఇదే మైదానంలో జరుగుతుంది.

ఈ సారి ఢిల్లీపై దాడి



హెడ్

- లీగ్ చరిత్రలో నాలుగో అత్యధిక స్కోరు సాధించిన హైదరాబాద్
- 67 పరుగుల తేడాతో ఢిల్లీపై గెలుపు
- చెలరేగిన హెడ్, అభిషేక్, షహబాజ్

సొంతగడ్డపై ఈ సీజన్‌లో ఆలస్యంగా ఢిల్లీ మొదటి మ్యాచ్ ఆడితే... పండగ చేసుకుంది మాత్రం హైదరాబాదే! ఓపెనర్లు హెడ్, అభిషేక్‌లతో పాటు మిడిలార్డర్‌లో షహబాజ్ సిక్సర్ల సునామీతో సన్‌రైజర్స్ ఐపీఎల్ చరిత్రలో నాలుగో టాప్ స్కోరు సాధించింది. 2013లో బెంగళూరు ఒకే ఒక్కసారి సాధించిన 263/5 రికార్డు స్కోరును హైదరాబాద్ ఈ సీజన్‌లోనే 287/3 (బెంగళూరు), 277/3(ముంబై), 266/7లతో మూడుసార్లు అధిగమించడం పెద్ద విశేషం.

న్యూఢిల్లీ: ఈ సారి సన్‌రైజర్స్ హైదరాబాద్ విధ్వంసం తారా స్థాయికి చేరింది. దీంతో ఐపీఎల్, ఓవరాల్ టి20ల రికార్డులతో జట్టు ఖాతాలో మరో గెలుపు చేరింది. హైదరాబాద్ 67 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌పై జయభేరి మోగించింది. మొదట సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 266 పరుగులు చేసింది. ఓపెనర్లు ట్రవిస్ హెడ్ (32 బంతుల్లో 89; 11 ఫోర్లు, 6 సిక్స్‌లు), అభిషేక్ శర్మ (12 బంతుల్లో 46; 2 ఫోర్లు, 6 సిక్స్‌లు) సిక్సర్ల సునామీని చూపించారు. షహబాజ్ అహ్మద్ (29 బంతుల్లో 59 నాటౌట్ 2 ఫోర్లు, 5 సిక్స్‌లు), నితీశ్ కుమార్ (27 బంతుల్లో 37; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు. కుల్దీప్ (4/55) అడ్డుకట్ట లేకపోతే మాత్రం ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ 300 చేసేది! తర్వాత ఢిల్లీ 19.1 ఓవర్లలో 199 పరుగుల వద్ద ఆలౌటైంది. జేక్ ఫ్రేజర్ (18 బంతుల్లో 65; 5 ఫోర్లు, 7 సిక్స్‌లు) క్రీజులో ఉన్న ఆ కాసేపు దంచేశాడు. నటరాజన్‌కు 4 వికెట్లు దక్కాయి.

6 ఓవర్లు బాదారిలా...

పవర్ ప్లేలో ఓపెనర్లు హెడ్, అభిషేక్‌ల బ్యాటింగ్ విశ్వరూపం చూపెట్టారు. దీంతో 6 ఓవర్లలో వరుసగా 19, 21, 22, 21, 20, 22 పరుగుల వరద పారడంతో సన్‌రైజర్స్ 125/0 స్కోరు చేసింది. అప్పటికే రెండు రికార్డులు కూడా నమోదయ్యాయి. 5 ఓవర్లలో 103 స్కోరు ఓవరాల్ టి20 చరిత్రలోనే వేగవంతమైన వంద స్కోరు కాగా... ఐపీఎల్ పవర్ ప్లే (105 పరుగులు – కోల్‌కతా)లో అత్యధిక స్కోరు రికార్డునూ 125/0తో హైదరాబాద్ చెరిపేసింది. పవర్ ప్లేలో 13 ఫోర్లు, 11 సిక్సర్లు బాదడంతో 118 పరుగులు బౌండరీల రూపంలోనే వచ్చాయి. ఇక ఈ పవర్ ప్లే సగం ఓవర్ల(3)లోనే హెడ్ కేవలం 16 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.

సునామీకి కుల్దీప్ అడ్డుకట్ట

ఓపెనర్ల విధ్వంస రచనతో వాయు వేగంతో దూసుకెళ్తున్న స్కోరు బోర్డుకు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ అడ్డుకట్ట వేశాడు. ఏడో ఓవర్లో అభిషేక్‌ను అవుట్ చేసి 131 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని కూల్చిన కుల్దీప్... మార్క్‌రమ్ (1)నూ బోల్తా కొట్టించాడు. అక్షర్ పటేల్ బౌండరీ లేని ఎనిమిదో ఓవర్ వేసి 5 పరుగులు ఇచ్చాడు. అప్పటి దాకా ఢిల్లీకి ఊరటనిచ్చిన ఓవర్ ఇదే! మళ్లీ కుల్దీప్ 9వ ఓవర్ ఆఖరి బంతికి హెడ్ మెరుపు సెంచరీ అవకాశాన్ని అడ్డుకుని పెవిలియన్ చేర్చగా, అక్షర్ పటేల్ తర్వాతి ఓవర్ తొలిబంతికే క్లాసెన్ (15)ను బౌల్డ్ చేయడంతో ఢిల్లీ శిబిరం తేలిక పడింది. నితీశ్ కుమార్ (27 బంతుల్లో 37; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), షహబాజ్‌ల జోడి కుదురుకొని జట్టు స్కోరును 200 మార్క్‌ను దాటించారు. అయితే 7 నుంచి 17వ ఓవర్ పూర్తయ్యేదాకా 11 ఓవర్లలో సన్‌రైజర్స్ కేవలం 96 పరుగులు చేసి 5 వికెట్లను కోల్పోయింది. డెత్ ఓవర్లలో షహబాజ్ మెరుపులతో సన్‌రైజర్స్ 250 పైచిలుకు స్కోరు చేసింది. షహబాజ్ 28 బంతుల్లో అర్ధ శతకం సాధించాడు.

మెరిపించిన ఫ్రేజర్

కష్టమైన కొండంత లక్ష్యం ముందు ఓపెనర్లు పృథ్వీ షా (16), వార్నర్ (1) చేతులెత్తేశారు. వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు దిగిన జేక్ ఫ్రేజర్, అభిషేక్ పోరెల్ అండతో మెరుపు వేగంతో ఢిల్లీ స్కోరును 6.4 ఓవర్లలో వందకు చేర్చాడు. కానీ రెండు బంతుల వ్యవధిలోనే అదే ఓవర్లో ఫ్రేజర్ అవుట్ కావడంతో క్యాపిటల్స్‌కు లక్ష్యఛేదన అసాధ్యమైంది. అభిషేక్ పోరెల్ (22 బంతుల్లో 42; 7 ఫోర్లు, 1 సిక్స్) కాసేపు ధాటిని కొనసాగించాడు. అనంతరం కెప్టెన్ రిషభ్ పంత్ (35 బంతుల్లో 44; 5 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడటంలో విఫలమయ్యాడు. స్టబ్స్ (10), అక్షర్ (6) చెప్పుకోదగ్గ స్కోరు చేయలేకపోయారు.

స్కోరు వివరాలు

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్: హెడ్ (సి) స్టబ్స్ (బి) కుల్దీప్ 89; అభిషేక్ (సి) అక్షర్ (బి) కుల్దీప్ 46; మార్క్‌రమ్ (సి) అక్షర్ (బి) కుల్దీప్ 1; క్లాసెన్ (బి) అక్షర్ 15; నితీశ్ (సి) వార్నర్ (బి) కుల్దీప్ 37; షహబాజ్ నాటౌట్ 59; సమద్ (సి) నోర్జే (బి) ముకేశ్ 13; కమిన్స్ రనౌట్ 1; సుందర్ నాటౌట్ 0; ఎక్స్‌ట్రాలు 5; **మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 266. వికెట్ల పతనం:** 1–131, 2–133, 3–154, 4–154, 5–221, 6–250, 7–256. **బౌలింగ్:** ఖలీల్ అహ్మద్ 3–0–51–0, లలిత్ 2–0–41–0, నోర్జే 3–0–31–0, కుల్దీప్ 4–0–55–4, ముకేశ్ 4–0–57–1, అక్షర్ 4–0–29–1.

ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్: పృథ్వీషా (సి) సమద్ (బి) సుందర్ 16; వార్నర్ (సి) కమిన్స్ (బి) భువనేశ్వర్ 1; ఫ్రేజర్ (సి) క్లాసెన్ (బి) మార్కండే 65; పోరెల్ (స్టంప్డ్) క్లాసెన్ (బి) మార్కండే 42; స్టబ్స్ (సి) షహబాజ్ (బి) నితీశ్ 10; పంత్ (సి) నటరాజన్ (బి) నితీశ్ 44; లలిత్ (బి) నటరాజన్ 7; అక్షర్ (సి) కమిన్స్ (బి) నటరాజన్ 6; నోర్జే (బి) నటరాజన్ 0; కుల్దీప్ (ఎల్బీడబ్ల్యూ) (బి) నటరాజన్ 0; ముకేశ్ నాటౌట్ 0; ఎక్స్‌ట్రాలు 8; **మొత్తం (19.1 ఓవర్లలో ఆలౌట్) 199. వికెట్ల పతనం:** 1–16, 2–25, 3–109, 4–135, 5–154, 6–166, 7–199, 8–199, 9–199, 10–199. **బౌలింగ్:** వాషింగ్టన్ సుందర్ 2–0–46–1, భువనేశ్వర్ 4–0–33–1, కమిన్స్ 4–0–35–0, నటరాజన్ 4–0–19–4, మార్కండే 2–0–26–2, షహబాజ్ 1–0–22–0, నితీశ్ కుమార్ 2.1–0–17–2.



అభిషేక్

ఐపీఎల్‌లో నేడు

కోల్‌కతా X బెంగళూరు
వేదిక: కోల్‌కతా
మధ్యాహ్నం 3: 30 గంటల నుంచి

పంజాబ్ X గుజరాత్
వేదిక: ముల్లన్‌పూర్
రాత్రి 7: 30 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో సినిమా యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం

ఐపీఎల్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.రే
రాజస్తాన్	7	6	1	12	0.677
హైదరాబాద్	7	5	2	10	0.914
కోల్‌కతా	6	4	2	8	1.399
చెన్నై	7	4	3	8	0.529
లక్నో	7	4	3	8	0.123
ముంబై	7	3	4	6	-0.133
ఢిల్లీ	8	3	5	6	-0.477
గుజరాత్	7	3	4	6	-1.303
పంజాబ్	7	2	5	4	-0.251
బెంగళూరు	7	1	6	2	-1.185

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్

వినేశ్ సగర్వంగా...

- ఒలింపిక్ కోటా సాధించిన భారత రెజ్లర్
- అన్షు, రితిక కూడా



బిషెక్ (కిర్గిస్తాన్): లైంగిక వేధింపుల వివాదంలో మహిళా రెజ్లర్ల తరఫున పోరాటం...దేశ రాజధానిలో నిరసన ప్రదర్శనలు...సెలక్షన్స్‌నుంచి తప్పించుకునేందుకు అంటూ విమర్శలు...తీవ్ర అవమానాలు...సుదీర్ఘ సమయం పాటు ప్రాక్టీస్‌కు దూరం ...దాదాపు ఏడాది కాలం పాటు భారత రెజ్లర్ వినేశ్ ఫొగాట్ పరిస్థితి ఇది. కానీ ఇప్పుడు వాటన్నింటినీ దాటి ఆమె తమ ఆటలో తన సత్తాను చూపించింది. వరుసగా మూడో ఒలింపిక్స్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించేందుకు సిద్ధమైంది. ఆసియా ఒలింపిక్స్ క్వాలిఫయింగ్ టోర్నీలో భాగంగా ఫైనల్ చేరడం ద్వారా వినేశ్ పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు కోటాను ఖాయం చేసింది. 2016 రియో, 2020 టోక్యో ఒలింపిక్స్‌లలో కూడా వినేశ్ పాల్గొంది. 50 కేజీల కేటగిరీలో ఆమె అర్హత సాధించింది. శనివారం జరిగిన బౌట్‌లలో వినేశ్ వరుసగా మిరాన్ చియాన్ (కొరియా), స్మానంగ్ దిట్ (కంబోడియా)లను ఓడించి సెమీ ఫైనల్లోకి అడుగు పెట్టింది. సెమీస్‌లో కజకిస్తాన్‌కు చెందిన లౌరా గనికిచ్‌ను ఓడించడంతో ఫైనల్ చేరడంతో పాటు పారిస్ ఒలింపిక్స్ బెర్త్ ఖాయమైంది. వినేశ్‌తో పాటు మరో ఇద్దరు భారత రెజ్లర్లు కూడా బెర్త్‌లు సంపాదించారు. 2021 వరల్డ్ చాంపియన్‌షిప్ రజత పతక విజేత అన్షు మలిక్ (57 కేజీలు), అండర్–23 వరల్డ్ చాంపియన్ రితిక (76 కేజీలు) కూడా ఫైనల్ చేరడంతో ద్వారా పారిస్‌కు టికెట్ సాధించారు. దీంతో రెజ్లింగ్ మహిళల విభాగంలో నాలుగు కోటాలు ఖరారయ్యాయి. గత ఏడాదే భారత్‌నుంచి అంతిమ్ పంఘాల్ (57 కేజీలు) ఒక కోటాను సాధించింది. టోక్యో ఒలింపిక్స్‌లో కూడా భారత్‌నుంచి నలుగురు బరిలోకి దిగారు. మరోవైపు పురుషుల విభాగంలో భారత్‌నుంచి ఇంకా ఒక్క ఒలింపిక్స్ కోటా కూడా ఖాయం కాలేదు.

డేవిడ్, పొలార్డ్‌లపై చర్య



ముల్లన్‌పూర్: ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించిన ముంబై ఇండియన్స్ బ్యాటర్ టిమ్ డేవిడ్, బ్యాటింగ్ కోచ్ కీరన్ పొలార్డ్‌లపై గవర్నింగ్ కౌన్సిల్ చర్య తీసుకుంది. నియమావళిలోని లెవల్ 1 తప్పు కింద వీరిద్దరి మ్యాచ్ ఫీజులో 20 శాతం జరిమానాను విధించారు. గురువారం పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో జరిగిన ఘటన వీరిపై చర్యకు కారణమైంది. సూర్యకుమార్‌కు అర్ష్‌దీప్ వేసిన బంతి బ్యాటర్‌కు దూరంగా వెళ్లింది. దీనికి అంపైర్ 'వైడ్' ఇవ్వలేదు. అయితే తర్వాతి క్షణంలో భారీ స్క్రీన్‌పై దాని రీప్లే కనిపించింది. ఇది చూసిన డేవిడ్, పొలార్డ్ వైడ్‌పై 'రివ్యూ' కోరమంటూ డగౌట్‌నుంచి సూర్యకుమార్‌కు సైగలు చేశారు. ఇలా చేయడం నిబంధనలకు విరుద్ధం. దీనిపై పంజాబ్ కెప్టెన్ స్యామ్ కరన్ అంపైర్‌కు ఫిర్యాదు కూడా చేశాడు.

కెప్టెన్లకు జరిమానా...

శుక్రవారం చెన్నై, లక్నో మధ్య మ్యాచ్‌లో ఇరు జట్ల కెప్టెన్లు ఓవర్ రేట్‌లో వెనుకబడి శిక్షకు గురయ్యారు. నిర్ణీత సమయంలో ఓవర్ల కోటా పూర్తి చేయనందుకు రుతురాజ్ గైక్వాడ్, కేఎల్ రాహుల్‌కు గవర్నింగ్ కౌన్సిల్ చెరో రూ. 12 లక్షల జరిమానా విధించింది.

'ప్రపంచకప్‌కు నేను సిద్ధం'

కోల్‌కతా: ఐపీఎల్‌లో అద్భుత ఫామ్‌తో చెలరేగిపోతున్న 39 ఏళ్ల దినేశ్ కార్తీక్ త్వరలో జరిగే టి20 ప్రపంచకప్‌లో భారత్ తరఫున మళ్లీ బరిలోకి దిగాలని ఆశిస్తున్నాడు. ఆర్‌సీబీ తరఫున కార్తీక్ 6 ఇన్నింగ్స్‌లలో 205.45 స్ట్రయిక్ రేట్‌తో 226 పరుగులు చేశాడు. 'నా జీవితంలోని ఈ దశలో మళ్లీ భారత్‌కు ఆడాలని కోరుకుంటున్నా. అదే జరిగితే చాలా సంతోషిస్తాను. టి20 ప్రపంచ కప్ ఆడితే అంతకన్నా గొప్ప విషయం ఉండదు. జట్టు ఎంపిక నా చేతుల్లో లేదు. కానీ నేను వంద శాతం సిద్ధంగా ఉన్నా. ఎంపికయ్యేందుకు ఏం చేయాలో అన్నీ చేస్తా' అని కార్తీక్ చెప్పాడు.

వెర్‌స్టాపెన్‌కు పోల్



షాంఘై: స్టార్ డ్రైవర్ మ్యాక్స్ వెర్‌స్టాపెన్ ఫార్ములా వన్ సీజన్‌లో తన జోరును కొనసాగిస్తూనే ఉన్నాడు. చైనీస్ గ్రాండ్ ప్రి ఈవెంట్‌లో శనివారం వెర్‌స్టాపెన్ (రెడ్‌బుల్) పోల్ పొజిషన్ సాధించాడు. 1 నిమిషం 33.66 సెకన్లలో క్వాలిఫయింగ్ రేస్‌ను పూర్తి చేసిన వెర్‌స్టాపెన్ అగ్ర స్థానంలో నిలిచాడు. సెర్గియో పెరెజ్ (రెడ్‌బుల్), ఫెర్నాండో అలోన్సో (ఆస్టిన్ మార్టిన్) తర్వాతి రెండు స్థానాలు సాధించారు. ఈ సీజన్‌లో ప్రతీ పోల్ సాధించిన వెర్‌స్టాపెన్ ఓవరాల్‌గా 37వ సారి పోల్ పొజిషన్ సాధించాడు. అతని టీమ్‌కు ఇది 100వ పోల్ కావడం విశేషం.

సినిమా

భయపెట్టు... వసూళ్లు పట్టు!



● రాశీ ఖన్నా ● ప్రభాస్ ● తమన్నా ● బెల్లంకొండ సాయి శ్రీనివాస్

హారర్ జానర్‌ను తెలుగు ప్రేక్షకులు బాగానే ఆదరిస్తుంటారు. ఈ మధ్యకాలంలో ఈ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన 'విరూపాక్ష', 'మసూద' వంటి చిత్రాలు సాధించిన వసూళ్లను అందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ప్రేక్షకులను ఎంత భయపెడితే అంత విజయం అన్నమాట. తాజాగా 'భయపెట్టు... వసూళ్లు పట్టు' అంటూ కొన్ని చిత్రాలు వెండితెరపైకి రావడానికి సిద్ధమవుతున్నాయి. హారర్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న ఆ చిత్రాల గురించి తెలుసుకుందాం.

రాజా సాబ్ రెడీ

సిల్వర్ స్క్రీన్‌పై ప్రభాస్ కటౌట్‌ను చూస్తే విలన్స్ భయపడుతుంటారు. ఆడియన్స్ ఎంజాయ్ చేస్తుంటారు. మరి.. ప్రభాస్ సినిమా ఆడియన్స్‌లో భయం పుట్టిస్తే ఎలా ఉంటుందో 'రాజా సాబ్'లో చూడొచ్చట. ఎందుకంటే ఈ సినిమాలో కాస్త హారర్ బ్యాక్‌డ్రాప్ ఉంది. ప్రభాస్ టైటిల్ రోల్ చేస్తున్న 'రాజా సాబ్'కు మారుతి దర్శకత్వం వహిస్తున్నారు. మాళవికా మోహనన్, నిధీ అగర్వాల్, రిద్దీ కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇటీవల ఓ స్టూడియోలో వేసిన సెట్‌లో ప్రభాస్–నిధీపై ఓ పాట చిత్రీకరణ జరిగింది. హారర్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న ఈ సినిమాలో సంజయ్ దత్ ఓ కీలక పాత్రలో నటిస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. తాత, మనవడిగా సంజయ్ దత్, ప్రభాస్ కనిపిస్తారని, సంజయ్ దత్ పాత్ర ఆత్మ రూపంలో ఉంటుందని ఫిల్మ్‌నగర్ టాక్. అంతేకాదు.. ఈ సినిమాలో రాజా డీలక్స్ అనే ఓ థియేటర్ ఉంటుందని, ఈ థియేటర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చే సన్నివేశాలు హారర్ ఎలిమెంట్స్‌తో ఉంటాయనే ప్రచారం జరుగుతోంది. అయితే ఈ విషయాలపై అధికారిక సమాచారం అందాల్సి ఉంది. ఇక పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న 'రాజా సాబ్' విడుదల తేదీపై త్వరలోనే ఓ స్పష్టత రానుంది.

కిష్కిందపురి?

కెరీర్‌లో ఎక్కువగా మాస్ కమర్షియల్ పంథాలో పయనించిన బెల్లకొండ సాయి శ్రీనివాస్ ఈసారి కాస్త ట్రాక్ మార్చారు. తొలిసారిగా ఓ మిస్టరీ హారర్ ఫిల్మ్ చేస్తున్నారు. కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వంలో సాహు గారపాటి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ సినిమాను అధికారికంగా ప్రకటించారు. ఈ మిస్టరీ హారర్ థ్రిల్లర్ ఫిల్మ్‌కు 'కిష్కిందపురి' అనే టైటిల్‌ను చిత్ర యూనిట్ పరిశీలిస్తోందని సమాచారం. అంతేకాదు.. ఈ సినిమా కథకు, కోతులకు ఏదో సంబంధం ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. మరి.. ఈ మిస్టరీ ఏంటో తెలుసుకోవాలంటే మాత్రం ఇంకొన్ని రోజులు ఎదురు చూడక తప్పదు.

మల్లన్నస్వామి రక్ష

దుష్టశక్తుల నుంచి ఓదెల మల్లన్న స్వామి తన గ్రామాన్ని ఏ విధంగా రక్షిస్తాడు? అనే ప్రధానాంశంతో రూపుదిద్దుకుంటున్న సినిమా 'ఓదెల 2'. ఇటీవల కాశీలో ఈ సినిమా చిత్రీకరణ ఆరంభమైంది. తమన్నా భాటియా, హెబ్బా పటేల్, వశిష్ఠ ఎన్. సింహ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ సినిమాకు అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో శివశక్తి పాత్రలో కనిపిస్తారు తమన్నా. నాగసాధువు పాత్రలో తమన్నా నటిస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. యువ, నాగ మహేశ్, వంశీ, గగన్ విహారి, సురేందర్ రెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మరోవైపు తమన్నా తమిళంలో 'అరణ్మనై 4' అనే హారర్ ఫిల్మ్‌లో కూడా ఓ లీడ్ రోల్‌లో నటించారు. రాశీ ఖన్నా, సుందర్. సి, 'వెన్నెల' కిశోర్, శ్రీనివాస రెడ్డి ఈ సినిమాలో ఇతర లీడ్ రోల్స్‌లో నటించారు. ఓ భవనంలో జరిగే హారర్ ఘటనల నేపథ్యంలో ఈ సినిమా కథనం ఉంటుంది. సుందర్. సి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా మే 3న విడుదల కానుంది.

ఇవే కాదు... 2024లో మరికొన్ని హారర్ సినిమాలు తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.

దెయ్యంతో ప్రేమ

హారర్ ఎలిమెంట్స్‌కు ఓ లవ్‌స్టోరీ తోడైతే ఎలా ఉంటుందో 'లవ్ మీ' సినిమాలో చూడొచ్చు అంటోంది ఈ చిత్రం యూనిట్. ఆశిష్, వైష్ణవీ చైతన్య లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం ఇది. 'ఇఫ్ యు డేర్' అనేది ఈ చిత్రం ఉపశీర్షిక. ఈ హారర్ లవ్‌స్టోరీ థ్రిల్లర్‌కి అరుణ్ భీమవరపు దర్శకత్వం వహించారు. ఓ కుర్రాడు ఓ దెయ్యాన్ని ప్రేమిస్తే ఏం జరుగుతుంది? అనే కోణంలో ఈ సినిమా కథనం ఉంటుందని సమాచారం. శిరీష్ సమర్పణలో 'దిల్' రాజు ప్రొడక్షన్స్ పై హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి నిర్మించిన ఈ సినిమా ఈ నెల 25న విడుదల కావాల్సింది. కానీ కాస్త ఆలస్యంగా రిలీజ్ చేయనున్నారట.



● వైష్ణవి, ఆశిష్

టీజర్ ఆసక్తిగా ఉంది

– చిరంజీవి

''డ్రగ్స్ కేసులో ప్రధాన నిందితుడు... ఆ కేసును ఇన్వెస్టిగేట్ చేసిన ఆఫీసర్ హత్య కేసులో ప్రధాన నిందితుడు' అనే డైలాగ్స్‌తో మొదలైంది 'భజే వాయు వేగం' సినిమా టీజర్. కార్తికేయ గుమ్మకొండ, ఐశ్వర్యా మీనన్ జంటగా, రాహుల్ టైసన్, తనికెళ్ల భరణి కీలక పాత్రల్లో నటించిన చిత్రమిది. యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ నిర్మించిన ఈ సినిమాకు ప్రశాంత్ రెడ్డి చంద్రపు దర్శకుడు. త్వరలో ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేసిన చిరంజీవి మాట్లాడుతూ– ''టైటిల్, టీజర్ ఆకట్టుకునేలా ఉన్నాయి. టీజర్ చూస్తుంటే తండ్రీ కొడుకు మధ్య మంచి ఎమోషన్స్‌తో సాగే సినిమా అనిపిస్తోంది. యాక్షన్ బాగుంది. ఈ సినిమా హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను'' అన్నారు.



● కార్తికేయ, చిరంజీవి

వరలక్ష్మి ఓకే అనడం సగం సేఫ్



● మహేంద్రనాథ్

వరలక్ష్మీ శరత్‌కుమార్ లీడ్ రోల్‌లో నటించిన సైకలాజికల్ థ్రిల్లర్ మూవీ 'శబరి'. అనిల్ కాట్జ్ దర్శకత్వంలో మహర్షి కూండ్ల సమర్పణలో మహేంద్రనాథ్ కూండ్ల నిర్మించిన ఈ చిత్రం మే 3న విడుదల కానుంది. ఈ సందర్భంగా మహేంద్రనాథ్ కూండ్ల మాట్లాడుతూ– ''అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూనే, మరోవైపు వ్యాపారాలు ప్రారంభించి సక్సెస్ అయ్యాను. సినిమాలపై ప్యాషన్‌తో ఇండస్ట్రీకి వచ్చాను. వరలక్ష్మీగారు 'శబరి' కథను ఓకే చేసినప్పుడే మా సినిమా సగం సేఫ్ అనుకున్నాను. తల్లీ కూతుళ్ల ఎమోషన్ నేపథ్యంలో 'శబరి'ని రూపొందించాం. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ, మలయాళం, హిందీ భాషల్లో సొంతంగా రిలీజ్ చేస్తున్నాను. ప్రస్తుతం వరుణ్ సందేశ్‌తో ఒకటి, అమర్‌దీప్‌తో ఓ సినిమా నిర్మిస్తున్నాను'' అని చెప్పుకొచ్చారు.

పైసా వసూల్ సినిమా అవుతుంది



● విశాల్

విశాల్, ప్రియాభవానీ శంకర్ జంటగా హరి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'రత్నం'. కార్తికేయన్ సంతానం నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 26న విడుదల కానుంది. ఈ సినిమాను శ్రీ సిరి సాయి సినిమాస్ పతాకంపై తెలుగులో సీహెచ్ సతీష్ కుమార్, కె. రాజ్‌కుమార్ విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో విశాల్ మాట్లాడుతూ– ''నేను ఇరవైఏళ్లుగా నటుడిగా కొనసాగుతున్నానంటే దానికి కారణం ప్రేక్షకులు నాపై పెట్టుకున్న నమ్మకం. ప్రతి సినిమా ఓ ప్రయత్నమే. హరిగారితో నేను చేసిన 'భరణి', 'పూజ' సినిమాలు హిట్ సాధించాయి. ఇప్పుడు 'రత్నం' చేశాం. మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా అలరిస్తుంది. ప్రేక్షకుల డబ్బుకు న్యాయం జరుగుతుంది. 'రత్నం' పైసా వసూల్ మూవీ అవుతుంది'' అని చెప్పుకొచ్చారు విశాల్. ''విశాల్‌గారంటే నాకు చాలా ఇష్టం. 'రత్నం' సినిమాలో మంచి ఫ్యామిలీ ఎమోషన్స్ ఉన్నాయి. ఓ పెద్ద తెలుగు సినిమా మాదిరిగానే సినిమాను ఇక్కడ రిలీజ్ చేస్తున్నాం'' అన్నారు సతీష్.

వాలంటీర్ కథ



● రాకేశ్ రెడ్డి

సూర్య కిరణ్, దియా రాజ్ జంటగా రూపొందిన చిత్రం 'వాలంటీర్'. ప్రసీద్ దర్శకత్వంలో పి. రాకేశ్ రెడ్డి నిర్మాణ సారథ్యంలో రూపొందిన ఈ చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా చిత్రనిర్మాత రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ– ''లక్ష్మీస్ ఎన్టీఆర్' తర్వాత నేను నిర్మిస్తున్న రెండో చిత్రమిది. ఇందులో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కీలక పాత్ర చేశారు. నేటి రాజకీయ పరిస్థితులలో వాలంటీర్ పాత్ర గురించి విశదీకరించే సినిమాగా రూపొందించాం. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తయ్యాయి'' అన్నారు.

ప్రభాస్ టైటిల్‌తో...

ప్రియదర్శి, నభా నటేష్ హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రానికి 'డార్లింగ్' టైటిల్‌ను ఖరారు చేశారు. అశ్విన్ రామ్ దర్శకత్వంలో చైతన్య సమర్పణలో నిరంజన్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం త్వరలో రిలీజ్ కానుంది. ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ వీడియో లాంచ్ వేడుకలో ప్రియదర్శి మాట్లాడుతూ– ''ప్రభాస్‌గారిని ప్రేమతో పిలుచుకునే టైటిల్‌ను మా సినిమాకు పెట్టడం మాకు గర్వకారణంగా ఉంది. ఈ సినిమాతో కచ్చితంగా ప్రేక్షకులని ఎంటర్‌టైన్ చేస్తాం. ఇది మా 'డార్లింగ్' యూనిట్ ప్రామిస్'' అన్నారు. ''ఓ ప్రమాదం కారణంగా నేను సినిమాలకు కొంతకాలం దూరంగా ఉన్నాను. ఇప్పుడు ఇలాంటి విభిన్నమైన సినిమా చేసినందుకు హ్యాపీగా ఉంది'' అన్నారు నభా నటేష్. ''ఈ సినిమా తప్పకుండా ప్రేక్షకులను అలరిస్తుంది'' అన్నారు నిరంజన్ రెడ్డి, చైతన్య. ''నిరంజన్‌గారు మా కలలను నిజం చేశారు'' అన్నారు అశ్విన్ రామ్.



● ప్రియదర్శి, నభా నటేష్

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

17 మందిని సజీవంగా కాల్చి చంపారు

- ప్రజాకోర్టులో ఛత్తీస్‌గఢ్ బీజేపీ నేతలకు శిక్ష తప్పదు
- కాంకేర్ ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ స్పందన

సాక్షి ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం: ఛత్తీస్‌గఢ్‌లో ఇటీవల జరిగిన అతి పెద్ద ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ స్పందించింది. ఈ ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు చనిపోగా, సజీవంగా దొరికిన 17 మందిని భద్రతా దళాలు హత్య చేశాయని ఆరోపిస్తూ పార్టీ శనివారం లేఖ విడుదల చేసింది.

ఎదురుకాల్పులు ఇలా..

మావోయిస్టు పార్టీ నార్త్ సబ్ జోనల్ బ్యూరో ప్రతినిధి మంగలి తెలిపిన వివరాల ప్రకారం.. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సహచరులతో పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ(పీఎల్‌జీఏ) సభ్యులు కాంకేర్ జిల్లాలోని ఆపటోలా, కల్పర్ అటవీ ప్రాంతంలో సమావేశమయ్యారు. ఈ విషయం ఇన్‌ఫార్మర్ల ద్వారా తెలుసుకున్న బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్, డిస్ట్రిక్ట్ రిజర్వ్‌గార్డ్ దళాలు ఈనెల 16న మంగళవారం మధ్యాహ్నం ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. దీంతో ఇరువర్గాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 12 మంది గెరిల్లా ఆర్మీ సభ్యులు చనిపోయారు. గాయపడిన ఆరుగురితో పాటు నిరాయుధులైన 11 మంది సహచరులు భద్రతా దళాలకు చిక్కగా, మిగిలిన వారు తప్పించుకున్నారు.

సీఎం, డిప్యూటీ సీఎంతో చర్చల తర్వాతే హత్యలు..

ఘటనాస్థలిలో గాయాలతో పట్టుబడిన ఆరుగురిని తూటాలకు బలి చేశారని మావోయిస్టు పార్టీ పేర్కొంది. ఆ తర్వాత అదుపులోకి తీసుకున్న 11మందిని సుమారు రెండు కి.మీ. దూరంలో ఉన్న అమరవీరుల స్మారక చిహ్నాల వద్దకు తీసుకెళ్లారని మావోయిస్టు పార్టీ లేఖలో పేర్కొంది. వీరిని తమ వెంట తీసుకెళ్లాలా, లేక చంపేయాలా అనే అంశంపై పోలీసు బలగాల్లో చర్చ జరిగినట్టు పేర్కొంది. ఈ అంశంపై ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్‌సాయ్, డిప్యూటీ సీఎం విజయ్‌శర్మతో ఘటనాస్థలి నుంచి భద్రతా దళాల ప్రతినిధులు చర్చలు జరిపినట్టు ఆరోపించింది. పైనుంచి వచ్చిన ఆదేశాల మేరకు పట్టుబడిన 11మందిని కర్రలతో కొట్టి హింసించి, చివరకు తుపాకులతో కాల్చి చంపారని వెల్లడించింది. వీరి మృతదేహాలను వాహనాల్లో తీసుకెళ్తుండగా రోడ్డుపై పెద్దఎత్తున రక్తస్రావం జరగడమే తమ ఆరోపణలకు సాక్ష్యమని పార్టీ తెలిపింది.

ప్రజాకోర్టులో శిక్ష తప్పదు

ఈ మారణకాండకు బస్తర్‌తో పాటు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బీజేపీ నేతలు బాధ్యులని పేర్కొంది. వీరికి ప్రజాకోర్టులో కచ్చితంగా శిక్ష పడుతుందని హెచ్చరించింది. మారణకాండకు నిరసనగా ఈనెల 25న నారాయణ్‌పూర్, కాంకేర్, మోహ్లామాన్‌పూర్ జిల్లాల్లో బంద్‌కు పిలుపునిచ్చింది.

'ఈనాడు' పునాదుల్లోనే 'మద్యం'

'ఈనాడు' పునాదుల్లోనే మద్యం ఉంది. రామోజీరావు ఎదుగుదలలో మద్యం ఉంది. పోటీ పత్రికను తుంచేయటానికి 'సారా' వ్యతిరేక ఉద్యమం నడిపించినా... తన ఫిలిం సిటీలో వ్యాపారాన్ని పెంచుకోవటానికి మద్య నిషేధాన్ని ఎత్తివేసేలా పావులు కదిపినా..నిషేధాన్ని ఎత్తేసేటపుడు చంద్రబాబుపై విమర్శలు రాకుండా ప్రభుత్వ చర్యను వెనకేసుకువచ్చినా... అదంతా తన ప్రయోజనాల కోసమే చేశారు రామోజీరావు. ఇలా చూస్తే.. రామోజీరావు ప్రతి అడుగులోనూ మద్యం ఉంది. ఆయన చరిత్ర మొత్తం మద్యంతో తడిసినదే.అలాంటి రామోజీరావు చంద్రబాబు హయాంలో ఊరూరా బెల్టుషాపులు పెట్టి తాగించినపుడు కిక్కురుమనలేదు. చంద్రబాబు ఏ బ్రాండ్లు తెచ్చినా శభాష్ అన్నారు. ఆయన ఎన్ని డిస్టిలరీలకు అనుమతులిచ్చినా నోరెత్తలేదు. ఇప్పుడు బెల్టు షాపులు తీసేసి... మద్యం షాపుల సంఖ్య తగ్గించి... వేళలు కుదించి మద్యపానాన్ని నిరుత్సాహ పరిచేలా చర్యలు తీసుకున్నా సరే ఆక్రోశిస్తున్నారు. ఎన్నికల వేళ... మద్యంపై దుర్మార్గపు కథనాలు రాస్తున్నారు రామోజీరావు.

(సాక్షి, అమరావతి)

- రామోజీ ఎదుగుదల మద్యంతోనే
- 'ఈనాడు' కోసం 'సారా' వ్యతిరేక ఉద్యమం.. పోటీ పత్రికను చిదిమేశాక దానికి చెల్లుచీటీ
- ఫిలిం సిటీ కోసం మద్య నిషేధాన్ని ఎత్తేసేలా డ్రామా.. ఎత్తేశాక బాబును రక్షించడానికి మరో నాటకం
- బాబు హయాంలోనే డిస్టిలరీలకు అనుమతులు
- కొత్త బ్రాండ్లు తెచ్చి తాగించినా శభాష్ అన్న రామోజీ
- ఇపుడు నియంత్రించే చర్యలు తీసుకున్నా రోజూ ఏడుపే
- అవే దుర్మార్గపు కథనాలతో మళ్లీ మళ్లీ విషం.. ఓటమి ఖాయమనే 'వైకాపా వైన్స్' అంటూ ప్రచారం
- దశలవారీ మద్య నియంత్రణ విధానం సమర్థంగా అమలు
- టీడీపీ హయాం కంటే తగ్గిన మద్యం అమ్మకాలు
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పట్ల వెల్లువెత్తుతున్న ప్రజాదరణ
- దాంతో బెంబేలెత్తే రామోజీ పైశాచిక రాతలు



మద్యం సీసాకు ఓ పటం కట్టించి రోజూ దండలు వేసి..పూజలు చేస్తూ టీడీపీకి అధికారాన్ని కట్టబెట్టమని వేడుకుంటున్నారు. 'మద్యం' కిక్కు ఇస్తుందని అంతా భావిస్తారు. కానీ చంద్రబాబు, రామోజీ ద్వయానికి మద్యం అంటే 'అంతకుమించి'.ఈ తోడుదొంగల ఇంటి ఇలవేల్పు మద్యం. చంద్రబాబు, రామోజీ వ్యాపార, రాజకీయ ప్రయోజనాలన్నీ మద్యంతోనే ముడిపడి ఉన్నాయన్నది అందరికీ తెలిసిన చరిత్రే. అయినా ఇంకా 1990 నాటి రోజులు...తాము ఏం చెబితే అది.. ఈనాడు పత్రికను గుడ్డిగా నమ్మేసే కాలం అని వారు భ్రమపడుతున్నారు. కానీ కాలం మారిందనే సంగతి రాజకీయ, పాత్రికేయ మారీచ, సుబాహులు చంద్రబాబు, రామోజీ ఇంకా గుర్తించినట్టు లేదు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న ప్రజా సంక్షేమ యజ్ఞాన్ని భగ్నం చేసేందుకు కట్టుకథలు, అభూత కల్పనలు కుమ్మరిస్తున్నారు. అందులో భాగంగానే 'వైకాపా వైన్స్'అంటూ ఓ దుష్ప్రచార కథనాన్ని ఈనాడు శనివారం ప్రచురించి ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు యత్నించింది.

కోటిమందిని చూసి కళ్లు కుట్టే..

సీఎం వైఎస్ జగన్ నిర్వహిస్తున్న ప్రచార యాత్రలు విజయవంతంగా సాగుతుండటంతో చంద్రబాబు, రామోజీ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. 'సిద్ధం' సభలు.. ప్రస్తుతం ఎన్నికల ప్రచారం కోసం నిర్వహిస్తున్న 'మేమంతా సిద్ధం' యాత్రకు ప్రజలు పోటెత్తడంతో జాతీయ స్థాయిలో రాజకీయ ప్రకంపనలను సృష్టిస్తోంది. దీనికి బెంబేలెత్తిన రామోజీ సిద్ధం విజయ యాత్రలపై బురద జల్లేందుకే విషపు రాతలు రాస్తున్నారు. సభలకు ప్రజలను రప్పించేందుకు వైఎస్సార్‌సీపీ ఏకంగా 20 లక్షల మద్యం సీసాలు తెప్పించిందని ఓ కట్టుకథను ఈనాడులో ప్రచురించారు. 'సిద్ధం' 'మేమంతా సిద్ధం' సభలకు ఇప్పటివరకు కోటిమందికిపైగా హాజరయ్యారు. అక్కచెల్లెమ్మలు, అన్నాదమ్ములు, ఆత్మీయులు, స్నేహితులం అంటూ లక్షలాది మంది జనం జగన్ సభలకు పోటెత్తుతున్న భావోద్వేగభరిత దృశ్యం కనిపిస్తుంది. వారెవరూ మద్యం సీసాలో బిర్యానీ ప్యాకెట్లకో ఆశపడి వచ్చినవారు కాదు. దీన్ని చూసి కళ్లు కుట్టిన రామోజీ కసాయి రాతలు రాస్తున్నారు.

చంద్రబాబు, రామోజీది 'మద్య బంధం' ఏనాటిదో

చంద్రబాబు, రామోజీ మధ్య ఉన్నది మద్యం బంధమేనన్నది బహిరంగ రహస్యమే. టీడీపీకి అధికారం దక్కాలంటే మద్యం ప్రధాన అంశమవుతుంది. రామోజీరావు వ్యాపార ప్రత్యర్థులను దెబ్బతీయాలంటే మద్యమే ఆయుధమవుతుంది.1989–94 మధ్య రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దెబ్బకొట్టేందుకే అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, ఈనాడు ఉమ్మడిగా 'సారా నిషేధ ఉద్యమం'. అనంతరం సంపూర్ణ మద్య నిషేధ ఉద్యమాన్ని సృష్టించాయి. మరోవైపు ఈనాడుకు పోటీగా నిలుస్తూ పాఠకాదరణ పొందుతున్న ఉదయం పత్రిక ఆర్థిక మూలాలను దెబ్బతీసేందుకు రామోజీరావు ఈ ఉద్యమాన్ని తన భుజానికెత్తుకున్నారు. 1994లో టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు సంపూర్ణ మద్య నిషేధాన్ని అమలు చేశారు. కానీ అప్పటికే ఫిల్మ్ సిటీ పేరుతో పెద్ద వ్యాపార దందాకు రామోజీ సన్నాహాలు వేగవంతం చేశారు. మరోవైపు ఎన్టీ రామారావును వెన్నుపోటు పొడిచి సీఎం కావాలని చంద్రబాబు గోతికాడ నక్కలా కాచుకుని ఉన్నారు. రామోజీ సహకారంతో చంద్రబాబు కుట్రకు పాల్పడి ఎన్టీ రామారావుకు వెన్నుపోటు పొడిచి సీఎం అయ్యారు. ఆ వెంటనే సంపూర్ణ మద్య నిషేధం అమలు సాధ్యం కాదంటూ సన్నాయి నొక్కులు నొక్కుతూ ఈనాడులో కథనాలు ప్రారంభమయ్యాయి. కొన్ని నెలలకే ఎన్నికల హామీని తుంగలో తొక్కుతూ చంద్రబాబు రాష్ట్రంలో సంపూర్ణ మద్య నిషేధాన్ని ఎత్తివేసి మద్యానికి తలుపులు బార్లా తెరిచారు. దీంతో రామోజీ ఫిల్మ్ సిటీలో మద్యం ఏరులై పారి రామోజీ గల్లా పెట్టేలో కాసులు కురిపించింది. 2004వరకు ఈ మద్యం దందా యథేచ్ఛగా సాగింది.

రామోజీ వైన్స్, రామోజీ బార్స్...ఇదీ టార్గెట్

చంద్రబాబు 2014లో అధికారంలోకి వచ్చాక మద్యం దందాను సరికొత్త పుంతలు తొక్కించారు. టీడీపీ నేతలే మద్యం సిండికేట్‌గా ఏర్పడి ఎంఆర్‌పీ కంటే ధరలు భారీగా పెంచేసి దోపిడీకి పాల్పడ్డారు. ఏకంగా 43వేల బెల్ట్ దుకాణాలను ఏర్పాటు చేసి మద్యం తాగించారు. మద్యం దుకాణాలకు అనుబంధంగా పర్మిట్ రూమ్‌లకు అనుమతులు ఇచ్చి మినీ బార్లు ప్రతి ఊరూ వాడ ఏర్పాటు చేశారు. దీనికి కొనసాగింపుగా రాష్ట్రం అంతటా ఒకే గుత్తాధిపత్యంలో మద్యం దందాను తీసుకురావాలని చంద్రబాబు, రామోజీ భావించారు. రామోజీ ఫిల్మ్ సిటీ కేంద్రంగా ఉన్న డాల్ఫిన్ హోటల్స్ గ్రూపునకు రాష్ట్రంలోని మద్యం దుకాణాలన్నీ ధారాదత్తం చేయాలని ప్రణాళిక సిద్ధం చేశారు. అంటే రాష్ట్రంలో అప్పటికే ఉన్న వేలాది చిన్నా, పెద్ద మద్యం దుకాణాలు, బార్లు అన్నీ రామోజీ గ్రూపుకే కట్టబెట్టాలన్నది వారి కుతంత్రం. రామోజీ వైన్స్, రామోజీ బార్ అనే బోర్డులు ప్రతి ఊరులోనూ... కాలనీల్లో కనిపించేలా చేసి యథేచ్ఛగా దోపిడీ చేయాలని పన్నాగం పన్నారు. కానీ 2019 ఎన్నికల్లో టీడీపీని ప్రజలు నిర్ద్వంద్వంగా తిరస్కరించడంతో రామోజీ కుతంత్రానికి అడ్డుకట్ట పడింది.

మద్యం దందాకు అడ్డుకట్ట వేసిన సీఎం జగన్

2019లో సీఎంగా బాధ్యతలు చేపట్టగానే సీఎం జగన్ దశాబ్దాలుగా సాగుతున్న మద్యం దందాకు అడ్డుకట్ట వేశారు. ప్రైవేటు మద్యం దుకాణాల విధానాన్ని రద్దు చేసి 2019, అక్టోబరు 1 నుంచి మద్యం దుకాణాలను ప్రభుత్వపరం చేశారు. మద్యం దుకాణాల వేళలు కుదిస్తూ ఉ.10 నుంచి రాత్రి 9 వరకే విక్రయాలకు అనుమతించారు. 4,380 పర్మిట్ రూమ్‌లు రద్దు చేశారు. 43 వేల బెల్ట్ దుకాణాలు పూర్తిగా తొలగించారు. మద్యం దుకాణాలు క్రమంగా తగ్గింపుతో ప్రస్తుతం ఉన్నవి 2,934 ప్రభుత్వ మద్యం దుకాణాలే. కొత్త బార్లకు లైసెన్సులు ఇవ్వలేదు. నోటిఫికేషన్ జారీ చేసి ఈ-వేలం ప్రక్రియ ద్వారా బార్ల కేటాయింపు. మద్యం వినియోగాన్ని నిరుత్సాహ పరిచేందుకే షాక్ కొట్టేలా ధరలు పెంచారు. నగదు చెల్లింపులతోపాటు డిజిటల్ చెల్లింపుల విధానం ప్రవేశపెట్టారు. మద్యం నాణ్యత పరీక్షల కోసం బెవరేజస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.12.5 కోట్ల వ్యయంతో అత్యాధునిక లేబరేటరీల ఏర్పాటుతో సగటున ఏడాదికి 1,26,083 శాంపిల్స్ పరీక్షిస్తున్నారు. అక్రమ మద్యం అరికట్టేందుకు 'స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ)ఏర్పాటు చేశారు. దీంతో ఏపీలో మద్యం వినియోగం తగ్గిందని 2019–21 నాటికి ఇది పురుషులు 31.2 శాతానికి, మహిళలు 0.2 శాతానికి తగ్గిందని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకు సమర్పించిన నివేదిలో వెల్లడించింది.


వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న దశలవారీగా మద్య నియంత్రణ విధానం సత్ఫలితాలనిస్తోందని రాష్ట్రంలో తగ్గిన మద్యం అమ్మకాలే వెల్లడిస్తున్నాయి.

చంద్రబాబు జమానా...మద్యం దందా

- 2014–19 మధ్య రాష్ట్రంలో టీడీపీ మద్యం సిండికేట్ యథేచ్ఛగా చెలరేగిపోయింది. పర్మిట్ రూమ్‌లు, బెల్ట్ దుకాణాలతో మద్యం ఏరులై పారింది.
- ఉ. 10 నుంచి రాత్రి 11 వరకు విక్రయాలు. అనధికారికంగా 24 గంటలూ షాపులు.
- 4,380 మద్యం దుకాణాలకు అనుబంధంగా అంతే సంఖ్యలో పర్మిట్ రూమ్‌లకు అనుమతి. వీటికి తోడు 43 వేలకుపైగా బెల్ట్ దుకాణాలు.
- ఎమ్మార్పీ ధరల కంటే 25 శాతం వరకు అధిక ధరలకు అమ్మకాలు. - ఏటా బార్ల సంఖ్య పెంపు.
- మొక్కుబడిగా మద్యం నాణ్యత పరీక్షలు. ఐదేళ్లలో 96,614 శాంపిల్స్ మాత్రమే సేకరణ.
- జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్) నివేదిక ప్రకారం 2015–16లో 34.9 శాతం పురుషులు, 0.4 శాతం మహిళలకు మద్యం అలవాటు ఉంది.

టీడీపీ ప్రభుత్వంలో మద్యం విక్రయాల పెరుగుదల ఇలా.. (కేసుల్లో)

ఏడాది	ఐఎంఎల్ (మద్యం) విక్రయాలు	బీరు విక్రయాలు
2014-15	2.88 కోట్లు	1.74కోట్లు
2015-16	3.06 కోట్లు	1.75 కోట్లు
2016-17	3.32 కోట్లు	1.78 కోట్లు
2017-18	3.60 కోట్లు	2.27 కోట్లు
2018-19	3.84 కోట్లు	2.77 కోట్లు



వైఎస్సార్‌సీపీ హయాంలో మద్యం విక్రయాల తగ్గుదల ఇలా.. (కేసుల్లో)

ఏడాది	ఐఎంఎల్ (మద్యం) విక్రయాలు	2018-19తో పోలిస్తే తగ్గిన విక్రయాలు	బీరు విక్రయాలు	2018-19తో పోలిస్తే.. తగ్గిన విక్రయాలు
2019-20	3.08 కోట్లు	20 శాతం	2.12 కోట్లు	23 శాతం
2020-21	1.87 కోట్లు	50 శాతం	57 లక్షలు	79 శాతం
2021-22	2.63 కోట్లు	28 శాతం	82 లక్షలు	70 శాతం
2022-23	3.35 కోట్లు	13 శాతం	1.16 కోట్లు	58 శాతం
2023-24	3.32 కోట్లు	14 శాతం	1.12 కోట్లు	60 శాతం

క్లుప్తంగా...

రేపు పదో తరగతి పరీక్ష ఫలితాల విడుదల

సాక్షి, అమరావతి: మార్చి–2024 పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలను సోమవారం ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నట్లు ఎస్ఎస్సీ పరీక్షల విభాగం డైరెక్టర్ దేవానంద రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో మొత్తం 6.23 లక్షల మంది విద్యార్థులు రెగ్యులర్ గాను, మరో 1.02 లక్షల మంది ప్రైవేట్ గాను పరీక్షలు రాశారు. ఏప్రిల్ ఒకటి నుంచి 8వ తేదీ వరకు జవాబు పత్రాలను మూల్యాంకనం చేశారు. తక్కువ సమయంలోనే మొత్తం ప్రక్రియ పూర్తి చేసిన అధికారులు ఫలితాలను సోమవారం వెల్లడించనున్నారు. టెన్త్ ఫలితాల కోసం www.sakshieducation.com లో చూడవచ్చు.

ఎమ్మెల్యే ఆర్కేకు అస్వస్థత

డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో వైద్య పరీక్షలు



మంగళగిరిలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే ఆర్కే

మంగళగిరి: మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య నామినేషన్ కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీలో ఆర్కే పాల్గొన్నారు. ఈ క్రమంలోనే శనివారం ఉదయం అస్వస్థతకు గురయ్యారు. దీంతో చికిత్స నిమిత్తం హుటాహుటిన మంగళగిరి గణపతినగర్‌లోని డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌కు వెళ్లారు. స్పందించిన వైద్యాధికారి డాక్టర్ పి అనూష ఎమ్మెల్యే ఆర్కేకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కొంతకాలంగా ఆర్కేకు షుగరు ఉండటంతో పాటు బీపీ లెవల్స్ కూడా తక్కువగా ఉన్నాయి. దీంతో ఫ్లూయిడ్స్ ఎక్కించారు. దాదాపు రెండు గంటల పాటు ఆయన ఆరోగ్య కేంద్రంలోనే విశ్రాంతి తీసుకున్నారు. డాక్టర్ అనూష మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆర్కేకు వడదెబ్బ తగిలిందని చెప్పారు. షుగర్ నార్మల్‌గానే ఉందని, బీపీ లెవెల్స్ తక్కువగా ఉన్నాయన్నారు. విశ్రాంతి అవసరమని చెప్పినట్లు ఆమె తెలిపారు.

పవన్‌తో ఫొటోల కోసం ఒత్తిడి చేయవద్దు

అభిమానులకు జనసేన విజ్ఞప్తి

సాక్షి, అమరావతి: జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నియోజకవర్గాల్లో పర్యటించే సమయంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఎవరూ కరచాలనాలు, ఫొటోల కోసం ఒత్తిడి చేయవద్దని జనసేన పార్టీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళగిరిలోని రాష్ట్ర పార్టీ కార్యాలయం శనివారం మీడియాకు ప్రకటన విడుదల చేసింది. శనివారం నుంచి పవన్ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిరాటంకంగా కొనసాగుతుందని ఊపిరితిత్తుల్లో నెమ్ము చేరి రోజూ ఏదో ఒక సమయంలో జ్వరంతో పవన్ బాధపడుతున్నారని తెలిపింది. పవన్ ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా క్రేన్‌తో గజమాలలు ఏర్పాటు చేయవద్దని, పూలు జల్లినప్పుడు ఆయన ముఖం మీద పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.

జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తాం

రాష్ట్రవ్యాప్త పర్యటనకు శ్రీకారం చుట్టిన నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్



మాట్లాడుతున్న పరిశపోగు శ్రీనివాసరావు

నెహ్రూనగర్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్రంలో సామాజిక న్యాయంతో కూడిన సుపరిపాలన అందిస్తున్నారని నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు వెల్లడించారు. మళ్లీ ఆయన ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో సామాజిక న్యాయం కొనసాగుతుందని తెలిపారు. నవ్యాంధ్ర ఎమ్మార్పీయస్ గుంటూరు జిల్లా విస్తృత స్థాయి సమావేశం శనివారం అంబేడ్కర్ భవన్‌లో జరిగింది. శ్రీనివాసరావు మాట్లాడుతూ మే 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా.. దళిత ద్రోహి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ఓటమే ధ్యేయంగా.. రాష్ట్ర వ్యాప్త పర్యటనకు శ్రీకారం చుట్టినట్లు పరిశపోగు శ్రీనివాసరావు ప్రకటించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మాదిగలకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా, తామెదుర్కొంటున్న అనేక సమస్యలపై న్యాయం చేయకపోగా అనేక అక్రమ కేసులతో మాదిగ జాతి సర్వనాశనాన్ని కోరుకున్నారని ఆరోపించారు. ఆ కేసులను జగన్ సీఎం అయ్యాకే ప్రత్యేక జీవో ద్వారా ఎత్తేసిన వాస్తవం కూడా అందరికీ తెలిసిందేనన్నారు. సుంకర నాని, ఆకాశ్, పరిశపోగు భరత్, గాలిముట్టు గురవయ్య, ధూపాటి అనిల్, దర్శనపు బాబు, పల్లెపోగు దేవా తదితరులు పాల్గొన్నారు.

మోసమే పవన్ బ్రాండ్

చంద్రబాబు నాయుడును సీఎంను చేయటమే పవన్ అజెండా

- జన సైనికులను, కాపు యువకులను చంద్రబాబుకు బానిసలుగా మార్చారు
- దానికి త్యాగం అని పేరు పెట్టి పవన్ కళ్యాణ్ భారీగా ప్యాకేజీ అందుకున్నారు
- జనసేనకు నాయకుడెవరు?.. త్వరలోనే టీడీపీలో జనసేన విలీనం
- ప్యాకేజీతో పవన్ కొన్న ఆస్తులు బయటపెట్టాలి.. లేదంటే నేనే చెబుతా
- పార్టీకి వచ్చిన విరాళాలు, ఖర్చులూ చెప్పాలి
- కౌలు రైతులను ఆదుకొనే పేరుతో వసూళ్లు చేశారు
- వైఎస్సార్‌సీపీ నేత పోతిన మహేష్



పటమట (విజయవాడ పశ్చిమ): మాయ మాటలు, మోసాలే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బ్రాండ్ అని వైఎస్సార్‌సీపీ నేత పోతిన మహేష్ చెప్పారు. ఆయన చేతిలో మోసపోయిన వారిలో తానూ ఉన్నానన్నారు. పవన్ మాటలు నమ్మి, జనసేన పార్టీ కోసం అహర్నిశలూ శ్రమించానని, చివరకు నిజం తెలుసుకొని ఆ పార్టీని వీడానని తెలిపారు. పవన్ జెండా, అజెండా రెండూ ప్యాకేజీ తీసుకొని చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయటమేనని చెప్పారు. బాబు పల్లకీ మోయటానికే జన సైనికులను, కాపు యువకులను బానిసలుగా మార్చారన్నారు. దానికి త్యాగం అని పేరు పెట్టి పవన్‌భారీగా ప్యాకేజీ అందుకున్నారని ఆరోపించారు. పోతిన మహేష్ శనివారం ఇక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. అసలు జనసేనకు నాయకుడెవరో చెప్పాలన్నారు. ఇటీవల జనసేన అభ్యర్థులతో టీడీపీ కార్యాలయం నుంచి చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారని, అందులో పవన్ కూడా ఉన్నారని ఎద్దేవా చేశారు. జనసేనను త్వరలో టీడీపీలో విలీనం చేస్తారని, ఎన్నికలు కాక ముందే ఆ ప్రక్రియ జరుగుతుందని చెప్పారు.

ఆస్తుల చిట్టా బయటపెట్టండి

రాజమండ్రి జైలులో ఉన్న చంద్రబాబుతో ములాఖత్ అయిన పవన్ బయటకు వచ్చి పొత్తును ప్రకటించారన్నారు. ఆ రోజు నుంచి ఇప్పటివరకూ పవన్ ఆయన పేరిట, బినామీల పేరుతో భారీగా ఆస్తులు కొన్నారని, ఆ ఆస్తుల చిట్టాను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే వాటిలో కొన్ని ఆధారాలు తన వద్ద ఉన్నాయని వాటిని తానే బయటపెడతానని చెప్పారు. జనసేన పార్టీకి ఎవరు ఎంత ఇచ్చారు, ఎంత ఖర్చు చేస్తున్నారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళగిరిలో స్థలం కొనడానికి పవన్‌కు డబ్బులు ఎక్కడి ఉంచి వచ్చాయో చెప్పాలన్నారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా పార్టీ ఎంత సేకరించిందో వెబ్‌సైట్‌లో పెట్టాలన్నారు. వాటితో పాటు కౌలు రైతులను ఆదుకొనే పేరుతో పవన్ రూ.5 కోట్లు మాత్రమే ఇచ్చి, విదేశాల నుంచి మరో రూ.15 కోట్లు సేకరించారన్నారు. గుంటూరు జిల్లా కాజ వద్ద ఉన్న దశావతారం దేవస్థానానికి మాత్రమే పవన్ ఎందుకు విరాళాలు ఇస్తున్నారో తెలపాలని అన్నారు. పార్టీ నేతలు నాగబాబు, రుక్మిణిలు ఉంటున్న మిడ్‌వ్యాలీలోని అపార్ట్‌మెంట్ల అద్దెలను పార్టీ నేత, టీ టైమ్ అధినేత ఉదయ్ శ్రీనివాసు, పార్టీ సెక్యూరిటీ సిబ్బంది జీతాలను మరో నేత చలమలశెట్టి నరసింహారావు చెల్లిస్తున్నారన్నారు.

'హరిహర వీరమల్లు'కు పవన్ బ్లాక్ మనీ

పవన్ తన బ్లాక్ మనీ మొత్తం హరిహర వీరమల్లు సినిమాకు పెడుతున్నారని అన్నారు. ఆ సినిమా అసలు నిర్మాత పవనే అని, వేరే పేరుతో తీస్తున్నారని, ఇందుకు తన వద్ద ఆధారాలు ఉన్నాయని చెప్పారు. పవన్‌పై నిర్మాత దిల్‌రాజు ఆదాయ పన్నుల శాఖకు ఫిర్యాదు చేసింది వాస్తవం కాదా చెప్పాలన్నారు. వాళ్ల కుటుంబంలో ఒకడైనప్పటికీ, అల్లు అర్జున్ గురించి ఎప్పుడైనా నాలుగు మంచి మాటలు చెప్పారా అని ప్రశ్నించారు. మాట్లాడితే బ్రాండ్ అనే పవన్ నిజమైన బ్రాండ్ అల్లు అర్జున్ అని గుర్తించాలన్నారు. సినిమా పరిశ్రమకు ఏం చేశారో కూడా పవన్ చెప్పాలన్నారు.

బినామీ పేరుతో నాదెండ్ల స్పోర్ట్స్ కారు

జనసేన నేత నాదెండ్ల మనోహర్ ఇద్దరు మాత్రమే కూర్చునే స్పోర్ట్స్ కారును బినామీ పేరుతో కొన్నారని, ఆ డబ్బు ఎవరిచ్చారో చెప్పాలన్నారు. అది హైదరాబాద్‌లో ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీ పార్కింగ్‌లో ఉందన్నారు. ప్రజలు నాదెండ్ల ఇచ్చే డబ్బులు తీసుకొని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

నా కష్టాన్ని రూ.30 కోట్లకు అమ్మేసుకున్నారు

జనసేన పార్టీ కోసం తాను చేసిన కష్టాన్ని ఇతరులకు రూ.30 కోట్లకు ఒకరికి అమ్మేసుకున్నారని మహేష్ ఆరోపించారు. అదే వ్యక్తి మరో రూ.10 కోట్లు టీడీపీకి చెల్లించారని తెలిసిందన్నారు. తన విలువను రూ.50 కోట్లకు వెలకట్టిన పవన్.. తనతోపాటు బీసీ వర్గాలను, చాలా చిన్న కులమైన తన కులాన్ని మోసం చేశారని దుయ్యబట్టారు. వీటిపై ఏ చర్చకైనా తాను సిద్ధమని ప్రకటించారు.

నన్ను ఓడించే యత్నాలు

పిఠాపురంలో వర్మతో కలసి పనిచేస్తా: పవన్



పవన్ మాట్లాడుతుండగానే ఖాళీ అయిన కుర్చీలు

మధురపూడి/కొత్తపల్లి: తనను పిఠాపురంలో ఓడించేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నారని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తూర్పు గోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కోరుకొండలో శనివారం రాత్రి నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. 65 లక్షల మంది కాపుల వివరాలు తీసుకుని కొందరికి కూడా కాపు నేస్తం వర్తింపజేయలేదన్నారు. కాపు రిజర్వేషన్లను నీరు గార్చేశారన్నారు. 38 కేసులున్న వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్నారని, కూటమి అధికారంలోకి వస్తే ప్రధానిని అడిగి జగన్ కోరుకున్న చోట ఎక్స్‌క్లూజివ్ జైలు పెట్టిస్తానంటూ పవన్ నోరు పారేసుకున్నారు. పోలవరం పూర్తి చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. ఈ ప్రాజెక్టును ఏటీఎంలా వాడేశారని కేంద్ర మంత్రి చెప్పారన్నారు. రాజానగరం నియోజకవర్గం స్కామ్‌లు, గంజాయి, ఇసుక దోపిడీ, బ్లేడ్ బ్యాచ్‌లకు అడ్డాగా మారిందన్నారు. ఇవన్నీ గొప్ప వ్యక్తి జక్కంపూడి రామ్మోహనరావు కుటుంబం నుంచి వచ్చిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కనుసన్నల్లో జరగడం బాధగా ఉందన్నారు. రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ అవినీతి ప్రభుత్వాన్ని కూలదోయాలన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం కొత్తపల్లిలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో కూడా పవన్ పాల్గొన్నారు. చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా కేక్ కోశారు. 'పిఠాపురంలో నేను పోటీ చేస్తున్నట్లు కాదు. ఈ పోటీలో వర్మ కూడా ఉన్నట్టే. నియోజకవర్గ అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తాం. మత్స్యకారుల సమస్యలపై వర్మతో చర్చిస్తా' అని పవన్ చెప్పారు.

జగన్ వెంటే ముస్లిం మైనారిటీలు

ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుడు జహీర్ అహ్మద్



మాట్లాడుతున్న జహీర్ అహ్మద్

ఎంవీపీకాలనీ (విశాఖ తూర్పు): రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీలంతా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉన్నారని ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుడు జహీర్ అహ్మద్ స్పష్టం చేశారు. దశాబ్దాలుగా ముస్లింల సంక్షేమానికి వైఎస్సార్ కుటుంబం అత్యధిక ప్రాధాన్యతనిచ్చిందన్నారు. శనివారం లాసన్స్ బే కాలనీలోని వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తొలిసారి ముస్లింల కష్టాలను తీర్చేందుకు వైఎస్సార్ రాష్ట్రంలో 4 శాతం రిజర్వేషన్లు అమలులోకి తేవడంతో ఉన్నత చదువులతో పాటు డాక్టర్లుగా, ఉన్నతాధికారులుగా ఎదిగారని తెలిపారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో రూ.2.4 లక్షల కోట్ల సంక్షేమం జరిగితే.. అందులో ముస్లింల కోసం రూ.23,175 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. 2014–19 మధ్య రాష్ట్రంలో ఒక్క ముస్లిం ఎమ్మెల్యే కూడా లేడని చెప్పారు. కానీ 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో నలుగురు ఎమ్మెల్యేలు, నలుగురు ఎమ్మెల్సీలు, ఇద్దరు మేయర్ మంత్రులు అయ్యారన్నారు. ఎన్నడూ బీజేపీతో పొత్తు పెట్టుకోనని గతంలో రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పిన టీడీపీ అధినేత చంద్రబాబు.. రాజకీయ లబ్ధి, స్వార్థం కోసం వారితో పొత్తు పెట్టుకున్నాడని ధ్వజమెత్తారు. మైనారిటీ సంఘం చైర్మన్ ఏవీ బాబా, విశాఖ ముస్లిం రౌండ్ టేబుల్ ప్రతినిధి మధుసుద్, మోనిజ్ పాల్గొన్నారు.

విద్యతోపాటు నైపుణ్యాభివృద్ధి అవసరం

ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్

తాడేపల్లిరూరల్: విద్యార్థులకు ఉత్తమమైన విద్యతోపాటు నైపుణ్యాల అభివృద్ధి కూడా అవసరమని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ చెప్పారు. తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ విశ్వవిద్యాలయంలో శనివారం నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ సక్సెస్ మీట్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టేలా విద్యార్థులు ప్లేస్‌మెంట్స్ సాధించడం గర్వకారణమని చెప్పారు. కేఎల్‌యూ చాన్సలర్ కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ 2024 ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో తమ యూనివర్సిటీలో 2,700 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని, ఇందులో 40 అంతర్జాతీయ ఉద్యోగాలు కాగా, 129 అంతర్జాతీయ ఇంటర్న్‌షిప్‌లు ఉన్నాయని వివరించారు. అత్యధిక ప్యాకేజీ న్యూటానిక్స్‌లో వార్షిక జీతం రూ.50.57 లక్షలని తెలిపారు. గూగుల్, మైక్రోసాఫ్ట్, సిస్కో, జేపీ మోర్గాన్, ఇంటెల్ వంటి అంతర్జాతీయ గ్లోబల్ దిగ్గజాలున్నాయని చెప్పారు. అమెజాన్ గ్లోబల్ మైల్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ మేనేజర్ కిరణ్ చలసాని మాట్లాడుతూ కేఎల్‌యూలో అధునాతన ల్యాబొరేటరీలున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరికి ఉన్నత అవకాశాలు లభించేలా వర్సిటీ అధ్యాపకులు కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం కేఎల్‌యూ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అత్యధిక వార్షిక ప్యాకేజీ పొందిన విద్యార్థులకు కిరణ్ చలసాని మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వీసీ డాక్టర్ పార్థసారథివర్మ, ప్రో వైస్ చాన్స్‌లర్ డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, స్టూడెంట్స్ ప్రోగ్రెషన్, నైపుణ్యాల అభివృద్ధి డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్, ప్లేస్‌మెంట్స్ విభాగం డీన్ డాక్టర్ ఎన్.బి.వి.ప్రసాద్, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వడగాడ్పుల తీవ్రత

- పలుచోట్ల 41–45 డిగ్రీల ఉష్ణోగ్రతలు
- మరో మూడురోజులు ఇదే పరిస్థితి
- నేడు, రేపు తేలికపాటి వర్షాలకు అవకాశం



సాక్షి, విశాఖపట్నం: రాష్ట్రంలో వడగాడ్పులు కొనసాగుతున్నాయి. పలు జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతూ జనాన్ని అవస్థల పాల్జేస్తున్నాయి. శనివారం 29 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 72 మండలాల్లో వడగాడ్పులు వీచాయి. పాలకొండ, వీరఘట్టం (పార్వతీపురం మన్యం జిల్లా), సూళ్లూరుపేట (తిరుపతి), వంగర (విజయనగరం)ల్లో 43.9 డిగ్రీలు, నింద్ర (చిత్తూరు) 43.6, వెంకటాచలం (ఎస్పీఎస్సార్ నెల్లూరు) 43.4 డిగ్రీల చొప్పున అధిక ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. ఆదివారం 45 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 197 మండలాల్లో వడగాడ్పులు, సోమవారం 70 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 116 మండలాల్లో వడగాడ్పులు వీస్తాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రానున్న మూడురోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు కొన్ని ప్రాంతాల్లో 43–46 డిగ్రీల మధ్య నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. పార్వతీపురం మన్యం, విజయనగరం, తూర్పు గోదావరి, కాకినాడ, గుంటూరు, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, శ్రీకాకుళం, వైఎస్సార్ జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలు, వడగాడ్పుల ప్రభావం ఉంటుందని వివరించింది. మరోవైపు దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి ఉత్తర తమిళనాడు వరకు సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. దీని ఫలితంగా ఆది, సోమవారాల్లో కోస్తాంధ్ర, రాయలసీమల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతోపాటు ఉరుములు, మెరుపులు వస్తాయని, కొన్నిచోట్ల పిడుగులు పడే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. అదే సమయంలో ఉక్కపోత, అసౌకర్య వాతావరణం కూడా కొనసాగుతుందని పేర్కొంది.



ప్రధాన నగరాలు, పట్టణాల్లో శనివారం నమోదైన ఉష్ణోగ్రతలు

నగరం/పట్టణం	గరిష్ఠం	కనిష్ఠం
తిరుపతి	46.0	25.0
రాజమహేంద్రవరం	43.0	26.0
ఏలూరు	43.0	26.0
రెంటచింతల	42.6	28.2
కడప	41.2	30.2
విజయనగరం	41.0	35.0
మార్కాపురం	41.0	28.0
నెల్లూరు	40.3	28.2
గుంటూరు	40.0	28.0
విజయవాడ	39.0	28.0
అనకాపల్లి	38.0	27.6
కర్నూలు	37.5	30.9
విశాఖపట్నం	36.2	28.2

'గ్యాస్' పవర్ తప్పదు

గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాల్లో పూర్తిస్థాయిలో ఉత్పత్తి జరపాలి

- ఎలక్ట్రిసిటీ యాక్ట్ – 2003 సెక్షన్ 11 ప్రకారం తాజా ఆదేశాలు
- మే 1 నుంచి జూన్ 30 వరకు ఈ ఆదేశాలు పాటించాలి
- 21 ఏళ్ల నాటి రూల్‌ని మళ్లీ అమల్లోకి తెచ్చిన కేంద్రం
- రాష్ట్రంలో ప్రస్తుతం 17 గ్యాస్ ఆధారిత పవర్ ప్లాంట్లు
- విజ్జేశ్వరం ప్లాంట్ మినహా మిగతావన్నీ ప్రైవేట్ ఆధీనంలోనే
- 7,217 మెగావాట్ల సామర్థ్యం ఉన్నా 20 శాతం మాత్రమే ఉత్పత్తి
- విద్యుత్ ఉత్పత్తికి గ్యాస్ కోసం కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ

సాక్షి, అమరావతి: ఈ వేసవిలో విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయిలో పెరగడంతో 21 ఏళ్ల నాటి రూల్‌ని కేంద్ర ప్రభుత్వం మళ్లీ అమల్లోకి తెచ్చింది. ఎలక్ట్రిసిటీ యాక్ట్ – 2003 లోని సెక్షన్ 11 ప్రకారం గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాల్లో పూర్తిస్థాయిలో ఉత్పత్తి జరపాలని అన్ని రాష్ట్రాల్లోని గ్యాస్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు తాజాగా ఆదేశాలు జారీ చేసింది. వచ్చే నెల 1 నుంచి జూన్ 30 వరకు ఈ ఆదేశాలు పాటించాల్సిందేనని స్పష్టం చేసింది. రెండేళ్ల క్రితం బొగ్గు సంక్షోభ సమయంలో ప్రత్యామ్నాయంగా నిలవాల్సిన గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్లాంట్లు అంతగా తోడ్పాటు అందించలేదు. కానీ ఇప్పుడు కేంద్రం ఆదేశాలు చట్ట ప్రకారం ఉండటంతో ఉత్పత్తి మొదలవుతుందనే ఆశలు చిగురిస్తున్నాయి.



ఏపీలోనే ఎక్కువ.. కానీ..

దేశవ్యాప్తంగా 31 గ్యాస్ ఆధారిత పవర్ ప్లాంట్లు ఉన్నప్పటికీ, చాలా ప్లాంట్లలో ఉత్పత్తి జరగడం లేదు. ఈ ప్లాంట్లలో 42 శాతం ఏపీలోనే ఉన్నాయి. రాష్ట్రంలో మొత్తం 17 ప్లాంట్లు ఉండగా, కొన్నింటిలో మాత్రమే అరకొరగా ఉత్పత్తి జరుగుతోంది. వీటిలో విజ్జేశ్వరం ప్లాంట్ మాత్రమే ప్రభుత్వ వాటాతో నడుస్తోంది. మిగిలినవన్నీ ప్రైవేటు సంస్థలవే. సామర్లకోటలో రిలయన్స్ ఆధ్వర్యంలో అనిల్ అంబానీ నిర్మించిన పవర్ ప్లాంట్ సామర్థ్యం 1,870 మెగావాట్లు. జీఎంఆర్, జీవీకే, ల్యాంకో వంటి సంస్థలు ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల్లో పవర్ ప్లాంట్లు స్థాపించాయి. కేజీ బేసిన్‌లో భారీ స్థాయిలో ఉన్న గ్యాస్ నిక్షేపాలను ఓఎన్జీసీ, గెయిల్ వంటి సంస్థలు వెలికితీసే పనిలో ఉన్నాయి. దీంతో గ్యాస్ ఆధారిత పవర్ ప్లాంట్లన్నీ ఈ ప్రాంతంలో వెలిశాయి. వీటి ద్వారా ఈ ప్లాంట్లకు భారీగా గ్యాస్ సరఫరా అవుతుందని భావించారు. కానీ అలా జరగలేదు. ప్రైవేటు పవర్ ప్లాంట్లలో తూర్పు గోదావరి జిల్లా వేమగిరి వద్ద ఉన్న జీఎంఆర్, జేగురుపాడు వద్దనున్న జీవీకే ప్లాంట్, కొండపల్లిలోని ల్యాంకో ప్లాంట్లు వంటివి ఉత్పత్తి ప్రారంభించాయి. అయితే ఒక్క ప్లాంటు కూడా పూర్తి సామర్థ్యం మేరకు ఉత్పత్తి చేయడంలేదు.

సీఎం జగన్ ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలో స్థాపించిన గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్లాంట్ల మొత్తం సామర్థ్యం 7,217 మెగావాట్లు. అందులో 20 శాతం మాత్రమే ఉత్పత్తి జరుగుతోంది. దేశవ్యాప్తంగా బొగ్గు కొరత ఏర్పడ్డ కారణంగా రాష్ట్రంలో థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి ఇబ్బంది కలిగింది. దీంతో గ్యాస్ ఆధారిత విద్యుత్ ఉత్పాదన పెంచాలని కొద్ది కాలం క్రితం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఈమేరకు ప్రధానికి లేఖ రాశారు. కేజీ బేసిన్‌లోని 2,300 మెగావాట్ల గ్యాస్ పవర్ ప్లాంట్లకు అవసరం మేరకు ఓఎన్జీసీ, రిలయన్స్ ద్వారా ఇంధనం అందించాలని ఆ లేఖలో కోరారు. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఉత్పత్తి అవుతున్న చమురు, సహజ వాయువులో స్థానిక ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన కేటాయింపులుండాలని చాలా కాలంగా డిమాండ్ ఉంది. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చమురు, సహజ వాయువులో రాయల్టీ కోసం కేంద్రానికి పలు లేఖలు కూడా రాశారు. ఆ తర్వాత మళ్లీ ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్ మాత్రమే ఈ అంశంపై దృష్టి సారించారు. ఇప్పుడు కేంద్రం ఇచ్చిన తాజా ఆదేశాలతో గ్యాస్ ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తికి కేటాయింపుల అంశం తెరపైకి వచ్చే అవకాశం ఉంది.

రికార్డు స్థాయిలో శ్రీవారి టీటీడీ ఖజానా



2023-24 ఆర్థిక సంవత్సరంలో డిపాజిట్ అయిన నగదు రూ.1,161 కోట్లు

- 1,031 కేజీల బంగారం డిపాజిట్
- ఐదేళ్లలో రికార్డు స్థాయిలో పెరిగిన టీటీడీ ఆదాయం
- మొత్తంగా రూ.18 వేల కోట్లకు చేరుకున్న డిపాజిట్లు
- 2018 నాటికి డిపాజిట్లపై ఏటా లభించే వడ్డీ రూ.750 కోట్లు
- ప్రస్తుతం రూ.1,200 కోట్లను దాటేసిన వడ్డీ

తిరుమల: తిరుమల శ్రీవారికి భక్తులు కానుకల రూపంలో సమర్పించుకుంటున్న నగదు, బంగారం ఏటేటా పెరుగుతోంది. అంతేస్థాయిలో టీటీడీ బ్యాంకుల్లో నగదు, బంగారాన్ని డిపాజిట్ చేస్తోంది. ఈ ఏడాది శ్రీవారి ఖజానాలో రికార్డు స్థాయిలో నగదు, బంగారం నిల్వలు డిపాజిట్ అయ్యాయి. 2023–24 ఆర్థిక సంవత్సరంలో రూ.1,161 కోట్ల నగదు డిపాజిట్ చేయగా.. 1,031 కేజీల బంగారాన్ని టీటీడీ డిపాజిట్ చేసింది. మరోవైపు టీటీడీ పాటిస్తున్న ఆర్థిక క్రమశిక్షణ చర్యల కారణంగా స్వామివారికి డిపాజిట్లపై వచ్చే ఆదాయం కూడా గణనీయంగా పెరిగింది.

పదేళ్లలో పెరుగుదల ఇలా..

2013లో టీటీడీ రూ.608 కోట్లను ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసింది. 2014లో రూ.970 కోట్లు, 2015లో రూ.961 కోట్లు, 2016లో రూ.1,153 కోట్లు, 2017లో రూ.774 కోట్లు, 2018లో రూ.501 కోట్లు, 2019లో రూ.285 కోట్లు, 2020లో రూ.753 కోట్లను వివిధ బ్యాంకల్లో టీటీడీ డిపాజిట్ చేసింది. కోవిడ్ కారణంగా 80 రోజులపాటు శ్రీవారి దర్శనాలను టీటీడీ పూర్తిగా నిలిపివేసింది. అనంతరం పరిమిత సంఖ్యలోనే భక్తులను దర్శనానికి అనుమతించినా.. 2021వ సంవత్సరంలో హుండీ ద్వారా రూ.1,351 కోట్లు ఆదాయం లభిస్తుందని అంచనా వేశారు. కానీ.. రూ.731 కోట్లు మాత్రమే లభించింది. ఈ పరిస్థితుల్లో 2021లో టీటీడీ రూ.270 కోట్లు మాత్రమే డిపాజిట్ చేయగలిగింది. 2022లో కూడా కోవిడ్ పరిస్థితులు కొనసాగిన దృష్ట్యా రూ.1,131 కోట్లు మాత్రమే హుండీ ద్వారా లభిస్తుందని అధికారులు అంచనా వేయగా.. ఆ అంచనాలు కూడా అందుకోలేక హుండీ ద్వారా రూ.933 కోట్లు ఆదాయం లభించింది. ఈ పరిస్థితుల్లో 2022లోనూ రూ.274 కోట్లను బ్యాంకులో డిపాజిట్ చేసింది. 2023లో రూ.757 కోట్లు బ్యాంకులో డిపాజిట్ చేయగా.. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి టీటీడీ చరిత్రలోనే అత్యధికంగా రూ.1,161 కోట్లను బ్యాంకులో టీటీడీ డిపాజిట్ చేయగలిగింది.

రూ.18 వేల కోట్లకు చేరుకున్న డిపాజిట్లు

టీటీడీ తాజాగా చేసిన డిపాజిట్లతో శ్రీవారికి బ్యాంకులో ఉన్న నగదు డిపాజిట్లు రూ.18 వేల కోట్లకు చేరుకున్నాయి. బంగారం నిల్వలు సైతం 11,329 కేజీలకు చేరుకున్నాయి. గడచిన ఐదేళ్లలో టీటీడీలో ఆర్థిక క్రమశిక్షణ పాటించడంతో 2018 నాటికి వడ్డీ ద్వారా వచ్చే ఆదాయం ఏడాదికి రూ.750 కోట్లకు పరిమితం కాగా.. ఇప్పుడు ఆ మొత్తం రూ.1,200 కోట్లను దాటేసింది. మరోవైపు శ్రీవాణి ట్రస్ట్‌కు వస్తున్న నిధులు సైతం నాలుగేళ్ల కాలంలో రూ.1,200 కోట్లు దాటేసింది.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794.

సాక్షి 2024
ఆదివారం
ఏప్రిల్, 21

జైత్రయాత్ర







గోదావరి తీరం.. ఉప్పొంగిన అభిమానం

జగన్ మళ్లీ సీఎం అయితేనే మాకు ఉజ్వల భవిష్యత్తు

మా ప్రాంత రూపురేఖలు మారాలంటే మళ్లీ జగనే సీఎం కావాలి

గోదావరి జిల్లాల్లో ప్రతి పది మందిలో ఎనిమిది మందిది ఇదే మాట

మంచి చేసిన సీఎం జగన్ వెంట నడుస్తున్న ప్రజానీకం

బస్సు యాత్రలో సీఎం జగన్‌కు బ్రహ్మారథం పట్టిన జనం

టీడీపీ, బీజేపీ, జనసేన వెన్నులో వణుకు పుట్టించిన రాజమహేంద్రవరం రోడ్ షో

గోదావరి జిల్లాల చరిత్రలో అతి పెద్దవిగా భీమవరం, అచ్చంపేట జంక్షన్ సభలు

వైఎస్సార్ సీపీకి ఈ ఎన్నికల్లో ఇంకా ఎక్కువ సీట్లు ఖాయమంటోన్న రాజకీయ పరిశీలకులు

గోదావరి జిల్లాల్లో జీవనాధారమైన వ్యవసాయాన్ని పండగలా మార్చిన సీఎం జగన్.. పరిశ్రమల స్థాపన కోసం కాకినాడ పోర్టు, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్‌తో సహా మౌలిక సదుపాయాలను భారీ ఎత్తున అభివృద్ధి చేస్తున్నారు. దాంతో భారీ ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయి. బలభద్రపురం వద్ద రూ.2,500 కోట్లతో కాస్టిక్ సోడా పరిశ్రమ, కాకినాడ ఎస్ఈజెడ్‌లో ఆసియాలోనే అతి పెద్ద పెన్సులిన్‌-జి తయారీ కేంద్రం, రాజమహేంద్రవరం సమీపంలో అసాగో బయో ఇథనాల్ పరిశ్రమ వంటివి ఎన్నో వచ్చాయి. దాంతో ఉపాధి అవకాశాలు భారీగా పెరిగాయి. జగన్ మళ్లీ సీఎం అయితేనే గోదావరి జిల్లాల రూపురేఖలు సమూలంగా మారతాయని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారు. సీఎం జగన్ బస్సు యాత్రకు పోటెత్తిన లక్షలాది మంది అందుకు నిదర్శనం. నేనెన్నడూ ఈ స్థాయి ప్రజా స్పందనను చూడలేదు.



- కొలేపల్లి శేషయ్య, రాజమహేంద్రవరం చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు, తూర్పుగోదావరి జిల్లా

వివరాలు IIIలో

రాష్ట్రంలో మహిళల తల రాతలు మార్చిన సీఎం జగన్

వివిధ పథకాల ద్వారా రూ.1,89,519.08 కోట్ల లబ్ధి

శక్తి స్వరూపిణి



బాబు హయాంలో

రుణాలు మాఫీ చేస్తానని చెప్పిన చంద్రబాబు.. మాట తప్పారు. సున్నావడ్డీ పథకం సైతం రద్దు చేశారు. దీంతో అప్పులు తడిసి మోపెడయ్యాయి. అప్పట్లో అక్కచెల్లెమ్మలే బ్యాంకులకు అపరాధపు వడ్డీతో సహా వేల కోట్ల రూపాయలు చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడింది. తద్వారా ఏ, బీ గ్రేడ్‌లలో ఉన్న సంఘాలు సీ, డీ గ్రేడ్‌లలోకి పడిపోయాయి. ఎన్‌పీఏ(రుణాలు సకాలంలో చెల్లించలేనివి)లు 18.36 శాతానికి చేరాయి.

జగన్ హయాంలో

తన పాదయాత్రలో పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మల కష్టాలు వైఎస్ జగన్ కళ్లారా చూశారు.. నేనున్నానని మాటిచ్చారు. ఇచ్చిన మాట మేరకు 2019లో అధికారంలోకి రాగానే ఆ మాట నిలుపుకున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల నాటికి రాష్ట్ర బ్యాంకర్ల సంఘం (ఎస్‌ఎల్‌బీసీ) వివరాల ప్రకారం మహిళల పేరిట పొదుపు సంఘాలలో ఉండే రూ.25,571 కోట్ల రుణాన్ని నాలుగు దఫాలుగా ప్రభుత్వమే నేరుగా మహిళల చేతికి అందజేసింది. మొత్తం 7,98,395 స్వయం సహాయక పొదుపు సంఘాల్లోని మొత్తం 78,94,169 మంది మహిళల పేరిట అప్పట్లో బ్యాంకుల్లో ఉన్న అప్పు మొత్తం వైఎస్ జగన్ ప్రభుత్వమే భరించింది. వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ సున్నా వడ్డీ ద్వారా లబ్ధి పొందిన అక్కచెల్లెమ్మల పొదుపు సంఘాలు తిరిగి క్రియాశీలకంగా మారాయి. నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ) 0.45 శాతానికి తగ్గాయి.


పూర్తి వివరాలు IVలో

ఈ మొత్తంతో పేద మహిళలు కొత్తగా వ్యాపారాలు, చిన్న పరిశ్రమల ఏర్పాటు

- ఐదేళ్లలో **18,37,568** మంది పేద మహిళలకు శాశ్వత జీవనోపాధి
- **54** శాతం మంది పొదుపు సంఘాల మహిళల ఆదాయాల్లో భారీగా పెరుగుదల
- **14,01,519** మంది మహిళల ఆదాయం ఏటా కనీసం లక్షకు పైగా పెరుగుదల
- మరో **31,04,314** మంది ఆదాయం రూ.60 వేలు-లక్ష మధ్య పెరుగుదల
- పెరిగిన ఆర్థిక పరపతి.. బ్యాంకుల ద్వారా రూ.**1.73** లక్షల కోట్ల రుణాలు
- ఐదేళ్ల క్రితం ఎక్కువ మంది ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల నుంచే రుణం
- ఇప్పుడు తక్కువ వడ్డీకే బ్యాంకుల నుంచి రుణాలు
- వడ్డీ రూపంలో ఒక్కో కుటుంబానికి రూ.**60** వేల దాకా ఆదా
- ఉపాధి అవకాశాలతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ మహిళలకు పెద్దపీట
- కేవలం సచివాలయాల ఉద్యోగాల భర్తీ ద్వారా **63,791** మంది మహిళలకు కొలువు
- కేబినెట్ నుంచి స్థానిక సంస్థల వరకు పదవుల్లోనూ సీఎం వైఎస్ జగన్ పెద్దపీట
- నామినేటెడ్ పదవులు, పనుల్లో 50 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం
- బాలికలు, మహిళల రక్షణ కోసం 'దిశ'

గుసగుస

ఎలాగబ్బా!



టీడీపీ అధినేత చంద్రబాబు జన్మదినాన ఆ పార్టీ శ్రేణుల్లో విచిత్రమైన చర్చ జరిగిందట. ఇంతకీ ఆ చర్చ దేనికంటారా? ప్రస్తుతం బాబు 75వ పడిలోకి వచ్చారు. 2029 నాటికి 80 ఏళ్లు వస్తాయి. అప్పుడు కూడా ఇదే విధమైన పోరాటం చేయాల్సి ఉంటుంది. ఇప్పుడున్న కాస్త ఓపికైనా ఐదేళ్ల తర్వాత ఉంటుందా? మీడియా పరంగా పార్టీకి అడ్డగోలుగా సహకరిస్తున్న రామోజీది కూడా బాబుకంటే ఘోరమైన పరిస్థితి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని పార్టీని నడపాలి. చినబాబు లోకేశ్‌ను బాబే మంగళగిరికి పరిమితం చేశారు. జూనియర్ ఎన్టీఆర్‌ను సైడ్ చేశారు. వియ్యంకుడు బాలకృష్ణను హిందూపురానికే కట్టడి చేశారు. దీంతో 2029 ఎన్నికల నాటికి పార్టీని కాపాడుకోవడం జరిగేనా? అంటూ.. ఈ ఎన్నికల్లో ఓటమి తప్పదన్న నమ్మకానికి వచ్చారట.

ఎక్కడ మా'లోకేశం'?



టీడీపీ మంగళగిరి అభ్యర్థి లోకేశ్ కోసం ఆ పార్టీ నాయకులు వెతుకులాడుతున్నారు. నామినేషన్ పత్రాలను కూడా తన తరఫున వేరే వారితో పంపించేంత బిజీ చినబాబుకు ఏముందబ్బా? అంటూ చెవులు కొరుక్కుంటున్నారు. మిత్రపక్షాలైన జనసేన, బీజేపీ నేతలు మాత్రం లోకేశ్‌కు ఓటమి భయం పట్టుకుందంటున్నారు. ప్రచారం చేసి పరువు పోగొట్టుకునే కంటే.. ప్రచారానికి దూరంగా ఉంటే.. రేపు ఓటమి తర్వాత నెపం స్థానిక కేడర్‌పై నెట్టేయవచ్చనే.. ఇలా చేస్తున్నట్లు గుసగుసలు పోతున్నారు. లోకేశ్ తన చేతుల మీదుగా నామినేషన్ వేస్తే ఓటమి ఖాయమని ఎవరో సిద్ధాంతి చెప్పారట. దీంతో భయపడి నామినేషన్‌కే రాని లోకేశ్‌ను నమ్ముకుని మోసపోయే కంటే, స్థానికురాలైన లావణ్యను గెలిపించుకుంటే మేలని నియోజకవర్గ ప్రజలు బహిరంగంగానే చెబుతున్నారు.

ఫస్ట్ ఆఫ్..

నేను గుంటూరులోనే పుట్టాను..
నేను పల్నాడులో పుట్టానని మర్చిపోకండీ..
బాపట్లలో పుట్టినోడ్నిరా నేను..
నేను చిన్నప్పుడు చీరాలలో పెరిగినోడ్ని..
ఒంగోలు గోపాలనగరం
వీధి బడిలో చదువుకున్నానురా నేను..
సిద్ధవటాన్ని చూసి అనుకుంటున్నా..
ఇక్కడ నేను పుట్టి ఉంటే ఎలా ఉండేదో అని..
గాజువాక నాకు జన్మస్థానం వంటిది..
భీమవరం నాకు పుట్టిల్లులాంటిది..
పిఠాపురం గురించి విన్నప్పుడల్లా
ఇక్కడ పుట్టి ఉంటే బాగుండేదనిపించింది..
(కట్ చేస్తే..)
చివరకు నేను ఎక్కడ పుట్టానో
నాకు సరిగ్గా గుర్తులేదు..

సెకండాఫ్..

చదువంటే నాకు ఇష్టం.. టెన్త్.. ముక్కీ మూలిగి
గ్రేస్ మార్కులతో పాసయ్యాను..
నేను.. చదువు బై చాయిస్ ఆపేశాను..
నెల్లూరు వీఆర్ కాలేజీలో సీటు ఇవ్వలేదు
సీఈసీ ఇచ్చారు. కానీ నాకు ఎంపీసీ ఇష్టం..
పదో తరగతిలో మార్కులు సరిగా రాక
నేను ఇంటర్‌లో ఎంఈసీ తీసుకున్నాను..
ఇంటర్ చదువుతున్నప్పుడు నా ఫ్రెండ్స్‌తో కలిసి
ఎంపీసీ ట్యూషన్‌కని వినయ్‌బాబు దగ్గరికి వెళ్లేవాడిని..
ఇంగ్లిష్ నాకిష్టం.. కానీ నాకు ఇంగ్లిష్ రాదు..
అందుకే ఇంటర్ ఫెయిలయ్యాను..
నెల్లూరులో సెవెన్త్ గ్రేడ్‌లో నేను ఇంగ్లిష్ స్కూల్ ఫస్ట్..
విసుగొచ్చి.. ఇంటర్‌తోనే చదువు ఆపేశాను..
ఎలక్ట్రానిక్ డిప్లమా చేయడానికి ట్రై చేశాను..
కంప్యూటర్ సైన్స్ డిప్లమా చేశాను.. ఆటో క్యాడ్ చేశాను..
డాక్టర్ అవ్వాలనుకొని అన్నీ ట్రై చేశాను..
ఇప్పటి దాకా రెండు లక్షల పుస్తకాలు చదివాను.
(కట్ చేస్తే..)
టీచర్లు చెప్పే చదువు నాకు నచ్చలేదు.
అందుకే నేను పెద్దగా చదువుకోలేదు..

క్లైమాక్స్..

టీడీపీ వాళ్లు ఏమంటారు.. 10, 15 సీట్లు కుక్క బిస్కెట్లు పడేసినట్లు పడేస్తే.. జనసేన నాయకులు పడి ఉంటారు అని టీడీపీ వాళ్లంటారు. మీరు పడేస్తే మేం పడుంటామా? మేమిస్తాం.. మీరు తీసుకోండి.. ఎన్ని కావాలో తీసుకోండి.. తెలుగుదేశం నాయకుల్ని సీఎం చేయడానికి జనసేన లేదు.. (కట్ చేస్తే..) 2019లో 10 సీట్లు అయినా గెలిచి ఉంటే.. నేను ఎక్కువ డిమాండ్ చేసేందుకు అవకాశం ఉండేది. కానీ.. అది జరగలేదు.. ఈసారి తక్కువ స్థానాలతో పొత్తు పెట్టుకుంటున్నాం. అయినా మనకు వాళ్లు ఎక్కువ సీట్లు ఇస్తే మనం ఏజెంట్లను పెట్టుకోగలమా? వెంట తిప్పుకున్నోళ్లకు భోజనాలు, టీలు, టిఫిన్‌ల మాటేమిటి? అసలు మన బలం ఎంత? ఇవన్నీ ఆలోచించే.. మన వాళ్లకు ఇబ్బందులు ఉండకుండా అడుగులు ముందుకేస్తున్నా.

- వివరాలు IIIలో



ఆ తిక్కకు లెక్కే లేదు!

బుర్రకు.. బుద్ధికి లింకు లేదు

వెండి తెరపై ఈలలు వేయించుకున్న పవన్..

రాజకీయ తెరపై మాత్రం కామెడీ

కేఏ పాల్‌ని మించిపోయేలా మాటల కోటలు

నమ్ముకున్నోళ్లను నట్టేట ముంచి బాబు కోసం శ్రమ

మనకు బలం లేదంటూ 'పచ్చ' పార్టీకి దాసోహం

జనసేనాధిపతి తీరుపై అభిమానుల్లో ఆగ్రహం

అసెంబ్లీలోకి వెళ్లే పరిస్థితి లేనేలేదంటూ పందేలు

అక్రమాలకు తాతయ్య

ఎన్టీఆర్ జిల్లాలో
ఆ మాజీ ఎమ్మెల్యే దందాలెన్నో!

- గత ప్రభుత్వ హయాంలో చేతివాటం
- ప్రతి పనిలోనూ వాటా వసూలు
- రేషన్, గుట్కా వ్యాపారానికి అండదండలు
- విలువైన భూములూ కొల్లగొట్టేశారు
- యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా
- సెటిల్‌మెంట్లలో సోదరుడి పాత్రే కీలకం



సాక్షి, టాస్క్‌ఫోర్స్: గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే సాగించిన అరాచకాలెన్నో.. రేషన్ బియ్యం, గుట్కా అక్రమ రవాణాలో కీలకంగా వ్యవహరించారు. తెలంగాణ సరిహద్దు కావడంతో అప్పటి ఎమ్మెల్యే అనుచరులు చెలరేగిపోయారు. రేషన్ బియ్యాన్ని సేకరించి ప్రత్యేక వాహనాల్లో ఒక చోట డంప్ చేసేవారు. నెలలో కనీసం 20 లోడుల బియ్యం రవాణా చేసేవారు. ఒక్కో లోడుకు రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు సంపాదించేవారు. గుట్కా విక్రయాలకూ మాజీ ఎమ్మెల్యే అండగా నిలిచారు. ఐదేళ్ల కాలంలో రూ.100 కోట్లకుపైగా గుట్కా వ్యాపారం సాగించినట్లు అంచనా.

గృహ నిర్మాణ పనుల్లోనూ దోపిడీ

నియోజకవర్గ కేంద్రంలో మొత్తం 3,424 ప్లాట్ల నిర్మాణాన్ని గత ప్రభుత్వంలో చేపట్టారు. రూ.236.19 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణాలు ప్రారంభించారు. సాధారణంగా చదరపు అడుగుకు రూ.వెయ్యితో ఇల్లు చక్కగా కట్టుకోవచ్చు. కానీ చ.అ.కు రూ.1,928 చొప్పున ఖర్చు చేశారు. ఎలాంటి కష్టం లేకుండా చ.అ.కు రూ.928 పెంచి కాంట్రాక్టరు, మాజీ ఎమ్మెల్యే వాటాలు పంచుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి.

- ఓ ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ కంపెనీ కోసం అప్పటి ప్రభుత్వ పెద్ద వియ్యంకుడి అల్లుడికి భూమిని కేటాయించాలని ప్రతిపాదనలు పంపగా 498.93 ఎకరాలను కారుచౌకగా అప్పటి ప్రభుత్వం ధారాదత్తం చేసింది. ఎకరం రూ.60 లక్షలు పలికే భూమికి రూ.లక్ష వంతున ఇచ్చారని ఆరోపణలు ఉన్నాయి. **అలాగే వజినేపల్లి** గ్రామ పరిధిలో అటవీ**భూమినీ మాజీ** ఎమ్మెల్యే తన భూమిలో **కలిపేసుకు**న్నారని విమర్శలు వచ్చాయి. ఈ మాజీ ఎమ్మెల్యే సోద**రుడే** కీలకమైన సెటిల్‌మెంట్లు, దందాలు నడిపేవాడు. పలు కేసుల్లోనూ ఆయన నిందితుడిగా ఉన్నాడు. గంజాయి అమ్మకాల్లోనూ ఎమ్మెల్యే సోదరుల పాత్ర ఉంది.

ఇసుకలోనూ బొక్కేశారు


మున్నేరు నుంచి ఇసుక అక్రమ రవాణా మాజీ ఎమ్మెల్యే కనుసన్నల్లో యథేచ్ఛగా సాగింది. 'తమ్ముళ్లు' రూపాయి పెట్టుబడి లేకుండా రూ.లక్షలు సంపాదించారు. రోజుకు 100 నుంచి 200 ట్రక్కులకుపైగా కృష్ణానదీ ఇసుకను అక్రమంగా రవాణా చేశారు. మేజర్ కాలువ సిమెంట్ లైనింగ్ పనుల్లోనూ అప్పటి ఎమ్మెల్యే చాకచక్యం ప్రదర్శించారు. ఆన్‌లైన్ టెండర్లు వేయకుండా బాక్స్ టెండర్లు వేసేలా చక్రం తిప్పారు. బినామీల ద్వారా రూ.25 కోట్లు స్వాహా చేశారు. పనులు నాసిరకంగా జరగడంతో లైనింగ్ వేసిన కొద్దిరోజులకే కాలువలో పగుళ్లు వచ్చాయి.

కేసుల వివరాలు

ఎన్ని అరాచకాలు చేసినా **మాజీ** ఎమ్మెల్యేపై కేసులు లేవు. **తన అధికా**రాన్ని అడ్డుపెట్టుకుని కేసులు లేకు**ండా చూసు**కున్నారు. పోలీసులను తన గ్రిప్‌లో **పెట్టుకున్నారనే ఆరో**పణలు ఉన్నాయి. ఆయన సోదరుడు 2009లో పెనుగంచిప్రోలు మండలం నవాబు పేట గ్రామానికి చెందిన ఓ నాయకుడి హత్యకేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్నారు. ఈయనపై సెక్షన్ 302, 146, 147, 148, 149, 120/బి ప్రకారం కేసు నమోదు చేశారు. అయితే అప్పటి ప్రభుత్వంలోని ముఖ్యనేత సామాజికవర్గానికి చెందిన వ్యక్తి కావడంతో ఆ పరిచయాలు ఉపయోగించి కేసును కొట్టివేయించుకున్నారు. మహిళలపై అసభ్య ప్రవర్తన ఆరోపణలు కూడా ఉన్నాయి. అధికారాన్ని అడ్డుపెట్టుకుని స్త్రీలను లోబరుచుకుని మోసం చేస్తారనే విమర్శలు తీవ్రంగా ఉన్నాయి.

II **సాక్షి జాతీయం ఎలక్షన్ 2024**

ఆదివారం ఏప్రిల్, 21



కన్నడ నాడి పట్టేదెవరో!

గత ఎన్నికల్లో బీజేపీ క్లీన్‌స్వీప్

ఈసారి కాంగ్రెస్ గట్టిపోటీ • సర్వేల మొగ్గు కమలనాథులకే

దేశంలో కీలక ఐటీ హబ్‌గా ఆర్థికాభివృద్ధిలో దూసుకెళ్తున్న దక్షిణాది రాష్ట్రం కర్ణాటక. ఇక్కడ రాజకీయాలు నాటకీయంగా మారుతుంటాయి. ఒకప్పుడు జనతాదళ్ (ఎస్) వంటి ప్రాంతీయ పార్టీల హవా సాగిన ఈ రాష్ట్రాన్ని జాతీయ పార్టీలు పూర్తిగా గుప్పెట పట్టాయి. కొన్నేళ్లుగా రాజకీయాలు కాంగ్రెస్, బీజేపీ కూటముల మధ్యే నడుస్తున్నాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో క్లీన్‌స్వీప్ చేసిన కాషాయదళానికి కాంగ్రెస్ గట్టి పోటీ ఇస్తోంది... - సాక్షి, నేషనల్ డెస్క్

లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో కన్నడిగుల ఓటింగ్ ధోరణి భిన్నంగా ఉంటుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 300 సీట్ల మైలురాయిని అధిగమించడంలో దన్నుగా నిలిచిన రాష్ట్రాల్లో కర్ణాటక ఒకటి. మొత్తం 28 స్థానాల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసి ఏకంగా 25 సీట్లతో స్వీప్ చేసింది. యూపీఏ కూటమిగా పోటీ చేసిన కాంగ్రెస్, జేడీఎస్ చెరో స్థానంతో పూర్తిగా చతికిలపడ్డాయి. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం కాంగ్రెస్ విజయం సాధించడం విశేషం. రామకృష్ణ హెగ్డే నేతృత్వంలోని జనతా పార్టీ కాలం నుంచీ కర్నాటకలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే ట్రెండ్ కొనసాగుతోంది. 1984 లోక్‌సభ ఎన్నికల్లో ఘోర పరాభవం చవిచూసిన జనతా కొన్ని నెలలకే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో స్పష్టమైన మెజారిటీ సాధించింది. గడిచిన నాలుగు దఫాల్లో కూడా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఫలితాలు భిన్నంగానే వచ్చాయి.

కుల రాజకీయాలు...

కన్నడనాట రాజకీయాలు కులాలతో పెనవేసుకున్నాయి. అభ్యర్థుల బలాబలాలు, పార్టీ సామర్థ్యాలతో పాటు కులాలు కూడా గెలుపోటముల్లో కీలక పాత్ర పోషిస్తాయి. ఇందులో శివారాధకులైన లింగాయత్‌లను ప్రధానంగా చెప్పుకోవాలి. కర్ణాటకలో ఓబీసీ జాబితాలో ఉన్న లింగాయత్‌లకు 17% ఓటు బ్యాంకుంది. దక్షిణాదిన తొలిసారి బీజేపీకి అధికారం సాధించిపెట్టిన బీఎస్ యడ్యూరప్పది లింగాయత్ సామాజికవర్గమే. దాంతో వారి మద్దతు బీజేపీకి పుష్కలంగానే ఉంటుంది. రాష్ట్ర బీజేపీలో మరో కీలక నాయకుడు బసవరాజ్ బొమ్మై కూడా లింగాయత్ కులానికి చెందిన వ్యక్తే. అందుకే కాంగ్రెస్‌ను లింగాయత్ వ్యతిరేక పార్టీగా బీజేపీ చిత్రీకరిస్తుంటుంది. ముస్లింల 4% ఓబీసీ రిజర్వేషన్ కోటాను గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు బసవరాజ్ బొమ్మై సర్కారు రద్దు చేసి వాటిని లింగాయత్, వొక్కలిగలకు చెరో 2% చొప్పున పంచడం తెలిసిందే. అయితే గతేడాది అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రముఖ లింగాయత్ నేత, మాజీ సీఎం జగదీశ్ షెట్టర్ బీజేపీ నుంచి కాంగ్రెస్‌లోకి దూకడం ఆ పార్టీకి బాగానే కలిసొచ్చింది. ఇక వొక్కలిగ సామాజిక వర్గానికి రాష్ట్రంలో 14 శాతం ఓటు బ్యాంకుంది. ఇదే సామాజిక వర్గానికి చెందిన మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ పార్టీ జనతాదళ్(ఎస్) ఈ ఓటు బ్యాంకును ఇప్పటికీ నియంత్రిస్తోంది. ఓల్డ్–మైసూరు ప్రాంతంలో ప్రాబల్యము ఉన్న వొక్కలిగల ఓట్లపై దృష్టి సారించిన బీజేపీ ఈసారి జేడీ(ఎస్)తో పొత్తు పెట్టుకుంది. కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్‌ది ఇదే సామాజికవర్గం. గత ఎన్నికల డేటాను పరిశీలిస్తే వొక్కలిగ ఓటు బ్యాంకును జేడీ(ఎస్), కాంగ్రెసే పంచుకుంటున్నాయి. తాము అధికారంలోకి వస్తే ముస్లింలకు 4 శాతం కోటాను పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. దీంతో వాళ్ల ఓటు బ్యాంకు తమవైపేనని భావిస్తోంది. ఇక ఓబీసీ కమ్యూనిటీకి చెందిన కురబలు రాష్ట్రంలో 9 శాతం దాకా ఉన్నారు. వీరు చాలా నియోజకవర్గాల్లో ప్రభావం చూపగలరు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యది ఇదే కులం కావడం ఈసారి తమకు కలిసొస్తుందని కాంగ్రెస్ భావిస్తోంది. 1977లో కోల్పోయిన తమ గిరిజన గుర్తింపును పునరుద్ధరించాలనేది కురబల ప్రధాన డిమాండ్. జనాభాలో 24 శాతం వాటా ఉన్న దళిత, గిరిజన ఓట్లను ఆకట్టుకునేందుకు అన్ని పార్టీలూ తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి.



పోలింగ్ తేదీలు ఏప్రిల్ 26, మే 7

సర్వేలు ఏం చెబుతున్నాయి...

గత ఎన్నికల మాదిరిగానే ఈసారీ కర్నాటక లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీదే హవా అని ఒపీనియన్ పోల్స్ లెక్కలేస్తున్నాయి. ఎన్డీఏ కూటమిలో బీజేపీకి 22, జేడీఎస్‌కు 2 సీట్లు వస్తాయని కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి 4 సీట్లకు పరిమితం అవుతుందని మెజారిటీ సర్వేల అంచనా.

బీజేపీ పట్టు నిలుపుకుంటుందా?

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూసిన బీజేపీ లోకసభ పోరులో మాత్రం పైచేయి సాధించాలని పట్టుదలగా ఉంది. ఇందులో భాగంగా హెచ్‌డీ కుమారస్వామి నేతృత్వంలోని జేడీ(ఎస్)తో ముందుగానే పొత్తు పెట్టుకుంది. మోదీ ఫ్యాక్టర్, కాంగ్రెస్ సర్కారు అవినీతి, అభివృద్ధి అజెండా, అయోధ్య రామమందిరం... ఈ నాలుగింటిని ప్రచారాస్త్రాలుగా మలచుకుంది. జేడీ(ఎస్)కు మూడు సీట్లతో సరిపెట్టి బీజేపీ 25 చోట్ల పోటీ చేస్తోంది. జేడీ(ఎస్) 3 స్థానాల్లో రెండింట దేవెగౌడ కుటుంబమే పోటీ చేస్తోంది. మండ్యలో కుమారస్వామి, హసన్ నుంచి దేవెగౌడ మనవడు ప్రజ్వల్ రేవణ్ణ బరిలో ఉన్నారు. జగదీశ్ షెట్టర్ మళ్లీ కమలం గూటికి తిరిగొచ్చి బెళగావి నుంచి పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లో మండ్య నుంచి ఇండిపెండెంట్‌గా గెలిచిన ప్రముఖ నటి సుమలతా అంబరీశ్ బీజేపీలో చేరినా ఈసారి పోటీ నుంచి వైదొలగి కుమారస్వామికి మద్దతిస్తున్నారు. మైసూర్ ఎంపీ సీటు ఈసారి దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతోంది. బీజేపీ సిట్టింగ్ ఎంపీ ప్రతాప్ సిన్హాను పక్కనబెట్టి మైసూరు రాజకుటుంబ వారసుడు యదువీర్ కృష్ణదత్త చామరాజ వడయార్‌ను బరిలో దించింది. ఇది సీఎం సిద్ధరామయ్య సొంత జిల్లా. దాంతో కాంగ్రెస్ అభ్యర్థి ఎం.లక్ష్మణ్ విజయాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఆయన తీవ్రంగా కష్టపడుతున్నారు. బెంగళూరు సౌత్‌లో బీజేపీ యువ నేత, సిట్టింగ్ ఎంపీ తేజస్వి సూర్యకు కాంగ్రెస్ అభ్యర్థి సౌమ్యా రెడ్డి గట్టి పోటీ ఇస్తున్నారు. సీనియర్లకు షాకిస్తూ రాష్ట్ర బీజేపీ పగ్గాలు దక్కించుకున్న యడ్యూరప్ప కుమారుడు బీవై విజయేంద్ర (ప్రస్తుతం ఎమ్మెల్యే)) ప్రచారంలో దూసుకెళ్తున్నారు.

కాంగ్రెస్ 'లోకల్' ఫోకస్...

తమ గత మిత్రపక్షం జేడీ(ఎస్) కాషాయదళం పంచన చేరడంతో కాంగ్రెస్ పార్టీ ఈసారి ఒంటరి పోరు చేస్తోంది. లోకల్ అంశాలకే ప్రాధాన్యమిస్తోంది. రాష్ట్రంపై కేంద్రం వివక్ష చూపుతోందని సీఎం సిద్ధరామయ్య ప్రధానంగా ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రచారంలో దీన్నే కీలకంగా చేసుకుంటోంది. మోదీ సర్కారు రాష్ట్రానికి చేసిందేమీ లేదంటూ ఖాళీ 'చెంబు'లతో ప్రకటనలు కుమ్మరిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల విజయంలో కీలకపాత్ర పోషించిన 5 గ్యారంటీలను కూడా కాంగ్రెస్ ప్రచారాస్త్రంగా మలచుకుంటోంది. కుల గణన, రైతులకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత, 6 న్యాయాలు, 25 గ్యారంటీలతో కూడిన జాతీయ మేనిఫెస్టోను కూడా ప్రజల్లోకి తీసుకెళ్తోంది. మోదీ పాలనలో నిరుద్యోగం, కార్పొరేట్లకు అనుచిత లబ్ధి వంటివాటిని రాహుల్ గాంధీ ప్రచారంలో ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు.

కేరళ ప్రచారంలో... బెంగళూరు ట్రాఫిక్ లొల్లి!

బెంగళూరు ట్రాఫిక్ ఏమిటి, కేరళలో ఎన్నికల ప్రచారంలో హాట్ టాపిక్‌గా మారడం ఏమిటి అనుకుంటున్నారా?! కేరళ రాజధాని తిరువనంతపురం లోక్‌సభ స్థానంలో ఈసారి హోరాహోరీ నెలకొంది. కాంగ్రెస్ నుంచి సిటింగ్ ఎంపీ శశిథరూర్ హ్యాట్రిక్ కోసం ప్రయత్నిస్తున్నారు. కానీ బీజేపీ తరఫున కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ రూపంలో బలమైన అభ్యర్థి బరిలో ఉన్నారు. దాంతో ఆయన్ను దెబ్బకొట్టే ప్రయత్నాల్లో భాగంగా బెంగళూర్ ట్రాఫిక్ అంశాన్ని కాంగ్రెస్ వ్యూహాత్మకంగా ప్రచారంలోకి తీసుకొస్తోంది! బెంగళూరు ట్రాఫిక్ సమస్యలు దేశమంతటా ఫేమసే. దాన్ని బూచిగా చూపించి తిరువనంతపురం ఓటర్లను



తమవైపు ఆకర్షించేలా కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తోంది. ముఖ్యంగా బెంగళూరు ఎయిర్‌పోర్ట్ రోడ్డులో హెబ్బాల్ నుంచి ఎంజీ రోడ్ దాకా కేవలం ఏడు కిలో మీటర్ల ప్రయాణానికి గంటకు పైగా పట్టడం పరిపాటి. దీనివల్ల నిత్యం వందలాది మంది సకాలంలో విమానాశ్రయానికి చేరుకోలేకపోతుంటారు కూడా. దీనికి పరిష్కారంగా సిద్దరామయ్య సర్కారు రూ.1,300 కోట్లతో 6.7 కిలో మీటర్ల పొడవున స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణాన్ని 2016లో ప్రతిపాదించినా అది పట్టాలెక్కలేదు. రాజీవ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలోని 'నమ్మ బెంగళూరు ఫౌండేషన్' సంస్థ దుష్ప్రచారమే ఈ ప్రాజెక్టు అటకెక్కేందుకు కారణమని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. తిరువనంతపురంలో ఇదే విషయాన్ని జోరుగా ప్రచారం చేస్తోంది. బెంగళూరు వంటి ఐటీ హబ్‌లో అత్యంత ముఖ్యమైన ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి జరిగిన ప్రయత్నాలను అడ్డుకున్న వ్యక్తి తిరువంతపురంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఏం చేస్తారంటూ ప్రశ్నిస్తోంది.

- సాక్షి, నేషనల్ డెస్క్

కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో వెయిటింగ్ సీఎం, కాబోయే సీఎం, సూపర్ సీఎం, షాడో సీఎం... ఇలా చాలామంది సీఎంలున్నారు. మరొకరేమో అధిష్టానికి నిధులు సమకూర్చేందుకు ఢిల్లీలో కూర్చున్న కలెక్షన్ మంత్రి. వీళ్లంతా కలిసి ప్రభుత్వాన్ని నడపడానికి కూడా సొమ్ము లేకుండా నిధులన్నీ నొక్కేశారు.



- శివమొగ్గ ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోదీ

బీజేపీలో అసమ్మతి నేతలు తిరుగుబాటు చేసి రోడ్లపై కొట్టుకుంటున్నారు. రెబెల్స్‌పై చర్యలు తీసుకోవడం చేతకాని ప్రధాని మీరు. నేను మీలా బలహీనున్ని కాదు. మా పార్టీలో సూపర్, షాడో సీఎంలు ఎవరూ లేరు. ఉన్నది ఒకరే బలమైన సీఎం.



- మోదీకి సీఎం సిద్ధరామయ్య కౌంటర్

ఎలక్టోరల్ బాండ్లు ప్రపంచంలోనే అతిపెద్ద స్కాం. అవి అక్రమమని సుప్రీంకోర్టే తేల్చింది. అయినా వాటిని మోదీ సమర్థించుకుంటున్నారు. ప్రభుత్వం నుంచి కాంట్రాక్టుల లబ్ధి పొందిన వారే బీజేపీకి ఈ బాండ్ల రూపంలో భారీగా ముడుపులు కుమ్మరించారు. వారిపై సీబీఐ, ఈడీ దర్యాప్తులు, కేసులూ మాయమయ్యాయి.




- మాండ్య సభలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వమంతా వారసులమయం! అలాంటి పార్టీ నాది వారసత్వ కోటా అనడం హాస్యాస్పదం. నాకు పదవి ప్రతిభ, పనితీరు ఆధారంగా దక్కింది. ఈ ఎన్నికల్లో బీజేపీకి ఘనవిజయం కట్టబెట్టడమే గాక కర్నాటకలో బీజేపీని మళ్లీ తిరుగులేని శక్తిగా నిలిపి కాంగ్రెస్ విమర్శలకు చేతలతో బదులిస్తా.



- కర్నాటక బీజేపీ చీఫ్ బీవై విజయేంద్ర

తొలి సంకీర్ణం



• వీపీ సింగ్

కొలువుదీరిన నేషనల్ ఫ్రంట్ సర్కారు

బీజేపీ, సీపీఎం బయటి నుంచి మద్దతు

11 నెలలకే వీపీ సింగ్ ప్రభుత్వ పతనం

రెండేళ్లకే లోక్‌సభకు మళ్లీ ఎన్నికలు

ఐటీ, టెలికం అభివృద్ధి, పరిశ్రమల ఆధునీకరణ, పేదరిక నిర్మూలన, ఆర్థిక వృద్ధి, మెరుగైన విద్య... ఇలా పలు రంగాల్లో రాజీవ్ సర్కారు చెప్పకోదగ్గ కృషి చేసినా 1989 లోక్‌సభ ఎన్నికల నాటికి ఎన్నో అంశాలు ప్రతికూలంగా పరిణమించాయి. ఐదేళ్ల పాలనపై జనం అసంతృప్తికి విపక్షాల ఐక్యత తోడైంది. ఫలితంగా కాంగ్రెస్ గద్దె దిగి కేంద్రంలో తొలి సంకీర్ణ సర్కారు ఏర్పాటైంది. అలా తొమ్మిదో లోక్‌సభ ఎన్నికలు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయాయి.

- సాక్షి, నేషనల్ డెస్క్

తొమ్మిదో లోక్‌సభలో పార్టీల బలాబలాలు (మొత్తం స్థానాలు 525)

పార్టీ	స్థానాలు
కాంగ్రెస్	197
జనతాదళ్	143
బీజేపీ	85
సీపీఎం	33
సీపీఐ	12
అన్నాడీఎంకే	11
ఇతరులు	32
స్వతంత్రులు	12

గతం

విశేషాలు...

- 1989 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఉత్తరాది రిక్త హస్తం చూపితే దక్షిణాదే ఆదుకుంది. పార్టీకి ఏపీలో ఏకంగా 39, కర్ణాటక, తమిళనాడుల్లో చెరో 27, కేరళలో 14 స్థానాలు దక్కాయి.
- తొమ్మిదో లోక్‌సభలో ఏకంగా 275 మంది తొలిసారి నెగ్గినవారే!
- వీపీ సింగ్, చంద్రశేఖర్ హయాంలో పంజాబ్, జమ్మూ కశ్మీర్లో పరిస్థితులు మరింత దిగజారాయి.
- రికార్డు స్థాయిలో 6,160 మంది అభ్యర్థులు పోటీ చేశారు.
- 1980 నాటి మండల్ కమిషన్ సిఫార్సుల మేరకు ఓబీసీలకు విద్యా, ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ వీపీ సింగ్ సర్కారు చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఇది దేశవ్యాప్త నిరసనలు, ఆందోళనలకు దారితీసింది.

ప్రతిపక్షాల ఐక్యత


బోఫోర్స్ అవినీతితో పాటు 1984 నాటి భోపాల్ గ్యాస్ లీకేజీ విషాదం కూడా 1989 ఎన్నికల్లో విపక్షాలకు బ్రహ్మాస్త్రంగా మారడం విశేషం. రక్షణ మంత్రి విశ్వనాథ్ ప్రతాప్ (వీపీ) సింగ్‌ను మంత్రివర్గం నుంచి రాజీవ్ తొలగించడంతో ఆయన కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారు. అరుణ్ నెహ్రూ, ఆరిఫ్ మహమ్మద్ ఖాన్, ముఫ్తీ మహమ్మద్ సయీద్‌తో కలసి జనమోర్చా పేరిట కొత్త పార్టీ పెట్టారు. వీపీ సింగ్‌కు ఆదరణ పెరుగుతుండటంతో 1988లో జనతా పార్టీ, లోక్‌దళ్, కాంగ్రెస్ (ఎస్) జనమోర్చాలో విలీనమై జనతాదళ్ (పీపుల్స్ పార్టీ)గా అవతరించాయి. జనతాదళ్, టీడీపీ, అసోం గణపరిషత్, డీఎంకే కలిసి నేషనల్ ఫ్రంట్‌గా ఏర్పడ్డాయి. లోక్‌సభ ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థిని బరిలో దింపాయి. కాంగ్రెస్‌ను అధికారానికైతే దూరం అయితే చేశాయి గానీ ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన బలాన్ని సాధించలేకపోయాయి. బోడో ఉద్యమంతో అసోంలో ఎన్నికలు వాయిదా పడటంతో 543 లోక్‌సభ స్థానాలకు గాను 525 స్థానాలకే ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ 197 స్థానాలకు పరిమితం కాగా 143 సీట్లతో జనతాదళ్ రెండో అతి పెద్ద పార్టీగా నిలిచింది. బీజేపీకి 85 స్థానాలు లభించాయి. సీపీఎం 33, సీపీఐ 12 సీట్లు గెలవగా టీడీపీ 2 స్థానాలతో చతికిలపడింది. అన్నాడీఎంకే 11, అకాలీదళ్ 6, బీఎస్పీ 3 స్థానాల్లో గెలిచాయి.

రెండేళ్లు, రెండు సర్కార్లు

జనతాదళ్ మినహా మిగిలిన పార్టీలు మంచి ఫలితాలు సాధించలేకపోయాయి. నేషనల్ ఫ్రంట్‌కు బీజేపీ, సీపీఎం బయటి నుంచి మద్దతివ్వడంతో 1977 తర్వాత మరో కాంగ్రెసేతర సర్కారుకు మార్గం సుగమమైంది. వీపీ సింగ్ ప్రధానిగా 1989లో నేషనల్ ఫ్రంట్ సర్కారు ఏర్పాటైంది. ఇది దేశంలో తొలి సంకీర్ణ, మైనారిటీ సర్కారు. కానీ 11 నెలలకే ప్రభుత్వం పడిపోయింది. అద్వానీ రథయాత్రను బిహార్ సర్కారు అడ్డుకోవడాన్ని వీపీ సింగ్ సమర్థించడంతో ఆయన సర్కారుకు బీజేపీ మద్దతు ఉపసంహరించుకుంది. దాంతో 1990 నవంబర్ 7న జరిగిన విశ్వాస పరీక్షలో వీపీ సర్కారు ఓడింది. ఫలితంగా జనతాదళ్ ముక్కలైంది. 64 మంది ఎంపీలతో చంద్రశేఖర్ సమాజ్‌వాదీ జనతాదళ్ పేరిట వేరుకుంపటి పెట్టుకున్నారు. కాంగ్రెస్ మద్దతుతో నవంబర్ 10న ప్రధానిగా ప్రమాణం చేశారు. కానీ రాజీవ్‌పై కేంద్రం నిఘా పెట్టిందంటూ కాంగ్రెస్ మద్దతు ఉపసంహరించడంతో 1991 మార్చి 6న రాజీనామా చేశారు. అనంతరం రాష్ట్రపతి లోక్‌సభను రద్దు చేసి అస్థిరతకు తెరదించారు.

బలపడ్డ బీజేపీ

1984 లోక్‌సభ ఎన్నికల్లో కేవలం రెండు సీట్లతో సరిపెట్టుకున్న బీజేపీ 1989లో 85 స్థానాలకు ఎదిగింది. ఓట్ల శాతాన్ని కూడా 7.74 నుంచి 11.36కు పెంచుకుంది. 1949 నుంచి తాళాలున్న బాబ్రీ మసీదును హిందువుల రోజువారీ ప్రార్థనల కోసం 1985లో రాజీవ్ తెరిపించారు. దీన్ని బీజేపీ అనుకూలంగా మలుచుకుంది. అయోధ్య రామమందిరం నిర్మాణం హామీతో హిందువులకు చేరువైంది. వీహెచ్‌పీ చేపట్టిన ఈ ఉద్యమాన్ని బీజేపీ ప్రధాన ఎన్నికల అంశంగా మలచుకుంది. అయోధ్య అంశం కూడా ఆ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బతీసింది.



• చంద్రశేఖర్



లోక్‌సభ ఎన్నికల విషయంలో ఐటీ హబ్ బెంగళూరుకు ఒక అవాంఛనీయ రికార్డుంది. నగరం నుంచి ఇప్పటిదాకా ఒక్క మహిళ కూడా లోక్‌సభలో అడుగు పెట్టలేదు! ఈ చెత్త రికార్డును సరిచేసేందుకు ప్రయత్నిస్తున్నారు కర్నాటక రవాణా మంత్రి రామలింగారెడ్డి కూతురు సౌమ్యారెడ్డి (41). బీజేపీ కంచుకోటైన బెంగళూరు సౌత్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ తరఫున బరిలో దిగారామె. సిట్టింగ్ ఎంపీ, బీజేపీ యువజన విభాగం అధ్యక్షుడైన 33 ఏళ్ల తేజస్వీ సూర్యను ఢీకొంటున్నారు. దాంతో ఈ యంగ్ గన్స్ మధ్య పోటీ అత్యంత ఆసక్తికరంగా మారింది.

సౌమ్యారెడ్డి అయ్యేనా...

బెంగళూరు తొలి మహిళా ఎంపీ?

సౌమ్య రాజకీయాలకు కొత్తేమీ కాదు. 2018లో బెంగళూరులోని జయనగర్ నుంచి తొలిసారి అసెంబ్లీకి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 16 ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారు. ఇక బెంగళూరు సౌత్ లోక్‌సభ స్థానంలో 1977 నుంచి ఇప్పటిదాకా కాంగ్రెస్ ఒకే ఒక్కసారి గెలిచింది. తమకు కొరకరాని కొయ్యగా మారిన ఈ సీటును ఈసారి ఎలాగైనా దక్కించుకోవాలని పట్టుదలగా ఉంది. అందుకే సౌమ్యకు తండ్రితో పాటు సీఎం సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ కూడా అన్నివిధాలా దన్నుగా నిలుస్తున్నారు. ఆమె కూడా సుడిగాలి ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. ''సూర్య ఐదేళ్లుగా నియోజకవర్గంలో చేసింది విభజన రాజకీయాలు, విద్వేష వ్యాప్తి మాత్రమే. రాష్ట్ర ప్రయోజనాల గురించి లోక్‌సభలో ఒక్కసారైనా మాట్లాడలేదు'' అంటూ దుయ్యబడుతున్నారు. అదే సమయంలో సూర్యకు ముందు బెంగళూరు సౌత్‌కు ఏకంగా ఆరుసార్లు ప్రాతినిధ్యం వహించిన దివంగత రాజకీయ దిగ్గజం హెచ్.ఎన్.అనంత్‌కుమార్‌పై ప్రశంసలు కురిపిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు సౌమ్య. ''అనంత్‌కుమార్ పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకుని పోయేవారు. కేంద్ర మంత్రిగా ఎంత బిజీగా ఉన్నా నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేవారు. అందుకే ఇక్కడ బీజేపీ వరుసగా గెలుస్తూ వచ్చింది. ఇప్పుడా పరిస్థితి లేదు'' అని ఆమె స్పష్టం చేస్తున్నారు. ''సూర్య మాత్రం ప్రజలకు అస్సలు అందుబాటులో ఉండరు. ఆయన తీరుతో వారంతా తీవ్రంగా విసిగిపోయారు. అందుకే ఈసారి గెలుపు నాదే'' అని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ లోక్‌సభ స్థానం పరిధిలో ఎనిమిది అసెంబ్లీ స్థానాలున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో వీటిలో ఏకంగా ఐదింటిని బీజేపీ గెలుచుకుంది.

- సాక్షి, నేషనల్ డెస్క్

మార్పే లక్ష్యంగా...

బెంగళూరు వంటి మహానగరం నుంచి ఇప్పటిదాకా ఒక్క మహిళా ఎంపీ కూడా లేకపోవడం ఆశ్చర్యకరమే. మనది ప్రధానంగా పితృస్వామిక సమాజం గనుక మహిళల పట్ల అన్ని రంగాల్లోనూ ఉన్న వివక్ష దీనికి కొంతవరకూ కారణమన్నది సౌమ్య అభిప్రాయం. ''ఈ పరిస్థితిని మార్చేందుకే ఎన్నికల రాజకీయాల్లోకి వచ్చాను. పార్టీ కార్యకర్తలు మొదలుకుని ప్రజల దాకా అందరూ నన్ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నారు. బెంగళూరు నుంచి తొలి మహిళా ఎంపీ అనే రికార్డు నాకు దక్కడం ఖాయమని వారి ఆదరణే చెబుతోంది. మహిళలను కేంద్రంగా చేసుకుని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, చేపడుతున్న పథకాలు నాకు గెలుపును మరింత సునాయాసం చేస్తాయి'' అని అన్నారామె. తమది కుటుంబ పార్టీ అంటున్న బీజేపీ నుంచే లెక్కలేనంత మంది వారసులు బరిలో ఉన్నారంటూ ఎద్దేవా చేశారు. ''రాజకీయ నేపథ్యం కొంతవరకే కలిసొస్తుంది. ప్రజలు అన్నీ గమనిస్తుంటారు. మనం కష్టపడి సామర్థ్యాన్ని నిరూపించుకోకపోతే నిర్మొహమాటంగా పక్కన పెట్టేస్తారు'' అని అభిప్రాయపడ్డారు.

నేపథ్యం...

సౌమ్య పేరొందిన పర్యావరణవేత్త. న్యూయార్క్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఎన్విరాన్‌మెంటల్ టెక్నాలజీలోనే మాస్టర్స్ చేశారు. బెంగళూరులో ప్లాస్టిక్ వాడకానికి వ్యతిరేకంగా ఉద్యమించడమే గాక కాంక్రీట్ జంగల్‌గా మారిన నగరంలో పచ్చదనం పెంచేందుకు చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 2021లో కాంగ్రెస్ తలపెట్టిన చలో రాజ్‌భవన్ ధర్నా సందర్భంగా మహిళా కానిస్టేబుల్‌పై చేయిచేసుకున్నట్టు ఆరోపణలు ఎదుర్కొన్నారు.

ఇదీ నవరత్నాల వెలుగులు



నాగలక్ష్మి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా కలిగిన లబ్ధి..

వైఎస్సార్ పింఛన్ కానుక-	రూ.1,43,500
వైఎస్సార్ రైతు భరోసా:	రూ.67,500
వైఎస్సార్ ఆసరా:	రూ.72,048
జగనన్న అమ్మ ఒడి:	రూ.56 వేలు
జగనన్న విద్యాదీవెన:	రూ.3,554
సున్నావడ్డీ:	రూ.3,898
ఇన్‌పుట్ సబ్సిడీ, పంట నష్టపరిహారం:	రూ.46 వేలు

నిడదవోలు మండలం కంసాలిపాలెంలో సూరవరపు నాగలక్ష్మిది పేద రైతు కుటుంబం. ఎర్రకాలువ పొంగితే ఆ ఊరు ఏటా నీట మునుగుతుంది. ఏటా పంట చేతికందేది కాదు. అప్పుల బాధ భరించలేక భర్త నాగేశ్వరరావు 2009 ఏడాదిలో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ముగ్గురు పిల్లలతో ఆమెకు కుటుంబ పోషణ కష్టంగా మారింది. ఇంటి వద్దే చిన్న కిరాణాషాపు పెట్టుకుని వచ్చిన డబ్బులతోనే కుటుంబాన్ని నెట్టుకొచ్చేది. గత ప్రభుత్వం వితంతు పింఛన్ కూడా మంజూరు చేయలేదు. ప్రభుత్వ కార్యాలయాలు, అధికారులు, నాయకుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేదు. కాలం కలిసొస్తే ఎకరా పొలంలో పంట సాగుచేసేవారు. 2019 ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావడంతో ఆ కుటుంబ పరిస్థితుల్లో మార్పు వచ్చింది. నవరత్నాల పథకాలు ఆ కుటుంబాన్ని నిలబెట్టాయి. ఆయా సంక్షేమ పథకాలకు వలంటీర్ దరఖాస్తు చేయగా నాలుగున్నరేళ్లలో నాగలక్ష్మి కుటుంబానికి దాదాపు రూ.4 లక్షల లబ్ధి చేకూరింది.

పేద రైతు కుటుంబంలో ఉషోదయం



సూరవరపు నాగలక్ష్మి కుటుంబం

నాగలక్ష్మికి ఒక కుమారుడితో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కిరాణాషాపు ద్వారా వచ్చిన డబ్బులతో పిల్లలను చదివించేది. పెద్ద కుమార్తె దివ్య భవానీ చదువు మానేసి ఇంటి వద్ద ఉండేది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ కుటుంబంలో వెలుగులు వచ్చాయి. గతంలో తీసుకున్న డబ్బులు సక్రమంగా చెల్లించడంతో డ్వాక్రా రుణం తీసుకుని కుమార్తె పెళ్లి చేసింది. కొడుకు సాయికృష్ణ విశాఖపట్నంలో పీజీ చదువుతున్నాడు. మరో కుమార్తె సత్య శ్రావణి నిడదవోలులో 9వ తరగతి చదువుతోంది. జగనన్న విద్యాకానుకతో పాటు అమ్మ ఒడి పథకాలు వర్తిస్తుండగా గతేడాది 8వ తరగతిలో ప్రభుత్వం ట్యాబ్ అందజేసింది. ఆమెకు వైఎస్సార్ పెన్షన్ కానుక అందుతోంది. అలాగే రైతు భరోసా, వైఎస్సార్ ఆసరా, సున్నా వడ్డీ పథకం అమలవుతోంది. అలాగే పంట నష్టపరిహారం లబ్ధి చేకూరింది. –నిడదవోలు రూరల్

పేదల కోసం మళ్లీ జగనే సీఎం కావాలి

గత ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోలేదు. కష్టాలను దిగమింగి కిరాణాషాపుద్వారా వచ్చిన డబ్బులతో ముగ్గురు పిల్లల్ని పెంచుతున్నాను. ఎర్రకాలువ వస్తే పంట మునిగిపోయి నష్టపోయేవాళ్లం. ఆ బాధతోనే నా భర్త అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడు. సీఎం జగన్ ముఖ్యమంత్రి అయ్యాక 2021లో నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.34 వేలు, ఇన్‌పుట్ సబ్సిడీగా రూ.12 వేలు, రైతు భరోసా ద్వారా ఐదేళ్లలోరూ.13,500 చొప్పున రూ. 67,500 ఇచ్చారు. ప్రతి నెల 1న వలంటీర్ పింఛన్ అందిస్తున్నాడు. వైఎస్సార్ ఆసరా ద్వారా రూ.72,048 అందింది. ఒక్కపైసా ఎవరికీ లంచం ఇవ్వలేదు. పేదలకు మంచి జరగాలంటే మళ్లీ జగనే సీఎం కావాలి.

–సూరవరపు నాగలక్ష్మి, కంసాలిపాలెం

చదువులు నాడు-నేడు.. 3

ఉన్నత చదువు.. పక్కా కొలువు

రాష్ట్రంలో ఉన్నత విద్యను ఉపాధి మార్గంగా మార్చిన జగన్ సర్కారు

- ఇంటర్న్‌షిప్ తప్పనిసరి చేయడంతో డిగ్రీ కోర్సులు చేసిన వారికీ మెరుగైన ఉద్యోగాలు
- ఉపాధికి బాటలు వేస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్, సర్టిఫికేషన్ కోర్సులు
- మైక్రోసాఫ్ట్, ఐబీఎం, గూగుల్ వంటి దిగ్గజ సంస్థల్లో నైపుణ్య శిక్షణ
- 2023-24లో 1.80 లక్షల మందికి క్యాంపస్ ఉద్యోగాలు
- జగనన్న విద్యాదీవెనలో రూ.12,610 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్
- వసతి దీవెనలో మరో రూ.5,392 కోట్ల చెల్లింపు
- డిగ్రీ ఆపై కోర్సులు చదివేవారికి నూరు శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్
- టీడీపీ హయాంలోని రూ.2164.68 కోట్ల రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లింపు




ఉన్నత విద్యలో సరికొత్త అధ్యాయం

మన విద్యా వ్యవస్థలో బీఏ, బీకామ్, బీఎస్సీ వంటి సంప్రదాయ కోర్సులతో పాటు ఇంజనీరింగ్ కోర్సులను అత్యధిక మంది విద్యార్థులు ఎంచుకుంటారు. గతంలో ఈ డిగ్రీలు తీసుకుని నైపుణ్యం లేక, ఉపాధి చూపేవారు లేక నిరుద్యోగులుగా మారినవారు లక్షల్లో ఉన్నారు. ఇప్పుడు సరికొత్త అధ్యాయం మొదలైంది. వైఎస్ జగన్ దార్శనికతతో ప్రముఖ టెక్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుని నిరుద్యోగులు, ఉన్నత విద్య పూర్తి చేసిన వారికి శిక్షణనిచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. వివిధ సంస్థల్లో ఇంటర్న్‌షిప్‌ను ప్రభుత్వం తప్పనిసరి చేసింది. కాలేజీ స్థాయిలో ఇంజినీరింగ్‌తో పాటు సంప్రదాయ డిగ్రీ కోర్సులు చదివిన వారికి ఉపాధి, ఉద్యోగాలు లభించేలా స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు, సర్టిఫికేషన్ కోర్సులు ప్రవేశపెట్టారు. ఈ ప్రభుత్వ సంస్కరణలవల్ల 2023–24 విద్యా సంవత్సరంలోనే 1.80 లక్షల మంది క్యాంపస్ ఉద్యోగాలు సాధించగా, వీరిలో 60 వేల మంది సంప్రదాయ డిగ్రీ విద్యార్థులు కావడం విశేషం.




ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకూ విద్యార్థుల చేరికల నిష్పత్తి ఇలా...



సాక్షి, అమరావతి

ఉన్నత విద్య సర్టిఫికెట్ల కోసం కాదు.. అది నిత్యజీవితంలో మనకు దారి చూపే ఉపాధి మార్గం కావాలన్న విద్యావేత్తల ఆకాంక్షల్ని నిజం చేస్తూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఉన్నత విద్యలో చేపట్టిన సంస్కరణలు ఇప్పుడు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయి. ముందుచూపుతో జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో మన విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో తమ నైపుణ్యాల్ని నిరూపించుకోగలుగుతున్నారు. ఇంజినీరింగ్‌తో పాటు డిగ్రీ కోర్సులు చేసిన వారు సైతం సాంకేతికంగా సత్తా చాటేలా మైక్రోసాఫ్ట్, గూగుల్, ఐబీఎం, సేల్స్ ఫోర్స్ వంటి కంపెనీల్లో శిక్షణ పొందేలా ఒప్పందం కుదుర్చుకుంది. సంప్రదాయ డిగ్రీలకు సరికొత్త నిర్వచనాన్నిస్తూ లక్షలాది మంది విద్యార్థులు అంతర్జాతీయ టెక్ కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ పూర్తి చేసుకొని క్యాంపస్ ఉద్యోగాలు పొందేలా గొప్ప మార్పు తీసుకొచ్చింది.

జగన్ తీసుకొచ్చిన సంస్కరణలతో ఉద్యోగావకాశాలు



అంతర్జాతీయ టెక్ కంపెనీల్లో శిక్షణ

కంపెనీ	శిక్షణ తీసుకున్న విద్యార్థులు
మైక్రోసాఫ్ట్	1.64 లక్షలు
గూగుల్ ఐబీఎం, సేల్స్‌ఫోర్స్ తదితర కంపెనీలు	లక్ష మంది
ఎడ్యుస్కిల్, సేల్స్‌ఫోర్స్	1.45 లక్షలు
ఎడెక్స్	2 వేలు

ఉపాధి కల్పించేలా ఉన్నత విద్య

- డిగ్రీ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ ఐటీ సంస్థలతో ఒప్పందం చేసుకున్నది మన ప్రభుత్వమే.
- ఎడెక్స్ వంటి ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ టూల్స్ ద్వారా సర్టిఫికేషన్ కోర్సులు అందుబాటులోకి తెచ్చింది.
- ప్రైవేటు వర్సిటీల్లో రూ.5 లక్షల వరకు ఫీజుగల ఇంజినీరింగ్ కోర్సుల్లో పేద విద్యార్థులకు అవకాశం కల్పిస్తూ యూనివర్సిటీల్లో 35 శాతం సీట్లు రిజర్వేషన్ అమలు చేశారు.
- ఇంజినీరింగ్ వంటి ప్రొఫెషనల్ కోర్సు చేసిన వారికి ఏడాది, నాన్ ప్రొఫెషనల్ కోర్సుల్లో నాలుగేళ్ల డిగ్రీ(హానర్స్) కోర్సులు చదివే వారికి ఏడాది, మూడేళ్ల డిగ్రీ కోర్సు వారికి 10 నెలల ఇంటర్న్‌షిప్ తప్పనిసరి చేసింది.
- రాష్ట్రంలో నైపుణ్య వర్సిటీ, ప్రత్యేక శిక్షణ సంస్థల ఏర్పాటుతో పాటు ఐటీఐలు, పాలిటెక్నిక్ కాలేజీల్ని మరింత అభివృద్ధి చేసేందుకు 2021–22లో రూ.774.01 కోట్లు, 2022–23లో రూ.969.91 కోట్లు కేటాయించారు.
- ఈ విద్యా సంవత్సరం నుంచి నాలుగేళ్ల డ్యూయల్ మేజర్ డిగ్రీ ప్రోగ్రాం(హానర్స్) ప్రవేశపెట్టింది.
- రాష్ట్రంలో నాన్ ప్రొఫెషనల్ కోర్సులు అందించే అన్ని డిగ్రీ కాలేజీలకూ నాక్, ఎన్‌బీఏ గుర్తింపు తప్పనిసరి చేశారు.
- 2019 జూన్ నుంచి దాదాపు 47 లక్షల మంది విద్యార్థుల కోసం రూ.12,610 కోట్లు విద్యాదీవెన అందించింది.
- విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు 'జగనన్న విదేశీ విద్యాదీవెన' పథకాన్ని 408 మందికి అందించింది.
- డిగ్రీ ఆపై కోర్సులు చదివే వారికి ఇప్పుడు నూరుశాతం జగనన్న విద్యా దీవెన అందిస్తుండగా, గత ప్రభుత్వం అరకొరగా ఇచ్చి చేతులు దులుపుకుంది.
- ఇప్పుడు విదేశీ విద్యా దీవెన కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.1.25 కోట్ల వరకు చెల్లిస్తుండగా, గత ప్రభుత్వంలో ఎవరికిచ్చిందీ తెలీదు.
- గత టీడీపీ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద రూ.1778 కోట్లు, విద్యార్థులకు వసతి ఫీజు, విదేశీ విద్య ఫీజు బకాయిలు రూ.318 కోట్లు, కల్యాణమస్తు, షాదీ తోఫా లబ్ధిదారులకు రూ.68.68 కోట్లు బకాయి పడగా ఆ మొత్తాన్ని జగన్ ప్రభుత్వమే చెల్లించింది.

పథకం	చేసిన ఖర్చు
జగనన్న విద్యాదీవెన	రూ.12,610 కోట్లు
జగనన్న వసతి	రూ.5,392 కోట్లు

గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో (జీఈఆర్) రేట్‌లో మన రాష్ట్రం దేశ సగటు కంటే చాలా ముందుంది.

ఆ తిక్కకు లెక్కే లేదు!



వెండి తెరపై ఈలలు వేయించుకున్న పవన్.. రాజకీయ తెరపై మాత్రం కామెడీ పండిస్తూ.. కేఏ పాల్‌ని మించిపోతున్నారంటే.. పాల్‌కు కోపం వచ్చి.. నా స్థాయి ఎక్కడ.. పవన్ స్థాయి ఎక్కడ? అని విరుచుకుపడతారేమో! నిజమే మరి.. ప్రపంచంలోనే అతి పెద్ద బహిరంగ సభల్లో ఒకదానికి సారథ్యం వహించిన పాల్ ఎక్కడ? పావలా రాజకీయాలు చేసే పవన్ ఎక్కడ? అంటూ పాల్ అభిమానులు దుమ్మెత్తిపోస్తున్నారు. 'ఈసారైనా అసెంబ్లీ గేటు దాటి లోపలకు వెళ్లాలని మా పవనాలన్న గట్టిగా.. చేత్తో గ్లాసు పట్టుకుంటే పగిలిపోయేంత గట్టిగా.. ఫిక్స్ అయ్యాడు. కానీ ఏరికోరి ఎంచుకున్న పిఠాపురంలో మాత్రం సీన్ చిత్రాన్నం అవుతోంది. జనసేన జెండా కనిపిస్తేనే అక్కడ గూబ గుయ్యే..మనిపించేలా పచ్చ జెండా వాళ్లు తరుముతున్న పరిస్థితి.. ఏమవుతుందో ఏమో..' అని ఇటీవల అక్కడ ప్రచారం కోసమని వెళ్లి.. తిరిగే పరిస్థితి లేక వెనక్కు వచ్చిన ఓ అభిమాని బావురుమన్నాడు.

సాక్షి టాస్క్‌ఫోర్స్: సినిమాకో క్యారెక్టర్‌కి మారిపోవడం హీరో లక్షణం. సరిగ్గా.. అదే మ్యాకప్‌తో రాజకీయాల్లోనూ రాణించాలని పవన్ కల్యాణ్ అనుకుంటున్నారు. తమ్ముడు సినిమాలో గాలికి తిరిగే స్టూడెంట్‌గా ఉన్న పవన్.. రాష్ట్ర రాజకీయాల్లోనూ అదే వైఖరితో పదేళ్ల పాటు పార్టీని, నమ్ముకున్న నాయకుల్ని.. కదిలి వస్తున్న కేడర్‌ని గాలి కొదిలేశారు. అన్నవరం సినిమాలో పోతరాజు మాదిరిగా.. పార్టీని చంద్రబాబు ప్యాకేజీకి బలి ఇచ్చేస్తున్నారు. అత్తారింటికి దారేదీ సినిమాలో వచ్చినట్లుగా.. 2019 ఎన్నికల్లో ఆవేశంగా వచ్చిన పవనం.. చివరికి చంద్రబాబు షేక్(ప్యాక్) హ్యాండ్‌తో చల్లబడిపోయింది. అత్తని తీసుకెళ్లడానికి వచ్చి.. క్లైమాక్స్‌లో అత్త కుటుంబాన్ని తీసుకెళ్లినట్లు.. చంద్రబాబుని తిట్టడానికి వచ్చి.. చివరికి చంద్రబాబుతో చెట్టాపట్టాలేసుకొని చల్లగా మూటా ముల్లె సర్దుకుని చెక్కేసి.. కొన్నాళ్ల పాటు అజ్ఞాతవాసిగా మారిపోయారు. బాబు జైలుకెళ్లగానే.. వకీల్‌సాబ్‌లా వచ్చేసి.. నా ప్రయాణం ప్యాకేజీతోనే.. సారీ.. సారీ.. చంద్రబాబుతోనే అని జైలు ఎదురుగానే వాదించిన.. పవనాలు.. ఈసారి కొమరం పులి పంజా విసురుతుందన్నట్లుగా డైలాగులు చెప్పారు.

ఉస్తాద్ వచ్చాడురా.. ఇక గ్లాస్ పదునెక్కిపోతుంది.. అన్నే సీఎం అని తీన్‌మార్ చేసుకుంటూ ఎగిరిన పిల్లసేన గాలి మొత్తం ఒక్కసారిగా తీసేశారు. మనకి 175 అవసరం లేదు.. 21 చాలు.. అవే 200 సీట్లతో సమానం.. మీరంతా గ్లాసుతో పాటు పువ్వు పట్టుకొని సైకిల్ తొక్కాల్సిందే.. జెండా కూలీలుగా మారాల్సిందేనని లాలా.. భీమ్లా తెగేసి చెప్పేశారు. ఇంకేముందీ.. కార్యకర్తల పరువు పోయింది. రోజూ మూడు కండువాలు వేసుకోలేక.. మూడు జెండాలు మొయ్యలేక.. ఇక సెలవంటున్నారు. ఇన్నాళ్లూ ఊడిగం చేసిన మా జానీ.. ఈసారైనా పంజా విసురుతాడనుకుంటే, కెమెరామెన్ చంద్రబాబుతో అన్నట్లుగా మారిపోవడం పిల్లసేనలకు మింగుడు పడటం లేదు. టీడీపీ నాయకులకు ఊడిగం చేయడం కంటే ఎంగిలి విస్తరాకులు ఏరుకోవడం నయం.. మీకు పౌరుషం లేదా అని ఊగిపోయి మాట్లాడిన బద్రి అన్నా.. ఇప్పుడు అదే విస్తరాకులు ఏరుకోవడం ఏందయ్యా అంటూ చీవాట్లు పెడుతున్నా.. మాటలతో 'మూటలు' కట్టుకొని పవనాలు పబ్బం గడుపుతున్నారు.

అసలు నివాసం మాత్రం హైదరాబాదే

మొన్న పిఠాపురం వెళ్లి.. నన్ను గెలిపించండి.. ఒక్కసారి అసెంబ్లీకి పంపించండి.. అభ్యర్థిస్తున్నాను.. అరిస్తున్నాను.. అంటూ అడుక్కోవడమేంటన్నా.. అని పిల్ల సేనంతా ఆక్రోశంతో రగిలిపోతోంది. జగన్ మోహన్‌రెడ్డి ఎప్పటికీ ఆంధ్రప్రదేశ్‌కు సీఎం కాలేరు.. నా మాటే శాసనం.. అని 2019లో ఊగిపోయారు. ఇప్పుడు జగా...న్... గుర్తుపెట్టుకో.. అథఃపాతాళానికి తొక్కకపోతే నా పేరు పవన్ కల్యాణ్ కాదు.. నా పార్టీ జనసేనే కాదు అని రెచ్చిపోయారు. పవనన్న ఇంకా ఆ భ్రమరావతిలోనే ఉండిపోయినట్లున్నాడంటూ గ్లాసు నేలకేసి కొట్టేస్తున్నారు జన సైనికులు.

2019లో గాజువాక నా గుండెకాయ.. భీమవరం నా మెడకాయ అని మాట్లాడిన పవన్‌ను.. అక్కడి ప్రజలు ఓటుతో కొట్టగానే.. గుండెకాయని గాజువాకలో.. మెడకాయని భీమవరంలో వదిలేసి పారిపోయిన పవన్.. ఇప్పుడు కొత్త అవతారమెత్తి ఇక నుంచి పిఠాపురమే నా స్థిరనివాసమంటూ చెబుతున్నారు. ఈయన అసలు నివాసం మాత్రం హైదరాబాదేనన్న విషయం స్కూల్‌కెళ్లిన పిల్లాడినడిగినా చెబుతారులే అని జనసేన కార్యకర్తలే పెదవి విరుస్తున్నారు. ఆయన నిలకడ లేని మనస్తత్వం.. రెండు మూడు నెలలకు మారిపోయే మాటల సంగతి ప్రస్తావిస్తే... ఇప్పుడు చాంతాడంత అవుతుంది.

గోదావరి తీరం.. ఉప్పొంగిన అభిమానం

సాక్షి, అమరావతి: గోదావరి జిల్లాల్లో ప్రతి పది మందిలో ఎనిమిది మంది మళ్లీ జగనే రావాలంటున్నారు. అలా జరిగితేనే పేదింటి భవిష్యత్తు మరింత గొప్పగా మారుతుందని.. తమ ప్రాంత రూపురేఖలు సమూలంగా మారిపోతాయని గోదావరి జిల్లాల ప్రజానీకం బలంగా విశ్వసిస్తోంది. ఇది సీఎం జగన్ నిర్వహించిన బస్సు యాత్రలో ప్రస్ఫుటితమైంది. ఈనెల 15 నుంచి 19 వరకు ఏలూరు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, డాక్టర్ అంబేడ్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లో బస్సు యాత్ర నిర్వహించారు. దెందులూరు, ఏలూరు, ఉంగుటూరు, ఉండి, భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు, నిడదవోలు, కొత్తపేట, రాజమండ్రి రూరల్, రాజమండ్రి సిటీ, రాజానగరం, అనపర్తి, పెద్దాపురం, కాకినాడ రూరల్, పిఠాపురం, ప్రత్తిపాడు, తుని నియోజకవర్గాల మీదుగా సాగిన బస్సు యాత్రకు సునామీలా జనం పోటెత్తారు. బస్సు యాత్ర సాగుతున్న రోడ్డుకు ఇరువైపులా స్కూలు పిల్లల నుంచి అవ్వాతాతల వరకు కిలోమీటర్ల కొద్దీ లక్షల సంఖ్యలో జనం బారులు తీరారు. సీఎం జగన్‌పై బంతిపూల వర్షం కురిపించి అభిమానాన్ని చాటుకున్నారు. ప్రజలతో సీఎం జగన్ మమేకమవుతూ.. ఆత్మీయంగా పలకరిస్తూ.. భవితపై భరోసా ఇస్తూ ముందుకు సాగారు. అరుదైన ఎన్నో ఘట్టాలకు వేదికైన సీఎం జగన్ బస్సు యాత్ర గోదావరి జిల్లాల్లో చరిత్ర సృష్టించిందని రాజకీయ పరిశీలకులు స్పష్టం చేస్తున్నారు.

..అందుకే జగన్ మళ్లీ సీఎం కావాలి



నాకు ముగ్గురు ఆడపిల్లలు. మా పిల్లల చిన్నతనంలోనే నా భర్త చనిపోయాడు. పిల్లలను చదివించుకోలేని పరిస్థితులు ఉన్నప్పుడు జగన్ సీఎం అయ్యారు. అమ్మ ఒడి కింద ఏటా రూ.15 వేలు సహాయం అందించారు. పెన్షన్, ఆసరా ద్వారా ఆర్థిక సహాయం అందించి నాకు అండగా నిలిచారు. ప్రైవేటు స్కూళ్ల కంటే మిన్నగా ప్రభుత్వ బడులను అభివృద్ధి చేశారు. ముగ్గురు పిల్లలు చక్కగా ఇంగ్లిష్ మాట్లాడుతుండటాన్ని చుట్టుపక్కల వారు చూసి వారి పిల్లలను ప్రైవేటు స్కూళ్లకు మాన్పించి.. ప్రభుత్వ బడుల్లో చేర్చారు. నా పిల్లలకు మంచి భవిష్యత్తు ఉండాలంటే జగనే మళ్లీ సీఎం కావాలి.

-పేరుమళ్ల గంగాభవాని, చేబ్రోలు, గొల్లప్రోలు మండలం, కాకినాడ జిల్లా

సునామీలా పోటెత్తిన జనం

బస్సు యాత్రలో భాగంగా సీఎం జగన్ నిర్వహించిన రోడ్ షోలకు జనం పోటెత్తారు. రాజమహేంద్రవరంలో నిర్వహించిన రోడ్ షోకు జనం లక్షల్లో హాజరయ్యారు. సుమారు 19 కి.మీల దూరం సాగిన ఈ రోడ్ షో 4.30 గంటల పాటు సాగింది. బస్సు యాత్ర సాగినంత దూరం ఇసుకేస్తే రాలనంత స్థాయిలో జనం పోటెత్తారు. గోదావరి జిల్లాల చరిత్రలో రాజమహేంద్రవరంలో సీఎం జగన్ నిర్వహించిన రోడ్ షో నిలిచిపోతుందని రాజకీయ పరిశీలకులు స్పష్టం చేస్తున్నారు. ఇక బస్సు యాత్రలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లాలో భీమవరం, కాకినాడ జిల్లాలో అచ్చంపేట జంక్షన్ వద్ద నిర్వహించిన సభలకు సునామీలా జనం పోటెత్తారు. దీన్ని బట్టి చూస్తే.. గోదావరి జిల్లాల్లోనూ ఫ్యాన్ గాలి ప్రచండంగా వీస్తున్నట్లు స్పష్టమవుతోంది. గత ఎన్నికల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 19 శాసనసభ స్థానాలకుగానూ 14, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 15 శాసనసభ స్థానాలకుగానూ 13 స్థానాల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించింది. అంటే.. గోదావరి జిల్లాల్లో 34 స్థానాలకుగానూ 27 స్థానాలు వైఎస్సార్‌సీపీ చేజిక్కించుకుంది. టీడీపీ ఆరు, జనసేన ఒక స్థానానికి పరిమితమయ్యాయి. ప్రస్తుత ఎన్నికల్లో జనసేన, బీజేపీలతో టీడీపీ జట్టుకట్టినా.. చంద్రబాబు, పవన్ కల్యాణ్ నిర్వహించిన సభలకు జనం మొహం చాటేయడం ద్వారా పొత్తును ఛీకొట్టారు. వీటిని పరిశీలిస్తే.. 2019 ఎన్నికల కంటే ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు తేల్చి చెబుతున్నారు.

జగన్‌తోనే బంగారు భవిష్యత్తు



నాకు రెండెకరాల భూమి ఉంది. ఐదేళ్లుగా సీఎం జగన్ రైతు భరోసా కింద రూ.67,500 పెట్టుబడి సహాయంగా అందించారు. ఆర్బీకేల ద్వారా తక్కువ ధరకే నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించారు. పండిన ధాన్యానికి మద్దతు ధర కల్పించారు. తుపాన్లు, వరదల వల్ల పంట నష్టపోయిన నాకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.24 వేలు, పంటల బీమా కింద రూ.24 వేలు బ్యాంకు ఖాతాలో జామ చేశారు. రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా ద్వారా మొత్తం రూ.1,15,500 సహాయం చేసి అన్ని విధాలా ఆదుకున్నారు. మొలకెత్తిన, రంగుమారిన ధాన్యాన్ని కొనుగోలు చేసి నష్టం లేకుండా చూశారు. అందువల్ల జగన్ సీఎం అయితేనే రైతుకు గొప్ప భవిష్యత్తు.

- సంగీత మార్కండేయులు, పెదపళ్ల, ఆలమూరు మండలం, కోనసీమ జిల్లా

మీకు తెలుసా?



ఓటరు గుర్తింపు కార్డుల్లో ఫొటోలకు మహిళల నిరాకరణ

1957 సార్వత్రిక ఎన్నికల తర్వాత ఓటర్లకు ఫొటో గుర్తింపు కార్డుల రూపకల్పన ప్రక్రియ మొదలైంది. 1961 చట్టంలోని ప్రజాప్రాతినిధ్య చట్టం-61 నిబంధన ప్రకారం ఈ ప్రక్రియను ప్రారంభించారు. చాలా మంది మహిళలు ఫొటోలు తీసేందుకు అనుమతించలేదు. మహిళా ఫొటోగ్రాఫర్లను ఏర్పాటు చేసినా అంగీకరించలేదు. అయినప్పటికీ అతి కష్టమ్మీద ఎన్నికల అధికారులు పది నెలల వ్యవధిలో 2,13,600 మంది ఫొటోలు తీయగలిగారు. కేవలం కలకత్తాలోనే ఫొటోలు తీయడానికి రూ.25 లక్షలు ఖర్చయింది. ఇది అంచనాకు మించిన ఖర్చు. ఇదంతా చూసిన ఎన్నికల కమిషన్ ఇతర ప్రాంతాల్లో అమలు ఆచరణ సాధ్యం కాదని తేల్చడంతో ఈ ప్రాజెక్టు ముందుకు సాగలేదు.

ఏడుసార్లు ప్రత్యర్థులుగా ఆ ఇద్దరే

వైఎస్సార్ కడప జిల్లా బద్వేలు నియోజకవర్గానికి ఓ ప్రత్యేకత ఉంది. ఈ స్థానం నుంచి ఇద్దరు వ్యక్తులు బిజివేముల వీరారెడ్డి, వి.శివరామకృష్ణారావు వరుసగా ఏడుసార్లు తలపడ్డారు. 1972 నుంచి 1999 వరకు వరుసగా జరిగిన ఏడు అసెంబ్లీ ఎన్నికల్లో వీరిద్దరూ హోరాహోరీగా తలపడ్డారు. ఈ ఏడు ఎన్నికల్లో ఐదుసార్లు బిజివేముల వీరారెడ్డి గెలవగా, రెండుసార్లు వి.శివరామకృష్ణారావు విజయం సాధించారు. అంతకుముందు 1967 ఎన్నికల్లో బిజివేముల వీరారెడ్డి, స్వతంత్ర అభ్యర్థి, పి.బాలనాగిరెడ్డితో తలపడి గెలుపొందగా, వీరారెడ్డి మృతితో 2001లో జరిగిన ఉప ఎన్నికల్లో ఆయన కుమార్తె కొనిరెడ్డి విజయమ్మ, ఇదే శివరామకృష్ణారావుపై గెలుపొందారు. అదేవిధంగా వి.శివరామకృష్ణారావు తండ్రి వి.చిదానందం కూడా 1952, 1962 ఎన్నికల్లో బద్వేలు నుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యారు.



భారత ఎన్నికల్లో ముందస్తు ప్రణాళిక ఘట్టాలు

1950లో ప్రజాప్రాతినిధ్య చట్టం ఆమోదం పొందింది. ఈ చట్టంలోని నిబంధనల ప్రకారం 1950 మార్చి 1 నాటికి 21 సంవత్సరాలకు తగ్గని వయస్కులందరూ ఓటరుగా నమోదుకు అర్హులుగా గుర్తించింది. 1947 ఏప్రిల్ 1 నుంచి 1949 డిసెంబర్ మధ్య కాలంలో 180 రోజులకు తగ్గకుండా ఒక నియోజకవర్గంలో నివాసమున్నవారంతా ఆ నియోజకవర్గంలో ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులుగా నిర్ధారించారు. 1951 జూలై 17న 1950 ప్రజా ప్రాతినిధ్య చట్టం చట్ట రూపం దాల్చింది. ఆ తర్వాతే ఎన్నికల వ్యవస్థ ఏర్పాటు ప్రక్రియ రూపం దాల్చింది.

ఎన్నికల్లో తలపడిన తండ్రీ కొడుకులు

తండ్రీకొడుకులు పరస్పరం పోటీపడి ఒకరిపై మరొకరు గెలుపొందిన చరిత్ర కృష్ణా జిల్లా తిరువూరు నియోజకవర్గంలో నమోదైంది. 1952 సార్వత్రిక ఎన్నికల్లో తండ్రీ కొడుకులు పేట బాపనయ్య(కాంగ్రెస్), పేట రామారావు(సీపీఐ) తరఫున పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో బాపనయ్యపై, రామారావు విజయం సాధించారు. 1955 ఎన్నికల్లో బాపనయ్య(కాంగ్రెస్), తన కుమారుడు పేట రామారావు(సీపీఐ)పై విజయకేతనం ఎగురవేశారు. ఇలా తండ్రీకొడుకులు పరస్పరం పోటీపడి గెలుపొందడం రాష్ట్ర ఎన్నికల చరిత్రలో ప్రత్యేకమని చెప్పవచ్చు.

విద్యారంగానికి పెద్దపీట



పేదింటి పిల్లలు గొప్పవాళ్లు కావాలంటే చదువొక్కటే మార్గం. నిబద్ధతతో విద్యారంగానికి పెద్ద పీట వేసిన ఏకైక సీఎం జగన్. విద్యా రంగం అభివృద్ధి చెందితే అన్ని రంగాలూ అభివృద్ధి చెందుతాయనేది నిర్వివాదాంశం. పాఠశాలల్లో అభివృద్ధి లేదనేవారెవరైనా ప్రభుత్వ స్కూళ్లను ఓసారి చూస్తే వారి అభిప్రాయం మార్చుకోక తప్పదు. విద్యార్థుల భవిష్యత్ కోసం పలు పథకాలు చేపట్టి పేదవారి చదువులకు చేయూత అందిస్తున్న ప్రభుత్వాన్ని ప్రతి విద్యావేత్త అభినందించాలి. కాసిన చెట్టుకే రాళ్ల దెబ్బలన్న విషయం తెలిసిందే. ఈ ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా అభినందనలు.

- ఉండవిల్లి కిషోర్ కుమార్, సీనియర్ అధ్యాపకులు, విజయనగరం

మీరూ స్పందించండి

పబ్లిక్ వాయిస్

ఎన్నికల గురించి మీరేం అనుకుంటున్నారు.. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య తేడా ఏమిటి? పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెరగాలంటే మీ సూచనలేంటి? అభివృద్ధికి మీరిచ్చే నిర్వచనం ఏమిటి? ప్రజలకు, రాజకీయ పార్టీలకు మీరేమైనా చెప్పాలనుకుంటున్నారా? ఇలా ఎన్నికలకు సంబంధించి ఏ అంశంపై అయినా సరే మీ అభిప్రాయాలను **73867 92224** నంబర్‌కు మీ ఫొటో సహా వాట్సాప్ ద్వారా పంపిస్తే ప్రచురిస్తాం.

జగనన్న పాలనలో సామాజిక విప్లవం



స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇన్నేళ్లలో బడుగు బలహీన వర్గాల గురించి ఏపీలో ఇంతగా పరితపించిన నాయకుడు జగనన్న తప్ప మరెవరూ లేరనే చెప్పాలి. చట్ట సభల్లో, కార్పొరేషన్ల ఏర్పాటులో బడుగు బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ప్రభుత్వ కాంట్రాక్టు పనుల్లో రిజర్వేషన్లు, నవరత్నాల్లో సింహ భాగం, ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన తదితర పథకాలతో పేదలకే ఎక్కువగా లబ్ధి చేకూరింది. జగనన్న సీఎం అయ్యాక పేద ప్రజల ఆర్థిక, సామాజిక స్థితిగతుల్లో చాలా ఎదుగుదల కనిపించింది. బలహీన వర్గాల కోసం తపించే జగనన్నే మళ్లీ సీఎం కావాలి.

– సోము సనత్ కుమార్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్(టీసీఎస్),రెడ్డిపాలెం, ప్రకాశం

శక్తి స్వరూపిణి

సున్నావడ్డీ కింద రూ.4,969 కోట్ల సాయం

చంద్రబాబు రుణాలు మాఫీ చేయకుండా మహిళల్ని మోసగించడమే కాకుండా.. సున్నావడ్డీ పథకం సైతం రద్దు చేశారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం సున్నా వడ్డీ పథకాన్ని మళ్లీ అమలు చేసి నాలుగేళ్లలో కోటి మందికి పైగా మహిళలకు వైఎస్సార్ సున్నా వడ్డీ పథకంలో రూ.4,969.04 కోట్లను ఖాతాల్లో జమ చేసింది. వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ సున్నా వడ్డీతో పొదుపు సంఘాలు క్రియాశీలకంగా మారడంతో నిరర్థక ఆస్తులు(ఎన్‌పీఏ) 18.36 శాతం నుంచి 0.45 శాతానికి తగ్గాయి. దీంతో 99.5 శాతం మంది **మహిళలు** ఇప్పుడు సకాలంలో రుణాలు చెల్లించే **స్థాయికి** ఎదిగారు.

అక్కచెల్లెమ్మలకు రూ.2.84 లక్షల కోట్ల లబ్ధి

డీబీటీలో రూ.1.89 లక్షల కోట్లు, నాన్ డీబీటీలో మరో రూ.94,347.26 కోట్ల సాయం
డ్వాక్రా సంఘాలకు రూ.25,571 కోట్ల రుణం చెల్లింపు
సున్నావడ్డీ కింద రూ.4,969.04 కోట్లు మహిళల ఖాతాల్లో
ఆర్థికంగా చేయూతనిస్తూ స్వయం ఉపాధి కోసం నైపుణ్య శిక్షణ
నచ్చిన వ్యాపారం చేసుకునేలా తక్కువ వడ్డీకే రుణాలు
పొదుపు సంఘాలకు రూ.20 లక్షల వరకూ రుణాలిచ్చేందుకు బ్యాంకులు పోటీ
సచివాలయాల్లో 63,791 ఉద్యోగాలు మహిళలకే..
వైద్య ఆరోగ్య శాఖలో మూడొంతుల ఉద్యోగాలకు మగువలకే


రూ.1.89 లక్షల కోట్లు నేరుగా ఖాతాలోకి..

ఆర్థికంగా చేయూతే కాకుండా లక్షలాది పేద కుటుంబాలలో వెలుగు నింపేందుకు గత 58 నెలల్లో ప్రభుత్వం నవరత్నాల కింద ఏకంగా రూ.1,89,519.08 కోట్లను నేరుగా మహిళల ఖాతాల్లో జమచేసింది. వీటికి అదనంగా అర్హత ఉన్న ప్రతి మహిళకు ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి నిధులు అందజేశారు. ఈ కార్యక్రమాల ద్వారా మరో రూ. 94,347.26 కోట్లు ప్రభుత్వం సాయం చేసింది. ఏకంగా రూ. 2,83,866 కోట్లను డీబీటీ, నాన్ డీబీటీ (పరోక్ష లబ్ధి) రూపంలో మహిళలకు అందజేశారు.



31 లక్షల మందికి రూ.60 వేలకు పైగా ఆదాయం

జగన్ ప్రభుత్వంలో రాష్ట్రంలో డ్వాక్రా సంఘాల్లో **వచ్చిన** ఆర్థిక విప్లవం వారి భవితకు భరోసానిచ్చింది. **పొదుపు** సంఘాల్లోని 54 శాతం మంది మహిళలు ఏటా **రూ.60** వేలకు పైగా ఆదాయం పొందుతున్నారని కేంద్ర **ప్రభుత్వ** పరిశీలనలో తేలింది. కేంద్ర గ్రామీణాభివృద్ధి **శాఖ** గ్రామీణ ప్రాంతాల్లో 84.80 లక్షల మంది ఆదా**యాల్లో** పెరుగుదలపై పరిశీలనలో.. రాష్ట్రంలోని 14,01,**519 మంది** పొదుపు సంఘాల మహిళలు ఏటా కనీసం **రూ.లక్ష** స్థిర ఆదాయం పొందుతున్నారు. 31,04,314 **మంది** నెలకు రూ. 5వేల నుంచి రూ. 8వేల మధ్య ఆ**దాయం** అందుకుంటున్నారు. 33,27,219 మంది ఆదా**యం** ఏడాదికి రూ. 25 వేల నుంచి రూ. 60 వేల మ**ధ్య** ఉన్నట్లు వెల్లడైంది. 98 శాతం మంది పేద మ**హిళల ఆదా**యంలో స్పష్టమైన మార్పు కనిపించింది.



మహిళకు ఆర్థికంగా 'ఆసరా' కల్పిస్తే.. ఆ ఇల్లు ఆనందాల పొదరిల్లే.. అతివకు 'చేయూత'నిస్తే.. ఆ సమాజం సంక్షేమ రాజ్యమే.. నైపుణ్యం పెంచి.. ఉపాధి కల్పించి అన్నింట్లోనూ సగం అని భరోసానిస్తే.. ఆమె రక్షణకు ఉక్కు కవచంలా దిశ'ది శ'లా అండగా నిలిస్తే.. అప్పుడు ఆ సంక్షేమ ప్రభుత్వానికి, అభివృద్ధి నినాదానికి అక్కచెల్లెమ్మలంతా జై కొడతారు.. రాష్ట్రంలో ఇప్పుడు అదే జరుగుతోంది. అర్ధరాత్రి వరకూ క్యూలైన్లలో నిలబడి తమ నాయకుడిని గెలిపించుకుంటామంటూ.. మేమంతా సిద్ధం అంటూ బ్రహ్మరథం పడుతున్నారు.

– మేడికొండ కోటిరెడ్డి, సాక్షి, అమరావతి


అక్కచెల్లెమ్మల జీవితాల్లో ఎన్నడూ ఊహించని మార్పు.. వారికి ఆర్థికంగా చేయూతనివ్వడమే కాకుండా.. ఆ డబ్బుతో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహించి కుటుంబ ఆదాయానికి చేదోడువాదోడుగా ఉండేలా **తోడ్పాటునిచ్చారు. నచ్చిన వృత్తి, వ్యాపారం చేసుకుని జీవనోపాధి పొందేలా ప్రముఖ కంపెనీల సాయంతో నైపుణ్య శిక్షణ అందించారు.** అవసరమైతే **అతి స్వల్ప వడ్డీతో రుణ సాయం అందించారు.**

అప్పుల ఊబిలో కూరుకుపోయిన పొదుపు సంఘాలకు ఇచ్చిన మాటను సీఎం **జగన్ మోహన్‌రెడ్డి నిలబెట్టుకున్నారు. చంద్రబాబు చేసిన మోసంతో బ్యాంకుల్లో అప్పులు పేరుకుపోయి ఆస్తులు అమ్ముకోవాల్సిన స్థితిలో** ఆ డ్వాక్రా సంఘా**లకు నేనున్నానంటూ ఆసరాగా నిలబడ్డారు. బ్యాంకుల్లో పేరుకున్న** రుణం **తీర్చేలా రూ.25,571 కోట్లను నేరుగా మహిళల ఖాతాల్లో జమ** చేశారు. 78,94,169 మంది మహిళల అప్పుల్ని ప్రభుత్వమే చెల్లించింది. డ్వాక్రా సంఘాల వడ్డీ మాఫీ చేస్తూ.. రూ.4,969.04 కోట్లను ప్రభుత్వమే జమ చేసింది.

మహిళా సాధికారతకు 'చేయూత'

ప్రభుత్వం గత ఐదేళ్లలో వైఎస్సార్ చేయూత పేరుతో వినూత్న కార్యక్ర**మాన్ని అమలు చేసింది.** ఈ పథకంలో రాష్ట్ర వ్యాప్తంగా 45–60 ఏళ్ల మధ్య **వయసుండే ఎస్సీ, ఎస్టీ,** బీసీ, మైనార్టీ మహిళలకు నాలుగు విడతల్లో **మొత్తం రూ.75 వేల చొప్పు**న 26,98,931 మందికి రూ.19,189.60 కోట్లను అందించింది. కేవలం ఆర్థిక సాయానికే పరిమితం కాకుండా చిన్న, మధ్య తరహా వ్యాపారాల ఏర్పాటుకు ముందుకొస్తే వారికి అదనపు తోడ్పాటు అందించారు. మహిళలకు శిక్షణనిచ్చేలా, వారి ఉత్పత్తులు అమ్ముకునేందుకు నాలుగేళ్ల క్రితమే హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్, ఐటీసీ , ప్రొక్టర్ అండ్ గాంబుల్, రిలయన్స్ రిటైల్, అమూల్, అజియో వంటి కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నారు. ఈ వ్యాపార సంస్థలు మహిళలకు శిక్షణ ఇస్తాయి. తక్కువ ధరలకే ఈ సంస్థలు ముడి సరుకులు ఇవ్వడంతో పాటు తయారు చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేస్తాయి. మహిళలకు వ్యాపారం కోసం చేయూతలో నగదు ఇవ్వడమే కాకుండా, అవసరమైన మొత్తాన్ని బ్యాంకుల నుంచి తక్కువ వడ్డీకి రుణాలుగా అందిస్తున్నారు. ఇంతవరకూ చేయూతలో 18,37,568 పేద మహిళలు వివిధ ఉపాధి మార్గాలతో నెలనెలా రూ.8 వేల నుంచి రూ.10 వేల వరకూ ఆదాయం పొందుతున్నారు.

ఈ 5 ఏళ్లలో ఉపాధి పొందిన మహిళలు



డ్వాక్రా సంఘాలకు ఊపిరి

- బాబు హయాంలో డ్వాక్రా పొదుపు సంఘంలో మొత్తం 10 మంది సభ్యులుంటే అందరికీ కలిపి రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు మించి బ్యాంకు రుణం ఇచ్చేవారు కాదు. ఈ ప్రభుత్వం ఆసరాతో బ్యాంకు రుణాలు తీరడం, కొత్త రుణాలు సకాలంలో చెల్లించడంతో ఇప్పుడు ఒక్కో సంఘానికి ఏకంగా రూ.20 లక్షల రుణం ఇస్తున్నారు.
- పొదుపు సంఘాల మహిళలు బ్యాంకుల నుంచి తక్కువ వడ్డీకే (సున్నా వడ్డీ కింద మాఫీ) రుణాలు తీసుకొని, మళ్లీ ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నారు. గత 58 నెలల్లో ఏకంగా రూ. 1,73,474.94 కోట్లు బ్యాంకుల ద్వారా రుణంగా పొందారు.



- గతంలో బ్యాంకుల చుట్టూ తిరిగినా రుణం పొందడం కష్టంగా ఉండేది. ఇప్పుడు పొదుపు సంఘాల మహిళలకు ఎంత కావాలంటే అంత రుణం ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకొస్తున్నాయి. మహిళల కుటుంబ ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం రాష్ట్రంలోని కోటి మందికి పైగా పొదుపు సంఘ మహిళలకు ప్రత్యేకంగా ఆర్థిక అంశాలపై శిక్షణ ఇస్తోంది.
- ఐదేళ్ల క్రితం మహిళలు ప్రైవేట్ వ్యాపారుల నుంచి రూ. 2 అంతకంటే ఎక్కువే రేటుకు అప్పులు తెచ్చుకునేవారు. ఇప్పుడు తక్కువ వడ్డీకి అప్పులు పొందడం ద్వారా ఈ ఐదేళ్లలో ఏకంగా రూ. 60 నుంచి రూ.70 వేల దాకా వడ్డీల రూపంలోనే ఆదా చేసుకున్నారు.

'ఆసరా'తో అప్పుల నుంచి ఊరట

పొదుపు సంఘాల రుణాలన్నీ తామే చెల్లిస్తామని 2014లో చంద్రబాబు ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఎగ్గొట్టారు. దీంతో బ్యాంకు రుణాలపై వడ్డీలు పెరిగి తడిసి మోపెడయ్యాయి. మహిళలు అప్పులు తీర్చలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 2019 ఎన్నికల ప్రచారంలో.. తాను అధికారంలోకి వస్తే రుణాలన్నీ ప్రభుత్వమే చెల్లిస్తుందని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హామీనిచ్చారు. మాట నిలబెట్టుకుంటూ గత ఐదేళ్లుగా వైఎస్సార్ ఆసరా పథకంలో రూ.25,571 కోట్ల రుణ మొత్తాన్ని నాలుగు దఫాలుగా ప్రభుత్వం మహిళల ఖాతాలో జమచేసింది. 7,98,395 డ్వాక్రా సంఘాల్లోని మొత్తం 78,94,169 మంది మహిళలకు సీఎం జగన్ ప్రభుత్వం అండగా నిలబడింది.

సచివాలయాల్లో సగం ఉద్యోగాలు మహిళలకే..

సచివాలయాల ఏర్పాటుతో ప్రజల వద్దకు పాలనను చేరువ చేసిన సీఎం జగన్.. ఆ సచివాలయాల్లో సగం ఉద్యోగాలు మహిళలకే ఇచ్చారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో కొత్తగా 1.27 లక్షల ఉద్యోగాలు ఇవ్వగా 63,791 ఉద్యోగాలు మహిళలకే దక్కాయి. వైద్య ఆరోగ్య శాఖలో ఈ ఐదేళ్లలో దాదాపు 53 వేల ఉద్యోగాలు భర్తీ చేయగా.. మూడొంతులు మహిళలకే ఇచ్చారు.

మహిళా సాధికారతలో మనమే నంబర్ వన్

రాజకీయ, విద్య, ఆర్థిక, సామాజిక సాధికారత



కేబినెట్ నుంచి స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవుల వరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మహిళలకు పెద్దపీట వేయడం ద్వారా మహిళా రాజకీయ సాధికారత సాధనలో రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపారు. 2019 మే 30న సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన వేదిక నుంచే సామాజిక విప్లవానికి శ్రీకారం చుట్టారు. రాజకీయ, విద్య, ఆర్థిక, మహిళా సాధికారత ద్వారా సామాజిక సాధికారత సాధించడానికి రచించిన ప్రణాళికను చిత్తశుద్ధితో గత 58 నెలలుగా అమలు చేస్తున్నారు. రాజకీయ సాధికారత, ఆర్థిక సాధికారత, విద్యా సాధికారత ద్వారా మహిళా సాధికారతకు బాటలు వేశారు.

- కేబినెట్ నుంచి స్థానిక సంస్థల వరకూ పదవుల్లో పెద్దపీట వేశారు. దేశ చరిత్రలో హోం మంత్రిగా తొలి సారి ఎస్సీ మహిళను నియమించారు. శాసనమండలి డిప్యూటీ చైర్ పర్సన్‌గా ముస్లిం మహిళకు అవకాశం ఇచ్చారు. మండలి చరిత్రలో ముస్లిం మహిళను డిప్యూటీ చైర్ పర్సన్‌గా నియమించడం ఇదే తొలి సారి. మంత్రివర్గంలో నలుగురు మహిళలు తానేటి వనిత, కేవీ ఉషాశ్రీచరణ్, విడదల రజిని, ఆర్కే రోజాలకు స్థానం కల్పించారు. వారికి కీలక శాఖలు అప్పగించారు.
- రాష్ట్రంలో 13 జెడ్పీ చైర్‌పర్సన్ పదవుల్లో ఏడుగురు (54 శాతం) మహిళలకు అవకాశం ఇచ్చారు. 26 జెడ్పీ వైస్ చైర్‌పర్సన్‌లలో 15 మంది (58 శాతం) మహిళలకు అవకాశం ఇచ్చారు.

12 మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పోస్టులు, 24 డిప్యూటీ మేయర్ పదవులు.. మొత్తంగా 36 పదవుల్లో.. 18 అంటే 50 శాతం పదవులు మహిళలకు ఇచ్చారు. మొత్తం మున్సిపల్ కార్పొరేషన్లలో 671 మంది కార్పొరేటర్లు ఉంటే.. అక్కచెల్లెమ్మలకు 54 శాతం అంటే 361 పదవులు దక్కాయి.

- 75 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరిగితే వాటిలో 73 చోట్ల వైఎస్సార్‌సీపీ విజయం సాధించింది. వాటిలో అక్షరాలా 45 మంది.. అంటే 64 శాతం అక్కచెల్లెమ్మలే చైర్ పర్సన్లు. ఇంకా 2,123 వార్డు మెంబర్లలో 1,161 మంది.. అంటే 55 శాతం అక్కచెల్లెమ్మలకే దక్కేట్లు చేశారు. సర్పంచ్ పదవుల్లో 57 శాతం, ఎంపీటీసీ సభ్యుల్లో 54 శాతం, మండల అధ్యక్షుల్లో 53 శాతం, జెడ్పీటీసీ సభ్యుల్లో 53 శాతం మహిళలకే దక్కేలా సీఎం జగన్ చర్యలు తీసుకున్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన దాదాపు 2.65 లక్షల వలంటీర్ పోస్టుల్లో 53 శాతం మహిళలను నియమించారు.

చారిత్రక చట్టం చేసి మరీ పదవులు..

- నామినేటెడ్ పదవులు, నామినేషన్ విధానంలో ఇచ్చే కాంట్రాక్టు పనుల్లో 50 శాతం మహిళలకు ఇచ్చేలా దేశంలోనే తొలిసారిగా సీఎం జగన్ ఏకంగా చట్టం చేశారు. 51 శాతం పదవులు అక్కచెల్లెమ్మలకు ఇచ్చారు.
- మొత్తం 1,154 డైరెక్టర్ పదవుల్లో అక్కచెల్లెమ్మలకు 586 పదవులు ఇచ్చారు. 202 మార్కెట్ యార్డు చైర్మన్ పదవుల్లో 102 మహిళలకే ఇచ్చారు.

ఇంటికి దీపం ఇల్లాలు అన్నారు. అంటే ఒక మహిళ అభివృద్ధి చెందితే ఆ ఇల్లు అభివృద్ధి చెందుతుంది. ఇది జరగాలంటే ఆ మహిళ ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశాలు రావాలి. ఆ అవకాశాలను ప్రభుత్వం సృష్టించాలి. అప్పుడే మహిళా సాధికారత దిశగా అడుగులు ముందుకు పడతాయి. ఇది ఆచరణలో కనిపించాలంటే కేవలం అనుభవం ఉన్న పాలకుడు మాత్రమే సరిపోదు. మంచి మనసున్న నేత సీఎం కుర్చీలో ఉండాలి. రాష్ట్రంలో గత ఐదేళ్లలో జరిగిందదే. ప్రజలకు మంచి చేయాలన్న తపన, తాపత్రయం పుష్కలంగా ఉన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి స్థానంలో ఉండటం వల్ల కోట్లాది కుటుంబాల్లో ఇవాళ ఆనందపు వెలుగులు విరజిమ్ముతున్నాయి.



కర్నూలు జిల్లాలో అప్పడాలు తయారు చేస్తున్న డ్వాక్రా మహిళలు



జగన్ చిత్రానికి డ్వాక్రా మహిళల పాలాభిషేకం



రూ. 10 లక్షలకు పైగా రుణాలు పొందుతున్న గ్రూపులు

సామాజికవర్గం	సంఘాల సంఖ్య
బీసీలు	1,45,575
మైనార్టీలు	11,522
ఓసీలు	75,997
ఎస్సీలు	59,126
ఎస్టీలు	8,248
మొత్తం	3,00,468





సూపర్ మార్కెట్లు.. సూపర్ హిట్

- పొదుపు సంఘాలు సహకార సంస్థలుగా ఏర్పడి గ్రామీణ మండల కేంద్రాల్లో 51 సూపర్ మార్కెట్ల ఏర్పాటుతో దాదాపు రూ.100 కోట్ల టర్నోవర్ సాధించాయి. పట్టణ ప్రాంతాల్లో 15 మహిళా మార్టులు ఏర్పాటు చేసి, మరో రూ.43.73 కోట్ల టర్నోవర్‌కు చేరుకున్నాయి.
- నామినేషన్ పనుల్లో 50 శాతం మహిళలకివ్వాలన్న చట్టంతో గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ కుళాయిల ఏర్పాటు పనుల్లోనే రూ.2,250 కోట్ల విలువ చేసే 21,960 పనులను పొదుపు సంఘాల మహిళా కమిటీలకు అప్పగించారు.
- ఆలయాల ట్రస్టు బోర్డుల నియామకాల్లో 50 శాతం పదవులు మహిళలకే కేటాయించేలా ప్రభుత్వం చట్టం చేసింది. దీని తర్వాత 1,006 ఆలయాల ట్రస్టు బోర్డు నియామకాలు చేపట్టగా, అందులో 4,074 మంది మహిళలను సభ్యులుగా నియమించారు.
- మహిళల రక్షణకు దిశ చట్టం, దిశ పోలీస్ స్టేషన్లు తదితర ఎన్నో కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

2019 జూన్ - 2023 జూన్ వరకు అక్కచెల్లెమ్మలకు లబ్ధి

పథకం	లబ్ధిదారుల సంఖ్య	లబ్ధి (రూ.కోట్లలో)
జగనన్న అమ్మ ఒడి	44,48,865	26,067.30
జగనన్న వసతి దీవెన	25,17,245	4,275.76
జగనన్న విద్యా దీవెన	29,65,930	12,609.68
వైఎస్సార్ రైతు భరోసా	22,20,146	14,439.00
వైఎస్సార్ సున్న వడ్డీ పంట రుణాలు (రైతులు)	8,46,622	205.05
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	8,60,375	815.40
వైఎస్సార్ సున్నా వడ్డీ (ఎస్‌హెచ్‌జీలు)	1,05,13,365	4,969.04
వైఎస్సార్ పెన్షన్ కానుక	44,80,257	58,509.40
వైఎస్సార్ చేయూత	26,98,931	19,189.59
వైఎస్సార్ ఆసరా	78,94,169	25,570.79
వైఎస్సార్ కాపు నేస్తం	4,62,878	2029.92
వైఎస్సార్ నేతన్న నేస్తం	35,983	280.00
జగనన్న చేదోడు	1,84,665	404.58
వైఎస్సార్ వాహన మిత్ర	32,216	97.00
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	9,31,539	720.18
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	4,95,260	1876.97
డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ	14,96,814	4,736.18
వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా	56,194	427.27
గృహాలు	21,31,564	12,295.97
నేరుగా నగదు బదిలీ మొత్తం		1,89,519.08